# అనంతపురంజిల్లా కథాసాహిత్యం – మాండలిక పరిశీలన

**(పిహెచ్.డి పట్టా కోసం సమర్పిస్తున్న సిద్ధాంత గ్రంథం)**

**పరిశోధన**

**యర్రగంగు స్వరూపరాణి**

07HTPH09

**పర్యవేక్షణ**

**డా.డి.విజయలక్ష్మి**

**తెలుగు శాఖ,**

**హైదరాబాదు విశ్వవిద్యాలయం**

**డిసెంబరు 2012**

# DECLARATION

I **YERRAGANGU SWARUPARANI, Reg No: 07HTPH09** hereby Declare that this Dissertation entitled *ANANTAPURAM JILLAA KATHAA SAAHITYAM MAANDALIKA PARISIILANA* Submitted by me under the guidance and supervision of **Dr.D.VIJAYALAKSHMI** is a bonafide research work. I am declare that it has not been submitted previously in part or full to this University on any other University or Institution for the award of any degree or diploma.

Date: Name:

Signature of the Student

SWARUPARANI YERRAGANGU

Regd.No:07HTPH09

Title of the Dissertation

ANANTAPURAM JILLAA KATHAA SAAHITYAM MAANDALIKA PARISIILANA

A Dissertation submitted to the University of Hyderabad in partial fulfillment of the degree of

DOCTOR OF PHILOSOPHY

In

TELUGU

By

SWARUPARANI YERRAGANGU

DepartmentTELUGU of/Center for ……
……………………………………………….

School………… HUMANITIES
………………………………………………………………

University of Hyderabad

(P.O) Central University, Gachibowli

Hyderabad-500 046

Andhra Pradesh

India

# <u>CERTIFICATE</u>

This is to certify the Thesis entitled "***ANANTAPURAM JILLAA KATHAA SAAHITYAM MAANDALIKA PARISIILANA***" Submitted by **YERRAGANGU SWARUPARANI** Bearing Reg. No 07HTPH09 in partial fulfillment of the requirement for the award of the Doctor of Philosophy in ***Telugu*** is a bonafide work carried out by her under my supervision and guidance.

The dissertation has not been submitted previously in part or in full to this or any other University or Institution for the award of any degree or diploma.

Signature of the Supervisor

Head of the Department

Dean of the School

# మొదటి అధ్యాయం

# అనంతపురంజిల్లా పరిచయం

# రెండవ అధ్యాయం

# మాండలిక పరిచయం

## మూడవ అధ్యాయం

# వర్ణ విజ్ఞానం

# నాల్గవ అధ్యాయం

# పదజాలం

# ఐదవ అధ్యాయం

# రూప నిర్మాణం

# ఉపసంహారం

# అనుబంధం-1

# మాండలిక పదాలు

## అనుబంధం-2

# జంట పదాలు

# అనుబంధం-3

# ప్రతిధ్వని రూపాలు

# అనుబంధం-4

# ధ్వన్యనుకరణాలు

## అనుబంధం-5

# గ్రామనామాలు

# అనుబంధం-6

# వ్యక్తి నామాలు

## అనుబంధం-7

# సంబోధన పదాలు

## అనుబంధం-10

# జాతీయాలు

# అనుబంధం-11

# సామెతలు

# అనుబంధం-౨

# తిట్లు

## అనుబంధం-8

# అన్యదేశ్యాలు

# ఉపయుక్తగ్రంథ సూచి

# కృతజ్ఞతలు

భాషాపరిశీలనపట్ల ఆసక్తిని కలిగించి పరిశోధన చేసే అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు, భాషపట్ల ఉన్న మక్కువను గమనించి పరిశోధనకు మార్గనిర్దేశకులై పర్యవేక్షణ బాధ్యతవహించి పరిశోధనకు ఆద్యంతం తమ అమూల్యమైన సలహాలను అందించి ప్రోత్సహించిన డా.డి.విజయలక్ష్మిగారికి,

పాఠాలతో పాటు తమంత తాముగా నిలబడాలనే ధైర్యాన్ని అందించిన తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య శరత్ జోత్స్నరాణిగారికి, ఆచార్య బేతవోలురామబ్రహ్మంగారికి, ఆచార్య ఎన్.యస్.రాజుగారికి, ఆచార్య తుమ్మలరామకృష్ణగారికి, ఆచార్య రేమిల్లవెంకట రామకృష్ణశాస్త్రిగారికి, ఆచార్య అరుణకుమారిగారికి, డా.పిల్లలమర్రిరాములు గారికి, డా. దార్లవెంకటేశ్వరరావుగారికి, డా. పమ్మి పవన్ కుమార్ గారికి, డా. భుజంగరెడ్డి గారికి, డా. విజయకుమారిగారికి

పరిశోధనాంశానికి సంబంధి ప్రాథమిక ఆకరాలను అందించిన అనంతపురం కథా రచయితలు సింగమనేని నారాయణ, శాంతినారాయణ, చిలుకూరిదేవపుత్ర, బండినారాయణ స్వామి, ఎస్వీ.ప్రసాద్ గార్లకు

పరిశోధన అధ్యయనానికి అవసరమైన గ్రంథాలను సంప్రదించుకొనడానికై అనుమతినిచ్చిన హైదరాబాదు విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గ్రంథాలయాలాధికారులకు సహకరించిన సిబ్బందికి,

తమవంతు సహకారం అందించిన మిత్రులు డి. ప్రభావతి, తిరుపతిరావు, గంగిశెట్టి లక్ష్మినారాయణ, వై.వి.ఎస్.ఎస్. సత్యనారాయణ, కె. భానునాయక్, టి. ప్రతిమ, భానుపావని, శివకుమారి గార్లకు

పరిశోధనా మూల్యాంకణంకోసం వచ్చినప్పుడు వాళ్లఅమ్మతో ఆడుకోవాల్సిన సమయాన్ని నా పరిశోధనకు కేటాయింపచేసిన చిట్టి తమ్ముడు సన్నారెడ్డిహేమంత్ కు, నాన్నలా ఆదరించిన సన్నారెడ్డి బాలకృష్ణగారికి,

పరిశోధన ముందుకు కొనసాగడానికి సహకరించిన కుటుంబసభ్యులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన వారందరికీ...

మనస్ఫూర్తిగా హృదయపూర్వక కృతజ్ఞతలు

# విషయ సూచిక

**1.1 అనంతపురం జిల్లా ఉనికి నైసర్గిక స్వరూపం 1 - 15**

1.2 జిల్లా సరిహద్దులు

1.3 రాజకీయ వ్యవస్థ

1.4 జనాభా

1.5 విద్య

1.6 సేవా సంస్థలు అభివృద్ధి కార్యక్రమాలు

1.7 శీతోష్ణస్థితి

1.8 వర్షపాతం

1.9 నదులు

1.10 నీటిపారుదలవ్యవస్థ

1.11 నేలలు

1.12 భూ వినియోగం

1.13 పంటలు

1.14 అడవులు

1.15 కొండలు

1.16 ఖనిజాలు

1.17 పరిశ్రమలు

1.18 చారిత్రక కట్టడాలు

1.19 పూర్వ చరిత్ర

1.20 జిల్లాను పరిపాలించినరాజులు

1.21 అనంతపురం జిల్లా సాహిత్యచరిత్ర

1.22 అనంతపురం జిల్లా సాహిత్య, సాంస్కృతిక సంస్థలు

**2.0. మాండలిక పరిచయం** **16 - 49**

2.1. భాష మాండలికం

2.2. మాండలికం నిర్వచనం

2.3. మాండలికం లక్షణాలు

2.4. మాండలికాలు ఏర్పడడానికి గల కారణాలు

2.5. తెలుగు మాండలికాల వర్గీకరణ

2.6. మాండలిక అధ్యయనం ప్రయోజనాలు

2.7. తెలుగు మాండలికాలపై జరిగిన కృషి

2.8. ప్రసార మాధ్యమాలలో మాండలికం

2.9 వివిధ సాహిత్య ప్రక్రియల్లో మాండలికం

2.10. అనంతపురం కథ సాహిత్యం

**3.0 వర్ణ విజ్ఞానం** **50 - 99**

3.1 వర్ణవ్యాప్తి

3.2 సంయుక్తాలు

3.3 ద్విత్వాలు

3.4 వర్ణ మార్పులు

3.5 సంయుక్తం వేరు సంయుక్తంగా మారినవి

3.6 సంయుక్తం ద్విత్వంగా మారినవి

3.7 సంయుక్తం అసంయుక్తంగా మారినవి

3.8 అసంయుక్తం సంయుక్తంగా మారినవి

3.9 ధ్వనిసూత్రాలు

**4.0 పదజాలం** **100 – 130**

4.1 నామవాచకాలు వర్గీకరణ

4.1.1 మూర్త నామాలు

4.1.2 అమూర్త నామాలు

4.2  సర్వనామాలు

4.2.1 పురుషవాచక సర్వనామాలు

4.2.2 ఆత్మార్థక సర్వనామాలు

4.2.3 నిర్దేశక సర్వనామాలు

4.2.4 ప్రశ్నార్థక సర్వనామాలు

4.2.5 అనిర్ధిష్ట సర్వనామాలు

4.3 సంఖ్యావాచకాలు

4.3.1 ఏకత్వబోధక సంఖ్యావాచకాలు

4.3.2 బహుత్వబోధక సంఖ్యావాచకాలు

4.4 సంబోధన పదాలు

**5.0 రూప నిర్మాణం** **131 - 166**

5.1 రూపనిర్మాణం – నామం

5.1.1 లింగం

5.1.2 వచనం

5.1.3 విభక్తి

5.1.4 ఔపవిభక్తి ప్రత్యయాలు

5.2 రూపనిర్మాణం – క్రియ

5.2.1 సామాన్య క్రియలు

5.2.2 సంశ్లిష్ట క్రియలు

5.2.3 సంయుక్త క్రియలు

5.2.4 అకర్మక క్రియలు

5.2.5 సకర్మక క్రియలు

5.2.6 ప్రేరణార్థకాలు

5.2.7 సమాపక క్రియలు

5.2.8 అసమాపక క్రియలు

5.2.9 అన్నంత క్రియలు

5.2.10 వ్యతిరేక ప్రత్యయాలు

**ఉపసంహారం** **167 - 172**

**అనుబంధాలు** **173**

1.మాండలిక పదాలు 174 - 198

2. జంటపదాలు 199 - 206

3. ప్రతిధ్వనిరూపాలు 207 - 208

4. ధ్వన్యనుకరణాలు 209 - 211

5. గ్రామనామాలు 212 - 213

6. వ్యక్తినామాలు 214 - 218

7. సంబోధన పదాలు 219 – 223

8. అన్యదేశ్యపదాలు 224 - 235

9.తిట్లు 236 - 242

10. జాతీయాలు 243 - 277

11. సామెతలు 278 - 285

**ఉపయుక్తగ్రంథ సూచి** **286 - 298**

# ముందుమాట

భాషకు సహజత్వాన్ని చేకూర్చేది మాండలికం. సమకాలీన సమాజంలో భాషా వినియోగ వ్యవస్థలో మాండలికం స్థానం పొందింది. వంద సంవత్సరాలకు ముందు వాడుక భాషకు రచనా గౌరవం కల్పించాలని సంకల్పించారు. దీనివల్ల ఆధునిక అవసరాలకు అనుగుణంగా తెలుగును తీర్చిదిద్దవచ్చు అని పోరాడి నెగ్గారు. నాటినుండి వ్యవహారభాషలో రచనలు వస్తూనే వున్నాయి. అయినప్పటికీ తెలుగు భాషా స్థితి అనుకున్న మేరకు విజయం సాధించలేదన్నది నిజం. గత రెండు మూడు దశాబ్దాలనుండి మాండలికం ప్రాధాన్యాన్ని సమాజం గుర్తించింది. అన్ని ప్రాంతాలనుండి మాండలికంలో రచనలు విరివిగా రావడం కన్పిస్తుంది. రచయితలు తమ ప్రాదేశిక అస్థిత్వాలను రచనలో పొందికగా అందిస్తున్నారు. భాషా వినియోగంలో వచ్చిన ఈ మార్పును విశ్వవిద్యాలయాలు గుర్తించి మాండలికాన్ని ప్రత్యేకంగా పాఠ్యప్రణాళికలో భాగం చేస్తున్నాయి. పరిశోధనా రంగంలోనూ మాండలిక అధ్యయనం ముందుకు సాగుతుంది.

భాష సార్వజనీనమైంది. మాండలికం ప్రాదేశికమైంది. సార్వజనీన భాషలో మాండలికం అంతర్భాగం. ఆధునిక సాహిత్య క్షేత్రంలో ఇటీవలినుండి మాండలికం ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఎక్కువగా కథా సాహిత్యం ప్రాంతీయమైన వస్తువుతో ప్రాదేశిక మట్టివాసనను జనజీవనాన్ని ఆర్థిక సాంఘిక పరిస్థితులను మాండలికం ద్వారా వెలువరిస్తున్నారు. ఇటువంటి కథలనిండుగా ప్రాదేశిక వ్యవహారభాష కన్పిస్తుంది. దీన్ని భాషాశాస్త్రంలో మాండలికంగా గుర్తించారు. మాండలికం ప్రధానభాషలో అంతర్భాగమేగాని ఏ విషయంలోనూ దేనికీ ఎక్కువకాదు, తక్కువకాదు, మంచివి చెడ్డవి అన్నవి ఇందులో లేవు, బాగుంటాయి, బాగుండవు అనేదీ లేదు. ఈ వ్యవహారం తప్పు ఇది ఒప్పు అనీ ఉండదు. ఇది ప్రాచీనమైందీకాదు, నాగరికమైందీకాదు. ఇది కేవలం చారిత్రక, సాంఘిక, ప్రాంతీయ నేపథ్యంతో భాషా వినియోగంలో ఏర్పడే వ్యవహార వైవిధ్యం మాత్రమే. మొత్తం కలిసి ప్రధానభాషలో అంతరువులు.

**పరిశోధనాంశం :**

స్నాతకోత్తరస్థాయిలో మాండలిక విజ్ఞానాన్ని కోర్సులో భాగంగా అధ్యయనం చేయడం, ఏమ్.ఫిల్. పరిశోధనకు 'శాంతినారాయణ శీర్షికలు: అనంతపురం మాండలికం' అన్న

అంశంపై పరిశీలన చేయడం జరిగింది. ఆ అభిరుచితో పిహైచ్.డి. పట్టాకోసం 'అనంతపురం కథా సాహిత్యం–మాండలిక పరిశీలన' అనే అంశాన్ని ఎంచుకొనడం జరిగింది.

**పరిశోధనా పరిధి :**

అనంతపురం జిల్లాకు సంబంధించిన రచయితలు రచించిన కథా సాహిత్యం పరిశోధనకు ప్రధాన ఆకరం. అనంతపురం జిల్లాకు సంబంధించిన రచయితలు రచించిన 135 కథలనుండి మాండలిక స్వరూపాన్ని అధ్యయనం చేయడం.

**పరిశోధనా విధానం :**

ప్రధాన ఆకరాలనుండి పరిశోధనకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని అనంతపురం కథా రచయితలు రాసిన 135 కథలను వివిధ పత్రికలనుండి, కథా సంకలనాలనుండి, కథా సంపుటాలనుండి, రచయితల దగ్గరనుండి సేకరించడమైంది. సేకరించిన కథలను రెండు విధలుగా విభజించడం జరిగింది. 1. పూర్తి స్థాయిలో మాండలికంతోనే రచించినవి 2. పాక్షికంగా మాండలికాన్ని వినియోగించినవి. మొదటి దశలో సేకరించుకున్న అన్ని కథల నుండి మాండలిక పదాలను, జంటపదాలు, ప్రతిధ్వనిరూపాలు, ధ్వన్యనుకరణాలు, సంబోధనాపదాలు, గ్రామనామాలు, వ్యక్తినామాలు, జాతీయాలు, సామెతలు, తిట్లు, అన్యదేశ్యపదాలను సేకరించడం జరిగింది. రెండవ దశలో రచయితలను ప్రాంతాల వారీగా గుర్తించి మాండలికాన్ని వినియోగించి రాసిన వారి 24 కథలను ప్రత్యేకంగా ఎంచుకుని మాండలిక ప్రయోగంలోని భాషాధ్యయనం చేయడం జరిగింది. ఈ కథల్లోని ప్రతి అంశాన్ని అధ్యయనం చేసి నామరూప విజ్ఞానం, క్రియా రూప విజ్ఞానం అనే అధ్యాయాల అధ్యయనానికి వినియోగించడం జరిగింది. వర్ణవిజ్ఞానంలో అనంతపురం కథాసాహిత్యం నుండి సేకరించిన మాండలిక స్వరూపాన్ని ప్రమాణ భాషతో పోల్చి చూసి అచ్చుల్లో హల్లుల్లో పదాది పదమధ్య పదాంతాలలో జరిగిన వర్ణ మార్పులను, సంయుక్తాలలో, ద్విత్వాలలో జరిగిన వర్ణ మార్పులను చర్చించి చివరగా ధ్వని సూత్రాలతో వాటిని వింగడించడం జరిగింది.

**పరిశోధనా ప్రణాళిక :**

పరిశోధనా లక్ష్యానికి అనుగుణంగా పరిశోధనాంశాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించడమైంది

**మొదటి అధ్యాయం: అనంతపురం జిల్లా పరిచయం**.

అనంతపురం భౌగోళిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థ, నీటిపారుదల సౌకర్యాలు, వ్యవసాయం, చారిత్రక కట్టడాలు, పూర్వచరిత్ర, జిల్లా సాహిత్య సాంస్కృతిక నేపథ్యాలను తెలపడం.

**రెండవ అధ్యాయం : మాండలిక విజ్ఞానం**

ఈ అధ్యాయంలో మాండలికం పరిచయం, భాష-మాండలికం, మాండలికం నిర్వచనాలు, మాండలిక లక్షణాలు, మాండలికాలు ఏర్పడడానికి కారణాలు, మాండలికాల వర్గీకరణ, మాండలిక అధ్యయనంవలన ప్రయోజనం, ఇప్పటి వరకు మాండలిక అధ్యయనంపై జరిగిన కృషి, వివిధ రంగాలలో మాండలిక వినియోగం, తెలుగు కథా సాహిత్యంలో మాండలికం, అనంతపురం జిల్లాలో వచ్చిన కథా సాహిత్యంలోని మాండలిక వినియోగాన్ని చర్చించడం.

**మూడవ అధ్యాయం: వర్ణ విజ్ఞానం**

అనంతపురం కథా సాహిత్యంలోని పదాది పదమధ్య వర్ణ మార్పులను, వర్ణాలవ్యాప్తిని, పదాది పదమధ్య రెండువర్ణాల, మూడు వర్ణాల సంయుక్తాలను, సంయుక్తం వేరు సంయుక్తాలుగా మారడం, సంయుక్తం ద్విత్వంగా మారడం, అసంయుక్తం వేరు సంయుక్తంగా మారడం, రెండు వర్ణాల సయుక్తాలు మూడు వర్ణాల సంయుక్తాలుగా మారినరూపాలను చర్చిస్తూ పరిశీలనలో వచ్చిన వర్ణ మార్పులను ధ్వని సూత్రాలతో అన్వయించి సూత్రబద్ధం చేసే ప్రయత్నం చేయడం.

**నాల్గవ అధ్యాయం: పదజాలం**

అనంతపురం కథా సాహిత్యంలో లభించిన నామపదాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలను వర్గీకరించి చూపడం.

**ఐదవ అధ్యాయం: రూప నిర్మాణం**

ఈ అధ్యాయంలో నామపదాలపై చేరిన విభక్తి ప్రత్యయాలు, ఔప విభక్తిక ప్రత్యయాలు, లింగబోధక ప్రత్యయాలు, వచన ప్రత్యయాలను చర్చించి క్రియా పదాలపై

చేరే కాలబోధక ప్రత్యయాలను, పురుష బోధక ప్రత్యయాలను, క్రియలపై చేరే వ్యతిరేక ప్రత్యయాలను చర్చించి ప్రమాణ భాషతో వేరుపడే విధానాన్ని తెలపడం.

**ఉపసంహారం :**

ఉపసంహారంలో పరిశోధనా ఫలితాలను చెప్పి చేయవలసిన మిగుళ్ళను భవి పరిశోధకులకుసూచనగ అందించడం చివరగా పరిశోధనలో మాండలిక అధ్యయన విజ్ఞానానికి తోడ్పడిన గ్రంథాలను, వివిధపత్రికల్లోని వ్యాసాలను ఉపయుక్త గ్రంథ సూచికలో అకారాది క్రమంలో చూపడం జరిగింది.

**అనుబంధం :**

ఈ విభాగంలో 11 అనుబంధాలున్నాయి. అవి అనంతపురం కథా సాహిత్యం నుండి గ్రహించిన మాండలిక పదాలు, జంటపదాలు, ప్రతిధ్వనిరూపాలు, ధ్వన్యనుకరణాలు, గ్రామనామాలు, వ్యక్తినామాలు, సంబోధనా పదాలు, జాతీయాలు, సామెతలు, తిట్లు, అన్యదేశ్యపదాలని సేకరించి వర్గీకరించి చూపాలి.

# సంక్షిప్త రూపాలు

అ.ప్రా.   అల్పప్రాణం

ఉ.పు.   ఉత్తమపురుష

ఉదా.   ఉదాహరణ

ఏ.వ.   ఏకవచనం

కా.బో.ప్ర కాలబోధక ప్రత్యయం

గం.   గంటలు

ద్వి.వి. ద్వితియా విభక్తి

నా.   నాదం

పు.బో.ప్ర.  పురుష బోధక ప్రత్యయాలు

ప్ర.పు.  ప్రథమ పురుష

ప్ర.వి.  ప్రథమా విభక్తి

బ.వ.   బహువచనం

మ.పు.   మధ్యమపురుష

మ.పా.  మహాప్రాణం

సం. సంపుటం

సంపా.  సంపాదకీయం

శ్వా.   శ్వాసం

### 1.1 అనంతపురం జిల్లా ఉనికి నైసర్గిక స్వరూపం :

భారతదేశంలోని జిల్లాల్లో విస్తీర్ణం రీత్యా అనంతపురం జిల్లా పదకొండవ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ లో మొదటిస్థానంలోనూ ఉంది. జనాభాలో ఆరవస్థానంలోనూ, జనసాంద్రతలో 19వస్థానంలోనూ ఉంది. ఇది 13'- 40' నుండి 15'-15' ఉత్తర అక్షాంశాల మధ్య, 76'- 50' నుండి 78'- 31' తూర్పు రేఖాంశాల మధ్య వ్యాపించి ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకి దక్షిణంగా నైఋతి మూలకి దగ్గరగా ఉంది. అనంతపురంజిల్లా దక్షిణ భాగం ఎత్తైన కొండలతో కూడిన పీఠభూమి. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 2600 అడుగుల ఎత్తులో ఉంది.

### 1.2 జిల్లా సరిహద్దులు :

అనంతపురంజిల్లాకు తూర్పున కడపజిల్లా, దక్షిణం, పడమరలో కర్ణాటక రాష్ట్రం, ఉత్తరంలో కర్నూలు జిల్లా, ఆగ్నేయంలో చిత్తూరుజిల్లా సరిహద్దులుగా ఉన్నాయి.

### 1.3 రాజకీయ వ్యవస్థ :

భారత స్వాతంత్ర్యానంతరం1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా కర్ణాటక ప్రాంతంలో ఉన్న డీ. హీరేలాల్, రాయదుర్గం, కణేకల్లు, బొమ్మనహళ్ళి, గుమ్మగుట్ట మొదలగు రెవెన్యూ మండలాలను అనంతపురం జిల్లాలో చేర్చారు. దీనితో జిల్లా విస్తీర్ణం 19.13 లక్షల హెక్టార్లుగా వ్యాప్తి చెందింది. అనంతపురంజిల్లాలో 63 రెవిన్యూ మండలాలు, 3 రెవిన్యూ డివిజన్లు ఉన్నాయి. జిల్లాలో 964 రెవిన్యూ గ్రామాలు, 1005 గ్రామపంచాయితీలు ఉన్నాయి. రాజకీయరంగంలో2 పార్లమెంటు నియోజకవర్గాలు, 14 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి.

### 1.4 జనాభా :

2011 జనాభా అంచనాప్రకారం అనంతపురం జిల్లా జనాభా 40,83,315. 2001–2011లో జనాభా వృద్ధి రేటు 12.36. పురుషులు 20,64,928, మహిళలు 20,18,387. చిన్న పిల్లలు(0–6) 4,26,922. జనసాంద్రత ఒక చదరపు కి.మీ. 213గా నమోదయింది. అనంతపురంజిల్లాస్త్రీ–పురుషులనిష్పత్తి977:1000.గ్రామాలలో 9,36,359(71.91శాతం),

పట్టణాలలో 11,46,956(28.09 శాతం) జనాభా నివసిస్తున్నారు. జిల్లాలో అక్షరాస్యులు 23,50,294(64.28శాతం) ఇందులోపురుషులు 13,65,701 మరియు స్త్రీలు 9,84,593

**1.5 విద్య :**

14 శాసనసభ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాలున్న అనంతపురం జిల్లాలో 3 విశ్వవిద్యాలయాలు, 38 డిగ్రీ కళాశాలలు, 100 జూనియర్ కళాశాలలు, 11 ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక వైద్య కళాశాల, ఒక సంగీత కళాశాల, 2 పాలిటెక్నిక్ కళాశాలలు, 24 పారిశ్రామిక శిక్షణా(ఐ.టి.ఐ) సంస్థలు, 446 ఉన్నత పాఠశాలలు, 668 ప్రాథమికోన్నత పాఠశాలలు, 3149 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి.

**1.6 సేవా సంస్థలు - అభివృద్ధి కార్యక్రమాలు :**

అతి తక్కువ వర్షపాతంతో అనంతపురంజిల్లా తరచూ అనావృష్టికి గురవుతూ వుండడం. నిరంతరం కరువు కాటకాలు సంభవిస్తూ దుర్భిక్ష స్థితికి లోనవుతున్న కాలంలో స్పెయిన్ దేశస్థుడైన విన్సెంట్ ఫెర్రర్ 1969లో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు(ఆర్.డి.టి) అనే స్వచ్ఛంద సేవా సంస్థను అనంతపురంలో స్థాపించారు. 13 మండలాల్లోని 300 గ్రామాల్లో సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలుపరుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే దళితులు, వికలాంగులకు, ఇతర వెనకబడిన వర్గాలకు ఉచిత నివాస విద్యా ఆరోగ్య సౌకర్యాలను కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తున్నారు. ప్రతిగ్రామంలో సంఘాలను ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యవంతులను చేసే సేవలను అందిస్తున్నారు యువతీయువకుల ఆర్థిక అభివృద్ధికి వృత్తి విద్యా శిక్షణాకేంద్రాలను ఏర్పాటుచేసి స్వయం ఉపాధి కల్పిస్తున్నారు. వ్యవసాయదారులకు తక్కువ వడ్డీకి ఋణసౌకర్యాలు కల్పించడంతోపాటు సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు మొదలగు వ్యవసాయ సామాగ్రిని సమకూరుస్తుంది. పొలాల్లో పడిన వర్షపునీరు వృధాకాకుండా చెక్ డ్యాములూ, ఊట చెరువులను నిర్మించుకోడానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ కార్యక్రమాల్లో ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తూ వారికి సంస్థ కొంత విరాళాలను అందిస్తోంది. ఈ జిల్లాలో తరచూ కరువు సంభవించడానికి కారణం ఇక్కడ సమృద్ధిగా వృక్ష సంపదలేకపోవడం. ఈ సత్యాన్ని గ్రహించి సంస్థవారు 1984 నుంచీ వ్యవసాయోగ్యంకాని నేలల్లో, కొండ ప్రాంతాల్లో, పాఠశాల ఆవరణల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న మరో సంస్థ సత్యసాయిసేవా సమితి. దీనిని 1972లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఏర్పాటు చేశారు. మానవసేవే మాధవసేవ అన్న నమ్మకం మీద ఏర్పడిన సంస్థ ఇది. ఈ సంస్థ అనంతపురంజిల్లాలోని కొన్ని వందల గ్రామాలకు నిరంతరం తాగునీటి సౌకర్యాలను కల్పిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ఆధునిక పరికరాలతోనూ సౌకర్యాలతోనూ కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్యశాల నిర్మించి ప్రపంచ వ్యాప్తంగా ఎందరో రోగులకు తమ సేవలను ఉచితంగా అందిస్తుంది. ప్రాథమిక స్థాయినుండి ఉన్నతస్థాయివరకు విద్యాసౌకర్యాలను కల్పించి విద్యార్థుల్లో సత్ప్రవర్తన, సద్భావన, సద్బుద్ధి అభివృద్ధి అయ్యేలా శిక్షణ ఇస్తున్నారు. సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణకు, ప్రజలలో ఆధ్యాత్మికదృష్టి సేవాతత్వం అలవడేందుకు తమ ప్రబోధాలతో దేశ విదేశీయులను ఆకట్టుకున్న సంస్థ ఇది. వెనుకబడిన వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా కదిరి ప్రాంతంలో 1982లో ఏర్పాటు చేసిన సంస్థ ప్యాడ్ ***(PAD - peoples Action in Development)*** . ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, స్వయం ఉపాధి సౌకర్యాలు కల్పించే ఏర్పాటు చేయడం ఈ సంస్థ ఆశయం.

## 1.7 శీతోష్ణస్థితి :

అనంతపురం జిల్లా లోని వాతావరణం సమశీతోష్ణస్థితిని కలిగి ఉంది. వేసవికాలం (మార్చి – మే)లో 29 డిగ్రీల నుండి 42 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత, 28డిగ్రీల నుండి 33 డిగ్రీల, కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవుతుంది. వర్షాకాలంలో(జూన్ – సెప్టెంబర్) 35 డిగ్రీల నుండి 42 డిగ్రీలు గరిష్ఠంగా, 24.5 డిగ్రీల నుండి 28 డిగ్రీల, కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవుతుంది. శీతాకాలంలో (నవంబర్ – జనవరి) 25 డిగ్రీల నుండి 28 డిగ్రీలు గరిష్ఠగా, 16 డిగ్రీల నుండి 20 డిగ్రీల, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి. హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు, అగళి, రొళ్ల, మడకశిర మండలాలు ఎత్తైన పీఠభూమి ప్రాంతంలో ఉండటంవల్ల జిల్లాలోని మిగతా ప్రాంతాలకన్నా కొంత చల్లగా వుంటాయి.

## 1.8 వర్షపాతం :

మనదేశం భౌగోళికంగా ద్వీపకల్పం, ఈ ద్వీపకల్పం మధ్య భాగంలో తూర్పు పశ్చిమ కనుమల మధ్య అనంతపురం జిల్లాలోని పీఠభూమి ప్రాంతం ఉండటంవల్ల వర్షపాతం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకన్నా అనంతపురం జిల్లాలో తక్కువ. నైరుతి ఋతుపవనాలుకానీ, ఈశాన్య ఋతుపవనాలుకానీ ఇక్కడ వర్షాలను కురిపించవు. అరేబియా సముద్రం నుండి(భూమధ్య రేఖా ప్రాంతంనుండి) వచ్చే నైరుతి ఋతుపవనాలను పశ్చిమ కనుమలు ఢీకొనడంవల్ల,

బంగాళాఖాతం నుండి వచ్చే ఈశాన్య ఋతుపవనాలను తూర్పుకనుమలు ఢీకొనడంవల్ల పవనాలు బలహీనపడి ఈ ప్రాంతాన్ని వర్షాచ్ఛాయ ప్రదేశంగా మారుస్తాయి. ఆకాశంలోకి ప్రవేశించిన ఋతు పవనాలను ఆకర్షించి జలమయం చేసే చెట్లు చేమలు ఈ ప్రాంతంలో లేవు. భారతదేశంలోనే రెండవ అత్యల్ప వర్షపాతం కలిగిన జిల్లాగా అనంతపురం జిల్లా నమోదవుతుంది. (మొదటిది రాజస్థాన్ లోని జైసల్మీర్) ఈ జిల్లా సగటు వర్షపాతం 553 మిల్లీ లీటర్లు(ఇది రాయలసీమ సగటు వర్షపాతంకన్నా తక్కువ). నైరుతి ఋతుపవనాలవల్ల 338మి.లీ., ఈశాన్య ఋతుపవనాలవల్ల 156 మి.లీ., వేసవిలో 49 మి.లీ. వర్షం కురుస్తుంది. నైరుతి ఋతుపవనాల సగటు వర్షపాతం నమోదుకాకపోతే తీవ్రమైన కరువు నెలకొంటుంది. ఈ జిల్లాలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో సకాలంలో వర్షాలు పడవు. అందువల్లనే ఈ జిల్లా ఎప్పుడూ కరువుకాటకాలకు నిలయం.

### 1.9 నదులు :

అనంతపురం జిల్లాలో ప్రవహించే నదులలో ముఖ్యమైంది పెన్నానది. ఇది కర్ణాటక రాష్ట్రంలోని నంది కొండలలో ఉత్తర పినాకిని వద్ద పుట్టి హిందూపురం మండలంలోని చౌళూరు గ్రామం దగ్గర జిల్లాలోకి ప్రవేశించి, రొద్దం, రామగిరి, కంబదూరు, కళ్యాణదుర్గం, బెళుగుప్ప, ఉరవకొండ, వజ్రకరూరు, పామిడి, పెద్దవడుగూరు, పెద్ద పప్పూరు, తాడిపత్రి మండలాల మీదుగా కోడూరు గ్రామానికి నైరుతి దిశగా కడపజిల్లాలోకి ప్రవహిస్తోంది. వెనుకటి రోజుల్లో వరదలు ఎక్కువగా రావడంవల్ల 'పీనుగులపెన్న'గా పిలువబడిన పెన్నానది ఇప్పుడు 'పెన్న రాక పెరుమళ్లకే ఎరుక' వంటి సామెతలు పుట్టుకొచ్చాయి. విద్వాన్ విశ్వం 'పెన్నేటి పాట'ను అనంతకన్నీటిగాథగా వివరించారు.

పెన్నానది ఉపనదులు చిత్రావతి, వేదవతి, జయమంగళలు. చిత్రావతినది కర్ణాటకలోని కోళారులోని నందిదుర్గకు ఉత్తరంగా హరిహరేశ్వర్ కొండలలో పుట్టి చిలమత్తూరు మండలంలోని కొడికొండ గ్రామంవద్ద జిల్లాలోకి ప్రవేశించి గోరంట్ల, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, చెన్నేకొత్తపల్లి, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ఎల్లనూరు మండలాల్లో ప్రవహించి కడపజిల్లా గండికోటవద్ద పెన్నానదిలో కలుస్తుంది.

వేదవతినది(హగరి) కర్ణాటకలో పుట్టి రాయదుర్గం తాలుకాలో అనంతపురం జిల్లాలోకి ప్రవేశించి దక్షిణ దిశగా ప్రవహిస్తూ హగరినదితో కలిసి ఉత్తరదిశగా కర్ణాటక చేరుతుంది. ఈ నదిపై భైరవనితిప్ప ప్రాజెక్టు(బి.టి. ప్రాజెక్టు) నిర్మించబడింది. జయమంగళనది కర్ణాటక

రాష్ట్రంలో పుట్టి పరిగి మండలంలో ప్రవేశించి పెన్నానదిని సంగమేశ్వరపల్లి వద్ద కలుస్తుంది. ఇవేకాక అనంతపురం జిల్లాలో కుశవతి, స్వర్ణముఖి, మద్దిలేరు, పాపాఘ్ని, పండమేరు, తడకలేరు మొదలనవి చిన్న చిన్న యేర్లు ఉన్నాయి. ఇన్ని నదులు ఉన్నప్పటికి ఈ నదులలోకి రావాల్సిన నీరు దారిమళ్లింపులకు గురవడంతో నామమాత్రంగా నిలిచివున్నాయి.

## 1.10 నీటిపారుదలవ్యవస్థ :

అనంతపురం జిల్లాలో వ్యవసాయం పూర్తిగా వర్షాధారం. ఈ జిల్లాలో ఉన్న చిన్న, పెద్ద తరహా ప్రాజెక్టులు, చెరువులు నిండడానికి వర్షమే ఆధారం. ఆసియా ఖండంలో ఎన్ని చెరువులున్నాయో ఒక్కదక్షిణ భారతదేశంలోనే అన్ని చెరువులు ఉన్నాయని చరిత్ర. ఈ ప్రాంతంలో ఇన్ని చెరువులు ఉండడానికి ప్రధాన కారణం వర్షాభావ పరిస్థితులు. ఎంత వర్షం వచ్చినప్పటికి ఈ ప్రాంతంలో తరచుగా కరువు సంభవిస్తూనే ఉంటుంది. దీనిని ఎదుర్కోవడానికి చరిత్రలో తెలుగు చోళులు, నొలంబులు,కాదంబులు,గాంగులు, చాళుక్యులు(బాదామి, పశ్చిమ) కాకతీయులు, విజయనగర చక్రవర్తులు ఈ ప్రాంతంలో పెద్దపెద్ద చెరువుల్ని నిర్మించారు. అనంతపురంజిల్లాలో 20వ శతాబ్దం మొదట్లో 700 చెరువులు వున్నాయని ***Anantapur Official Gazetteer*** తెలుపుతుంది. 2004లో జిల్లా కలెక్టరు సర్వే చేయించగా 5824 waterbodies(చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు, కాలువలు) ఉన్నాయనీ ఇందులో కేవలం 1500 మాత్రమే ఉపయోగకరంగా ఉన్నాయని 'కదలిక-2004' తెలియజేస్తుంది. ఈ జిల్లాలో ఇన్ని చెరువులు ఉన్నప్పటికి ఎంత పెద్ద ప్రళయం వచ్చినా చుక్క నీరు చేరని చెరువులు కూడా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని తుంగభద్ర డ్యాం బళ్లారి జిల్లాలో హంపీదగ్గర మల్లాపురంలో ఉంది. ఈ నీటితో ఉత్పన్నమయ్యే విద్యుత్ ను 1:4 నిష్పత్తిలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పంచుకుంటాయి. ఈ డ్యాం నుండి మూడు ప్రధాన కాలువలు ప్రవహిస్తాయి. మూడవ ప్రధాన కాలువ అయిన హైలెవల్ కెనాల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు నీరు అందించబడుతుంది.

## 1.11 నేలలు :

జిల్లా విస్తీర్ణంలో 24శాతం నల్లరేగడి భూములు, 76 శాతం ఎర్రనేలలు విస్తరించి వున్నాయి. కర్ణాటక సరిహద్దు ప్రాంతాలైన పెనుగొండ, రొద్దం, సోమందేపల్లి, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, మడకశిర, రొళ్ల, గుడిబండ, అగళి మండలాల్లో ఇసుకతో కూడిన ఎర్రనేలలు ఉన్నాయి. వీటిని సారవంతమైన భూములుగా చెప్పవచ్చు. ఇవి

కర్ణాటక సరిహద్దులో వుండి ఎత్తైన పీఠభూమి ప్రాంతంలో విస్తరించివున్నాయి. కణేకల్లు, బొమ్మనహళ్ళి, విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, గుత్తి, పామిడి, గుంతకల్లు, పెద్దవడుగూరు, యాడికి, తాడిపత్రి, ఎల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు మండలాలలో నల్లరేగడినేలలు విస్తారంగా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో సుమారు 90 వేల హెక్టార్ల భూమి వ్యవసాయానికి పనికి రాకుండా చవుడు భూమిగా వుంది.

**1.12 భూ వినియోగం :**

అనంతపురం జిల్లా మొత్తం భూ విస్తీర్ణం 19.13 లక్షలహెక్టార్లు. ఇందులో 9.75 లక్షల హెక్టార్లు వ్యవసాయానికి అనుకూలంగా వుంది. ఇందులో 7.95 లక్షలహెక్టార్లు వర్షాకాలం(ఖరీప్)లో, 1.80లక్షలహెక్టార్లు రబీ కాలంలో సాగవుతుంది. 15శాతం(1.37లక్షలహెక్టార్లు) సాగుభూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యంవుంది. 17.32శాతం కాలువలు, 1.36శాతం చెరువులు, 70.83శాతం బోరుబావులు, 10.02శాతం బావులు, 0.42శాతం ఇతరత్ర నీటిపారుదల సౌకర్యాలు వున్నాయి.

**1.13 పంటలు :**

అనంతపురం జిల్లాలో పంటలు ఎక్కువగా రుతుపవనాలమీద ఆధారపడి వుంటాయి. నల్లరేగడి భూములు తేమను ఎక్కువ రోజులు నిలుపుకోగల సామర్థ్యాన్ని కలిగివుంటాయి. ఈ భూముల్లో శనగలు, సజ్జలు, ధనియాలు, జొన్నలు, పొద్దుతిరుగుడు, పత్తివంటి పంటల్ని పండిస్తారు. ఎర్రనేలల్లో పండించే ప్రధానమైన పంట వేరుశెనగ. ఇది పూర్తిగా వర్షాధారమైంది. మొత్తం భారతదేశంలోనే ఈ జిల్లా వేరుశెనగ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. వేరుశెనగలో పెసలు, అలసందలు, ఆముదాలు, అనుములు, కందులు, నువ్వులు అంతర పంటలుగా వేస్తారు. వాణిజ్య పంటలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఈ జిల్లాలో సాములు, కొర్రలు, ఉలవలు, సజ్జలు వంటి తృణధాన్య పంటలు కనుమరుగైపోయాయి. తక్కువ శాతం భూమిలో వరి, అరటి పంటలను పండిస్తారు. బొప్పాయిని వాణిజ్య పంటగా ఇటీవల వేస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలో బొప్పాయిని పరెంకాయ అని పిలుస్తారు. పట్టు పరిశ్రమకు దోహదకారి అయిన మల్బరీసాగువల్ల ఈ ప్రాంతానికి రాష్ట్రంలో మంచి పేరు వచ్చింది. ధర్మవరం ప్రాంతం పట్టుచీరల పరిశ్రమకు ప్రసిద్ధి చెందింది.

### 1.14 అడవులు :

దట్టమైన అడవులు అనంతపురం జిల్లాలోలేవు. జిల్లా విస్తీర్ణంలో 11శాతం వనసంపద ఉంటే అందులో 2.8శాతం మాత్రమే అటవీ ప్రాంతం ఉంది. అతి తక్కువ అటవీ ప్రాంతం ఉన్న జిల్లాలలో అనంతపురం ఒకటి. అందువల్లనే అనంతపురం జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ. 19వ శతాబ్ది చివరివరకు జిల్లా మొత్తం అపారమైన వృక్ష సంపద వుండేది. అందువల్ల ఎంతోమంది వృక్షశాస్త్రవేత్తలు జిల్లా అడవుల మీద పరిశోధనలు చేశారు. గుత్తి, బుక్కపట్నం, ముచ్చుకోట, తాడిపత్రి, గుట్టూరు(పెనుగొండ) అడవులలోని మొక్కల్ని సేకరించి వాటి హెర్బేరియం నమూనాలను కలకత్తా, డెహ్రాడూన్, కోయంబత్తూర్, మద్రాసు హెర్బేరియంలోనేకాక ఇంగ్లాండులోని రాయల్ గార్డెన్ లోను భద్రపరచినట్లు తెలుస్తుంది. జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధి ప్రబలుతూ ఉండడంతో దీనికి విరుగుడుగా చింత తోపులను ప్రతి గ్రామంలోనూ నాటించారు నాటి జిల్లా కలెక్టర్ థామస్ మన్రో. పచ్చారి, రోజ్ వుడ్, మంచిగంధం, బిల్లుడు, టేకు, దేవదారు, నల్లమద్ది, నీరుమద్ది, పలవరేణి, తుమికి, దిరిశెన, బట్టగెనుపు, వేప, తుమ్మ, కొండగోగు, కుంకుడు, మోదుగ, సోమిది, తపస్సి, ఆరె, తడ, తాని, ఊడుగ, అంకోలం, అందుగ, కొడిసె, రప్పాల, చిగర, పాపిడి, గాలిబుడగ మొదలగు చెట్ల జాతులు ఈ జిల్లాలో నేటికీ కనిపిస్తాయి.

### 1.15 కొండలు :

నాగసముద్రం కొండలు గుత్తికి పడమర ప్రారంభమై సుమారు 80 కి.మీ. పొడవున విస్తరించి వున్నాయి. గుత్తికి ఉత్తరాన ప్రారంభమైన ముచ్చుకోట కనుమలు 35 కి.మీ. దూరం వ్యాపించి తాడిపత్రి, యాడికి మండలాల దక్షిణాగ్రం వరకూ వ్యాపించి వున్నాయి. ధర్మవరం దగ్గర ప్రారంభమయ్యే మల్లప్ప కొండలు కర్ణాటక వరకూ విస్తరించి వున్నాయి. ధర్మవరానికి దక్షిణాన ప్రారంభమయ్యే పెనుగొండశ్రేణి హిందూపురం మండలంగుండా కర్ణాటకలోకి వ్యాపించి వుంది. రొళ్ల, అగళి మండలాలను మడకశిర శ్రేణులు ఉత్తర దక్షిణాలుగా విభజిస్తున్నాయి. ఇతర దక్కన్ పీఠభూమి మాదిరిగానే జిల్లా మొత్తం గుట్టలు, చిన్న చిన్న కొండలు అనేకం వ్యాపించి వున్నాయి. మల్లప్ప కొండలు 3002 అడుగులు, పెనుగొండ కొండలు 3091 అడుగులు, కుందుర్తి కొండలు 2996 అడుగులు, మడకశిర కొండలు 2936 అడుగుల ఎత్తులో ఉన్నాయి.

**1.16 ఖనిజాలు :** అనంతపురం జిల్లాలోలభించే ముఖ్యమైన ఖనిజాలు బెరైటీస్, కోరండం, ముడిఇనుము, స్టాటైట్, సున్నపురాయి, గ్రీన్ క్వార్జ్, బంగారం వంటి లోహాలు, కింబర్ లైట్ ఖనిజంద్వారా వజ్రాలు లభిస్తున్నాయి.నల్లనాపరాయి, డిటర్జెంట్ లకు ఉపయోగపడే సోప్ స్టోన్ లు లభిస్తున్నాయి.

**1.17 పరిశ్రమలు:**

మొదటిసారిగా బంగారంకోసం 1984 మార్చిలో యప్పమానం గ్రామం వద్ద తవ్వకాలు ప్రారంభించారు. భారత్ గోల్డ్ మైన్స్ వారి అంచనా ప్రకారం అనంతపురం జిల్లాలో ప్రతి యేటా 287 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తున్నారు. నేటి వజ్రకరూర్ మండలం కొన్ని వందల సంవత్సరాలుగా వజ్రాల లభ్య ప్రదేశంగా పేరుగాంచినది. ఇక్కడ 1983-84లో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ఒక శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పి వజ్రాలను వెలికి తీస్తోంది. తాడిపత్రి ప్రాంతంలో సున్నపురాళ్లు, నల్లబండలు లభ్యమవడంతో ఆ ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమ, పాలిష్ బండల పరిశ్రమ, గ్రానైట్ శుద్ధి చేయు పరిశ్రమ, ఉక్కు కర్మాగారం, బీడీ పరిశ్రమలు ఉన్నాయి. తాడిపత్రి ప్రాంతంలో L&T సిమెంటు, పెన్నా సిమెంటు ఫ్యాక్టరీలు ప్రయివేటు రంగంలో అభివృద్ధి చెందాయి. ధర్మవరం పట్టు పరిశ్రమలకు, జౌళి పరిశ్రమలకు ప్రసిద్ధి. గత దశాబ్దకాలంగా ధర్మవరం తర్వాత యాడికి అనే ప్రాంతం పట్టు మరియు జౌళి పరిశ్రమలకు కేంద్రంగా ఉంది.

**1.18 చారిత్రక కట్టడాలు:**

అనంతపురం జిల్లా చారిత్రక ప్రదేశాలకు నిలయం. ఈ జిల్లాలో చారిత్రక ప్రదేశాలుగా కొండలపైన నిర్మించిన గిరి దుర్గాలు. ఈ జిల్లాలోని దుర్గాలలో గుత్తి, పెనుగొండ, రాయదుర్గం, ఉరవకొండ, మడకశిర, రత్నగిరి ముఖ్యమైనవి. విజయనగర సామ్రాజ్య కాలంలో రాజకుటుంబీకుల వేసవి విడిదిగా పెనుగొండ దుర్గంలోని గగనమహల్ ను ఉపయోగించారు. ఇక్కడ రామాయణ, భారత కథలకు సంబంధించిన శిల్పాలు అధికంగా కన్పిస్తాయి. అనంతపురం జిల్లాలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు అధికం. ఇవి చాలా పురాతనమైనవి. కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అనేక ప్రాంతాల వారికి కూడావిశిష్టమైనవి. తాడిపత్రిలోని బుగ్గరామలింగేశ్వర ఆలయం, చింతల వేంకట రమణస్వామి ఆలయం, పెన్న అహోబిళం, హేమావతి, పెనుగొండ, కసాపురం, వేమన సమాధి, రత్నగిరి, ఆలూరుకోన, కటారుపల్లి, శ్రీకైలాసం, వీరాపురం, కుంబకర్ణ,

జంబూద్వీపచక్రం మొదలగునవి అనంతపురం జిల్లాలోని ముఖ్యమైన దర్శనీయ ఆధ్యాత్మిక స్థలాలు. పెనుగొండలో జరిగే బాబయ్య పరస, గూగూడులో జరిగే మొహరం పండుగ విశేష స్పందన కలిగించే మతసామరస్య ఉత్సవాలు. లేపాక్షి శిల్పకళలకు నిలయం. నాట్యమండపంలో బ్రహ్మమద్దెల, తుంబురుడు వీణ,సూర్యుడు నాదస్వరం వాయిస్తుండగా భృంగేశ్వర, రంభ, నృత్య ప్రదర్శన దృశ్యాలు వర్ణనాతీతం. లేపాక్షిలోని రాతిబసవన్న శిల్పం సజీవ దృశ్యంగా కన్పిస్తుంది. కదిరి సమీపంలోని గూటిబైలు గ్రామంలో ప్రపంచంలోనే అతి పెద్దదయిన తిమ్మమ్మ మర్రిమాను కన్పిస్తుంది. ఈ మాను సుమారు 550 సంవత్సరాలకు పైబడినదని చరిత్ర. ఈ చెట్టుకి 1100 ఊడలు కలిగి 5.2 ఎకరాల విస్తీర్ణంతో వ్యాపించిఉంది. ఇది 1989లో గిన్నీసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానాన్ని పొందింది.

**1.19 పూర్వ చరిత్ర :**

నేటి అనంతపురం జిల్లాకు చెందిన అనేక ప్రాంతాల్లో కొన్ని లక్షల సంవత్సరాలనుండి మానవులు జీవించారు అనడానికి చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వశిలాయుగం నాటికే ఇక్కడ జనజీవనం జరిగిందని ప్రఖ్యాత చరిత్రకారుడు, పురాతత్వశాస్త్రవేత్త అయిన రాబర్ట్ బ్రూస్ ఫ్రూట్ నిర్ధారించాడు[1]. ప్రాచీన శిలాయుగానికి చెందిన మానవుడు వాడిన పనిముట్లను విడసనకల్లుకు పశ్చిమాన ఉన్న కొండల్లో కనుగొన్నారు. ఈ జిల్లాలో విస్తృతంగా పర్యటించి జరిపిన తవ్వకాలలో 23 ప్రాంతాలలో నవీన శిలాయుగానికి చెందిన పనిముట్లను గుర్తించారు. ఇవి వజ్రకరూరు, ఉరవకొండ, గుంతకల్లు, పెనుగొండలోని భోగసముద్రం, జంబులదిన్నె మొదలగు ప్రాంతాలలో లభ్యమయినఆధారాలున్నాయి. గుంతకల్లు రైల్వేజంక్షన్ ప్రాంతంలో బ్రూస్ ఫ్రూట్ స్నేహితుడైన కోర్ నెలియస్ కార్ద్యుకు నవీన శిలాయుగంనాటి మానవుడు ఉపయోగించిన చెక్కదువ్వెన(wood comb) లభించినట్లు బ్రూస్ ఫ్రూట్ రచనలు చెబుతున్నాయి. కోర్ నెలియస్ కార్ద్యు సేకరించిన అమూల్యమైన చారిత్రక సంపద చెన్నై పురావస్తు మ్యూజియంలో నేటికీ భద్రంగా వుంది. 'బ్రూస్ ఫ్రూట్ పరిశోధనలవల్లే అనంతపురం జిల్లా భౌగోళిక నిర్మాణం గురించి మిగతా ప్రపంచానికి తెలిసింది'[2] కళ్యాణదుర్గం, కంబదూరు వంటి పరిసర ప్రాంతాల్లో ప్రోటోహిస్టారిక్ కాలానికి (***Betweenprehistaric and histaric are called proto histaric period***) చెందిన మానవ మనుగడకు సంబంధించిన కొన్ని ఆధారాలు లభిస్తున్నాయి. ఆనాటి మానవుల సమాధులు ఈ ప్రాంతాల్లో వున్నాయి. వీటిని నేటితరం

మానవులు 'రాక్షస గూళ్లు లేదా రాకాసి ఊళ్లు'గా పిలుస్తున్నారు. వీటి ఆధారంగా ప్రాచీన కాలంనుండే ఇక్కడ మానవసంచారం ఉన్నట్లు తెలుస్తుంది.

**1.20. జిల్లాను పరిపాలించినరాజులు:**

చారిత్రకయుగం ప్రారంభమైన తర్వాత ఈ జిల్లాను పాలించిన మొదటి రాజులు మౌర్యులనేవిషయాన్ని గుత్తి వద్ద అశోకుడు వేయించిన ఎర్రగుడిపాడు శాసనం తెలియజేస్తుంది. మౌర్యసామ్రాజ్య పతనానంతరం ఈ ప్రాంతాన్ని వీరి సామంతులు శాతవాహనులు పాలించారు. శాతవాహనుల అనంతరం పల్లవులు కంచి నుండి కృష్ణాతీరంవరకు ఉన్న ప్రాంతాన్ని తమ ఏలుబడిలోకి తెచ్చుకున్నారు. వీరి సామంతులైన కదంబులను ఇక్కడికి తెచ్చుకున్నారు. తదనంతరం వీరిద్దరి మధ్య యుద్ధాలు ప్రారంభమయ్యాయి. దీనిని అదునుగా భావించి 'కొంగు'(తమిళనాడులోని సేలం ప్రాంతం) ప్రాంతం నుండి వచ్చిన పశ్చిమ గాంగులు ఈ ప్రాంతాన్ని ఆక్రమించి కదంబులను అణచివేశారు. హిందూపురం, పెనుగొండ ప్రాంతాలు వీరి ఆధీనంలో వుండేవి. పశ్చిమగాంగులకు సమకాలీనులైన 'నల' ప్రభువులు నలవాడి ప్రాంతాన్ని రత్నగిరి (మడకశిర)ని రాజధానిగా చేసుకొని పాలించారు. పశ్చిమగాంగులకు, ఇతరులకు జరిగిన ఘర్షణల్లో ఈ ప్రాంతం అనేకసార్లు చేతులు మారింది. క్రీ.శ. 6 వ శతాబ్దిలో పశ్చిమగాంగులమీద బాదామీ చాళుక్యులు విజయం సాధించడంతో రెండవ పులకేశి, ఒకటవ విక్రమాదిత్యుడు, విజయాదిత్యుడు, రెండవ విక్రమాధిత్యుడు, రెండవ కీర్తివర్మవంటి బాదామీ చాళుక్య రాజులు ఈ ప్రాంతాన్నిపాలించారు. తాడిపత్రి పరిసరాలైన కొట్టూరు,కోటిపల్లి, వీరారెడ్డిపల్లి, పెద్దపేటలవద్ద ఉన్న బాదామీ చాళుక్యుల శిలాశాసనాలు సామంతరాజులైన బాణులు కూడా ఈ ప్రాంతాన్ని పరిపాలించినట్లు తెలియజేస్తున్నాయి[3]. బాదామీ చాళుక్యుల పాలన అంతరించిన తర్వాత ఈ ప్రాంతాన్ని తిరిగి పశ్చిమగాంగులు ఆక్రమించారు. వీరి సామంతులైన నొలంబులు స్వతంత్రులై హేమావతి రాజధానిగా చేసుకొని మడకశిర, కళ్యాణదుర్గం,హిందూపురం ప్రాంతాలను దాదాపు రెండు శతాబ్దాలు పాలించారు. అందువల్లనే ఈ ప్రాంతాన్ని 'నొలంబవాడి' అని కూడా పిలుస్తారు[4]. ఈ రెండు శతాబ్దాల తర్వాత పశ్చిమగాంగులు నొలంబులను ఓడించి ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నారు. రాష్ట్రకూటులు పశ్చిమ గాంగులను ఆ తర్వాతకాలంలో ఓడించారు. రాష్ట్రకూటులసామ్రాజ్యం అస్తమించిన తర్వాత బాదామీ చాళుక్యుల వారసులైన పశ్చిమ చాళుక్యులు ఈ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. పశ్చిమ చాళుక్యులకు ఆగర్భ శత్రువులైన తంజావూరు చోళులతో పోరు

ప్రారంభమై, ఈ ప్రాంతం వీరిరువురి మధ్య కొన్నిసార్లు చేతులు మారింది. చోళులు తమ బంధువులైన రాజరాజనరేంద్రుని వంశావళికి చెందిన తూర్పు చాళుక్యులకు సహాయం చేస్తూ వుండటంవల్ల ఈ యుద్ధాలు వచ్చాయి. పశ్చిమ చాళుక్యుల పాలనలో ఉన్నప్పుడు కరికాళ చోళుని వంశస్థులైన తెలుగుచోళులు ఈ ప్రాంతాన్ని క్రీ.శ. 13వ శతాబ్దంవరకు పాలించారు. తర్వాత కాలంలో దేవగిరి యాదవులు, హోయసాలలు పాలించినప్పటికీ పాలన ఎక్కువకాలం కొనసాగలేదు. క్రీ.శ. 1336లో హంపీ కేంద్రంగా విజయనగర సామ్రాజ్యం ఏర్పడింది. సంగమ వంశానికి చెందిన మొదటి బుక్కరాయలు పెనుగొండ, గుత్తి ప్రాంతాలను జయించి ఆ కొండల మీద కోటలు నిర్మించి శాంతి భద్రతలు కాపాడటానికి కృషిచేశారు. అనంత చిక్కఒడయారు ఈ దుర్గాల నిర్మాణాన్ని చేపట్టాడు. బుక్కరాయలు తర్వాత రెండవ హరిహరరాయలు, ఇతని తర్వాత మొదటి దేవరాయలు విజయనగర సింహాసనాన్ని అధిష్టించారు. సంగమవంశంలో రెండవదేవరాయలు, మల్లికార్జునుడు పాలించారు. మల్లికార్జునుడి కాలంలో విజయనగరసామ్రాజ్య పతనం ప్రారంభమైంది. తదనంతరం సాళువ వంశస్థులు, తుళు వంశస్థులు పాలించారు.

విజయనగర సామ్రాజ్యాన్ని 1485లో సాళువవంశస్తుడైన సాళువనరసింహుడు హంపీని రాజధానిగా చేసుకొని పాలన సాగించారు. తిమ్మభూపతి, ఇమ్మడి నరసింహరాయలు ఈ వంశస్తులు.ఇమ్మడి నరసింహరాయల సేనాని తుళువ నరసనాయకుడు ఇమ్మడి నరసింహున్ని పెనుగొండలోరాజకీయబందీగా చేసి పాలించాడు. నరసనాయకుని కుమారుడు వీరనరసింహుడు క్రీ.శ. 1505లో సింహాసనాన్ని ఆక్రమించి తుళువవంశాన్ని ప్రారంభించారు. తుళువ వంశస్థుడైన శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తులలో గొప్పవాడు. ఈయన 1509-1529 వరకు పాలించారు. శ్రీకృష్ణదేవరాయలు తర్వాత అచ్యుతరాయలు రాజ్యానికి వచ్చారు. వారసత్వ యుద్ధాలు జరిగాయి. క్రీ.శ.1565లో జరిగిన రాక్షసితంగడి యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం పతనమైంది. విజయనగర సామ్రాజ్య కాలంలో అనంతపురం సుభిక్షంగా ఉన్నట్లు నాటి కావ్యాలు, శాసనాలు తెలియజేస్తున్నాయి. విజయనగర సామ్రాజ్యాన్ని రాజ్యాలుగా విభజించారు. రాజ్యానికి అధిపతి 'దుర్గనాయకుడు'. ఈ రాజ్యాలలో అనంతపురంజిల్లాకు సంబంధించిన పెనుగొండ, గుత్తి, రాయదుర్గం, నిడిగల్లు భాగాలుగా ఉన్నాయి. పెనుగొండ రాజధానిగా తెలుగుదేశాన్ని శ్రీరంగరాయలు పాలించారు. పెనుగొండ 'విజయనగరపు చక్రవర్తులకు వేసవికాలమందలి చలువరాజధానిగా ఎంతో కాలమాశ్రయమిచ్చింది'[5]. రాజ్యాన్ని సీమలుగా,

ప్రతి సీమలుగా విభజింపబడివుండేది. దుర్గనాయకుడి తరపున పాలనా వ్యవహారాలు చూసేవారిని 'కార్యకర్తలు' అని పిలిచేవారు. ఈ కార్యకర్త రెవెన్యూ అధికారిగానూ, న్యాయాధికారిగానూ వ్యవహరిస్తాడు. గ్రామాలలో రెవెన్యూ లెక్కలు చూసేందుకు 'చావిడి' ఉండేది. ఇప్పటికీ అనంతపురంజిల్లాలో ప్రతి గ్రామంలో చావడి ఉంటుంది. విజయనగర రాజులకాలంలో పాలెగాళ్లు అనే సైనిక నాయకులు ఉండేవారు. ఆదాయాన్ని వసూలుచేయడం, శాంతిభద్రతలు కాపాడటంవంటి అత్యున్నధికారాలు వీరికి కల్పించబడ్డాయి. అనంతపురం జిల్లాలో ముఖ్యమైన పాలెగాళ్ల వ్యవస్థ నార్పల, తరిమెల, రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిమర్రి, పెనుగొండ ప్రాంతాల్లో ఉండేది. గ్రామాలలో కరణం, రెడ్డి, తలారి గ్రామ పరిపాలన చూస్తారు. వీరు ప్రభుత్వ ఉద్యోగులు. వీరేకాక వివిధ వృత్తులకు సంబంధించిన గ్రామసేవకులు ఉండేవారు. విజయనగర రాజులు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంతోపాటు బంజరు భూములను సాగుభూమిగా మార్చారు. అడవులు కొట్టి వ్యవసాయం చేసుకొనే వారికి భూములు కౌలుకిచ్చేవారు. వీరికి పన్నులవిషయంలో రాయితీలు ఇచ్చేవారు. నీటి పారుదల సౌకర్యాలమీద ప్రత్యేక శ్రద్ధ చూపించారు. అందుకు ప్రధాన కారణం నాటి రాజులు ఈ ప్రాంతంలో అవసరమైన చోటల్లా చెరువుల్ని తవ్వించి పైనుండి పారి వచ్చే నీటిని నిల్వచేశారు. మొదటి బుక్కరాయలు మంత్రి అనంతరస చిక్కఒడయారు. రెండవ హరిహరరాయల ఆస్థానంలో ఉన్న సంగమవంశ కులగురువు చంద్రభూష క్రియాశక్తి ఒడయారు. ఇతను పండితుడే కాదు గొప్ప ఇంజనీరు కూడా. వీరిద్దరూ చెరువుల నిర్మాణానికి కృషిచేశారని శాసనాలు తెలియజేస్తున్నాయి. క్రీ.శ.1364లో అనంతరస చిక్కఒడయారు అనంతపురం చెరువును బుక్కపట్నం చెరువును నిర్మించినట్లు శాసనాలు తెలియజేస్తున్నాయి. అనంతరస చిక్కఒడయారు పేరు మీదనే అనంతపురంపేరు ఏర్పడిందని డా. చిలుకూరి నారాయణరావుగారు తెలియజేశారు[6]. అనంతపురం విజయనగర చక్రవర్తులు బుక్కపట్నం, అనంతపురం, ధర్మవరం, సింగనమలచెరువు, పరిగిచెరువు, గుత్తిచెరువు మొదలగు అనేక పెద్ద, చిన్నచెరువుల్ని నిర్మించారు. నీటిపారుదల సౌకర్యాలు, వ్యవసాయాభివృద్ధికి చేసిన కృషి రాయలనాటి ముద్రను తెలియజేస్తున్నాయి. రాక్షసతంగడి యుద్ధానంతరం 1570 నుండి పెనుగొండ రాజధానిగా ఆరవీటి వంశీయులు

విజయనగర సామ్రాజ్యాన్ని పాలించారు. క్రీ.శ.1652లో తురుష్కులు, 1677లో శివాజీ, 1687లో ఔరంగజేబులు వశపరచుకున్నారు. 1723లో హైదరాబాదు పాలకుడుగా నిజాం ఉల్ ముల్క్ స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. 1746లో మైసూరు పాలకుడైన హైదరాలీ

మహారాష్ట్ర పాలకుడైన మురారీరావును ఓడించి ఈ జిల్లాను ఆక్రమించుకున్నాడు.[7] 1792లో హైదరాలీ కుమారుడు టిప్పుసుల్తాన్ ను మూడవ మైసూర్ యుద్ధంలో ఈస్టిండియా కంపెనీ ఓడించి నిజాంరాజ్యంలో కొంతభాగం కంపెనీ స్వాధీనం చేసుకుంది. 1800లో వెల్లస్లీ సైన్యసహకార పద్ధతి ప్రకారం బ్రిటీషు సైన్య ఖర్చులకొరకు హైదరాబాద్ నిజాం పాలకుడు కంపెనీవారికి ఈ ప్రాంతాన్ని దత్తత చేశాడు. బ్రిటీష్ వారు 1807లో దత్తమండలాల విభజన జరిపినపుడు అనంతపురం ప్రాంతాన్ని బళ్ళారిలో కలిపారు. క్రీ.శ. 1882లోబళ్ళారి ప్రాంతంలో కొంత భాగాన్ని వేరుచేసి అనంతపురం జిల్లాగా ఏర్పాటు చేశారు. 1910లో కడపజిల్లాలోని ఆమడుగూరు, తనకల్లు, నల్లచెరువు, ఓబుళదేవర చెరువు, నంబులపూలకుంట, తలుపుల, నల్లమాడ, ముదిగుబ్బ, కదిరి మొదలగు రెవెన్యూ మండల ప్రాంతాలనుఅనంతపురం జిల్లాలో కలపడం జరిగింది.

### 1.21 అనంతపురం జిల్లా సాహిత్యచరిత్ర:

సంస్కృత సారస్వతానికి ఆధారమైన అమరకోశాన్ని రచించిన అమరసింహుడు మడకశిరకు దగ్గరలో ఉన్న అమరాపుర ప్రాంతవాసి. విజయనగర సామ్రాజ్యంలోని అష్టదిగ్గజకవులలో ఒకరైన రామరాజభూషణుడు పెనుగొండ ప్రాంతానికి చెందినవారు. కదిరి ప్రాంతానికి చెందిన పాలవేకరి కదిరీపతి రచించిన 'శుక సప్తతి' అద్భుత కల్పనా వైచిత్రికి ఒక నిదర్శనం. కృష్ణదేవరాయ ఆస్థానంలో రాజకీయదురంధరుడు, మహామంత్రి తిమ్మరుసు గుత్తి ప్రాంతానికి చెందినవాడు. 'సాహిత్య తత్త్వము- శివభారత దర్శనము, కన్యాశుల్క నాటక కళ' అన్న రెండు గ్రంథాలలో తెలుగు సాహితీ విమర్శకు వరవడి దిద్దిన సాహిత్యకారులైన సర్దేశాయి తిరుమలరావు ఈ ప్రాంతంవారే. 'వదరుబోతు' పేరుతో వ్యాసాలు రచించిన పప్పూరు రామాచార్యులు అనంతపురంవాసి. ఆంధ్రనాటక పితామహునిగా పేరొందిన ధర్మవరం కృష్ణమాచార్యులు అనంతవాసి. బెర్నాడ్ షా చేత మన్ననలందిన మహానటుడు బళ్ళారిరాఘవ తాడిపత్రికి చెందినవారు. సాహిత్యరంగంలో, పత్రికారంగంలో విద్వాన్ విశ్వంపాత్ర మరువలేనిది. సంస్కృతం, పాళీ, ప్రాకృత భాషా కోవిదుడిగా ఎనలేని కృషిచేసిన తిరుమల రామచంద్ర అనంతపురం ప్రాంతం వారే. సాహితీ రంగంలో రాళ్ళపల్లి అనంతకృష్ణమాచార్యులు, పుట్టపర్తి నారాయణచార్యులు, పప్పూరురామాచార్యులు, ధర్మవరం కృష్ణమాచార్యులు, తిరుమల రామచంద్ర, రాళ్ళపల్లి గోపాల కృష్ణమాచార్యులు, బళ్ళారి శ్రీనివాసమూర్తి, సిరిపి

ఆంజనేయులు, కల్లూరు అహోబలరావు, జానుమద్ది హనుమచ్చాస్త్రి మొదలగువారు ఈ జిల్లాకి చెందినవారు కావడం విశేషం.

ఆధునికాంధ్ర కవిత్వానికి నాందిపలికిన కావ్యం శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి ముసలమ్మ మరణం, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా తనను తాను త్యాగం చేసినట్లుగా చెప్పబడుతున్న ముసలమ్మది ఈ ప్రాంతంలోని అనంతసాగరంలోని బుక్కరాయసముద్రం. 17వ శతాబ్దంలో రాజుల నిరంకుశత్వాన్ని, సాంఘిక మూఢాచారాలను నిరశించిన మరో అనంతరత్నం వేమన. స్వతంత్ర భారతదేశంలో ప్రథమ పౌరుడు భారత రాష్ట్రపతి. ఈ పదవిని అధిష్ఠించిన నీలం సంజీవరెడ్డి అనంతపురంజిల్లాలోని ఇల్లూరు ప్రాంతవాసి. రాయలసీమ రాజకీయ పితామహుడిగా పేరొందిన రాజకీయగురువు కల్లూరు సుబ్బారావు హిందూపురం ప్రాంతానికి చెందినవాడు. మొదటి జాతీయస్థాయి కాంగ్రెస్ మహాసభలలో పాల్గొన్న ప్రముఖులలో పట్టు కేశవపిళ్ళై, 'తాకట్టులో భారతదేశం' గ్రంథ రచయిత ప్రముఖ కమ్యూనిస్టు మేధావి తరిమెల నాగిరెడ్డి. జాతీయస్థాయిలో కమ్యూనిస్టు పార్టీకి చాలాకాలం సేవలందించిన నాయకుడు నీలం రాజశేఖరరెడ్డి, మాజీ అసెంబ్లీ స్పీకర్ కె.వి. వేమారెడ్డి మొదలగు ఎంతోమంది రాజకీయ ప్రసిద్ధులను అందించిన ఘనత అనంతపురం జిల్లాకు చెందుతుంది.

### 1.22 అనంతపురం జిల్లా సాహిత్య, సాంస్కృతిక సంస్థలు:

మన సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించే సంగీతం, సాహిత్యం, శిల్పంవంటి కళల్ని ప్రాచీనకాలంలో రాజులు పోషించేవారు. కానీ నేడు ప్రజాప్రభుత్వాలు ఏర్పడడంతో కళల్నిసంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై పడింది. ఈ బాధ్యతను వ్యక్తి కంటే కొంతమంది కలసి సంస్థగానో, సంఘంగానో ఏర్పడి నిర్వర్తించడం సులువైంది ఈ దృష్టితో అనంతపురం జిల్లాలో సాహిత్య సంస్థల కృషి పేర్కొనదగింది. వీటిలో ముఖ్యమైనవి. కళాజ్యోతి – ధర్మవరం(1880 – 1900), శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల – హిందూపురం(1931), లలిత కళాపరిషత్తు – అనంతపురం(1956), సామ్యవాద సాహిత్య సమితి – కదిరి(1969), జిల్లా రచయితల సంఘం – అనంతపురం(1972), రాయల కళాగోష్ఠి – అనంతపురం(1973), చైతన్య కళా భారతి – రాయదుర్గం(1977), అనంత కళాపీఠం – అనంతపురం(1988), అనంత సాహితీ – గుత్తి(1979), ఘనగిరి సాంస్కృతిక మండలి – పెనుగొండ(1992), కళావాహిని – కళ్యాణదుర్గం(1989) ఇలా అనంతపురంజిల్లా ఎన్నో ప్రాచీన కట్టడాలకు, సాహిత్య సంస్కృతి సంప్రదాయాలకు, రాజకీయాలకు, ప్రకృతివనరులకు నిలయంగా ఉందని చెప్పవచ్చు. తరతరాలుగా ఎంతో ప్రసిద్ది చెందిన అనంతపురం జిల్లా నేటికీ తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ చరిత్రలో మనుతోంది

**సూచికలు:**

1. సత్యనారాయణ కంభంపాటి, ఆంధ్రుల సంస్కృతీ చరిత్ర – పుట.5

2. అనంతచరిత, 2002 – పుట.2

3. ప్రసాదరావు పి.వి.కె. ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర – పుట. 125 –126

4. ప్రసాదరావు పి.వి.కె. ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర – పుట. 127–128

5. అనంతదర్శిని – రాయలనాటి అనంతపురంజిల్లా – పుట.12

6. చిలుకూరి, నారాయణరావు. ఆంధ్రభాషా చరిత్ర – పుట.5

7. అప్పారావు, గురజాడ. హండే అనంతపురం చరిత్ర – పుట. 20–80

## 2.0 మాండలికం – పరిచయం:

భావ వినిమయ సాధనం భాష. ప్రపంచంలో కొన్ని వేల భాషాజాతుల వారు నివసిస్తున్నారు.భాష విస్తృతమైంది, సార్వజనీనమైంది. భాష భావ ప్రసార సాధనమేకాక భాషా జాతికి సంస్కృతీ ప్రసార సాధనం కూడా. ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రాంతంలో నివసించినప్పటికి మాతృభాషా వర్గీయులందర్నీ ఏకీకృతం చేసి ప్రాతినిధ్యం వహించేది వారి భాష. ఆ భాషనే మాతృభాష అంటారు. సర్వసాధారణంగా ప్రతి భాష సార్వజనీనమైంది. అయినప్పటికీ ప్రజల వినియోగంలో అది దినదినాభివృద్ధి చెందుతూ, కాలగతిలో అనేక మార్పులకు, చేర్పులకూ, కూర్పులకూ, వార్పులకూ లోనవుతూ వుంటుంది. మార్పు భాషకి సహజగుణం. మాట్లాడే భాషకు త్వరితోచ్చారణ సులభోచ్చారణ సహజగుణం. నాగరక సమాజంలో భాషా వినియోగంతో భాషలు తమ స్థితిని అస్థిత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి మార్గంలో పయనిస్తుంటాయి.

వినియోగంలో భాష రెండు రకాలుగా ఉంటుంది 1. మాట్లాడే భాష 2. లిఖిత భాష. మాట్లాడే భాషకి పరిమితులు ఉండవు. లిఖిత భాష పరిమితులకు లోబడి ఉంటుంది. కాలానుగుణాంగా పరిమితులలో సడలింపులు చేసుకుంటూ భాష మార్పుకు లోనవుతూ స్థిరత్వం పొందుతూ ఉంటుంది. ఒక కాలంలో పొందిన స్థిరత్వం మరోకాలంలో అలాగే ఉండాలనే నియమం భాషకులేదు. ప్రతిసారి మార్పుకు లోనయినా భాషలోని మార్పుల్ని బేరీజు వేసుకుంటూ వ్యాకరించుకోవాలి. దీనిద్వారా భాషలో జరిగిన కాలానుగుణ మార్పులు తెలుసుకొనడానికి వీలుకలుగుతుంది. దురదృష్టవశాత్తు 18వ శతాబ్దం మొదలు తెలుగు భాషకు అటువంటి పరిశీలన క్రమానుగతంగా జరగలేదు. అందువల్ల రాసే భాషకీ మాట్లాడే భాషకీ మధ్య అంతరం అధికమైంది. 1855లో చిన్నయసూరిచే లిఖితమైన బాలవ్యాకరణం పూర్తిగా ప్రాచీన కావ్య భాషా స్వరూపంలోని వ్యాకరణాంశాల చర్చతో నిండింది. నాటినుండి నేటివరకూ అదే పరమ ప్రామాణికమన్నట్లుగా తెలుగు సమాజం భావిస్తుంది. సమగ్ర వ్యాకరణ గ్రంథంగానీ, సమగ్ర నిఘంటువుగానిలేని భాషగా నేటికీ తెలుగు నిలిచిఉంది.

1907లో అంకురార్పణ జరిగిన వ్యావహారిక భాషోద్యమం 1970 వరకూ అంచెలంచెలుగా విజయం సాధించింది. అప్పటినుండి వ్యవహారికభాషలోని

వ్యాకరణాంశాలపైన, వ్యవహారభాషలోని పదాలపైన పరిశీలనలు పరిశోధనలు ప్రారంభమైనాయి. ఆ దశలోనే వ్యవహార భాషలోని ప్రాంతీయ, సాంఘిక, చారిత్రక వైవిధ్యాలను గ్రహించడం జరిగింది. దీనితో మాండలిక అధ్యయనం ప్రారంభమైంది.

భాషా శాస్త్రంలో ఒక విభాగమైన సామాజిక భాషా పరిశీలనలో మాండలిక అధ్యయనం ఒక అంశం. ప్రాంతీయ సాంఘిక అస్తిత్వాల పోరాటంలో భాష ప్రధాన పాత్ర వహించసాగింది. అప్పటినుండి రచనా రంగంలో మాండలికం ప్రవేశించింది. తెలుగు సమాజంలో మాండలికానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన సాహిత్య ప్రక్రియ కథాసాహిత్యం. ఇప్పటివరకు ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి ప్రాదేశిక వ్యవహార రూపాలతో నిండిన కథాసాహిత్యం గత 20 సంవత్సరాలనుండి నిండుగా వస్తూనేవుంది. 20వ శతాబ్దం చివరి దశకంనుండి పరిశోధనా రంగంలో మాండలిక అధ్యయనం ప్రధాన పాత్ర వహించింది.

**మాండలికం అంటే:**

వ్యవహార భాషా వినియోగ వైవిధ్యాన్ని *W.N. Francis* తన *Dialectology* అను గ్రంథంలో మూడు భాగాలుగా పేర్కొన్నారు. 1. వైయక్తిక వాగ్భేదం(Ideolect) 2. మాండలికం(Dialect) 3. శైలి(Style)

1. **వైయక్తిక వాగ్భేదం(Ideolect)** :

ప్రపంచంలో ఏ ఇద్దరు వ్యక్తులు ఒకలా మాట్లాడరు. ఒక వ్యక్తి మాట్లాడే పద్ధతి మరొకవ్యక్తి మాట్లాడే పద్ధతికి భిన్నంగా ఉంటుంది. ఇవి ఆ వ్యక్తి వైయక్తిక భాషా వినియోగ భేదాల్ని తెలియజేస్తాయి.

**2. మాండలికం(Dialect) :**

భాషా వైవిధ్యం ఇద్దరు వ్యక్తుల మధ్యకాక ఒక భాషా జాతికి చెందిన రెండు సమూహాలమధ్య ఉన్నప్పుడు దాన్ని మాండలికంగా పేర్కొనవచ్చు. వైయక్తిక వాగ్భేదాల సమస్తరూపాల్ని మాండలికం అంటారు.

**3. శైలి (Style) :**

వ్యక్తికీ వ్యక్తికీ వైయక్తిక వాగ్భేదం ఉన్నప్పటికీ అదే వ్యక్తి వేరువేరు పరిస్థితుల్లో వేరు వేరు విషయాలగురించి ప్రత్యేక పద్ధతుల్లో మాట్లాడడం సహజం. ఆ పద్ధతుల్లో ఉండే వైవిధ్యాన్ని శైలి అంటారు

**2.1 భాష – మాండలికం:**

అభివృద్ధి చెందుతున్న భాషల వినియోగవిస్తృతి, పరిధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో భాషలో అనేక రకాలు ఏర్పడుతుంటాయి. అవి పరిపాలనాభాష, రచనా భాష, వ్యవహారభాష, జనమాధ్యమ భాష మొదలైనవి. ఇవన్నీ భాషా వినియోగంలో భాగస్వామ్యం వహిస్తాయి. ఇవికాక వ్యవహార భాష, ప్రమాణభాష, మాండలికం అని భాషా వినియోగ భేదాలున్నాయి. ప్రయోగ విస్తృతిని బట్టి భౌగోళిక స్థితిగతులనుబట్టి, శీతోష్ణస్థితినిబట్టి, కాలాంతర గతినిబట్టి, ఆర్థిక మరియు సాంఘిక స్థితినిబట్టి వ్యవహారభాషలో అనేక అంతరాలు కన్పిస్తుంటాయి. ఈ అంతరాలనే ఉపభాష, మాండలికం అని పలు పేర్లతో పిలుస్తుంటారు.

భాషలో వైవిధ్యం ఏర్పడ్డప్పుడు ఆ వైవిధ్యాల సమాహార రూపాన్ని ప్రత్యేక భాషగా పేర్కొనకుండా, దాన్ని మాండలికమని వ్యవహరించడంలో ఔచిత్యాన్ని తెలుసుకోవాలంటే భాష – మాండలికాల సంబంధాన్ని పరిశీలించాలి. నిజానికి ఏది భాష? ఏది మాండలికం? అని తేల్చిచెప్పడం కష్టమవుతుంది. ఒక్కో మాండలికం పరిణామక్రమంలో భాషగా రూపొందుతుంది. ఉదాహరణకి ఒకే మూలకంగా ఉన్న మూల ద్రావిడభాష వినియోగ విధానంలో అనేక మాండలికాలు ఏర్పడి తదనంతర కాలంలో ఆ మాండలికాలమధ్య పరస్పర అర్థావగతిని కోల్పోవడం వల్ల ప్రత్యేక భాషలుగా విడివడినాయని ద్రావిడ భాషలపై జరిగిన తులనాత్మక అధ్యయనాలు తెలుపుతున్నాయి.

ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్నప్పుడు ఒకరు మాట్లాడే పదాలు, పదాంశాలు మరొకరికి అర్థంకాని పక్షంలో వారిద్దరూ వేరు వేరు భాషలు మాట్లాడుతున్నారని అర్థం. అలాగాక ఒకే భాషను ఇద్దరు వ్యక్తులు మాట్లాడుతున్నప్పుడు వారి వ్యవహార వైవిధ్యంవల్ల ఒకరి వ్యవహారంలోని మాటలు, ప్రత్యయాల ప్రయోగం వేరుగా ఉండి పరస్పర భావవ్యక్తీకరణ తేలికగానో, కష్టంగానో జరుగుతున్నప్పుడు వారు ఒకే భాషకున్న వేరు మాండలికాలు మాట్లాడుకుంటున్నారని అర్థం. అంటే ఒకే భావాన్ని అందించే పదస్వరూపంలో, వినియోగించే వ్యాకరణాంశాల ఉచ్చారణలో వైవిధ్యం ఉన్నప్పటికీ పరస్పర అర్థావగతి లోపించకుండా వినియోగ భాష అవగాహన కల్గిస్తుంటే ఆ వ్యవహారం మాండలికం అని చెప్పవచ్చు.

నిత్యవ్యవహారంలో ప్రతి ఒక్కరు మాండలికం వినియోగిస్తారు. మాండలిక భాష ప్రత్యేకమైందీ కాదు, ప్రాచీనమైందీకాదు, అనాగరికమైందీ కాదు. మాండలికమంటే ఇద్దరు

వ్యవహర్తలమధ్య జరిగే భాషా వ్యవహార వైవిధ్యం. సాంఘిక నేపథ్యం ప్రతి ఒక్కరి భాషలోనూ పదజాలం, ఉచ్చారణ, వ్యాకరణాంశాల వైవిధ్యాన్ని పట్టి చూపుతుంది. అలాగే భౌగోళికంగా ఇది ఇతర ప్రాంతాల వ్యవహారశైలికి భిన్నంగా ఉంటుంది. ఇవన్నీ ప్రధాన భాషలో అంతర్భాగమే కాని ఏ విషయంలోనూ దేనికీ ఏదీ ఎక్కువా కాదు తక్కువా కాదు. మాండలికాలు మంచివి చెడ్డవి అన్నవి లేవు. బాగుంటాయి, బాగుండవు అనీ లేవు. ఇది తప్పు అది ఒప్పు అనీ చెప్పలేము. ఇవన్నీ ఒకే భాషలో ఉన్న అంతర్భాగాలు[2]

**2.2 మాండలికం నిర్వచనాలు :**

ఆచార్య జి.ఎన్ రెడ్డిగారి ఇంగ్లీషు తెలుగు నిఘంటువులో Dialect అనేపదానికి ''మండల, వృత్తి,వర్గాదుల ప్రత్యేకమగు పదజాలం, ఉచ్చారణ, జాతీయంగల భాష, భాషా ప్రభేదం, మాండలిక భాష''లు అని చెప్పారు.

బ్రౌణ్య ఇంగ్లీషు – తెలుగు నిఘంటువులో Dialect అనే పదానికి(the form of idiom of a language) భాషాభేదము, మాట్లాడేతీరు, రీతి, వైఖరి, సరణి సమానార్థాలుగా ఉన్నాయి.

ఇంగ్లీషులో DIALECT అనే పదానికి సమానార్థకంగా తెలుగులో మాండలికం అనే పదం వ్యవహారంలో స్థిరపడింది. Encyclopaedia Britanica లో మాండలికం అంటే *A Dialect is a variety of Language. The word came from the Ancient Greek dialekto discourse, language, dialect ''which is derived from dialegesthai to discourse talk''. Dialect* అనే పదం గ్రీకు నుంచి తీసుకోబడింది. గ్రీకు భాషలో మాండలికమంటే ప్రాంతీయ భాషా భేదం మాత్రమే. కానీ ఫ్రెంచి, ఇంగ్లీషు భాషల్లో దానికి అర్థ విస్తృతి కలిగింది. ప్రాంతీయ భేదాలనేకాకుండా సామాజిక వైరుధ్యాలవల్ల ఏర్పడ్డ భాషా వైవిధ్యాన్నికూడా మాండలికంగానే భావించడం జరిగింది. తెలుగులోకూడా ఈపద్ధతినే అనుసరిస్తున్నాం[3]

*Dialect* అనగా *''A regionally or socially distinctive VARIETY of language, identified by a particular set of WORDS and GRAMMATICAL STRUCTURES......Any language with a reasonably large number of speakers will develop dialects; especially if there are geographic barries separating groups of people from each other or if there are divisions of social class''*[4]

ఒక ప్రాంతంలో లేదా భిన్న సామాజిక వర్గాలమధ్య ఉచ్చారణలోనూ, వ్యాకరణస్థాయిలోనూ, పదస్థాయిలోనూ ఏర్పడిన భాషా వైవిధ్యం మాండలికం అని చెప్పవచ్చు.

ఏ భాషా సమాజంలోనైనా అధిక సంఖ్యాకులైన వ్యవహర్తలు మాండలికాన్ని వృద్ధి చేస్తారు. ప్రత్యేకంగా చెప్పాలంటే భౌగోళిక కారణాలవల్ల ఇవి ఏర్పడుతుంటాయి. అంతేకాక ఒకే భాషా జాతికి చెందిన ప్రజల మధ్య సాంఘిక వైవిధ్యంఉంటే మాండలికం ఏర్పడుతుంది.

*''variety of a language spoken by a group of people and having features of Vocabulary, grammar, and/or pronounciation that distinguish it from other varieties of the same language. Dialects usually develop as a result of geographic, social, political or economic barriers between groups of people who speak the same language. When dialects diverse to the point that they are mutually incomprehensible, they become language in their own right''*[5]

అంటే ఒక భాషకు చెందిన కొన్ని సమూహాల పదజాలం, వ్యాకరణం, ఉచ్చారణలో వైవిధ్యాన్ని కలిగి భేదిస్తున్నప్పుడు దానిని మాండలికం అంటారు. దీనికి అనేక కారణాలుంటాయి. ఒకే భాషను మాట్లాడే భిన్న సమాజాలమధ్య ప్రాంతం, రాజకీయం, ఆర్థికం అనే అసమానతలు మాండలికం ఏర్పడడానికి కారణం కావొచ్చు. ఒక స్థాయిలో మాండలికాల మధ్య అర్థావగాహన అసాధ్యం అయినపుడు అది ప్రత్యేక భాషగా మారుతుంది. ఈ అసమానతల మధ్య ఏర్పడిన మాండలికాల మధ్య ఉన్న వ్యవహార వైవిధ్యం పరస్పరం అవగాహన కోల్పోయినపుడు ప్రత్యేక భాషలుగా అస్థిత్వం పొందుతాయి.

*''A form of a language distinguished from other forms of the same language by pronounciation, grammar or vocabulary. It may be regional, social or occupational ( a regional form of a language esp as distinguished from the standard or literary language) a language in relation to the family to which it belongs''*[6]

ఒక భాషలోని ఉచ్చారణ, వ్యాకరణాంశాలు లేదా పదజాలంలోని భిన్న రూపాలమధ్య గల విలక్షణతే మాండలికం. ఈ విలక్షణత ప్రాంతీయంగాగానీ, సాంఘికంగాగానీ, వృత్తిపరంగాగానీ సాన్నిహిత్య సంబంధం గలిగి ఒకే భాషలో అంతర్భాగంగా ఉంటూ దానికి సంబంధించిన భాషా కుటుంబంతో దగ్గరి బంధం కలిగి ఉంటుంది.

‘‘మండలమనగా గుంపు లేక రాశి, ఒక జాతి జనులకుగాని ఒక సంఘంయొక్క విభాగాన్ని మండలం అంటారు. అట్టి మండలంలో ఉన్నదే మాండలికం. అట్టి భాషా విశేషాన్ని మాండలిక భాష అంటారు’ [7]

‘‘ఒక తల్లి కడుపున పుట్టిన బిడ్డలలోనే ఒక్కొక్కరి వ్యవహారంలో ఒక్కొక్క వైయక్తిక పద్ధతి గోచరించవచ్చు. అటువంటి వైయక్తిక పద్ధతుల్లో సామాన్య లక్షణాలు కొన్ని ఒక వర్గంలోనో, ప్రాంతంలోనో గరిష్టంగా ఉండేవాటినన్నింటిని కలిపి మాండలికం’’[8] అంటారు.

‘‘ఒక్కొక్కరు మాట్లాడే తీరులో ఒక్కొక్క విలక్షణత కన్పిస్తుంది. ధ్వనుల ఉచ్చారణలోనూ పదాల ఎంపికలోనూ పదబంధ నిర్మాణంలోనూ వాక్య స్వరూపంలోనూ, ఊనికలోనూ, కాకువులోనూ అర్థస్ఫూర్తిలోనూ ఒక్కొక్కరిలో ఒక్కొక్క ప్రత్యేకత కన్పిస్తుంది. ఈ విధంగా భిన్న రూపాల్లో భిన్న స్థాయిల్లో ఉన్న వాడుకలను ‘మాండలికాలు’ అని అంటారు. ప్రాంతీయతతోపాటు వర్గాన్నిబట్టి, వృత్తినిబట్టి, విద్యా సంస్కారాదులను బట్టి ఏర్పడ్డ వ్యవహార భేదాలన్నిటినీ ‘మాండలికాలు’ అంటారు’’[9]

‘‘స్థూల దర్శనానికి ఏ భాషయినా సమరూపంలో భాషిస్తుంది. సూక్ష్మంగా వివేచిస్తే అందులో అత్యల్పమైన అవాంతరభేదాలు గోచరించబోవు. ఈ అవాంతర భేదాలకు ఆశ్రయమైనదే మాండలిక భాష’’[10]

‘‘ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాలలోనూ, పదాల అర్థాలలోనూ భేదాలు ఉండి ఆ భాషలో రకాలు ఉంటాయి. ఒకే భాషకున్న ఇటువంటి రకాలని మాండలికం అంటారు[11]

‘‘పదజాలంలోగాని, ఉచ్చారణలోగాని, కొంత వైలక్షణ్యంగల ఒక మాండలికానికి చెందిన భాషనుగాని, ఒక భాషా శాఖనుగాని లేక ఒక మూల భాషకు చెందిన భాషనుగాని, ఒక వృతికో, వ్యాపారానికో చెందిన పరిమిత భాషనుగాని మాండలిక భాష’’[12] అంటారు.

‘‘ఉచ్చారణలో వాడే పదాల్లో, జాతీయాల్లో, సామెతల్లో, వ్యాకరణ రూపాల్లో వ్యవహార వైవిధ్యం కనిపిస్తుంది. ఈ వైవిధ్యాన్ని మాండలికం అంటారు. (మాండలిక శైలిలో భేదాలు – తెలుగు మౌళికాంశాలు’’[13]

‘‘ఒక భాషా సమాజంలో ఒకరి వ్యవహారం మరొకరి వ్యవహారానికి భేదం ఉంటుంది. ఈ భేదం చారిత్రకం, ప్రాంతీయం, సాంఘికం, జన్యుసంబంధంగా ఉంటుంది. ఇలాంటి వ్యవహార వైవిధ్యాలనే భాషలో మాండలికాలు అంటారు’’[14]

*‘‘Substandard, low status, often rustic form of language, generally associated with the peasantry, the working class, or other groups lacking in prestige’’*[15]

అప్రామాణికం, దిగువస్థాయి కలిగి గ్రామ్యమనిపించుకొనే భాష. కింది స్థాయివాళ్లు మోటుగా మాట్లాడే భాష.

*‘‘Form of language, particularly those spoken in more isolated parts of the world, which have no written form’’*[16]

ప్రధానంగా లిఖిత రూపం లేని భాష జానపదవ్యవహారంలో ప్రత్యేక జనసమూహాలలో ఇది మనగలుగుతుంది.

*‘‘Forms of speech with no corresponding written form, or those used by uneducated people are called dialects and contrasted with the true language of the literature and educated’’*[17]

లిఖితరూపం పొందనిది, నిరక్షరాస్యులు ప్రయోగించే వ్యవహార రూపాల్ని మాండలికం అంటారు. ఇది అక్షరాస్యుల భాషకి, లిఖిత భాషకి భిన్నమైంది.

*‘‘A regional or social variety of a language distinguished by pronounciation, grammar or vacabulary, especially a way of speaking that differs from the standard variety of the language’’* [18]

భౌగోళిక, సాంఘిక వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ ఉచ్చారణలోనూ, వ్యాకరణాంశాలలోనూ, పదజాలంలోనూ ప్రమాణభాషకు భిన్నంగా ఉండటం.

**మాండలిక విజ్ఞానం (Dialectology):**

*‘‘Branch of linguistics, which is the form of study of organisation and content of language as it is known and used by the native speakers’’*[19]

స్థానిక ప్రజల వ్యవహారంలో ఉండు భాషపై భాషా శాస్త్ర దృష్టితో చేయు పరిశీలనను మాండలిక విజ్ఞానం అంటారు.

*‘‘The study of permanent linguistic varieties within a language community’’*[20]

ఒకే భాషా సమూహంలోని భాషా వైవిధ్యాలపై జరిగే పరిశీలన

*‘‘A branch of sociolinguistics that studies the systematic varieties of a language ’’*[21]

సాంఘిక భాషాశాస్త్రంలో భాగమై ఖచ్చితమైన, క్రమబద్ధమైన వ్యవహార వైవిధ్యాన్ని తెలియజేసే శాస్త్రమే మాండలిక విజ్ఞానం.

పై నిర్వచనాల్నిబట్టి ప్రజల వ్యవహారంలోఉన్న ఏ భాష అయినా కాలక్రమేణ మార్పుచెందుతూ ఉంటుంది. ఈ మార్పు పదాలలోనూ, ప్రత్యయాలలోనూ, వాక్యనిర్మాణంలోనూ, పదాల అర్థాలలోనూ ఉంటుంది. ఈ మార్పును మనం ప్రాచీనభాషతో ఆధునికభాషను పోల్చి చూసినట్లయితే స్పష్టమవుతుంది. ఇలా కాలానుగుణంగా భాషలో మార్పులు రావడం సహజం. అంతేకాకుండా ఒకే కాలానికి చెందిన భాషలో వ్యవహార భేదాలువుండి వారి భాషా వ్యవహారంలో ప్రాంతాన్ని, కులాన్ని, వృత్తిని, విద్యార్హతలని అనుసరించి వ్యక్తులమధ్య భాషావినియోగ వ్యవహార భేదాలు ఉంటాయి. ఒకే భాషకున్న వ్యవహార భేదాల్ని మాండలికాలు అంటారు.

**2.3 మాండలికం – లక్షణాలు :**

ప్రాంతీయంగా ఒక మండలంలో వాడుకలో ఉన్న భాషేకాక వర్గాన్నిబట్టి, వృత్తిని బట్టి, విద్యా సంస్కారాలను బట్టి ఏర్పడ్డ భాషా వ్యవహార భేదాలన్నీ మాండలికాలే. భాష విస్తృత వ్యవహారప్రాంతానికి చెందినది. మాండలికం పరిమితప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. మాండలికం భాషలో అంతర్భాగం. మాండలికాలు వేరైనా ఆ మొత్తం మాండలికాలలో గల లక్షణాలన్నీ ప్రధాన భాషలో భాగ మౌతాయి. భాషా వ్యవహర్తలమధ్య పరస్పర అవగాహన కోల్పోకుండా ఉండటం.మాండలికం ప్రాంతీయ యాసను కలిగివుంటుంది.

భాష స్వతంత్రమనీ, మాండలికం అస్వతంత్రమనీ ***Olga Akhananove*** భావిస్తే భాషకి స్వయం ప్రతిపత్తి ఉంటుందని మాండలికానికి స్వయం ప్రతిపత్తి ఉండదని **Peter *Trudgill*** అభిప్రాయపడ్డారు [22]

'భాషకు సహజస్థితి మాండలికమే' అని మాక్స్ ముల్లర్ [23]

''ప్రధాన భాషాంతర్గతమయి పరిమిత ప్రదేశాన్నిబట్టిగాని, ఉపయోగిస్తున్న వర్గాన్ని బట్టిగానీ ఏర్పడిన ప్రధాన భాషతో సామీప్యాన్ని నిరూపిస్తూ స్వతంత్రమైన సారస్వతంగానీ, నాగరికతగానీ లేకపోవడం మాండలికం ముఖ్యలక్షణం''[24]

విలక్షణ రచనా సంప్రదాయం, స్వతంత్రమైన సారస్వతం, నాగరికతఉంటే ప్రమాణభాష అవుతుందనీ అవి లేనప్పుడు ప్రమాణ భాషలో భాగంగాఉండి మాండలికం అన్పించుకుంటుంది. ప్రమాణ భాషా సాహిత్యాల అభివృద్ధికి మాండలికం దోహదం చేస్తుంది.

**2.4 మాండలికాలు ఏర్పడడానికి గల కారణాలు :**

1. రాజకీయపరమైన యుద్ధాలు, ప్రకృతి వైపరిత్యాల కారణాంగా బ్రతుకు తెరువుకోసం సామూహికంగా ఏర్పడిన వలసలు.

2. విస్తృతమైన వ్యవహారప్రాంతం ఉండటం, ప్రాదేశికంగా భాషా వ్యవహారంలో ఏర్పడే అంతరత.

3. వివిధ వృత్తులవారు ఆయా ప్రాంతాలకే పరిమితంకావడంవల్ల వారు వినియోగించు వృత్తినిర్వహణ పదాలు, నిర్వహణ పద్ధతి, వృత్తిద్వారా ఉత్పన్నమగు వస్తువులకు పెట్టిన పేర్లు ప్రాదేశికంగా విలక్షణంగా ఉంటాయి.

4. నదులు, అరణ్యాలు, కొండలవల్ల ప్రజల మధ్య రవాణా సౌకర్యాలు లేనందున భాషా వ్యవహార వైవిధ్యం ఏర్పడటం.

5. శీతోష్ణస్థితి/వాతావరణ పరిస్థితులవల్ల వ్యక్తుల ఉచ్చారణలో స్వల్ప భేదాలు ఏర్పడి ఆ ఉచ్చారణ ఆయా ప్రాంతాలకే పరిమితంకావడం.

6. ప్రజలమధ్య భిన్నమైన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అసమానతలు ఉండటంవల్ల, అలవాట్లలోని వ్యత్యాసాలవల్ల మాండలికాలు ఏర్పడతాయి.

7. ప్రాచీనకాలంలో ప్రసార మాధ్యమాలు లేకపోవడంచేత సమాచార చేరవేతలో పరస్పర భాషా వినియోగం దూరం కావడం.

**2.5 తెలుగు మాండలికాల వర్గీకరణ:**

ప్రజల వ్యవహారంలో ఉన్న ఏ భాష అయినా కాలక్రమంలో మార్పు చెందుతూ ఉంటుంది. ఈ మార్పువల్ల భాషలో బహురూపత, వైవిధ్యం ఏర్పడతాయి. ఈ బహురూపతను భద్రిరాజు కృష్ణమూర్తిగారి సంపాదకత్వంలో వచ్చిన 'తెలుగుభాషా చరిత్ర' అను గ్రంథంలో మూడు విధాలుగా విభజించారు. అవి 1. చారిత్రకం 2. ప్రాంతీయం 3. సాంఘికం

**చారిత్రకం:**

కాలగతిలో భాషలో ఏర్పడిన వైవిధ్యాలను చారిత్రక మాండలికం అంటారు. భాషలో చారిత్రక మాండలికాన్ని పరిశీలించడానికి ముఖ్య ఆకరాలు ప్రాఙ్నన్నయ కాలంనుంచి ఆధునికకాలం వరకు లభ్యమవుతున్న లిఖిత భాష. తెలుగు శాసనాలతో ప్రారంభమై కావ్యాలుగా, ప్రబంధాలుగా మారి ఆధునికకాలంలో వచన శైలిలో అనేక ప్రక్రియలుగా రచనా భాష మనుతుంది. శాసనభాష నుంచి లభ్యమవుతున్న రచనా భాషను పరిశీలించి చూస్తే కాలక్రమంలో

భాషలో ఏర్పడిన అంతర భేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీటినే చారిత్రక మాండలికం అంటారు. చారిత్రక మాండలిక అధ్యయనంవల్ల పదస్వరూపంలోనూ, వ్యాకరణాంశాలలోనూ, అర్థవిపరిణామంలోనూ కాలానుగుణంగా వచ్చిన మార్పులు తెలుస్తాయి.

**ప్రాంతీయం:**

ఒకే కాలంలో ఒక ప్రాంతంలో వున్న వాడుకకు మరో ప్రాంతంలో ఉన్నవాడుకకూ పదాల్లోను, వ్యాకరణాంశాల్లోనూ తేడాలున్నప్పుడు దాన్ని ప్రాంతీయ మాండలికం అంటారు. ‘‘ప్రజల మధ్య వ్యవహార ప్రాబల్యం సన్నగిల్లడమే ప్రాంతీయ వ్యవహార భేదాలు ఏర్పడడానికి ప్రధాన కారణం. రాజకీయ సరిహద్దులు, నైసర్గిక సీమలు(అరణ్యాలు, పర్వతాలు, నదులు) భాషకు పొలిమేరలవుతున్నాయి. వాటికిరువైపుల ఉన్న వ్యవహర్తలు కలవడం, ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం తరచుగా జరగదు. ఒక ప్రాంతంలో వాడుకలో ఏర్పడ్డ నూతన శబ్దాలు, ధ్వనిపరిణామాలు ఆ ప్రాంతంలోనే వ్యాపించి సరిహద్దు తగిలినచోట ఆగిపోతాయి’’[25] అని భాషా శాస్త్రవేత్తలు ప్రాంతీయ మాండలికాలు ఏర్పడడానికి కారణాలు పేర్కొన్నారు. ఒకే భాషకు చెందిన భిన్న ప్రదేశాలలోని ప్రజలు సాంఘిక, సాంస్కృతిక సంబంధాలకై పరస్పరం వ్యవహార భాషలో మాట్లాడుకోవడం ద్వారా ప్రాంతీయ పదజాలం ప్రచారం కావడానికి ఉపయోగపడుతుంది. ప్రాంతీయ మాండలికాన్ని అనుసరించి వ్యవహర్తలు ఏ ప్రాంతానికి చెందినవారో తెలుసుకోవచ్చు.

**సాంఘికం:**

సమాజంలో ఉన్న ఆర్థిక, సాంఘిక వైవిధ్యాలే సాంఘిక/వర్గ మాండలికాలు ఏర్పడడానికి ప్రధాన కారణం. ప్రాంతీయ మాండలికాన్ని బట్టి వ్యవహర్త ఏ ప్రాంతానికి చెందినవాడో తెలుసుకున్నట్లే సాంఘిక/వర్గ మాండలికాన్ని బట్టి వ్యవహర్త సాంఘిక స్థాయిని కొంతమేరకు తెలుసుకోవచ్చు. సాధారణంగా సాంఘికమాండలికాలన్నీ ఆయా ప్రాంతాలకే పరిమితమై ఉంటాయి. వీటిని ఇలా వర్గీకరించవచ్చు.

1. కులం బ్రాహ్మణులు, అబ్రాహ్మణులు. అబ్రాహ్మణులలో అగ్ర వర్ణాలు, వెనకబడిన వర్గాలు, దళితులు, గిరిజనులు.
2. వృత్తిః వ్యవసాయం, చేనేత, కుమ్మరం, కమ్మరం, వడ్రంగం మొదలయినవి
3. వర్గం(ఆర్థిక పరిస్థితిననుసరించి) : సంపన్నులు, మధ్య తరగతి వారు, పేదలు

4. విద్యః చదువుకున్నవారు, చదువుకోనివారు. ఇవేకాకుండా జీవశాస్త్రానుసారంగా మరొక వర్గీకరణ చేయడానికి అవకాశం ఉంది .

**4. జీవశాస్త్రానుగుణంగా చేసిన మాండలిక విభజన :**

1. లింగభేదంతో స్త్రీలు పురుషులు

2. వయోభేదంతో పిల్లలు, నడివయస్కులు, వృద్ధులు అని వింగడించవచ్చు. వీరు వినియోగించు భాషలో కూడా వ్యవహార వైవిధ్యం ఉందని ఇటీవలి పరిశీలనలు తెలియజేస్తున్నాయి.

రాజకీయ సరిహద్దుల కారణంగా, నైసర్గికమైన అడ్డంకుల మూలంగా ప్రజలమధ్య వ్యవహార ప్రాబల్యం సన్నగిల్లడమే ప్రాంతీయ మాండలికాలు ఏర్పడడానికి కారణం. ప్రాంతీయ మాండలికాల గురించి తెలుగులో మొదటిసారిగా పరిశీలన చేసింది గ్రియర్ సన్. ఆయన మహారాష్ట్ర చాందా జిల్లాలకు వలసపోయిన తెలుగువాళ్లు(కోమట్లు), సాలెవాళ్ళు(సాలేవారీ), గోలర్లు(గోలారీ), ఇటుకపని చేసేవాళ్ళు(కామాఠీ), బెల్గాంజిల్లాలో దాసర్లు(దాసరీ), దేశదిమ్మర్లు(బేరాడీ), మాట్లాడే తెలుగుభాషల్ని ఉత్తర సర్కారుజిల్లాలలోని భాషతో పోలుస్తూ వాటిని తెలుగుకున్న మాండలికాలుగా గుర్తించారు. ఆ తర్వాత తెలుగుమాండలికాలపై భద్రిరాజుకృష్ణమూర్తిగారు వృత్తిపదకోశాలను శాస్త్రీయంగా తయారుచేసి ఆంధ్రరాష్ట్రాన్ని భాషావినియోగ వైవిధ్యపరంగా నాలుగు ప్రాంతీయ మండలాలుగా విభజించారు. [26]

అవి,

1. పూర్వ మండలం (శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలు)

2. దక్షిణ మండలం (చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు,నెల్లూరు, ప్రకాశం జిల్లాలు)

3. ఉత్తర మండలం (ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి,
నల్గొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలు)

4. మధ్య మండలం (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు)

ఆంధ్ర రాష్ట్రాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే తెలుగుజాతినంతటినీ పరిగణనలోకి తీసుకొని వారి వ్యవహార రూపాలను ప్రాదేశిక

మాండలికాలని వింగడించి చూడవలసిన అవసరం కన్పిస్తుంది. ఇలా చూసినపుడు తెలుగుభాషకు మరిన్ని ఉపమాండలికాలు ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తాయి. ఈ రకమైన వింగడింపు ద్వారా తెలుగుభాషా పరిశోధన జరిగినట్లయితే తెలుగుభాషా సమగ్ర స్వరూపాన్ని మరిన్ని కోణాలలో తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది.[27]

## 2.6 మాండలిక అధ్యయనం - ప్రయోజనాలు:

1. మాండలిక అధ్యయనం వలన వ్యవహర్త ఏ ప్రాంతానికి చెందినవాడో తెలుస్తుంది.
2. ఆయా ప్రాంతాల భాషల ఉనికి, విస్తృతి, పరిధులను తెలియజేస్తుంది.
3. భాష, సంస్కృతులపై ప్రాంతీయ సరిహద్దుల ప్రభావం ఎంతమేరకు వ్యాపించి వుంటుందో అవగతమవుతుంది.
4. పాచీన, ఆధునిక భాషల అధ్యయనంవలన కాలానుగుణంగా భాషలో వస్తున్న మార్పులను పరిశీలించవచ్చు.
5. ప్రాంతీయ వాడుక భాషలోని వ్యవహారపదజాలం గ్రంథస్తం చేయడంవల్ల పదసంపద పెరిగి భాషాభివృద్ధికి తోడ్పడుతుంది.
6. మాండలిక నిఘంటువు తయారుచేయడంవల్ల మాధ్యమికరంగంలో తక్షణావసర అనువాదాలకు నూతన పదబంధాలను, సమాసాలను ప్రాంతీయ పదజాలంనుండి తీసుకొని భాషను అభివృద్ధిపరచవచ్చు.
7. ఒక భావానికి తగినపదం ఒక మాండలికంలో ఉండి మరొక మాండలికంలో లేనట్లయితే ఆ మాండలికం వారు ఆ భావాన్ని వ్యక్తం చేయడానికి ఈ పదజాలాన్ని ఉపయోగించవచ్చు.
8. ఆధునిక భాషగా తెలుగును ప్రపంచస్థాయి భాషల్లో ఒకటిగా తీర్చిదిద్దుకొనే ప్రక్రియలో మాండలిక సంపదను పూర్తిగా వినియోగించవచ్చు.
9. ప్రాంతీయభాషలో రచయితలు రచనలు చేయడంవల్ల ఆయా ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు విశ్వవ్యాప్తమవుతాయి.
10. ఒక పదానికి వినియోగ భాషలో ఉన్న పర్యాయపదాలు, అర్ధచ్ఛాయలు గ్రహించవచ్చు.

## 2.7 తెలుగు మాండలికాలపై జరిగిన కృషి:

**మాండలిక వృత్తి పదకోశాలు:**

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆగష్టు 7, 1957 న స్థాపించబడి 1958లో మాండలిక వృత్తిపదకోశాలను తయారు చేయించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. భారతదేశంలోనే వృత్తి పద సేకరణకు తొలి ప్రయత్నమిది. మొదటి పదకోశం 1962లో వెలువడింది.(1972లో మలిముద్రణ పొందింది). 1991లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనమైంది. ఈ రెండు సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 9 వృత్తి పదకోశాలు వెలువడ్డాయి.

1.మాండలిక వృత్తి పదకోశం, వ్యవసాయం –1972 – ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

2. మాండలిక వృత్తి పదకోశం, చేనేత – 1971 – ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

3. మాండలిక వృత్తి పదకోశం, వాస్తు పదజాలం –1968 – బూదరాజు రాధాకృష్ణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

4. మాండలిక వృత్తి పదకోశం, కుమ్మరం – 1971 – ఆచార్య జి.ఎన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

5. మాండలిక వృత్తి పదకోశం, మత్స్య పరిశ్రమ –1991 – ఆచార్య తూమాటి దొణప్ప పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం

6. మాండలిక వృత్తి పదకోశం, వడ్రంగం –1997 – ఆచార్య జి.యన్. రెడ్డి పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

7. మాండలిక వృత్తి పదకోశం, కళలు – 1997 – బూదరాజు రాధాకృష్ణ పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం

8. మాండలిక వృత్తి పదకోశం, మేదర పరిశ్రమ –1992 – పోరంకి దక్షిణామూర్తి పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

9. మాండలిక వృత్తి పదకోశం, లోహకారవృత్తి -1991 – ఆచార్య జి. నాగయ్య పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

10.మాండలికవృత్తిపదకోశం, స్వర్ణకారవృత్తి–ఆచార్యజి.నాగయ్య ముద్రణలో ఉంది

**రావలసినవి:**

11. నీరా–సారా–బెల్లంపరిశ్రమ– ఆచార్య చేకూరి రామారావు

12. జంతువులు, పక్షులు, వేట –ఆచార్య కేతువిశ్వనాథ రెడ్డి

13. నాటువైద్యం–ఆచార్య జి.యన్. రెడ్డి (అకాల మరణంవల్ల ఆగింది)

**జిల్లాల వారీ మాండలిక పదకోశాలు :**

తెలుగు అకాడమీ 'తెలుగు మాండలికాలు' అనే పథకాన్ని బూదరాజు రాధాకృష్ణగారి నేపథ్యంలో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతిజిల్లాకు సంబంధించిన భాషావిశేషాల్ని, ఉచ్చారణ భేదాల్ని సేకరించి ఒక్కొక్క జిల్లాకు ప్రత్యేక గ్రంథంగా ప్రచురించడానికి పూనుకున్నారు. ఇంతవరకు

**కళింగాంధ్ర :**

తెలుగు మాండలికాలు–శ్రీకాకుళం జిల్లా–1985

తెలుగు మాండలికాలు–విశాఖ జిల్లా–1972

**కోస్తాంధ్ర :**

తెలుగు మాండలికాలు–గుంటూరు జిల్లా–1972

తెలుగు మాండలికాలు–నెల్లూరు జిల్లా–2003

తెలుగు మాండలికాలు–తూర్పు గోదావరి జిల్లా–2003

తెలుగు మాండలికాలు–పశ్చిమ గోదావరి జిల్లా–2004

తెలుగు మాండలికాలు–ప్రకాశం జిల్లా–2004

**తెలంగాణా :**

తెలుగు మాండలికాలు–కరీంనగర్ జిల్లా–1971

తెలుగు మాండలికాలు–వరంగల్లు జిల్లా–1977

తెలుగు మాండలికాలు–అదిలాబాదు జిల్లా–1985

తెలుగు మాండలికాలు–నిజామాబాదు జిల్లా–1985

తెలుగు మాండలికాలు–ఖమ్మం జిల్లా–1996

తెలుగు మాండలికాలు–రంగారెడ్డి జిల్లా–1998

తెలుగు మాండలికాలు–మహబూబ్ నగర్ జిల్లా–1999

**రాయలసీమ :**

తెలుగు మాండలికాలు–కడప జిల్లా–1972

తెలుగు మాండలికాలు–చిత్తూరు జిల్లా–1983

తెలుగు మాండలికాలు–కర్నూలు జిల్లా–1985

తెలుగు మాండలికాలు–అనంతపురం జిల్లా–1985

పైన చెప్పిన పదకోశాలే కాకుండా మరికొన్ని పదకోశాలను వ్యక్తులు ఆసక్తితో స్వతంత్రంగా నిర్మించారు.

మాండలిక పదకోశం–మరుపూరు కోదండరామి రెడ్డి–1970

మాండలిక పదకోశం–అక్కిరాజు రమాపతిరావు–1985

శ్రీకాకుళం ప్రజలభాష–వి.సి.బాలకృష్ణశర్మ–1975

నల్గొండజిల్లా మాండలిక పదకోశం–ఆచార్య రవ్వాశ్రీహరి–1986

వాణిజ్య పదకోశం–జి.చెన్నకేశవ రెడ్డి–1985

తెలంగాణా పదకోశం–నలిమెల భాస్కర్–2003

కళింగాంధ్ర మాండలికం–జి.ఎస్.చలం–2006లో వెలువడ్డాయి.

తెలుగు పత్రికల్లో, వ్యాస సంపుటాలలోనూ మాండలికాలపై అనేక వ్యాసాలు వెలువడ్డాయి.

**విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిశోధనలు :**

**శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం :**

1. నెల్లూరు జిల్లా మాండలిక పదాలు - ఒక పరిశీలన : బిరుదువోలు మైథిలి– ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1978
2. చిత్తూరు జిల్లామాండలికాలు–ఒక పరిశీలన : పి.గోపీనాథ్– ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1978
3. ఉత్తరఆర్కాట్ జిల్లా–తెలుగు మాండలికాల పరిశీలన : పైడి హరినాథ రెడ్డి– ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1979
4. చిత్తూరు జిల్లా– తెలుగు హరిజనుల మాండలిక పరిశీలన : జె.సుబ్రమణ్యంనాయుడు– ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1981
5. మధురాంతకం రాజారాం కథలు– స్థానికత్వ మాండలికాల పరిశీలన : సి.హెచ్. రమాదేవి ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1978

6. రాయలసీమ అరెమరాఠీ మాండలికభాష–వర్ణనాత్మక పరిశీలన : జె.ప్రతాపరెడ్డి – 1988

**శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం:**

7. అల్లం రాజయ్య కథలు–మాండలిక–భాషా పరిశీలన : బి.విజయలక్ష్మి

ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం–1997

8. పులికంటి కృష్ణారెడ్డి నాలుగ్గాళ్ల మండపం–భాషాపరిశీలన : యలవర్తి ప్రశాంతి

ఎం.ఫిల్.సిద్ధాంత వ్యాసం– 1997

9. తెలుగు దినపత్రికల్లో శీర్షికలు– మాండలిక భాషాపరిశీలన : యలవర్తి ప్రశాంతి–

పిహెచ్.డి సిద్ధాంత వ్యాసం–2004

10. దళిత కథాసాహిత్యం– మాండలిక భాషాపరిశీలన : పొన్నంరెడ్డి కుమారి నీరజ

పిహెచ్.డి సిద్ధాంత వ్యాసం–2006

**హైదరాబాదు విశ్వవిద్యాలయం :**

11. హిందూపురం మాండలికంపై కన్నడ భాషా ప్రభావం : హెచ్. గంగ రాజు

ఎమ్.ఫిల్.సిద్ధాంత వ్యాసం– 2003

12. వరంగల్లుజిల్లా తెలుగు మాండలికం : బి.బాలయ్య, ఎమ్.ఫిల్.సిద్ధాంత వ్యాసం - 1997

13. ప్రళయ కావేరి కథలు – నెల్లూరుజిల్లా మాండలికం : డక్కా ప్రభావతి

ఎమ్.ఫిల్.సిద్ధాంత వ్యాసం– 2008

14. శాంతినారాయణ శీర్షికలు – అనంతపురం భాషా పరిశీలనః వై.స్వరూప రాణి

ఎమ్.ఫిల్.సిద్ధాంత వ్యాసం - 2007

**నాగార్జున విశ్వవిద్యాలయం :**

15. కళింగుల తెలుగు మాండలిక పరిశీలన–సి.హెచ్. అప్పారావు–1988

**యు.జి.సి. ప్రాజెక్టులు :**

1. తమిళనాడు తెలుగు ప్రజల భాషా – సామాజిక పరిశీలన 2007 – 2010 ప్రాంతంలో హైదరాబాదు విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ, డా.డి. విజయలక్ష్మీగారి అధ్వర్యంలో జరిగింది.

**మాండలికాలపై జరుగుతున్న కృషి:**

1. జిల్లాలవారీ తెలుగు మాండలిక నిఘంటువుల నిర్మాణం 2010లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారు 23 జిల్లాల మాండలికాలను సేకరించి ప్రచురణ నిమిత్తం సిద్ధం చేశారు.

2. రాయలసీమ వచన సాహిత్యం – మాండలిక అధ్యయనం 2012 – 2014 హైదరాబాదు

విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ, డా.డి. విజయలక్ష్మీగారి అధ్వర్యంలో జరుగుతోంది.

3. కడప జిల్లా మాండలికం – శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయం – తెలుగుశాఖ, తిరుపతి – డా. శివుని రాజేశ్వరిగారి అధ్వర్యంలో జరుగుతోంది.

**2.8 ప్రసార సాధనాల్లో మాండలికం :**

పత్రికలు, రేడియో, దూరదర్శన్, చలనచిత్రాలు వంటి ప్రసార సాధనాల్లో ఆధునిక ప్రామాణిక భాషను వినియోగిస్తున్నా కొన్ని పరిమిత సందర్భాలలో ప్రాంతీయ మాండలికం వినియోగించడం కనిపిస్తుంది. న్యూస్ చానల్స్ లో ప్రజల నుండి ప్రత్యక్ష సమాచార ప్రసారాలపుడు విరివిగా మాండలికం కనిపిస్తుంది.

**పత్రికలు :**

దినపత్రికల్లో పలువురు వార్తా కథనాలకి ప్రమాణభాష వినియోగిస్తున్నారు. శీర్షికా రచనలో మాత్రం మాండలికాన్ని అధికంగా వినియోగిస్తున్నారు. జిల్లా అనుబంధ పత్రికల్ని ఆయా ప్రాంతీయ మాండలికంలో వార్తా కథనాల్ని అందించడంకోసం ప్రవేశపెట్టినా అందులో భాష మాత్రం ప్రమాణికమే కనిపిస్తుంది. ఎవరైనా ఇంటర్వ్యూలలో కానీ, అభిప్రాయ వ్యక్తీకరణల్లోగానీ మాండలికాన్ని వినియోగిస్తే దాన్ని అవసరంమేరకు పత్రికల్లో ప్రచురిస్తున్నారు.

ఆయా ప్రాంతాలకు చెందిన రచయితలు ప్రాంతీయ భాషలో విమర్శనాత్మక సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలకు చెందిన విషయాలపై వ్యంగ్యకథనాలను శీర్షికల పేరుతో ప్రచురిస్తున్నారు. కాలాన్ని బట్టి పాఠకుల్ని బట్టి ఈ 'శీర్షికలు' మారుతూ ఉంటాయి. 'శీర్షిక'ల్లోని ప్రాంతీయ, సామాజికభాషా రచన ద్వారా మాండలికాల పట్ల అవగాహన పెరగడంతో పాటు ప్రాంతీయ, సామాజిక స్థితికూడా అవగతమౌతుంది.

పత్రికల్లో వెలువడుతున్న శీర్షికలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. సాహిత్య శీర్షికలు
2. సృజనాత్మక శీర్షికలు

సాహిత్యాంశాలే ప్రధానంగా వెలువడే శీర్షికల్లో సమకాలీన సాహిత్య విశేషాలపైన వ్యాఖ్యానాలున్నాయి. ఈ శీర్షికలు సాధారణ పాఠకులకు సైతం ఆసక్తిని కలిగిస్తాయి. రచయితల అనుభవాలు – జ్ఞాపకాలు సృజనాత్మక శీర్షికల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆయా ప్రాంత సంస్కృతీ సంప్రదాయాలు, సామాజికాంశాల విశ్లేషణ, సాంఘిక దురాచారాలపై

విమర్శలు, రాజకీయాలపై వ్యంగ్య విమర్శనాత్మక ధోరణులు ముఖ్యంగా కన్పిస్తాయి. వీరి హాస్యం, వ్యంగ్యంతోపాటు సమకాలీన స్థితిగతులను ప్రాదేశిక భాషలో రాస్తుంటారు.

**ఆకాశవాణి :** ఇది శ్రవ్యసాధనం. పల్లెసీమల కార్యక్రమంలో ఇద్దరిచేగానీ, అంతకన్నా ఎక్కువమందిచేగాని సంభాషణలు జరిపిస్తారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్ని ప్రజలచెంతకు తీసుకెళ్లడంకోసం ఆయా ప్రాంతీయ పదజాలాన్ని ఉపయోగించడం జరుగుతుంది. పల్లెసీమల కార్యక్రమంలో పాడి పంట, ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, ఎయిడ్స్ నివారణ, బాలకార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టే చర్యలు ప్రజలను ఆకట్టుకునే విధంగా భాషా ప్రయోగాన్ని వినియోగించడం జరుగుతుంది. ఇటీవలికాలంలో రేడియోమిర్చీ కార్యక్రమంలో ఎక్కువ ప్రాంతీయ యాసతోకూడిన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు.

**దూరదర్శన్:**

ఇది శ్రవణ మాధ్యమం. టీ.వి. ఛానల్స్ రెండు రకాలు. 1. న్యూస్ ఛానల్స్ 2. వినోద ఛానల్స్. రెండింటిలోనూ మాండలిక వినిమయం విస్తృతంగా ఉంది. న్యూస్ ఛానల్స్ లో చాలా భాగం సామాజిక,రాజకీయ చర్చా గోష్ఠులు నిర్వహిస్తారు. వీటిలో పాల్గొనే ప్రముఖులు వారి ప్రాంతీయ భాషల్లోనే చర్చలను కొనసాగిసారు. దృశ్య, శ్రవ్యమాధ్యమం. టి.వీ సీరియల్స్,ఎపిసోడ్స్, నాటికల్లో పాత్రోచితంగా మాండలిక భాష కనిపిస్తుంది.

న్యూస్ ఛానల్స్ వార్తల్లోని అంశాలకు ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడించినపుడు వాళ్లు ప్రాదేశిక మాండలిక వినియోగం చేస్తారు. వినోదకార్యక్రమాల్లో టీ.వి సీరియల్స్ లోని యాంకర్స్ సంభాషణల్లోనూ మాండలికం కనిపిస్తుంది.

**సినిమా:**

1975 సం. కంటేముందు వచ్చిన సినిమాల్లో ఇంటి మనిషి, వంట మనిషిగా స్త్రీపాత్రకు ఉపయోగించే భాష కళింగాంధ్ర మాండలికంలో ఉంటుంది. ఇటీవల వస్తున్న సినిమాల్ని గమనించినట్లయితే పాత్రోచిత భాషగా ఆయా ప్రాంతీయ మాండలిక పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు.

ఉదాః అల్లరి అల్లుడు,యమదొంగ,మస్కా (నెల్లూరు జిల్లా భాష), ప్రేమించుకుందాం రా, ఒక్కడు (కర్నూలు భాష), సమరసింహారెడ్డి (కడప భాష), రక్త చరిత్ర (అనంతపురం భాష), ఒసేయ్ రాములమ్మ (తెలంగాణా భాష), ఆపద్బాంధవుడు (కోస్తా మాండలికం), చెన్నకేశవ రెడ్డి ( రాయల సీమ)

## 2.9 వివిధ సాహిత్య ప్రక్రియల్లో మాండలికం:

1. **సాహిత్యంలో మాండలికం :**

ప్రాచీన సాహిత్యంలోని రచనా భాష ప్రజల వాడుక భాషకన్నా భిన్నమైంది. వాడుకభాష నుంచి రచనాభాష కాలక్రమంలో దూరమైనప్పటికీ ప్రజల వ్యవహారంలోని పదజాలాన్ని పూర్తిగా కాదని తిరస్కరించడం అసాధ్యం. సంకల్పితంగానో, అసంకల్పితంగానో ఏదైనా ప్రయోజనాన్ని ఆశించి వ్యవహారరూపాలు రచనలో చోటు చేసుకుంటూనే ఉంటాయి.

కవి/రచయిత తన దైనందిన వ్యవహార ప్రభావం నుంచి తప్పించుకోలేరు. సాహిత్యంలో ప్రమాణంగా భాషించే పదంకన్నా జన వ్యవహారంలో నలిగిన పదం శక్తిమంతం అనిపించినప్పుడు కవులు ప్రజావ్యవహార రూపానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఒక పదానికి వేరు వేరు అర్థచ్ఛాయలున్నప్పుడు తానాశించిన అర్థం ప్రత్యేకంగా వాడుకలోనుండి లభిస్తుందని అనుకొన్నప్పుడు రచయితలు మాండలికానికి ప్రాధాన్యం ఇచ్చారు. అంతేకాక స్వవర్గ ప్రాంత భాషాభిమానంతో ప్రాదేశిక వ్యవహారానికి సాహిత్య గౌరవం కల్గించాలని ఆశించినప్పుడు మాండలికం కావ్య భాషలో స్థానం పొందింది.

వ్యాకరణానుశాసనాలని కాదని ''శిష్ట సమాజం అసభ్య రూపాలుగా పరిగణించే కింది వర్గాల భాషా రూపాలు తెలుగు కవిత్వ భాషలో ఎన్నో వచ్చి చేరాయి''[28]

అయితే కావ్యభాషలో కనిపించే వ్యావహారిక రూపాలని తీసుకుని ఈ వ్యవహారం ఈ మండలంలో ఉండేదని నిరూపించి చెప్పడం కష్టం. అప్పటి రాజకీయ సరిహద్దుల కోణం నుంచి పదాలకున్న వ్యవహార పరిమితినీ, వ్యాప్తిని నిర్ణయించలేం.

నన్నయ రచనలో మాండలికాలను హెచ్.ఎస్.బ్రహ్మానంద 'నన్నయ్యగారి మాండలికం' అన్న వ్యాసంలో కావ్యభాషలో నన్నయ ప్రయోగించిన రూపాలను తెలియజేశారు. వా(డు, మ్రోగు, తెచ్చుతారు, తెత్తురు, కొనుచు వంటివి. తిక్కన కవిత్వంలో నెల్లూరు మాండలికం, శ్రీనాథుడు ఆశువుగా చెప్పిన చాటువుల్లో కళింగాంధ్ర, రాయలసీమ మాండలిక ప్రయోగాలు కనిపిస్తాయి. ఆనాడు కవులు ప్రయోగించినవి, జనవ్యవహారంలో వున్నవీ ఎన్నో మాండలిక పదాలు పర్యాయ పదాలుగా, రూపాంతరాలుగా నిఘంటువుల్లోకి ఎక్కాయి. శ్రీనాథుడు పప్పు (హరవిలాసం - II 31) ప్రయోగిస్తే రాయలు బేడలు (ఆముక్తమాల్యద - II 88) ప్రయోగించాడు. ఇటువంటి ప్రయోగాలన్నీ నిఘంటువుల్లో చోటుచేసుకున్నాయి.

శైవసాహిత్యంలో పాల్కురికి సోమన మొదలు ధూర్జటివరకు గల ప్రాదేశిక రూపాలతో కూడిన పదాలకు సాహిత్య గౌరవం దక్కింది. వీటిని దేశిసాహిత్యం అన్నారు. ఇందులో నాటి మాండలిక రూపాలు అనేకం లభ్యమవుతాయి.

**2. నాటకం - మాండలికం :**

ప్రేక్షకుల వినోదంకోసం, ప్రదర్శనను రక్తికట్టించడంకోసం, ఔచిత్యంకోసం వేషంతోబాటు భాషకూడా ముఖ్యమైన అభినయ విధానం కాబట్టి ప్రదర్శనావసరాలకు అనుగుణంగా నాటకాల్లో మాండలిక భాషను ఉపయోగించడం జరుగుతుంది. సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సామాన్య ప్రజానీకానికి చేరువయ్యే క్రమంలో మాండలికాన్ని విస్తృతంగా ఉపయోగించడం కనిపిస్తుంది. ఆ ఉద్దేశాన్ని ఆశించే గురజాడ 'కన్యాశుల్కం' నాటకంలోనూ, కాళ్ళకూరి నారాయణరావుగారి 'వరవిక్రయ నాటకం'లోనూ మాండలిక ప్రయోగం చేశారు.

వ్యవహార భాషకు ప్రాధాన్యం ఇస్తూ గురజాడ 'కన్యాశుల్కం', పాత్రోచిత భాషకు ప్రాధాన్యం ఇస్తూ వేదం వెంకటరాయశాస్త్రి 'ప్రతాపరుద్రీయం' నాటకాలను రచించారు.

భాషా ప్రయోగంలో కోస్తాంధ్ర, తెలంగాణా, రాయలసీమ రచయితలు ఆయా ప్రాంతాల్లోఉన్న మాండలికాలను తమ నాటకాలు, నాటికల్లో ప్రయోగించారు. రాచకొండ విశ్వనాథశాస్త్రి – నిజం, విషాదంగణేశ్ పాత్రో – అసుర సంధ్య, తరంగాలు, పావలా, కొడుకు పుట్టాల, లాభం, ఆగండి కొంచెం ఆలోచించండి.

అత్తిలి కృష్ణారావు – యుగసంధ్య, తూర్పు రేఖలు, టామీ టామీ

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి – రాజరాజు, కలంపోటు

వంగపండు ప్రసాదరావు – అడవి దివిటీలు

యండమూరి వీరేంద్రనాథ్ – కుక్క, ఆర్తి

కె.కె.ఎల్. స్వామి – తేనెటీగలూ పగబడతాయి, కరిమింగిన వెలగపండు, సంజీవి, కదలిక

గోపాలరాజు – రాయి

పల్లేటి లక్ష్మీ కులశేఖర్ – తపస్సు, ధృతరాష్ట్ర కౌగిలి

వి.యస్. కామేశ్వరరావు – సర్పయాగం

శిష్టా చంద్రశేఖర్ – బహురూపి

డా. కందిమల్ల సాంబశివరావు – నల్లరేగడి

వెల్దుర్తి మాణిక్యరావు – దయ్యాల పన్గడ

వాసిరెడ్డి – పోతుగడ్డ

సుంకర – గెరిల్లా

పొట్లపల్లి రామారావు – న్యాయం, సర్ బరాహి, పగ

పులుగుండ్ల రామకృష్ణయ్య — తుఫాను

రచయితలు ఆయా ప్రాంతాలలో ఉన్న రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సామాజిక సమస్యల్ని వస్తువుగా తీసుకొని నాటికలను, నాటకాల్ని రచించారు. ప్రజలకు అర్థంకావడానికి ప్రభుత్వ పథకాలు, ప్రణాళికలను ప్రాంతీయ భాషలో నాటకాలద్వారా అందిస్తున్నారు.[29]

**3. నవలలు — మాండలికం :**

తెలుగులో తొలి నవల 'రాజశేఖర చరిత్ర' (1888) ఈ నవలలో కథనం గ్రాంధికంలో సాగినా, సంభాషణల్లో వ్యవహారికం కనిపిస్తుంది.

ప్రజల భాష స్వతంత్ర భావాల వ్యాప్తికి దోహదపడుతుందని భావించబట్టే ఉన్నవ లక్ష్మీనారాయణ 'మాలపల్లి' (1922)ని వాడుక భాషలో రాశారు. గ్రామీణ జీవితంలో అట్టడుగు ప్రజల జీవితాన్ని తీసుకుని వాళ్ళ అభ్యుదయాన్ని కాంక్షిస్తూ వారి భాషలో రాసిన మొదటి నవల 'మాలపల్లి'. ఇందులో గుంటూరు జిల్లా పల్నాటి భాష కన్పిస్తుంది. స్వతంత్ర భావాల వ్యక్తీకరణకు జీవద్భాషే బలమైందని గుర్తించి వివిధ ప్రాంతరచయితలు ప్రాంతీయ పదజాలంతో రచనలు చేశారు.

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి : 'ఆత్మబలి, రక్షాబంధం, ఇల్లు పట్టిన విధవాడబడుచు'. ఈ నవలల్లో గోదావరి మండలంలోని బ్రాహ్మణుల ఇండ్లలో జరిగే సంఘటనల్ని ఆ మాండలికంలో రాసినట్లు కనిపిస్తుంది. పోరంకి దక్షిణామూర్తి : వెలుగు వెన్నెలా గోదారీ (కోస్తా) ముత్యాల పందిరి (తెలంగాణా) రంగవల్లి (రాయలసీమ) మూడు ప్రాంతాల మాండలికాల్ని ఉపయోగించి నవలల్ని రాసిన ఘనత వీరిది.

దాశరథి రంగాచార్యులు - చిల్లర దేవుళ్లు, జనపదం (తెలంగాణా)

వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, గంగు (తెలంగాణా)

శ్రీనివాస్ - బతుకుతాదు(తెలంగాణా)

అల్లంరాజయ్య - కొలిమంటుకున్నది (తెలంగాణా)

బి.యస్. రాములు - బ్రతుకుపోరు (తెలంగాణా)

కేతు విశ్వనాథరెడ్డి - వేర్లు, బోధి (కడపజిల్లా)

కేశవరెడ్డి నవలలు - అడివంటుకున్నది, స్మశానం దున్నేరు (చిత్తూరు జిల్లా)

ఈ నవలలన్నింటిలోనూ రచయితలు ఆయా ప్రాంత జీవద్భాషని సహజంగా ఉపయోగించినట్లు కనిపిస్తుంది.

**4. జానపద సాహిత్యంలో మాండలికం:**

జానపద సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ(పాట, గేయం, కథ, నాటకం, బుర్రకథ, సామెతలు, పొడుపుకథలు) నిత్యవ్యవహారంలో ఉపయోగించే నానుడులు, పదబంధాలు, జాతీయాలు, ప్రాంతీయ పదజాలం సహజ భాషలో ఏర్పడతాయి. శిష్ట భాష కృత్రిమమైందికాగా జానపదుల భాష సహజమైంది.

''శిష్టసాహిత్యంలో మాండలిక పదాలని వెదుక్కున్నట్లు జానపద సాహిత్యంలో మాండలికేతర పదాలని వెదుక్కోవాలి. జానపద భాషని క్షుణ్ణంగా ఒక పథకం ప్రకారం పరిశీలిస్తే తెలుగు మాండలిక భేదాలను స్థాపించి మాండలికాలను నిర్ణయించగలమని, జానపద సాహిత్య భాషని భాషా శాస్త్ర దృష్ట్యా వివేచించాలి''[30]

''ఏ ప్రాంతంలో పుట్టి ప్రచారమవుతుందో ఆ ప్రాంతీయ మాండలికం ఉండటం జానపద సాహిత్యానికి సహజగుణం''[31]

అచారాలు, నమ్మకాలు, వ్రతాలు, నోములు, క్రతువులు, పండుగలన్నింటిని జానపద సంస్కృతిగా పరిగణించడం జరుగుతుంది. జానపద సాహిత్యంలో చోటు చేసుకునే భాష ఆ సంస్కృతి వాహకం. భాష కేవలం భావవ్యక్తీకరణకే కాకుండా సంస్కృతి వాహకం కూడా.

జానపద సాహిత్యంలో శ్రమైక జీవన సౌందర్యం కనిపిస్తుంది. శ్రామిక సంస్కృతితో కూడిన సహజమైన జానపద వ్యాకరణభాష పాటలలో, గేయాలలో కనిపిస్తుంది. జానపదసాహిత్యంలో వినియోగించిన పదజాలం నిఘంటువులలో చాలావరకు కనిపించదు.

**5. కథసాహిత్యం:**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులోకి వచనరచన అలవడింది. వచన రచనలో భాష వినియోగ విషయంలో రచయితకు కావలసినంత స్వేచ్ఛ దొరికింది. దీంతో రచయితలు నవల, నాటకం, కథవంటి వచన ప్రక్రియల్లో తెలుగు భాషతో అనేక విన్యాసాలు చేశారని చెప్పవచ్చు. ప్రస్తుతం ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో ప్రధానంగా కథాసాహిత్యం విరివిగా మాండలికాన్ని వినియోగిస్తుంది. నిఘంటువుల కెక్కని ఎన్నో తెలుగు మాటలకు రచనల్లో చోటు దక్కింది.

నేడు కథా సాహిత్యంలో మాండలికాలకు విశిష్టస్థానం ఉంది. ప్రజల జీవితాన్ని, సాంస్కృతిక విశేషాలను చిత్రించడానికి శిష్ట వ్యావహారికంలోని పదజాలం కన్నా మాండలిక పదజాలమే ఎక్కువ శక్తిమంతంగా ఉంటుంది. తెలుగులో పాత్రోచితంగా మాండలిక ప్రయోగంతో వచ్చిన మొదటి కథానిక గురజాడ వారి 'దిద్దుబాటు' (1910). ఆనాటి నుంచి ఆంధ్ర దేశంలోని నాలుగు మండలాలకు సంబంధించిన కథా రచయితలు మాండలికానికి ప్రాధాన్యతనిస్తూ కథారచనలు చేయసాగారు.

గోదావరి జిల్లా బ్రాహ్మణాగ్రహారాలలో భాషనీ, స్త్రీల భాషనీ ఆ భాషలోని యాసతో సహా కథల్లో ఉపయోగించి తనకంటూ ప్రత్యేకమైన భాషా శైలిని శ్రీపాదవారు ఏర్పరచుకున్నారు.గుంటూరు జిల్లా యాసను యథాతథంగా చిత్రించినవారు మా గోఖలే. 'మూగజీవాలు', 'బల్లకట్టు పాపయ్య'అనే పేర్లతో వెలువడ్డ కథా సంకలనాల్లో ఆ ప్రాంత దళితుల యాసను చిత్రీకరించారు.

రాయలసీమ మాండలికంలో కె. సభా, పులికంటి కృష్ణారెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి, చిలుకూరి దేవపుత్ర, సింగమనేని నారాయణ, కె.ఆర్.రాసాని, బండి నారాయణస్వామి, తుమ్మల రామకృష్ణ,శాంతినారాయణ మొదలైనవారు ఆయా ప్రాంతాలలోని ప్రాదేశికతను అందించే మాండలికాలను కథా సాహిత్యంలో విరివిగా వాడారు.

నేటి తెలుగులోని కథా సాహిత్యం ఎక్కువగా ప్రాదేశిక జీవన చిత్రణను వస్తువుగా స్వీకరించింది. తెలంగాణా, రాయలసీమ, కళింగాంధ్ర ప్రాంతాల జనజీవనవిధానం నూతనకోణంలో మాండలికంలో వెలువడుతోంది. నేటి కథ అన్ని వర్గాల ప్రజల స్థితిగతులతోపాటు వారి మనోభావాలను, భాషను, యాసను ప్రతిబింబింప చేస్తోందనడంలో అతిశయోక్తి కాదు.

**ప్రాంతాలవారిగా మాండలికంలో కథా రచయితలు :**

**కోస్తాంధ్ర :**

చింతా దీక్షితులుః శ్యామల, చిన్న, చెంచురాణి, ముద్దు, శంపాలత, శరబాల, లీలాసుందరి, గోపీమోహిని,కిష్కిందలో కోతి మొదలగునవి.

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి - కలుపుమొక్కలు, అరికాళ్ళ కింద మంటలు, అన్నపూర్ణ, బ్రాహ్మణాగ్రహారం

విశ్వనాథ సత్యనారాయణ- ఏమి సంబంధం, తిరోధానం, జీవుడి ఇష్టము, ముగ్గురు

బిచ్చగాళ్ళు నోరి నరసింహ శాస్త్రి – గానభాగము, గులాబీపూవు, శ్యామసుందరుడు

అడవి బాపిరాజు - శైలబాల, సంధ్యానృత్యము, వీణ, భోగీరలోయ, హిమాలయరశ్మి

గోపీచంద్- ధర్మవడ్డీ, తండ్రులూ–కొడుకులు, మమకారం, కార్యశూరుడు, పీడిత, హృదయం

చలం- ఓ పువ్వు పూసింది, ఆ రాత్రి, పాప ఫలాలు, జలసీ, ఆమె పెదవులు, ఆమె త్యాగం

బుచ్చిబాబు - కాగితం ముక్కలు, గాజు పెంకులు

కొడవటిగంటి కుటుంబరావు - నువ్వులూ–తెలకపిండి, దత్తపుత్రుడు, అమాయకురాలు, కొత్తజీవితం, తిండిదొంగ, హింస

మా గోఖలే - మూగజీవాలు, బల్లకట్టుపాపయ్య(సం)

**కళింగాంధ్ర :**

రావిశాస్త్రి – విశాఖ మాండలికానికి ఉత్తమ సాహిత్య ప్రతిపత్తి కలిగించిన గౌరవం రావిశాస్త్రిది. వీరి ఆరుసారా కథలు, బుక్కులు, గోవులొస్తున్నాయి జాగ్రత్త, రాజు – మహిషి, రత్తాలు – రాంబాబు, సొమ్ములు పోనాయండి.

బీనాదేవి - ఆకులు రాలిన కాలం

కాళీపట్నం రామారావు - యజ్ఞం, చావు, భయం

చాగంటి సోమయాజులు - మొక్కుబడి

భూషణం - అటవంటుకుంది, తీర్పు, పులుసు, ఉద్దరింపు, కొత్తగాలి

గంటిరెడ్డి గౌరునాయుడు - ఒకరాత్రి రెండు స్వప్నాలు, తిరుగుడుగమ్మి

చింతా అప్పల్నాయుడి కథలు- పోడు–పోరు–దారి, నకజనకరీ నాం నాం

శ్లిష్టా ఉమమహేశ్వరరావు - నవమిచిలుక, విష్ణుధనువు

యస్. జగన్నాథ శర్మ - అన్నదాత సుఖీభవ

**తెలంగాణ :** యశోదా రెడ్డి - సీతక్క పెళ్ళి, కొత్తబాట, కోడలమ్మ ఎతలు మొదలగు కథలు. మావూరి ముచ్చట్లు(సం), ఎచ్చమ్మకథలు(సం)

బి.ఎస్. రాములు - మన్యం, అడవిలో వెన్నెల, దొంగ గొడ్డుకు లొటారం, మన్యం, మెరుగు, బందీ, దక్షయజ్ఞం, రియల్ ఎస్టేట్

సురవరం ప్రతాపరెడ్డి - వింతవిడాకులు, సంఘాల పంతులు, మెహ్దీబేగం, అపరాధం, మొగలాయి కథలు(సం)

పెద్దింటి అశోక్ కుమార్ - ఘర్షణ, కన్నతల్లి, ఎండమావి

జి.సురమౌళి - రక్తపూజ, మోసపోయిన మల్లమ్మ, మంకు, ఇప్పసారా, నర్సుల జీవితం, అంగుడు పొద్దు(సం)

ఇరివెంటి కృష్ణమూర్తి - పంచాయతీ నెంబరు, పట్నపోల్లు, రంగులంగయ్య(సం)

వట్టికోట ఆళ్వారుస్వామి - చిన్నప్పుడే, గిర్దావర్, భర్త కోసం, పరిసరాలు, కాఫిర్లు మొదలగునవి కథలు.

ప్రజల మనిషి(సం), జైలు లోపల కథ(సం), పరిసరాలు(సం)

పొట్లపల్లి రామారావు - న్యాయంజైలు(సం)

కాంచనపల్లి చినవెంకటరామారావు - మన వూళ్ళో కూడానా

భాస్కరభట్ల కృష్ణారావు - ఇజ్జత్

పి.వెంకటేశ్వరరావు - సంఘం చిట్టీ , దావతు, రహీం బాయి

తుమ్మేటి రఘోత్తమ రెడ్డి - చావు విందు, జాడ, పనిపిల్ల, హంతకులు, ఇల్లు

వెంకట రామారావు - కొత్త నాగలి

ఉప్పల నరసింహం - తొలికోడి కూసింది, ఎడ్డిపిల్ల లచ్చిమి, ఎర్రరిబ్బను

అల్లం రాజయ్య - భూమి, మనిషిలోపలి విధ్వంసం, ఒక తండ్రి, కమల, అతడు, ప్రేరకాలు, శత్రువు నేర్పినపాఠం, అడవి మనిషి, రాజు మొదలగునవి.

**రాయలసీమ :**

కె. ప్రభాకర్ - పాతాళ గంగ, బంగారు, కడగండ్లు, అంతరంగం, ఎండమావుల్లో తిమింగలాల వేట

రామక్రిష్ణ రెడ్డి. పి - పెన్నేటి కథలు, పసులుగాసే పిల్లగాడా, తూర్పునాట కూలోల్లు, సుంకమ్మ ఎనుము, కాపోదు కూలోదు, ఏటుగాడు, కురుబూజు తోట, వానొచ్చె, ఎర్రి పెన్నేరు, ఈ పక్కపారే నీరు, ఆ పక్క ఎండే పైరు, మనిషి– పశువు, కర్రోడి చావు, ఎలిగే పెద్దోల్లు– నలిగే చిన్నోల్లు

మధురాంతకం రాజారాం - తాను వెలిగించిన దీపాలు, రేపటి ప్రపంచం, కళ్యాణ కింకిణి, కమ్మ తెమ్మెర, పాఠశాల, జారుడు మెట్లు, ఒకే కాడ రెండు పూవులు, చేదు నిజం, సర్కస్ డేరా, జగన్నాటకం, పొద్దు చాలని మనిషి, కోరిన కోనలో కురవని వాన, ఎడారి కోయిల, అజ్ఞాత వాసం

కేతు విశ్వనాథ రెడ్డి - జప్తు, కూలిన బురుజు, నమ్ముకున్న నేల, పీర్ల సావిడి, గడ్డి, రెక్కలు, సతీ కె.వి. కథలు (సం), ఇచ్ఛాగ్ని(సం), విరూపం(సం)

నామిని సుబ్రమ్మణ్యం - మా ఇంట్లో మాంసం కూర, మా ఆవువంటిదే మా అమ్మ, మా నాయన మట్టిపాదం, అంగడి బియ్యం తంగేడు తప్పె, మా పూలు, పూలకోడి పెట్ట, మా గూనయ్యోరికి గునపాటం, మాయమ్మ చెప్పిన కథలు, నా పుంజు నువ్వు నీ పుంజున్నేను, పచ్చనాకు సాక్షిగా(సం), మిట్టూరోడి కతలు(సం), సినబ్బ కతలు(సం)

పులికంటి కృష్ణారెడ్డి - మరపురాని మా ఊరు, మండుతున్న మా ఊరు, బోడెద్దు, గొడ్లు, అలసంద పువ్వు, భారతం మిట్ట, మోసులు ఎండిపోతున్నాయి, కొమ్ములు, నాలుగ్గాళ్ళ మండపం(సం)

చింతా దీక్షితులు - సుగాలీ కుటుంబం, చెంచు రాణి, దాసరి పాట, పెద్ద మేడ

రాచమల్లు రామచంద్రా రెడ్డి - కావ్యచిత్ర, అలసిన గుండెలు, నీతిగానుగ

వల్లంపాటి వెంకటసుబ్బయ్య - గాయపడిన దేవత, బండి కథలు

కలువకొలను సదానంద - తాత దిగిపోయిన బండి, రామదాసు చెర, బంగారు పిడకలు, ఇస్ ఝుడేకే నీచే

లంకిపల్లి కన్నయ్య నాయుడు - జీవనం, పంటకళ్ళం–పసిడిపువ్వు, భూదేవి వధువు–ఆకాశరాజు వరుడు

ఎం.వి.రమణా రెడ్డి – రాయలసీమ కన్నీటిగాథ, పురస్కారం

మధురాంతకం నరేంద్ర - కాకులు–గద్దలు, మృగతృష్ణ, అత్యాచారం, కుంభమేళా(సం)

తుమ్మల రామకృష్ణ - తెల్లకాకులు, అడపం, తాజ్ మహల్ కన్నీళ్లు, పరాభవం, ఊరిమద్దిస్తం, రేగడిమిట్ట, మహావిద్వాంసులు, రాలినచింత, మట్టిపొయ్యి

రాసాని వెంకటరామయ్య - హోమం, వీరజాటి, కొలిమి

దాదాహయత్ - అహింస, మసీదు పావురం, మురలి ఊదే పాపడు, గుక్కెడు నీళ్ళు, ఎల్లువ, ఏటి ఒడ్డు చేపలు, సెగ మంటలు, వారసత్వం

సన్నపరెడ్డి వెంకటరామి రెడ్డి - కొత్త దుప్పటి, తడి, గిరిగీయొద్దు, చనుబాలు,

గోపిని కరుణాకర్ - దుత్తలో చందమామ, భారతం బొమ్మలు, కానగ పూలవాన, దీపం తెచ్చిన కథలు

### 2.10 అనంతపురం కథా సాహిత్యం :

అనంతపురం కథా సాహిత్యంలో తొలి కథారచయిత జి. రామకృష్ణ. ఈయన సుమారుగా పది కథలు రాశారు. తొలి కథ చిరంజీవి 'విజయవాణి' పత్రికలో 16.3.1941లో, గంజికోసం కథను 1953లో ప్రచురించారు. ఈ కథలు కరువు జీవితాన్ని ప్రతిబింబిస్తాయి.

అనంతపురం స్థానిక జీవిత నేపథ్యాన్ని, మాండలిక యాసతో అందిచిన రచనలు సింగమనేని నారాయణతో ప్రారంభమైందని చెప్పవచ్చు. తొలి కథ 'జూదం' 1978లో 'ప్రజాసాహితీ'లో ప్రచురితమైంది. ఈయన జూదం(1988), సింగమనేనికథలు(1999), అనంతం(2007) సంపుటాలను వేశారు. సుమారు 50 కథలు రాశారు. ఈ కథలన్నింటిలో వ్యవసాయదారుల జీవిత చిత్రణ, ప్రకృతి వైపరీత్యాలతో చిన్నాభిన్నమైన రైతు జీవితాన్ని, భూగర్భజలాలు ఇంకిపోతుండడంతో వ్యవసాయంకై బోర్లు వేసి నీళ్లు పడక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల కడగండ్లు, ఉత్పత్తిదార్లు తాము ఉత్పత్తి చేసిన వస్తువులకు ధర నిర్ణయించుకుంటే రైతులు పండించిన పంటకు మాత్రం దళారులు ధర నిర్ణయించడంవల్ల రైతు నష్టపోతున్న విధానం వంటి రైతుల జీవన అవ్యవస్థకు చెందిన కథలను ఈ సంపుటాల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాత్రోచిత ప్రాదేశిక మాండలికాన్ని వినియోగించి రచనలు చేశారు.

సామాజిక సంబంధాలను మరింత స్థానిక భాషలో కొనసాగించినవారు శాంతినారాయణ. ఇతను రాసిన 'పల్లేరుముల్లు', 'నమ్ముకున్నరాజ్యం' అనే కథా సంపుటాలలో సుమారు 25 కథలున్నాయి. వీటిలోని కథా వస్తువు రైతుజీవన పతనం, రైతుకు ప్రకృతి చేస్తున్న ద్రోహం, ప్రభుత్వాల నిర్లక్ష్యం, రైతుపండించిన పంటపై దళారుల పెత్తనం, ప్యాక్షన్ ప్రభావంతో కుటుంబాలమధ్య పోరాటాలు, రైతులు పట్టణాలకు కూలీలుగా తరలిపోవడం, పట్టణాలకు పల్లెలకు మధ్య తేడాలను చిత్రీకరించారు.
ఈ కథలన్నింటిలోనూ అనంతపురం మాండలికం స్పష్టంగా కన్పిస్తుంది.

అనంతపురంజిల్లా నుండి 1987 ప్రాంతంలో రచనలు ప్రారంభించిన బండి నారాయణస్వామి 'స్వామి కథలు' అను పేరుతో కథా సంపుటాన్ని 2004 లో వెలువరించారు. రాయలసీమ మధ్యతరగతి జీవన విధానంలోని ఆటుపోట్లను కథలుగా చిత్రించారు. వీటిలో దళిత జీవనం, నీటి ఎద్దడి, మంచినీళ్ల కోసం కుళాయిల దగ్గర ఆడవాళ్ళ కొట్లాట, కరువు,

పేదరికం మానవుల్లోని అవమానం లాంటి అంశాలతో చిత్రించిన కథల్లో అనంతపురం మాండలికాన్ని పాత్రోచితంగా ఉపయోగించారు.

చిలుకూరి దేవపుత్ర ఈ ప్రాంతపు దళిత జీవనాన్ని తన కథల ద్వార చిత్రీకరించారు. ఈయన రాసిన సుమారు 100 కథలు వివిధ పత్రికల్లో అచ్చయినాయి. ఆరుగ్లాసులు, బందీ,వంకటింకర ఓ(హాస్య కథలు), ఏకాకి నౌకచప్పుడు, చివరి మనుషులు అనేవి ఇతని కథా సంపుటాలు. బందీ, ఆపద, ముంపు, నెర్లు, నాయిన రాడా!, రెండు రెళ్ళ నాలుగు, పులికి పిలకలేదు, దొంగయితే బాగుణ్ణు మొదలగు కథల్లో పాత్రోచితంగా మాండలికాన్ని ఉపయోగించారు. రాజకీయ రిజర్వేషన్లు, సామాజిక రిజర్వేషన్లు, వాటిలో జరిగే మోసాలు, మట్టికీ రైతుకు ఉన్న ఆత్మీయత, నాలుగో వర్గం ఉద్యోగుల జీవితాలలోని ఒడుదుడుకులు ఇతని కథలకు వస్తువు.

సడ్లపల్లి చిదంబరరెడ్డి కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన హిందూపురం ప్రాంతానికి చెందడంతో ఈయన రచనలో కన్నడ భాషా ప్రభావం కనిపిస్తుంది. ఇసక సంపుటాన్ని వేశారు. ఇందులో ఇసక, అడివి, పశువులు, సుడిగుండం, వరుణనీతి మొదలగు కథల్లో రైతు ప్రకృతి శాపానికి, ప్రభుత్వ విధానాలకు బలైపోతున్న తీరు, రైతులకు పశువులకు మధ్య ఉండే సంబంధాన్ని ఎద్దులప్ప కథలోనూ, ఇసక కథలో ఆ ప్రాంతపు కరువు ప్యాక్షనిజంగా మారిన వైనాన్ని ప్రస్తావించారు. ఈయన కథలన్నింటిలోనూ అనంతపురం మాండలికం కన్పిస్తుంది.

జి.ఆర్. మహర్షి 'మా ఊరి మహావైద్యగాడు' అనే కథల సంపుటిని వేశారు. ఈయన కథల్లో ప్రాంతీయ జీవిత చిత్రణ కన్పిస్తుంది. ఈ సంపుటంలో 16కథలున్నాయి. ఈయన వివిధ పత్రికల్లో సుమారు 50 కథలు రాశారు. ప్రాంతీయతను తెలియజేసే పలుకుబడులు, సామెతలు అధికంగా కన్పిస్తాయి.

జి. వెంకటకృష్ణ రాసిన కథా సంపుటి 'గరుడస్తంభం' ఇందులో 15 కథలున్నాయి. సంచారి,గరుడస్తంభం, రాజకీయదేవుడు, పశువులసంత, హృదయస్పర్శ మొదలగు కథల్లో కరువు మానవ జీవితాన్ని సంక్షోభంలోకి నెట్టడం, ప్యాక్షనిజం బలపడదానికి దారితీసిన పరిస్థితులు, గ్రామ తగాదాలు, రైతులు కరువు కారణంగా తమ జీవితంలో భాగమైన పశువులను కబేళాలకు తోలడంవల్ల కలిగే బాధను కథా వస్తువుగా స్వీకరించారు. ఈయన మాండలికాన్ని పాత్రోచితంగా ఉపయోగించారు.

వై.సి.పి. వెంకటరెడ్డి – సినిమా వైరాగ్యం అనే పేరుతో కథా సంపుటాన్ని వెలువరించారు.

ఇందులో 26 కథలున్నాయి. కుటుంబసభ్యులమధ్య తగాదాలు, రైతుజీవిత చిత్రణ కన్పిస్తాయి. పాత్రోచితంగా మాండలికాన్ని ఉపయోగించడం జరిగింది.

సింగమనేని నారాయణ, చిలుకూరి దేవపుత్ర, శాంతినారాయణల ఆదర్శాలను పుణికిపుచ్చుకుంటూ కొంతమంది యువరచయితలు పి.షెహనాజ్, ఎస్వీ. ప్రసాద్, చిలుకూరి దీవెన, నిర్మలారాణి మొదలగువారు వెలుగులోకి వచ్చారు.

బాలగొండ ఆంజనేయులు మొగల్జడ అనే కథల సంపుటిలో 14 కథలున్నాయి. ఈ కథల్లో బాలకార్మికుల పరిస్థితులు, స్త్రీల అవస్థలు, కరువులతో చితికిపోతున్న రైతు జీవితం, చిన్న వ్యాపారుల కష్టాలు, వృద్ధాప్యంలో కలిగే ఇబ్బందులు, అధికారుల లంచగొండితనం మొదలగు విషయాలను తన రచనల్లో చొప్పించారు. ఇందులోని భాష చాలా వరకు మాండలికం కనిపిస్తుంది.

సామాజిక జీవన చిత్రణ క్రమ పరిణామం కథా రచనల్లో వినియోగించారు. ప్రాకృతికంగా, భౌగోళికంగా ప్రకృతి దురన్యాయలను రచయితలు తమ కథలో చొప్పిస్తున్నారు. కరువు, తాగునీటి సమస్య, సాగునీటి సమస్య, పంటలు పండకపోవడం, పండించిన పంటకు గిట్టుబాటుధర రాకపోవడం,దళారీల దోపిడీ, ముఠాకక్షలు, ప్యాక్షన్, వలసలు, మధ్యతరగతి వ్యవసాయదారులు కూలీలుగా మారడం,పట్టణాలకు పల్లెలకు మధ్య అంతరాలు, ఆర్థిక పరిస్థితులు, దళిత సమస్యలు, బానిసత్వం మొదలగు అంశాలను వస్తువుగా గ్రహించి కథా రచయితలు రచనలు వెలువరిస్తున్నారు.

ఈ పరిశోధనకు ప్రధాన ఆకరం అనంతపురం కథా రచయితలు రాసిన కథలు. ఈజిల్లాలో 14 మంది కథా రచయితలను గుర్తించి వారు రచించిన కథలను కథాసంపుటాలనుండి, పత్రికల నుండి సేకరించడం జరిగింది. అందులో 315 కథల్ని పరిశోధనకు ఎంచుకొనడమైంది. అన్ని కథల్లోనుండి జాతీయాలను, సామెతలను, తిట్లను,గ్రామనామాలు, వ్యక్తి నామాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణాలు, ప్రతిధ్వని రూపాలు మాండలిక పదాలు, నామపదాలు, అన్యదేశ్య పదాలను, క్రియలను సేకరించడంజరిగింది. ప్రధానంగా మాండలిక అధ్యయనానికి రచయితల రచనల్లోని 24 కథలను ప్రత్యేకంగా గ్రహించడం జరిగింది. ఇవి పూర్తిగా మాండలికంలో రాసినవి. అనంతపురంజిల్లా నలుమూలల ప్రాధాన్యతను సంతరించుకున్నవి. వీటిలోని ప్రతి అంశాన్ని అధ్యయనంలో భాగంచేసి వర్ణ విజ్ఞానం, రూపవిజ్ఞానం అను అధ్యయనాలను వినియోగించడమైంది.

**పరిశోధనకు ఆకరాలైన కథా సంపుటాల వివరాలు :**

**1. అనంతం - సింగమనేని నారాయణ**

1. ఫిరంగిలో జ్వరం 2. అనంతం 3.రెండు దృశ్యాలూ – ఒక వ్యత్యాసమూ 4.అగాథం 5.ఒక పయనం 6. అలజడి 7. ఒక అసందర్భం 8. శ్రమైక జీవన.... 9. కొత్త అల్లుడు 10. ఇల్లు 11. ఇంటింటి కథ 12. తరగతి గదిలో తల్లి 13. విరమణీయం 14. వేషం 15. గ్రక్కున విడువంగ వలయు 16. న్యాయమెక్కడ.....?

**2. ఇనుప గజ్జెల తల్లి(సంకలనం)**

1. కరువు కురిసిన ధాత్ర 2. వ్యసనం 3. కరువు పిల్చిన మనుషులు 4. నెర్లు 5. కాటేసిన కరువు 6. వలసెల్లి పోతండా 7. సొంటేర్లు 8. తెల్లదయ్యం 9. ఇది కథకాదు 10. శేషప్రశ్న 11. శ్రీధర్ 12. చేటపెయ్యి 13. కొండసిలువ 14. విషమసంధ్య 15. మహమ్మారి 16. మోయలేని నిజాలు 17. పేగు తెంచిన రాజ్యం 18. అలజడి

**3. ఇసక - సడ్లపల్లి చిదంబరరెడ్డి**

1.ఇసక 2.కర్తవ్యం 3.ఇంక్రిమెంట్ 4.సన్మానం 5.ఆదర్శం 6.అడివి 7.కన్నీళ్లు 8.గొర్రెలు 9.రాత10.పశువులు 11.ఓ.ఐ.ఎస్.ఐ.కథ 12.పరీక్ష 13.సుడిగుండం 14.వరుణనీతి 15.విలువలు 16.పనసోపాఖ్యానం 17.శ్రీవారి ముసుగు 18.ఎద్దులప్ప

**4. ఏకాకి నౌక చప్పుడుః చిలుకూరిదేవపుత్ర**

1. ఏకాకి నౌక చప్పుడు 2.ఊడలమర్రి 3.ప్రేమలేఖ 4.అవిటివాడు 5.పిలాతు 6.రెండు రెళ్ళ నాలుగు 7.తోక తెగిన ఎలుక 8.ఐడెంటిఫికేషన్ 9.వంకరటింకర ఓ... 10.ఆపద్ధర్మం 11.దొంగయితే బాగుణ్ణు 12.ఆడ గుమస్తా 13.మనకే సుఖం 14.కాంపెన్ సేషన్ 15. పులికి పిలకలేదు 16.మన్నుతిన్న మనిషి

**5. గరుడస్తంభం - జి. వెంకటకృష్ణ**

1. సంచారి 2.గరుడస్తంభం 3. హృదయస్పర్శ 4. రాజకీయ దేవుడు 5. సొంటేర్లు 6.ఉట్లుమాను 7. నిద్రరానితల్లి 8.ఈ ఆకలికి అంతంలేదు 9. పశువులసంత 10.పడగనీడ 11. పడిలేచే కెరటం 12.కన్నీటి స్పర్శ 13. రెండు ఆత్మలవ్యథ 14. పునరుత్థానము 15. ఒక వేకువలోకి

**6. గాజుకళ్ళు - నిర్మలారాణి**

1. గాజుకళ్ళు 2. అధిగమనం 3. మలుపు

**7. చివరి మనుషులు - చిలుకూరి దేవపుత్ర**

1. గుండె తడి 2. రెండు ఉత్తరాలు 3. చివరి మనుషులు 4. తనిఖీ 5.గ్రహణం 6. విడుదల 7. సుశీల 8. మమకారం 9. మట్టిగాజులు 10. సుందరకసి తీరలేదు 11. ఆగష్టు పదహైదు 12. పిలుపు 13. సవారీ 14. ఆరు గ్లాసులు 15. రాక్షసనీడ 16. ఖూనీడే 17.ఇరుకు 18. మొదటి బహుమతి 19. మానవత్వం

**8. చెవిటి మేఘము - డా. చిన్నకోట్ల పెద్దిరెడ్డి**

1. బరకాశిమాను 2.సంబరగాళ్ళు 3. తారాతిగిడి 4.దయ్యం 5.గుండు దేశం 6.నాగ్గన్నికలు 7. చెవిటి మేఘము 8.సోమిరెడ్డి కాల్లి 9.సేరుకు సవాసేరు 10.అక్క కూతురు 11.అక్కా తమ్ముడు 12.కట్ల తిప్పడు 13.గజదొంగలు 14.కొత్తకోడలు 15. నేతిబొట్టు పులగము 16. కొత్తల్లుడు 17.తలకట్టి – ఇరకట్టి 18. పులిరాజు 19. గాలికిదొర 20. తెలివి తక్కువా కోపమెక్కువా 21. సింతమాను 22.కుంటికోటి మంచి కోతి 23.కుడాలు

**9. జూదం - సింగమనేని నారాయణ**

1.జూదం 2. విష్ 3. జవాబు 4. ఉచ్చు 5. బుడగలు 6. దోపిడీ 7. ఊబి 8. పరీక్ష 9. హింస 10. ట్రాజడీ

**10. నమ్ముకున్న రాజ్యం – శాంతినారాయణ**

1. ఎండమావి 2. స్వాములు 3. శాలిని 4. బలి పశువులు 5. తేడా 6. అద్దె తల్లి 7. రత్నాలసీమలో... 8. తులసివనంలో తుమ్మచెట్లు 9. ఈ పయనం ఎక్కడికి? 10.నమ్ముకున్న రాజ్యం

**11. పల్లేరు ముళ్లు - శాంతి నారాయణ**

1. దళారి 2. మట్టి మరకలు 3. జీవనాడులు 4. కల్లమయిపాయ 5. విజయ విహారం 6. పల్లేరు ముళ్లు 7. తాలు గింజలు 8. గర్భస్రావం 9. మనిషయినందుకు 10. ఎటు చూస్తే అటు 11. బొమ్మా బొరుసూ 12. నిర్ణయం 13. రొంపి 14. ఉక్కుపాదం 15. మట్టి మనుషులు

**12. బందీ -చిలుకూరి దేవపుత్ర**

1.బందీ 2.తోడు 3.ఆపద 4. ఔషధం 5. గురుదక్షిణ 6. ఆయుధం 7.విలువలు 8.ముంపు 9.చేదుపాట 10.భేతాళుడు మళ్లీ చెట్టెక్కేడు 11.నెర్లు 12. నాయనా రాడా! 13. విలోమం 14.ప్లాటు 15.సింహం నవ్వింది 16.అవిభాజ్యం

**13. మావూరి మహావైద్యగాడు - జి.ఆర్. మహర్షి**

1. మావూరి మహావైద్యగాడు 2. దెయ్యం 3. విధ్వంసదృశ్యం 4. జలపాత సంగీతం 5. శంకరం అనే ఆర్.ఎస్.కథ 6. పురాగానం 7. సామెత చెప్పినట్టు 8. నేను బతకలేను సిన్నమ్మా 9. సుందరం బావ ఇల్లు 10. నన్ను క్షమించు కన్నా 11. మరో బేతాళుడు 12. పదిసేర్ల జొన్నలు 13. పెద్దచెవుల సుబ్బా 14. దుగ్గిలమ్మ 15. అనగనగా ఒక పులి 16. నల్లబానిస కథ

**14. మొగ్గల్జడ - బాలగొండ ఆంజనేయులు**

1. మొగ్గల్జడ 2. ముళ్ళదారి 3. తప్పెట 4. విశాలమైన ఇరుకు 5. సన్మానం 6. ఉగాది ఉషస్సు 7.మూడు ముళ్ళు 8. కడవ సగినం 9. నిప్పుకు చెదలు 10. అదుపు 11. బ్రతుకు బండి 12.తప్పెవరిది?13. చెరువు కట్ట 14. కోనేరులో పూచిన తామర

**15. వంకరటింకర ఓ! - చిలుకూరి దేవపుత్ర**

1.వంకరటింకర ఓ 2.అడినోవా 3.ప్రేమలేఖ 4.పిడుగులు 5.దొంగొయితే బాగుణ్ణు 6.పులికి పిలకలేదు 7.మీసాలు 8.మంత్రి వెడలె 9.కాలిముల్లు 10.దొంగొచ్చాడు 11.జ్ఞాపికలు 12.హోమ్ సిక్ 13.తివిరి యిసుమున 14.కౌజుపిట్టలు 15.ఎందెందు వెదకి చూసిన 16.ఇట్లు తమ విశ్వాస పాత్రుడు 17.గడి –నుడి 18.శ్రీవారూ తాళంచెవీ

**16. వాలినమబ్బులు(సంకలనం)**

1. విముక్తి – సి. నా. 2. హైనా – కె.యం. రాయుడు 3. ఓట్లన్నీ పోలయినాయ్ (స్వాతంత్ర్యం) – జూపల్లి ప్రేమ్ చంద్ 4. సూరిగాడు (ఆంధ్రప్రభ) – జి. రామాంజనేయులు 5. విడుదల – చిలుకూరి దేవపుత్ర 6. ప్రెగ్నెంట్స్ కాన్వెంట్ – బద్వేలి రమేష్ 7. పాస్ త్రూ – ఎస్. నారాయణ 8. శిలాపుష్పం – రమణజీవి9. ఆర్టిస్ట్ – రఘుబాబు 10. చమ్కీదండ — స్వామి

**17. వీరగల్లు - బండి నారాయణ స్వామి :** 1. చరిత్రను తవ్వుకుంటూ పోతే 2. అమ్మ 3. వానరాలే 4. నడక 5.బతుకు ఊబి 6. ఊరుతల్లి 7. పిప్పి మనిషి 8. పూచికపుల్లలు 9. నీళ్లు 10. సావుకూడు 11. తెల్లదయ్యం అను గ్రామ వివక్ష కథ 12. కథలు ఎట్లా రాస్తాం

**18. శేషప్రశ్న - పి. షెహనాజ్**

1. రెండు దారులు 2. తప్పునాదికాదు 3. నా కథ వింటావా? 4. మానవుడు దానవుడిగా మారినవేళ! 5. విచిత్ర బంధం 6. అమ్మ సమాధి 7. ఆ పోరాటం ఆగదు 8. శేష ప్రశ్న 9. విలువ 10. తనదాకా వస్తే....? 11. నీవు నేర్పిన విద్యయే! 12. నిష్క్రమణ 13. రెండు ముఖాల మనిషి 14. అమ్మా....నన్ను క్షమించు 15. ఇదెక్కడి న్యాయం.....?

**19. సింగమనేని కథలు - సింగమనేమి నారాయణ**

1. అడుసు 2. మకరముఖం 3. హింస 4. నిషిద్ధం 5.జూదం 6. ప్రమాదవీణ 7.ఊబి 8. జవాబు 9. దృశ్యమూ – అదృశ్యమూ 10. నీకూ నాకూ మధ్య నిశీధి 11. ఉచ్చు 12. అవాస్తవికత 13. జ్ఞాతమూ – అజ్ఞాతమూ 14. పరీక్షిత్తు 15. విముక్తి 16. ఒక గతి ఒక శ్రుతి 17. ఆసంత తుషారం 18. యక్ష ప్రశ్నలు

**20. సినిమా వైరాగ్యం - వై.సి.పి. వెంకటరెడ్డి**

1. సినిమా వైరాగ్యము 2. ట్రైనింగ్ 3. ఫోటో 4. ఎం.ఏ తిరగబడింది 5. నేనూ ఓ కాకిని 6. పాపం హరిశ్చంద్రుడు 7. స్మృతి 8. ఆగంతకుడు 9. మమత 10. నేనే చంపేశాను 11. నాటకము 12. మిథ్య 13. మనిషీ 14. స్థానబలం 15. కండూతి 16. బెమ్మరాత 17. పోటీ 18. ఉద్యోగం 19. మలుపు 20. పరీక్ష 21. కాకతాళీయం 22. కిరీటి 23. మనసూ నలుపే 24. ప్రతిభ 25. ఆరిపోయిన మంటలు 26. మంచిమాట21.

**ఇతరాలు:** చిలుకూరి దీవెన **:**

1. వాంగ్మూలం 2. వామన వృక్షం 3. అదివో.. అల్లదివో అమెరికా! 4. మాలతి 5. చేదుమాత్ర 6. ఆటపట్టు 7. రేపటి కిరణం 8. రెండు రూపాయలు 9. అమ్మ ఒడి 10. విషమసంధ్య

ఎస్వీ ప్రసాద్(అనంతపురం)

1. అతడు ఎయిడ్స్ ను జయిస్తాడు 2. వలయం 3. లచ్చిమి ఎల్లిపాయె... 4. స్వేచ్ఛ

5. భోల్లిమంటలు 6. పేపరో ఫీలియా 7. ఇంతింతై వటుడింతై 8. తెల్లమబ్బులు 9. ఓ హింసాత్మక

కార్యక్రమం 10. వ్యసనం .

**సూచికలు :**

1. Dialectology - W.N. Francis - పుట. 5 - 16

2. Dialects: Peter Trudgill - పుట. 1-5

3. తెలుగులో మాండలిక కథా సాహిత్యం : ఎ.కె. ప్రభాకర్ - పుట. 5

4. A Dictionary of Linguistics and Phonetics: - P. no. 93
5. తెలుగు సాహిత్యంలో మాండలిక ప్రయోగం : మాండలిక వృత్తి పదకోశం, వ్యవసాయం పుట. 45–46

6. Websters dictionary of the English Language: p.no 263

7. ఆంధ్రభాషా వికాసం – గంటిజోగిసోమయాజి – పుట. 240

8. భాష – ఆధునిక దృక్పథం – పోరంకి దక్షిణామూర్తి -పుట. 51

9. భాష – ఆధునిక దృక్పథం – పోరంకి దక్షిణామూర్తి - పుట. 46

10.తెలుగులో కొత్త వెలుగులు – తూమాటి దోణప్ప – పుట.71

11. ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు – పి.యస్. సుబ్రమణ్యం -పుట. 174

12. ఆధునిక తెలుగుభాషాశాస్త్ర విజ్ఞానం – ఆచార్యనేతి అనంతరామశాస్త్రి -పుట. 247

13. ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి – ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం -పుట. 235

14. మాండలికవిజ్ఞానం–తెలుగుమాండలికాలుః (ఆధునిక భాషాశాస్త్రం –ప్రకార్యభాష) డా.డి.విజయలక్ష్మి -పుట. 263

15. Dialectology- J K Chambers and Peter Trudgill p.no 03
16. Dialectology- J K Chambers and Peter Trudgill p.no 03
17. The study of dialect, An introduction to Dialectology-KM Petyt - page 11
18. The Social stratification of English in New york city, p.no 18
19. Dialectology An Introduction- W N Francis . p. 11
20. The study of dialect, An introduction to Dialectology - K M Petyt - p no 29
21. www. pandora.cii.wwu.edu
22. తెలుగులో మాండలిక కథా సాహిత్యం – ఎ.కె. ప్రభాకర్ -పుట.7

23. భాషా శాస్త్ర పరిచయం – బొడ్డుపల్లి పురుషోత్తం - పుట. 195

24. ఆంధ్రభాషా వికాసం – గంటిజోగిసోమయాజి – పుట. 241–242

25. తెలుగుభాషాచరిత్ర - భద్రిరాజు కృష్ణమూర్తి - పుట.400

26. తెలుగు మాండలిక వృత్తి పదకోశం : వ్యవసాయం (ముందుమాట)

27. అధ్యాపకుల సూచనలు – సలహాలు : డా. డి.విజయలక్ష్మి

28. గురజాడ అసమ్మతి పత్రం పుట. 49

29. తెలుగు సాహిత్యంలో మాండలిక ప్రయోగం : తెలుగు నాటకం – మాండలికం – డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు పుట.151–157

30. తెలుగు జానపద భాషలో మార్పులు– చేర్పులు :నాయని కృష్ణకుమారి, అక్షరార్చన పుట. 263

31. తెలుగు జానపద గేయ సాహిత్యం - బి. రామరాజు, పుట. 635 –645

## 3.0. వర్ణవిజ్ఞానం :

శబ్ద ఆకృతిలో మార్పు అనేక కారణాల వల్ల ఏర్పడుతుంది. ఈ మార్పు చాలా వరకు మనస్తత్వ శాస్త్రానికి సంబంధించినది. కొన్ని మార్పులు ఎందుకు జరిగాయో ఊహించలేం. భాషలో ధ్వని మార్పుల్ని హఠాత్సంభవాలంటారు. ప్రధాన కారణం మాట్లాడే వ్యక్తికి గల సౌలభ్యాపేక్ష, ఉచ్చారణలో లాఘవాన్ని సాధించడానికే ప్రతివక్త సంభాషణలో ప్రయత్నిస్తుంటారు. ధ్వనిలో ఏర్పడిన మార్పుల్ని శ్రోత పట్టించుకోనంతవరకూ వక్త ధ్వని మార్పులు చేస్తూనే ఉంటారు. ఇది కావాలని చేసే ప్రయత్నం కాదు. త్వరితోచ్చారణ, సులభోచ్చారణ సౌలభ్యంకోసం మాత్రమే అనుకోకుండా ఈ మార్పులు జరుగుతాయి. తొందర, తడబాటు, అసమానత, సరిగా అనుకరించలేకపోవడం, అతిప్రామాణిక బుద్ధి అనే కారణాలు ధ్వని మార్పులకు మూలకాలు. ఈ విధంగా ఏర్పడిన ధ్వని మార్పులు పలురకాలుగా ఉన్నాయి. అనంతపురం జిల్లా కథా సాహిత్యం ద్వారా అనంతపురంజిల్లా ప్రాంతీయభాషన ప్రమాణభాషతో సరిపోల్చి చూసినపుడు అనేక కోణాల్లో జరిగిన ధ్వనిమార్పులు కన్పిస్తున్నాయి. భాషాశాస్త్రంలోని వర్ణవిజ్ఞాన దృక్పథంతో పరిశీలించినపుడు అనంతపురం జిల్లా భాషా స్వరూపం స్పష్టమవుతుంది. అనంతపురం జిల్లా కథా సాహిత్యంలో ఉన్న వర్ణాలు

### వ్యంజనాలు :

| | ఓష్ఠ్యం | | దంత్యం | | దంతమూలీయం | | మూర్ధన్యం | | తాలవ్యం | | జిహ్వామూలం | | హనుమూలీయం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | శ్వా | నా | శ్వా | నా | శ్వా | నా | శ్వా | నా | శ్వా | నా | శ్వా | నా | |
| అ.ప్రా | ప | బ | త | ద | | | ట | డ | | | క | గ | |
| స్పర్శాలు | | | | | | | | | | | | | |
| మ .ప్రా | ఫ | భ | థ | ధ | | | ఠ | ఢ | | | ఖ | ఘ | |
| అ.ప్రా | | | | | | | | | చ | జ | | | |
| స్పర్శోష్మాలు | | | | | | | | | | | | | |
| మ .ప్రా | | | | | | | | | ఛ | | | | |
| అనునాసికాలు | మ | | | న | | | ణ | | | ఞ | | ఙ | |
| ఊష్మాలు | | | | స | | శ | ష | | | | | | హ |
| పార్శ్వికాలు | | | | ల | | | ళ | | | | | | |
| తాడితాలు | | | | ర | | | | | | | | | |
| అంతస్థాలు | వ | | | | | | | | | య | | | |

## స్వరాలు :

| | పూర్వాచ్చులు | పరాచ్చులు | |
|---|---|---|---|
| సంవృతాలు | ఇ ఈ | ఉ ఊ | ఋ |
| అర్ధ సంవృతాలు | ఎ ఏ | ఒ ఓ | |
| వివృతాలు | | అ ఆ | |

## సంధ్యచ్చులు :

భాషాశాస్త్ర దృక్పథంలో ఐ ఔ లు ప్రత్యేక వర్ణాలు కావు. అకార య కార కలయికగా ఐ ని, అకార వకార కలయికగా ఔ ని గ్రహించవచ్చు. ఐ ని అయ్ ఔ ని అవ్ అని పలుకుతాం. ఇది వ్యవహార భాషలో సహజం. లేఖన సంప్రదాయంలో పదమధ్య లో ఇవి సంధి చేత యకార వకారాలతో కలసి రాయడం అలవాటు. పదాదిలో వీటిని ప్రత్యేఖ లిపి చిహ్నాలతో చూపుతారు. ఇవి ఉచ్చారణలో అయ్ అవ్ లుగానే పరిమితం. ఐ ఔ లకూ అయి అవులకూ మధ్య అర్ధభేదన సమర్ధతలేదు కాబట్టి ఇవి ప్రత్యేకవర్ణాలుగా పరిగణించాల్సిన పని లేదు.

## 3.1 వర్ణవ్యాప్తి :

### అచ్చులు : పదాది

అ– అగ్గవ, అంగడి, అంగలార్సడం, అందాజుగా, అక్కసు, అట్టవ, అబ్బరంత

ఆ– ఆత్రమాత్రంగా, ఆకలిసెబ్బరం, ఆదెమ్మ, ఆడోల్లు, ఆయప్ప, ఆలోసిత్తా, ఆయిగాల్లు, ఆడేకి

ఇ– ఇజియం, ఇస్కూలు, ఇద్దురు,ఇత్తాంది, ఇరాటపర్వం, ఇచ్చేకి, ఇశారన

ఈ– ఈసురోమని, ఈటికే, ఈసుగాలి, ఈతూరి, ఈల్లల్లో, ఈయప్ప

ఉ– ఉరికెత్తు, ఉట్టికి, ఉట్లపరస, ఉన్నింటే, ఉల్లిగడ్డ, ఉత్తబిత్తలతో

ఊ– ఊకొడతా, ఊరిడిసి, ఊసు, ఊగేకి, ఊరబిచ్చుకలు, ఊరకనే

ఎ– ఎకరాలు, ఎర్రగరుసు, ఎరగడు, ఎల్లబారితిమి, ఎద్దుల్ని, ఎగువిండ్లోల్లు, ఎనుంబోతు

ఏ– ఏగల్యాకా, ఏడ్సుకొంటా, ఏసేవోల్లు, ఏరు, ఏడిసి, ఏంటి, ఏస్తివప్పా

ఐ– ఐదరాబాదు, ఐన్నూరు, ఐదు, ఐటెక్కుసిటీ, ఐదేళ్లు, ఐదువేలదుడ్లు,

ఒ– ఒరుపు, ఒద్దిక, ఒఱుకులు, ఒళ్లిగుడ్డ, ఒగటి, ఒగర్నొగరు, ఒగటి, ఒద్దికగా, ఒలుకుల్లోకి, ఒస్తిని

ఔ– ఔ ఔ, ఔమల్లా

**పదమధ్య :**

–అ– కడపన పుట్టినోల్లు, ఆనక, కట్టమన్నాడు

–ఆ– డావు, కడాకు, జలారు, సవాలాడడం, కడగాల, వైద్యాలు

–ఇ– అంగిడి, అనుబగిస్తారు, అవిటివాడు, కాసిపుల్ల, గాటిపాడు, జగితి, గేరి

–ఈ– ఆఖీరు, గి్రిగీసి, తెలీకుండగా

–ఉ– నూకుతాండాడు, కాసిపుల్ల

–ఊ– దూలాలు, పొద్దుగూకులూ, సుళ్లకూతలు

–ఋ– తృప్తిగా,

–ఎ– దేశెం, ఇన్నెంక, గంపెడు, గి్రిగీసి, చెర్లేకి, చారెడుభూమి, వులెచ్చనీల్లు

–ఏ– డేరాలు, తవ్వేడు, బసేలి, కొటేరేసుకోని

–ఐ– నూటికైదు, పైకిలేత్తి

–ఒ– ఆడొల్లు, దొమ్మకాయలు, దొడ్డి, పొంత

–ఓ– ఆడోల్లు, తలారోడు, బోకిబిల్ల

–ఔ– టౌను, కౌన్సిలర్, నౌకరీలో

**పదాంత :**

–అ బెనకప్ప, మడక, సులకాగ

–ఆ ఇలావరిగా, తమాషా

–ఇ తిరగలాడితి, నంజిరి, పరాయి, పిడికట్టి, మడి, పోయేతలికి, జెగితి

–ఈ మోరీ, పూరీ, గోరీ, సబ్సిడీ

–ఉ తూట్లు, తేలాడు, దుడ్లు, బేజారు, గుంజుతాండారు

–ఊ పొద్దుగూకలూ, నసుగుతూ, తంతూ

–ఎ పొద్దన్నె, యావగిచ్చుకుండె

–ఏ నడసబట్టే, కాబడితే, పురాణమే

–ఐ నూటాయాబై, యాకమై

–ఓ కూకో, కుచ్చో, ఊళ్ళో, తీసుకో

**హల్లులు :**

**పదాది :**

క– కల్లం, కాడిమాను, కిందటిసారి, కీల్లు, కులమోల్లు, కూకోని, కూడు,
కూలోనాలో, కేక, కైపు, కొంపలు, కోడ్తాండె, కోతిమీర, కౌగిలి

ఖ– ఖాయిలా, ఖాళీ, ఖచ్చితంగా, ఖాయం, ఖర్చులేమి

గ– గడార్లు, గచ్చు, గబ్బునూనె, గసపోసుకుంటా, గుంజుతారు, గిత్తలు, గుత్తలోల్లు, గేరిలో, గోడాడు

ఘ– ఘడియ, ఘనకార్యం

చ– చాట, చావిట్లో, చిన్నాయన, చెమించు, చెక్కాబిక్కిలి, చదివి, చింతకాయ, చనువు

ఛ – కల్పరుచ్చాన్ని

జ– జరుపు, జలాట్లో, జంబం, జరం, జనాల్జేరి, జారిపోతాంది, జిమ్మిగాడు,
జీవాలు, జెమ్మిసెట్టు, జేస్తిమి, జొన్నలు, జుల్కులు

ట– టవాలు, టపాకాయలు, టవును, టాట్టర్లు

డ– డావు, డమాకులు, డబరాగిన్నె,

ఢ– ఢాంఢాం

త– తళిగి, తండ్లాడటం, తాత్లకాలం, తాపిచ్చి, తినేసిండారు, తిక్కోడా, తీపరం,
తూలుకుంటా, తెల్డు, తోలల్లని,

థ– థూ దానెమ్మ, థూ నీయబ్బా,

ద– దండికట్టు, దండిగా, దవ్వు, దవ్వొచ్చేపని

ధ– ధర్మారం, ధీమాగా, ధూళి, ధైర్యం, ధోరణి

న– నగ్గ, నడిపోడు, నెర్లు, నన్నూరు, నాతుడేలేడు, నీడపాట్న, నూర్రూపాయలు,

ప– పల్సన, పజ్జెనిమిది, పడుక్కోయడం, పిట్టకేయడం, పాకుమాను, పజ్జెనిమిది,

ఫ– ఫలితం, ఫెళఫెళమంటూ

బ– బలిసిపోవడం, బేజారు, బశేలి, బీమునూకలు

భ– భోజనం, భద్రం, భాస, భయం, భలే, బుడ్డలు

మ– మడి, మాడాలు, మట్టసంగా, ముక్కితిలేదు,

య– యాడిదప్పా, యాడికి, యాస, యవ్వారం, యెజమాని, యీకపోతే

ర- రవ్వంత, రకతం, రాగిముద్ద, రొండు, రాతిరి

ల- లబోదిబో, లచ్చిమిడమాకులు, లెక్క, లోల్లు

వ- వమిశం, వల్లకాదు, వంక, వత్తావుంటే

శ- శెక్కితి, శపతం, శెనిగాదు, శానా, శెనిక్కాయలు

ష- షాకయ్యాడు, షావుకార్లు, షూరిటీ

స- సంద్యాల, సంతకు, సందకాడ, సెల్కు, సంగటి

హ- హడలు, హద్దు, హాస్టలు, హింస

**పదమధ్య :**

అన్ని హల్లులూ అచ్చుల మధ్య వచ్చాయి

-క- యికలమగు, సాకలి, సాలక, వడ్లమొలక

-ఖ- ముఖం,

-గ- అగసాట్లు, సంగటి, ఒగటి, నాగలకట్ట, ఉగ్గాణి

-ఘ- మేఘం, సంఘం, అఘాయిత్యం, దీర్ఘం,

-చ- వచ్చింది, వెక్కిరించి, దచ్చిన దేసిం,

-జ- రాజబాట, గుంజలు, గింజలు, మారాజులు, బేజారయిపాయ

-ట- గోనిపట్ట, అట్టవ, అదురుట్టం, ఆనాబట్ట, కటువుగ, పొట్టకొచ్చి, పొట్టు

-ఠ- కంఠం, పాఠాలు

-డ- కొడవలి, ఆడమనిసి, వాడిని

-ణ- అతణ్ణి, నిర్ణయం, పురాణమే

-త- మంత్రసాని, కతికిచ్చి

-థ- అస్థిపంజరం, అర్థం, కథ, నాథుడు, స్థితి

-ద- అద్దుమానం, అద్దం, గదరడం, యిదిలిత్తి

-ధ- అధికారం, పధ్నాలుగు, పద్ధతి, వీధులు, సంబోధిస్తూ, సమాధానం

-న- కన్నెగ, భోజనం, భూమిని, మనిసి, భోరున

-ప- తుపుక్కున, తపస్సు, పెపంచం,

-ఫ- ఇస్పేటాకులు, పోస్టాఫీసు,

-బ- ఆకలిసెబ్బరం, గబుక్కున, వుబలాటం

–భ– అద్భుతం, అభిప్రాయం, అభివృద్ధి, గర్భిని, డెబ్బైరూపాయలు, నలభై, తొంభై

–మ– గుమ్మరించు, నిమ్మళంగా, దమాకులు, తీర్తమాడు, నోర్మూయ్

–య– అయ్యెల్లేదు, కయిగట్టి, ముత్యాలు, పంపియ్య, పొయ్యేకి, పోయినారు

–ర– తీర్లు, బొంద్రాయి, అరువు, సంబరం

–ల– ఆలకూడు, తాంబూలం, పల్సన, పదివేలు, పలుకురాయి

–వ– యెగవ, పసివాళ్లు, పరువు,

–శ–పశులు, ఆశె, గాశారం, పెట్టేశారు, ఆశ్చర్యం, పడేశారు, పిలిశా,
ప్రశ్నార్థకం, మశానం

–ష– కమీషను, కష్టం, భాషకు, దృష్టి, నిముషం, నిష్టూరం, పోలీస్ టేషన్, రేషం

–స– కసి, రహస్యం, తాత్సారం,

–హ– మహాత్ములు, మహానుభావులు, మహానదులు

–ళ– వొళ్ళు, తళిగె, తాళం, తెలుగువాళ్ళు, నిమ్మళం, నీళ్లు, పళ్లిగిలించి, ప్రళయం

–క్ష– నాగలక్ష్మమ్మ, పరీక్షలు, లక్ష్మి, సర్వజగద్రక్షక, సాక్ష్యం

**పదాంతం :**

–క్ ప్లాస్టిక్

–గ్ బిగ్

–జ్ నాగరాజ్

–ట్ ఇనిస్టిట్యూట్

–న్ పోన్/రైలుటేసన్

–స్ పాలిస్

–ష్ యిష్

–ల్ యిస్పెసల్/అంకుల్/

–ర్ నాయర్/ సార్/రిజిట్టర్/బేకినిసిపెటర్/వోవర్

–య్ నేతిబీరకాయ్/లేవోయ్/రావోయ్

–వ్ నువ్వాశ్చర్యపోతావ్/నువ్వేమంటావ్/బాడకోవ్

## 3.2 సంయుక్తాలు :

### రెండు వర్ణాల సంయుక్తాలు :

### పదాది సంయుక్తాలు :

ఉభయోష్ఠ్య అ.ప్రా.శ్వాస స్పర్శం + దంత్య పార్శ్వికం

ప్+ ల్ ప్లాటు, ప్లయోవరు, ప్లానేసి

ఉభయోష్ఠ్య అ.ప్రా.శ్వాస స్పర్శం + తాడితం

ప్ + ర్ ప్రతిపల్లె, ప్రెపంచం, ప్రానం, ప్రకారం

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

ప్ + య్ ప్యాక్ట్రీ, ప్యాంటు

ఉభయోష్ఠ్య అ.ప్రా. నాద స్పర్శం + తాడితం

బ్ + ర్ బ్రాంది

ఉభయోష్ఠ్య అ.ప్రా.నాద స్పర్శం + తాలవ్య అంతస్థం

బ్ + య్ బ్యాంకు, బ్యారమాడిరి, బ్యాలట్టు

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

త్ + ర్ త్రిసూలాలతో, త్రుప్తిగా, త్రేన్నాడు

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

త్ + య్ త్యాగం

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + తాడితం

ద్ + ర్ ద్రవుపదిని, ద్రాచ్చితోట్లు, ద్రుతరాట్రుడు

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + తాలవ్య అంతస్థం

ద్ + య్ ద్యాన్ని

దంత్య మ.ప్రా. నాద స్పర్శం + దంత్యోష్ఠ్య అంతస్థం

ధ్+ వ్ ధ్వజస్తంబం

మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

ట్ + ర్ ట్రాకటరు, ట్రౌజరు, ట్రంకాల్, ట్రంకుపెట్టె,

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం +  తాడితం

డ్ + ర్  డ్రమ్ముల్లో,   డ్రైవర్

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్యోష్ఠ్య అంతస్థం

డ్ + వ్   డ్వాన్సులు

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం +  తాలవ్య అంతస్థం

డ్ + య్ డ్యాము

తాలవ్య అ.ప్రా. నాద స్పర్శం + తాలవ్య అనునాసికం

జ్  + ఞ్  జ్ఞానోదయం

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్య పార్శ్వికం

క్ + ల్  క్లీనర్లు

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

క్ + ర్  క్లాసులు

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + దంతోష్ఠ్య అంతస్థం

క్ + వ్  క్వాల్లి

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం +  తాలవ్య అంతస్థం

క్ + య్  క్యాంపు,   క్యాకలేసి,   క్యాన్సర్

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్యోష్మం

క్ + ష్ క్షనం

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం + దంత్యానునాసికం

గ్  + న్  గ్నానం

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం + దంత్య పార్శ్వికం

గ్ +ల్  గ్లాసు

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం + తాడితం

గ్ + ర్  గ్రామత్తులు

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం +  తాలవ్య అంతస్థం

గ్ + య్ గ్యాసు

ఉభయోష్ఠ్య అనునాసికం + తాలవ్య అంతస్థం

మ్ + య్ మ్యాకపోతు, మ్యాలం, మ్యాతల్యాక

దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం

న్ + య్ న్యాత్తులు, న్యాత్తంగా

దంత్యోష్మం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

స్+ప్ స్పీడుగా

దంత్యోష్మం + దంత్య మ.ప్రా శ్వాస స్పర్శం.

స్ + థ్ స్థిమితం

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

స్ + ట్ స్టాలు

దంత్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

స్+క్ స్కూలు

దంత్యోష్మం + ఉభయోష్ఠ్య అనునాసికం

స్ +మ్ స్మశానం

దంత్యోష్మం + దంత్యఅనునాసికం

స్ +న్ స్నేహితులు

దంత్యోష్మం + తాడితం

స్ + ర్ స్రెద్ద, స్రీశెయిలం

దంత్యోష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం

స్ + వ్ స్వంతిల్లు

దంతమూలీయ ఊష్మం + ఉభయోష్ఠ్య అనునాసికం

శ్ + మ్ శ్మశానం

దంతమూలీయ ఊష్మం + తాడితం

శ్ + ర్ శ్రెద్ద

ముర్ధన్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ష్ + ట్ ష్టాలు

దంత్య పార్శ్వికం + తాలవ్య అంతస్థం

ల్ + య్ ల్యాకుంటే, ల్యాక

తాడితం + తాలవ్య అంతస్థం

ర్ + య్ ర్యాగడిసేల్లో, ర్యాకజేత్తానే

దంతోష్ఠ్య అంతస్థం + తాలవ్య అంతస్థం

వ్ + య్ వ్యాపారం

దంతోష్ఠ్య స్పర్శం + తాడితం

ఫ్ + ర్ ఫ్రెండ్స్

**పదమధ్య సంయుక్తాలు :**

ఉభయోష్ఠ్య అ.ప్రా.శ్వాస స్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ప్ + త్ జెప్తుజేసి

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + ఉభయోష్ఠ్యానునాసికం

ప్ + మ్ కాప్మోచ్చి, శాప్మందు, కడుప్మీద

ఉభయోష్ఠ్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్యపార్శ్వికం

ప్ + ల్ అప్లికేషన్

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

ప్ + ర్ అభిప్రాయాన్ని, ఆఫ్రికా

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం+ తాలవ్య అంతస్థం

ప్ + య్ అప్యాయంగా

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + ఉభయోష్ట్యానునాసికం

త్ + మ్ ఆత్మ, మహాత్ముడు

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్య అనునాసికం

త్ + న్ భారతరత్న, యెత్నము

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + దంతోష్మం

త్ + స్ తాత్సారం

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

త్ + ర్ ఆత్రం, మంత్రిస్తా, మాత్రం, శత్రువు, యిసిత్రాలు, రేత్రి

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + దంతోష్ఠ్య అంతస్థం

త్ + వ్ పెబుత్వంతో

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

త్ + య్ సాహిత్యం

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + ఉభయోష్ఠ్య మ.ప్రా.నాద స్పర్శం

ద్+భ్ అద్భుతంగా

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్య మ.ప్రా. నాద స్పర్శం

ద్ + ధ్ యుద్ధం

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం

ద్ + గ్ గాద్గదికంగా

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + జిహ్వామూల మ.ప్రా. నాద స్పర్శం

ద్ + ఘ్ ఉపోద్ఘాతం

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + ఉభయోష్ఠ్యానునాసికం

ద్ + మ్ పద్మాడు

దంత్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్యానునాసికం

ద్+న్ పద్నాలుగు

దంత్య అ.ప్రా. నాదస్పర్శం + తాడితం

ద్ + ర్ దరిద్రం, దురద్రుట్టం, రుద్రాచ్చి, సరిత్ర

దంత్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అంతస్థం

ద్ + య్ ఉద్యోగాలు, సేద్యం, మద్యాహ్నం, ఇద్యా కమిటీలు, మద్యాన్నం

మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్యానునాసికం

ట్+ న్ నీడపాట్నా, బొట్నేలు, సీమకుట్నేట్లు, పట్నం, పెట్నారు, పుట్నిల్లు, కట్నారు, గాటిపాట్న, సోట్నీ, తోడబుట్నోడు

మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

ట్ + ర్ అనబట్రీ, రాట్రాల్లో, యెగట్రా, కోట్రూపాయలు

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

డ్+ క్ బాడ్కావుపని

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం

డ్ + గ్ కడ్గాలు

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

డ్ + చ్ ఏడ్చినట్లు, యాడ్చి

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అ.ప్రా. నాద స్పర్శం

డ్ + జ్ జడ్జీలు, బ్యాడ్జీలూ

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

డ్ + త్ కడ్తే, కొడ్తాడు, కొట్లాడ్తారని

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + ఉభయోష్ఠ్య అనునాసికం

డ్ + మ్ అడ్మిట్టు

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్య అనునాసికం

డ్ + న్ నీడ్న, తిరపడ్నారు

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంతోష్ఠ్యం

డ్ + స్ ఇడ్సిపెట్టూ, ఫ్రెండ్సు, ఏడ్చినట్లు, ఇడ్సి, యేడ్సడానికి, యేడ్సల్ల, యాడ్సుకోని

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య పార్శ్వికం

డ్ + ల్ వొడ్లు, దుడ్లబలం

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + తాడితం

డ్ + ర్ సూడ్రా, ముడ్రూపాయలు, బొడ్రాయి, కటకటపడ్రి, తారడ్రమ్ము, పగిడ్రాయి

తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య మ.ప్రా. శ్వాస స్పర్శం

చ్ + ఛ్ కల్పరుచ్ఛాన్ని

తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + ఉభయోష్ఠ్యానునాసికం

చ్ + మ్ లచ్మీపార్వతి

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

క్ + చ్ యెలక్చన్లు

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం

క్ + డ్ మెక్డోలు

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

క్ + త్ బక్తులు, బుక్తి

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + దంతోష్ఠ్యం

క్ + స్ పాక్సనిస్టు, యెలక్సను

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

క్ + ర్ రామక్రిష్ణయ్య, సెక్రటరీ

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

క్ + య్ యెలిక్యాపిటర్

జిహ్వామూల మ.ప్రా. నాద స్పర్శం + తాలవ్య అంతస్థం

ఖ్ + య్ పఖ్యాతులు

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం + దంత్యానునాసికం

గ్ + న్ అగ్నానం, లగ్నం, బుద్దిగ్నానం, యెగ్నం

జిహ్వామూల అ.ప్రా నాదస్పర్శం + తాడితం

గ్ + ర్ ఇగ్రగాలు

జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అంతస్థం

గ్ + య్ రెగ్యులర్

ఉభయోష్ఠ్య అనునాసికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

మ్ + ప్ తుంపర్నాయాలు

ఉభయోష్ఠ్య అనునాసికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. నాద స్పర్శం

మ్ + బ ఆంబోతు

ఉభయోష్ఠ్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం

మ్ + డ్ చెమ్డాలు

ఉభయోష్ఠ్య అనునాసికం + దంతోష్ఠ్యం

మ్ + స్ కంసలాచారి

ఉభయోష్ఠ్య అనునాసికం + తాడితం

మ్ + ర్ అమ్రుతం

ఉభయోష్ఠ్య అనునాసికం + తాలవ్య అంతస్థం

మ్ + య్ కమ్యూనిస్టోల్లు, పెజాసోమ్యం

జిహ్వామూల అనునాసికం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

ఙ్ + క్ చూసినంక, వెంకయ్య

జిహ్వామూల అనునాసికం + జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం

ఙ్ + గ్ న్యాత్తంగా, బద్రంగా, పచ్చంగీ, అంగిట్లో

తాలవ్యానునాసికం + తాలవ్య అ.ప్రా. శ్వాసస్పర్శం

ఞ్ + చ్ చెయిసంచి, కాట్నుంచి

తాలవ్యానునాసికం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం

ఞ్ + జ్ గంజికిల్యా, గుంజలు, కూటిగింజలు

మూర్ధన్యానునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ణ్ + ట్ సేర్నాడంట, కాన్మెంటు, చేసుకుండేదాంట్లో, గుంటకదిండ్లు

మూర్ధన్యానునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం

ణ్ + డ్ బండాటగా, తిండిల్యాక

మూర్ధన్యానునాసికం + తాలవ్య అంతస్థం

ణ్ + య్ ఇరణ్యకసిపుడు

దంత్యానునాసికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

న్+ప్ అన్పిస్తాందె

దంత్యానునాసికం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

న్ + త్ సూర్రేకాంతం, కంతులు, జాన్తనం

దంత్యానునాసికం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం

న్ + ద్ సవుందర్ర, సమ్మన్దమే, శాప్మందు, కందమ్మలు

దంత్యానునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

న్ + ట్ యెన్టీ రామారావు

దంత్యానునాసికం + ఉభయోష్ఠ్య అనునాసికం

న్ + మ్ జెన్మభూమి

దంత్యానునాసికం + ఊష్మం

న్ + స్ శాన్సు, క్యాన్సర్, అడ్డుమాన్సు, రెసుడెన్సు

దంత్యానునాసికం + దంత్య పార్శ్వికం

న్ + ల్ పన్లో, లోన్లు, అన్లోడింగు, సేన్లు, ఇన్లేదా, దోన్లుపారె, మిసన్లు, కొచ్చేన్లో, గవుసెన్లు

దంత్యానునాసికం + తాడితం

న్ + ర్ కూకొన్రి, అన్రి, వాన్రాదు, దూరుకొన్రి, కాన్రారే, నారాయన్రెడ్డిని

దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం

న్ + య్ దైన్యం, సన్యాసులు, సినుకున్యాలపడ్లే

మూర్ధన్యోష్మం + మూర్దన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ష్+ ట్ ఇష్టమో

మూర్ధన్యోష్మం + మూర్దన్య మ.ప్రా. నాద స్పర్శం

ష్ + ఠ్ నిష్ఠూరం

మూర్ధన్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

ష్ + క్ మస్తిష్కంలో

మూర్దన్యోష్మం + మూర్దన్యానునాసికం

ష్ + ణ్ ఊష్ణేన

దంత్యోష్మం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

స్ + ప్ యిస్పెషల్, యిస్పేటాకులు, శాస్పితంగా, సరస్పతి, ఆస్పత్రి, పుస్పక ఇమానం

దంత్యోష్మం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

స్ + త్ కాస్తే, పోస్తాదు, ఏస్తాండాదు, స్తానము, తెస్తాను, దేశస్తులు, పరిస్తితులు అవస్త

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

స్ + ట్ అదురుస్టం, డిస్టాన్స్, కనిస్టం, కస్టంజేసే, ఆస్టలు, చేస్టలు, దుస్టిలో, పతిస్ట

దంత్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

స్ + క్ తీస్కపోయి, నిస్కారనంగా, జ్యోతిస్కులు, పుస్కరాలకు, జూస్కొని

దంత్యోష్మం + ఉభయోష్ఠ్య అనునాసికం

స్ + మ్ బీస్మన్ని

దంత్యోష్మం + దంత్యానునాసికం

స్ + న్ కిస్నయాదవ్ , అడ్డపస్నె, యిస్నమూర్తి

దంత్యోష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం

స్ + వ్ ఇస్వ యిద్యాలయాలు

దంత్యోష్మం + తాలవ్య అంతస్థం

స్ + య్ రస్యావాల్లు

దంతమూలీయోష్మం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

శ్ + ప్ అయిశ్వెర్రె రాయి, కోటీశ్పరుడు, యోగీశ్పరుని

దంతమూలీయోష్మం + తాలవ్యం అ.ప్రా. శ్వాస స్పర్శం

శ్ + చ్ ఆశ్చర్యం

దంతమూలీయ ఊష్మం + దంత్యానునాసికం

శ్ +న్ ప్రశ్న

దంతమూలీయ ఊష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం

శ్ + వ్ ఇశ్వమంతా, ఆశ్వీజమాసం

దంతమూలీయ ఊష్మం + తాలవ్య అంతస్థం

శ్ + య్ యేశ్య

పరహనుమూలీయోష్మం+ దంత్యానునాసికం

హ్+ న్ మద్యాహ్నం

దంత్యపార్శ్వికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ల్ + ప్ కల్పిచ్చుకుండు

దంత్య పార్శ్వికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. నాద స్పర్శం

ల్ + బ్ యల్బారినా

దంత్య పార్శ్వికం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ల్ + త్ రాల్తాయి, ఆటల్తో, నాయకుల్తో, యేల్తారేం, ముసిల్తనం, తేల్తిమి

దంత్య పార్శ్వికం + దంత్య అ.ప్రా. నాద స్పర్శం

ల్ + ద్ బయల్దేరు, నెల్దినాలు, వూపల్దాపల, ముసిల్ది, పాల్దాగే

దంత్య పార్శ్వికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ల్ + ట్ పల్టీలు

దంత్య పార్శ్వికం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ల్ + చ్ మోకాల్చిప్పతో, కాల్చేరకం, కాల్చినట్టు

దంత్య పార్శ్వికం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం

ల్ + జ్ పనుల్జేసి, వొదుల్జేసి, కతల్జెప్పితే, యాల్జెప్పాలని, ఆటల్జూసి

దంత్య పార్శ్వికం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం

ల్ + గ్ నీల్గే, కల్గినోడని

దంత్య పార్శ్వికం + దంత్య అనునాసికం

ల్ + న్ తమిల్నాడులో, యేల్నాడు, తెల్నెతెలీదు, యాల్నో, ఆటల్నేర్పి, ఇదేశాల్నుంచి, యెద్దుల్ని

దంత్య పార్శ్వికం + దంత్యోష్మం

ల్ + స్ తల్సుకొని, పల్సన, రూల్సులు, తెల్సినోల్లు, యెరికిల్సాని, యెల్సినట్లుంది, రాయల్సీమ, వొగల్సాపులు, కట్టాల్సిన, కల్సినారు, తల్సుకోని, తెల్సకపాయ, నల్సకతిను, పిల్సుకొంటిమి, గెల్సినట్టు, నల్సుకొంటారు

దంత్య పార్శ్వికం + తాడితం

ల్ + ర్ చెప్పాల్రా, వానల్రాక

దంత్య పార్శ్వికం + దంతోష్ఠ్య అంతస్థం

ల్ + వ్ పహిల్వాను

దంత్య పార్శ్వికం + తాలవ్య అంతస్థం

ల్ + య్ యేమిల్యా, అయిపుల్యాకుండా, పోబుద్దికాల్యా, ఆడల్యాక

మూర్ధన్య పార్శ్వికం + దంత్య అ.ప్రా. నాద స్పర్శం

ళ్ + ద్ వెళ్దామని

మూర్ధన్య పార్శ్వికం + దంత్య పార్శ్వికం

ళ్ + ల్ నీళ్లబండి, మళ్లన్నీ, సుళ్ల కూతలు

తాడితం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం
ర్ + ప్ టార్పాలు, నేర్పితే
తాడితం + ఉభయోష్ఠ్య అ.ప్రా. నాదస్పర్శం
ర్ + బ్ దర్బేసోడు, గర్భిణి
తాడితం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం
ర్ + త్ తీర్తం, యదార్తం, సెరితార్తం, నిచ్చితార్తం, జాగర్త , కార్తి
తాడితం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం
ర్ + ద్ కుదర్దు, తీర్దమాడింది, అర్దమూట, సర్దు, బామర్ది, అర్ద రూపాయ
తాడితం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం
ర్ + ట్ ఐకోర్టు, పార్టీ
తాడితం + మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం
ర్ + డ్ గార్డులు, వార్డు, ఆర్డరు, వార్డను
తాడితం + తాలవ్య అ.ప్రా. శ్వాసస్పర్శం
ర్ + చ్ నేర్చుకున్నావు, కర్చుబెట్టు, ఓర్చలేదు, నేర్చిరి, కూర్చోబెట్టుకొని, మూర్చ, కుర్చీ ,శాంతపర్చేకి, కర్చయిన, చేర్చుకుండే
తాడితం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం
ర్ + జ్ కర్జికాయలు, దనార్జెనర్రెడ్డి,నాగార్జున, తయార్జెయ్యమని, దవుర్జెన్నెం, అర్జునుడు
తాడితం + జిహ్వామూల అ.పా. శ్వాస స్పర్శం
ర్ + క్ మూర్కం పనులు, సర్కారు జిల్లాలు, మార్కు, తర్కం
తాడితం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం
ర్ + గ్ సుమార్గ, దుర్మార్గానికి, దర్గా
తాడితం + ఉభయోష్ఠ్యానునాసికం
ర్ + మ్ చర్మం, ఆర్మోనిపెట్టి, దుర్మార్గానికి, దర్మదేవతలు, గవుర్మెంటు, పర్మీసను
తాడితం + దంత్యానునాసికం
ర్ + న్ ఆర్నెల్లు, కర్నం, ఎల్లవార్నాయి, పూర్న కుడాలు, వొగర్నొకరు, సేర్నాడంట, తిర్నాల,ఆర్నూరు, గవుర్నోరు

తాడితం + మూర్ధన్యానునాసికం

ర్ + ణ్ జీర్ణించు

తాడితం + దంత్యోష్ఠ్యం

ర్+స్ వర్సాలు, అంగలార్సడం, తీర్చచ్చు, నేర్సిరి, ఓర్సలేదు, కర్సుబెట్టు, రాల్లవర్సం,నేర్సుకోవల్లని, కర్సుకుండె, నెరవేర్సల

తాడితం + మూర్ధన్యోష్మం

ర్ + ష్ వర్షం

తాడితం + దంత్య పార్శ్వికం

ర్+ల్ ఊర్లు, క్లీనర్లు, నార్లు, తీర్లు, ఎంపర్లాడు, బ్యానర్లే, గార్లదిన్నె, గొర్లు, నెర్లుజీరింది

తాడితం + దంత్యోష్ఠ్యఅంతస్థం

ర్ + వ్ నిర్వాకాన్ని, యిరాటపర్వం

తాడితం + తాలవ్య అంతస్థం

ర్ + య్ సౌకర్యాలు, అచ్చెర్యంగా

దంత్యోష్ఠ్యాంతస్థం + తాడితం

వ్ + ర్ ఇవ్రు

దంత్యోష్ఠ్యాంతస్థం + తాలవ్య అంతస్థం

వ్ + య్ వేదవ్యాసుడు

తాలవ్య అంతస్థం + మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం

య్ + డ్ నాయ్డు

**మూడు వర్ణాల సంయుక్తాలు :**

**పదాది సంయుక్తాలు :**

జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + తాడితం + తాలవ్య అంతస్థం

గ్ +ర్ +య్ గ్ర్యానయింటూ

దంత్యానునాసికం+ దంత్యానునాసికం+ తాలవ్య అంతస్థం

న్ +న్+ య్ న్న్యాయం

దంత్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

స్ + క్ + ర్ స్క్రూ డ్రైవర్

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

స్ + ట్ + ర్ స్ట్రిక్ట్

**పదమధ్య మూడు వర్ణాల సంయుక్తాలు :**

మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

ట్ + ట్ + ర్ ప్యాట్ట్రీలో

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

క్ + ట్ + ర్ ఎలక్ట్రికల్స్

ఉభయోష్ట్య అనునాసికం + ఉభయోష్ట్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

మ్ + ప్ + య్ కంప్యూటర్లకని

ఉభయోష్ట్య అనునాసికం + ఉభయోష్ట్య అ.ప్రా. నాద స్పర్శం + తాడితం

మ్ + బ్ + ర్ సాంబ్రాని, కనకాంబ్రాలు

దంత్య అనునాసికం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

న్+ త్+ ర్ మంత్రి, మంత్రసాని

దంత్యఅనునాసికం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం + తాడితం

న్ +ద్ +ర్ రామసెంద్రా, కేంద్రాలు, సంద్రం, యింద్రబోగం, సొరనాంద్రంగా

దంత్య అనునాసికం + దంత్య అ.ప్రా.నాదస్పర్శం + తాలవ్య అంతస్థం

న్ + ద్ + య్ సంద్యాలయినా

దంత్యఅనునాసికం + దంత్యఅనునాసికం + తాలవ్య అంతస్థం

న్+ న్+ య్ యెవురన్న్యారు, అన్న్యాడంట, అన్న్యాయాన్ని, పున్న్యానికి, పున్న్యాత్తుములని,

దంత్యానునాసికం + దంత్యపార్శ్వికం + తాలవ్య అంతస్థం

న్ +ల్ +య్ కాదన్ల్యాక, తిన్ల్యా

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్య పార్శ్వికం

ణ్ +ట్+ ల్ ఇంట్లోకి, దాంట్లో, అంట్లు

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

ణ్+ ట్ +ర్ కాంట్రాట్టు, యెంట్రిక, ఎంట్రన్స్

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య పార్శ్వికం

ణ్+ డ్+ ల్ అయిదారేండ్ల, అల్లుండ్ల దెగ్గిర, ఇండ్లన్నీ, తుండ్లు, పెండ్లాం, పండ్లు, సేండ్లకల్ల,దిండ్లు, పెండ్లి, అంగడ్లు

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + తాడితం

ణ్+ డ్ +ర్ వుండ్రి, గండ్రగొడ్డెండ్లు, పొయ్యిండ్రి

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + దంతోష్ఠ్య అంతస్థం

ణ్+ డ్ +వ్ బండ్వాలం

జిహ్వామూల అనునాసికం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ఙ్ + క్ + చ్ అక్కుపంక్చర్

జిహ్వామూల అనునాసికం + జిహ్వామూల అ.ప్రా.నాదస్పర్శం + దంత్యపార్శ్వికం

ఙ్ +గ్ +ల్ ఇంగ్లతలాలు

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం

స్+ ట్ +ర్ యెగస్ట్రా

దంత్యోష్మం +దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం

స్ +త్ +ర్ మేస్త్రీ, ఇస్త్రాకు, కృష్ణశాస్త్రి

దంత్య పార్శ్వికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యోష్మం

ల్ + ట్ + స్ రిజల్ట్సు

దంత్య పార్శ్వికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం +తాడితం

ల్ + ట్ + ర్ మిల్ట్రీ

దంత్య పార్శ్వికం + మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + తాడితం

ల్ +డ్+ ర్ చిల్డ్రన్

దంత్య పార్శ్వికం + దంత్య పార్శ్వికం + తాలవ్య అంతస్థం

ల్+ ల్ + య్ మాల్ల్యత

తాడితం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం

ర్ +క్ +య్ మెర్క్యూరి లైట్

తాడితం + దంతోష్ఠ్య అంతస్థం + తాలవ్య అంతస్థం

ర్ + వ్ + య్ ఇంటర్వ్యూ

**పదాంత మూడు వర్ణాల సంయుక్తాలు :**

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యోష్మం

ణ్ + ట్ + స్ స్టూడెంట్స్, కంప్లయింట్స్

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్యోష్మం

ణ్+ డ్+ స్ గ్రౌండ్స్

జిహ్వామూల అనునాసికం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + దంత్యోష్మం

ఙ్ + గ్ + స్ కటింగ్స్, సేవింగ్స్, బైండింగ్స్

**3.3. ద్విత్వాలు :**

క్క్ బంకఇరిక్కాయలు, మొక్కార్తి, కొక్కెర్లు, పురెక్కిచ్చె, కుక్కిమంచం, పడుక్కేసి, ముక్కెమంత్రి, ముక్కెంగా

గ్గ్ అగ్గిపెట్టి, ఎగ్గొట్టి, ఒగ్గంట, జెగ్గిన్నక, తెగ్గొడతా, అగనాగ్గ, ఆరోగ్గెంగా

చ్చ్ ఉచ్చుకట్టి, అచ్చరాలు, ఎలచ్చన్లు, కుచ్చోని, చిలకరిచ్చి, తెచ్చిత్తే, ఉలెచ్చగా

జ్జ్ జెగజ్జెట్టీలు, నిజ్జంగా, పజ్జెనిమిది, వొజ్జిరం

ట్ట్ అట్టవ, కట్టవ, కడగొట్టు, వట్టిపోయిన, కానిట్టేబులు, స్రేట్టం

డ్డ్ సెడ్డోడు, గొడ్డలి, అడ్డుమాన్సు

త్త్ ఉరికెత్తు, ఉత్తది, ఉత్తబిత్తల, ఎత్తిస్తి, ఏత్తారు, చూసొత్తి, పత్తాలేరు, లొత్తలు, గత్తెంతరం, మేత్తా

ద్ద్ సద్దదంట్లు, సుద్దులు, సద్దన్నం, అద్దెచ్చుడు, అద్దుమాని

న్న్ కాసిన్ని, మద్యాన్నం, జెగ్గిన్నక, అన్నాలంగా, పన్నారం

ప్ప్ కొప్పిర, సప్పిడి, గోప్పెంగా

బ్బ్ ఆకలిసెబ్బరం, దొబ్బెసినారు, అబ్బల్లు

మ్మ్ ఈనెమ్మ, చెమించమ్మ, జిమ్మిగాడు, నిమ్మళంగా, సిమ్మం, అమ్మిడిపొదు

య్య్ కయ్యలు, యియ్యడం, సెయ్యాలని

ర్ర్ కర్రోడు, దయిర్రెం, అచ్చెర్రెం

ల్ల్ ఉల్లిగడ్డ, జిల్లడకొమ్మలు, సుల్లమాట్లు, నీల్లు, వాల్లు

వ్వ్ టువ్వాలు, తువ్వనేల, దవ్వొచ్చె

స్స్ గస్సపోసుకోని, ఆలెస్సం

శ్శ్ నిశ్శబ్దం

ళ్ళ్ ఈళ్ళు, ముసరనీళ్ళు, కడుగునీళ్ళు, నాయాళ్ళు, మగొళ్ళు, యెళ్ళటం

## 3.4. వర్ణ మార్పులు:

**అచ్చులు**

**/అ/**

పదాది: అ–

అ– > ఆ– అక్కడికి > ఆటికి, అక్కడ > ఆడ

పదమధ్య: –అ–

–అ– >-అ– హంస > అంస, హక్కు > అక్కు, హంద్రీనీవా > అంద్రీనీవా

–అ– >-ఇ– భయము >బయిము, దగ్గర > దగ్గిర, కాయలు > కాయిలు,

అంగడి>అంగిడి, అంజనేయిసామి>అంజినేయిసామి, అంబటిపొద్దు>అమ్మిటి పొద్దు

–అ– >-ఉ– అప్పటికి > అప్పుటికి, ఇద్దరు > ఇద్దురు

–అ– >-ఎ– గట్టిగా >గెట్టిగా, దగ్గర >దెగ్గర, దేశం >దేశెం, ప్రమాణం >పెమానం

అన్నట్లు > అన్నెట్లు, ఆకాశం > ఆకాసెం, అవశ్యము > అవస్యెము

–అ– >-ఒ– వచ్చు > వొచ్చు, వాళ్లు >వోళ్లు, వంగి >వొంగి, వడుపు >వొడుపు

**/ఆ/**

పదాది: ఆ–

ఆ– >అ– ఆంజనేయ >అంజినేయిఆంబోతు > అంబోతు

పదమధ్య: –ఆ–

–ఆ– >ఆ– హాలు > ఆలు, హాయి > ఆయి

–ఆ– >-అ– అంటగట్టాలని > అంటగట్టల్లని, అడగాలని > అడగల్లని

–ఆ– >-ఇ– అదేగాని > అదేగినా

–ఆ– >-ఈ– ఆఖరు>ఆఖీరు

–ఆ– >-ఏ– చారేడు భూమి >చేరెడు భూమి, అర్ధరాత్రప్పుడు > అర్ధరేత్రప్పుడు

–ఆ– >-ఓ– వాళ్ళు >వోల్లు, బార్లిచ్చి >బోర్లిచ్చిఅనేవాడు > అనేటోడు

**/ఇ/**

పదాది: ఇ– ఇ– >ఈ– ఇక్కడికి > ఈడికి

**పదమధ్య: –ఇ–**

–ఇ– >ఇ– విమానం>ఇమానం, విశ్వవిద్యాలయం> ఇస్వయిద్యాలయం,

విరాటరాజు> ఇరాటరాజు, వినకూడదు > ఇనకూడదు

–ఇ– >-ఎ– అగ్గిలాంటి > అగ్గెట్లా

**పదాంత: –ఇ**

–ఇ >-అ అందాలి > అందల్ల

–ఇ >-ఆ అదేగాని > అదేగినా

**/ఈ/**

**పదమధ్య: –ఈ–**

–ఈ–>-ఈ– వీపున >ఈపన, వీరులు >ఈరులు, వీళ్లు >ఈల్లు

**/ఉ/**

**పదమధ్య: –ఉ–**

–ఉ– >-అ– ఆడింగులు > ఆడింగల, కానుకలు > కనకలు, కాలువ > కాలవ

–ఉ– >-ఇ– ఆముదాలు > ఆమిదాలు, అందుకే > అందికే, శకునం > సగినం

–ఉ– >-ఎ– అర్జునుడు > అర్జెనుడు

**/ఊ/**

**పదాది: ఊ–**

ఊ– >ఈ– ఊడిపోవు >ఈడిపోవు

**పదమధ్య: –ఊ–**

–ఊ– >-ఉ– కూరాకు >కురాకు

**/ఎ/**

**పదాది:** ఎ–

ఎ– >ఆ– ఎక్కడికి >యాడికి

**పదమధ్య:** –ఎ–

–ఎ– >-ఇ– కంపెనీ > కంపినీ

–ఎ– >-ఒ– రెడ్డి > రొడ్డి, రెండు >రొండు

**పదాంతం: –ఎ** –ఎ >-ఇ పెట్టె > పెట్టి

పదమధ్య: –ఒ–

–ఒ– >-ఉ– అందుకొను > అందుకును

**/ఓ/**

పదమధ్య: –ఓ–

–ఓ– >-ఏ– అధికారం లోకి > అధికారం లేకి, చెరువులోకి > చెర్లేకి

–ఓ– >-ఒ– కోష్టం > కొట్టం, హార్మోనియం పెట్టి > ఆర్మోని పెట్టి

## హల్లులు :

**/క/**

పదాది: క–

క–>గ– కుమ్మరించటం>గుమ్మరించటం

పదమధ్య: –క–

–క–>-గ–వెంకటేశు>ఎంగటేసు,ఒకటి>ఒగటి,శకునం > సగినం, సంకటం>సంగటం,
ఇంకొక>ఇంగొగ, అదికాదు> అదిగాదు

–క–>-ట– టాక్టర్లు >టాట్టర్లు

**/గ/**

–గ–>-ప– తాగించు > తాపించు

**/ఖ/**

పదాది: ఖ–

ఖ–>క– ఖుషీ >కుసీ, ఖర్చు > కర్సు

పదమధ్య: –ఖ–

–ఖ–>-క– అఖిలాండకోటి >అకిలాండకోటి, తనిఖీ > తనికీ

**/ఘ/**

పదాది: ఘ–

ఘ– >గ– ఘనంగా >గనంగా, ఘోరాలు > గోరాలు, ఘనకార్యం > గనకార్యం

పదమధ్య: –ఘ–

–ఘ– >-గ– ఆఘమేఘాల మీద > ఆగమేగాల మింద

–జ్ఞా–> -గ్నా– అజ్ఞానం >అగ్నానం

**/చ/**

**పదాది: చ–**

చ– >స–     చేత్తో >సేత్తో, చావడం >సావడం, చింత >సింత, చిన్నప్పుడు> సిన్నప్పుడు, చేయి>సేయి,చేష్ట > సేట్ట

**పదమధ్య: –చ–**

–చ– >-జ– అదవచిక్కిన > అదవజిక్కిన, తర్కంచేసే > తర్కంజేసే

–చ– >- -స– కార్చింది>గార్సింది, గడిచిపోయిన>గడిసిపోయిన,చిన్నోడు >సిన్నోడు, గుట్టుచప్పుడు>గుట్టుసప్పుడు, తలదాచుకొను>తలదాసుకొను, కాల్చేసిన>కాల్సేసిన, అగచాట్లు > అగసాట్లు, ఆడపడుచు > ఆడపడుసు,

–చ– >-శ– విచారణ >ఇశారణ, ఆచారాలు > ఆశారాలు, కీచకుడు > కీశెకుడు

**/ట/**

**పదమధ్య: –ట–**

–ట–>-డ– కలవటం >కలసడం, అంబటిపొద్దు > అమ్మిడిపొద్దు

–ట– >-త– జుట్టు> జుత్తు, టర్పాలు>తార్పాలు, కాలవ గుంటలు > కాలవ గుంతలు, అట్లాంటప్పుడు > అట్లాతప్పుడు

–ట– > -స– అటువంటి > అసువంటి

**/డ/**

**పదమధ్య: –డ–**

–డ–>-ట– అక్కడికి > ఆటికి

**/ఢ/**

**పదాది: ఢ–**

ఢ – >డ– ఢిల్లీ>డిల్లీ, జాఢ్యం>జాడ్యం

**/ణ/**

**పదమధ్య: –ణ–**

–ణ–>-న– కారణం >కారనం, కర్ణం > కర్నం, ప్రెమాణం > పెమానం, అణకువగా > అనకువగా, హరికృష్ణ > హరికిట్న

**/త/**

**పదాది: త–**

త– >ద–    తిప్పాలి >దిప్పాలి,  తెచ్చి >దెచ్చి,  తుండు > దుండు,  తటక్కన > దడక్కన

**పదమధ్య: –త–**

–త–>-ద– అణగతొొక్కుతా > అనగదొొక్కుతా,  విప్పతీసే > యిప్పదీసె

**/థ/**

**పదమధ్య: –థ–**

–థ–>-త– అర్థం>అర్తం ,  అవస్థలు> అవస్తలు ,  రథాలు> రతాలు,  కథ> కత,
అనాథలయి >అనాతలయి,  అవస్థలు >అవస్తలు,  కథలు >కతలు
తీర్థమాడేకి> తీర్తమాడేకి

**/ద/**

**పదమధ్య –ద–**

–ద– >-జ– పద్దెనిమిది> పజ్జెనిమిది

**/ధ/**

**పదమధ్య: –ధ–**

–ధ–>-త– అధికారం > అతికారం,  కాలావధి > కాలావతి

–ధ–>-ద– అధర్మం >అదర్మం,  అగాధం >అగాదం,  కామధేనువు >కామదేనువు

**/న/**

**పదమధ్య: –న–**

–న– >  -ల– జన్మం > జలమం

–న– >  -0– అన్నిటికి >అంటిని

**పదాంతం: –న**

–న > 0 అవును> అవ్

**/ప/**

**పదాది: ప–**

ప– > గ– పునాది > గునాది

**పదమధ్య: –ప–**

–ప–>-బ– ఇప్పుడు >ఇబుడు, అపుడు >అబుడు, తప్పుపోకుండా >తప్పుబోకుండా, చిన్న పిల్లప్పుడు > సన్న బిల్లప్పుడు, కుళ్లపొడిచి > కుళ్లబొడిసి, కేసుపెట్టి >కేసుబెట్టి

**/ఫ/**

**పదమధ్య: –ఫ–**

–ఫ–>-ప– ఆఫీసరు > ఆపీసరు, కాఫీ > కాపీ

**/భ/**

**పదాది: భ–**

భ–>బ– భగవంతుడు> బగమంతుడు, భాష > బాస

**పదమధ్య: –భ–**

–భ– >-బ– భోజనం >బోజనం, లాభం >లాబం, భయము >బయిము,
కాలుభాగం > కాలుబాగం, అనుభవించే > అనుబగించే

**/య/**

**పదాది: య–**

0–>య్– ఎగరేసి >యెగరేసి

**పదమధ్య: –య–**

–య్– >-0– తెలియదా >తెలీదా, హార్మోనియం పెట్టె > ఆర్మోనీ పెట్టె

–య్– >–ర్– సూర్యకాంతం>సూర్రెకాంతం, సౌందర్య >సవుందర్ర

**పదమధ్య: –ర–**

–ర– >-మ– నిర్మలం >నిమ్మలం

**/వ/**

**పదాది: వ–**

వ–>0– విచారణ >ఇశారణ, వెంకటేశు >ఎంగటేసు, విజయం >ఇజయం,
విజ్ఞానం > ఇగ్నానం, విరాటపర్వం>ఇరాటపర్వం, వాళ్ళు >ఓళ్ళు,
వెళ్లిపోవాలి >ఎల్లిపోవల్ల

వ–>య– వ్యాపారం >యాపారం, వినాయకుడు >యినాయికుడు, విత్తనం > యిత్తనం,
వికారపు చేష్టలు >యికారపు చేట్టలు

**పదమధ్య: –వ–**

–వ–>-0– జ్వరం >జరం

–వ–>-గ– అనుభవించే >అనుబగించే

–వ–>-ట– అనేవాడు >అనేటోడు

–వ– >-ప– సరస్వతి>సరస్పతి

–వ–>-బ– దైవం > దైబం

–వ–>-మ– భగవంతుడు >బగమంతుడు

–వ–>-స– అరవడం అరసడం, ఓర్వకుండ >ఓర్సకుండ, కలవటం >కలసడం

**/శ/**

**పదాది: శ–**

శ్మాశనం >మశానం

శ– స– శకునం >సగినం, శిశువు >సిసువు

**పదమధ్య: –శ–**

–శ– >-స– వెంకటేశు >ఎంగటేసు, చూశారు >చూసారు, ఆడ శిశువు > ఆడ సిసువు, విశ్వ విద్యాలయం > ఇస్వఇద్యాలయం

**/ష/**

**పదమధ్య: –ష–**

–ష– >-ట– చేష్ట > చేట్ట

–ష– >-శ– నిమిషం >నిమిశం, ఆషాడం > ఆశాడం, ఖుషీ > ఖుశీ

–ష–>-స– అదృష్టం>అదురుస్టం, వర్షాలు>వర్సాలు, కష్టం>కస్టం, వేషకం>యేసకం,కాషాయం >కాసాయం, భాష >బాస

పదమధ్య

–ర్– >-0- కూర్చోని >కుచ్చోని, ప్రపంచం >పెపంచం, పెమానం >ప్రమాణం

**/స/**

పదాది: స– >చ– సప్పుడు >చప్పుడు

**పదమధ్య: –స–**

–స– >-త – ఏడుస్తావు >ఏడుత్తావు, కనిపిస్తాయి >కనిపిత్తాయి, తాస్కారం >తాత్సారం

/హ/

**పదాది: హ–**

హ– >0– హనుమంతుడు >అనుమంతుడు, హాయి >ఆయిగా

పదమధ్య: –హ–

–హ– >-గ– బిక్కమొహం >బిక్కమొగం, మహేశ్వరుడు >మగేశ్వరుడు,
నిరాహారదీక్ష > నిరాగారదీచ్చె, విగ్రహాలను > యిగ్రగాలు

–హ–>-మ– బ్రహ్మ> బ్రమ్మ

–హ– >-య– కోహినూరు > కోయినూరు

–హ– >-0– గాంధీ మహాత్ముడు > గాందీ మాత్ముడు

/ళ/

**పదమధ్య: –ళ–**

–ళ– >-ల– ఆడోళ్ళు >ఆడోల్లు, పనివాళ్ళు >పనివాల్లు, బళ్లు > బల్లు, కోళ్లు > కోల్లు,
కళ్యాణదుర్గం > కల్యానదుర్గం

–క్ష– >-చ్చ– అక్షరాలు >అచ్చరాలు

## 3.5 సంయుక్తం వేరు సంయుక్తంగా మారినవి :

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాసస్పర్శం >మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్యోష్మం

మాడ్చు > మాడ్సు, ఈడ్చుకోని >ఈడ్సుకోని

తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్యానునాసికం > జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + దంత్యానునాసికం

విజ్ఞానం > యిగ్నానం, అజ్ఞానం >అగ్నానం

జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + మూర్ధన్యోష్మం > జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ఎలక్షన్లు > ఎలక్చన్లు

జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + మూర్ధన్యోష్మం > జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యోష్మం

ఎలెక్షన్ > ఎలెక్సన్

మూర్ధన్యానునాసికం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం > మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యపార్శ్వికం

అలాంటి > అట్లాంటి

దంత్యానునాసికం + దంత్య మ.ప్రా.నాదస్పర్శం > దంత్యానునాసికం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

సంబంధం > సమ్మన్దం

దంత్యానునాసికం + మూర్ధన్యోష్మం > దంత్యానునాసికం + దంత్యోష్మం

రెసిడెన్షియల్ > రెసిడెన్సియల్

దంత్యానునాసికం + దంత్యోష్మ్యాంతస్థం > దంత్యానునాసికం + ఉభయోష్ఠ్యానునాసికం

కాన్వెంటు > కాన్మెంటు

దంత్యోష్మం + దంత్య మ.ప్రా. శ్వాసస్పర్శం > దంత్యోష్మం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

అవస్థ > అవస్త

దంతమూలీయోష్మం + దంత్యానునాసికం > దంత్యోష్మం + దంత్యానునాసికం

ప్రశ్న > పస్నె

దంతమూలీయోష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం > దంతమూలీయోష్మం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాసస్పర్శం

కోటీశ్వరుడు > కోటీస్పరుడు/శాశ్వతంగా > శాస్పితంగా

దంతమూలీయోష్మం + తాలవ్యాంతస్థం > దంత్యోష్మం + తాలవ్య అంతస్థం

అవశ్యం > అవస్యెం

దంతమూలీయోష్మం + దంత్యోష్ఠ్యాంతస్థం > దంత్యోష్మం + దంత్యోష్ఠ్యాంతస్థం

విశ్వవిద్యాలయం > యిస్వయిద్యాలయం

మూర్ధన్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం > దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం

యాష్ట > యాస్ట / దుష్టాంతరం > దుస్టాంతరం

మూర్ధన్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం > దంత్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం

నిష్కారణంగా > నిస్కారణంగా

మూర్ధన్యోష్మం + మూర్ధన్యానునాసికం > దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం

కృష్ణప్ప > కిస్టప్ప

మూర్ధన్యోష్మం + మూర్ధన్యానునాసికం > మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యానునాసికం

ముద్దు కృష్ణమనాయుడు > ముద్దు కిట్నమనాయుడు

మూర్ధన్యోష్మం + మూర్ధన్యానునాసికం > దంత్యోష్మం + దంత్యానునాసికం

విష్ణు > యిస్ను

మూర్ధన్యోష్మం + తాలవ్యాంతస్థం > దంత్యోష్మం + తాలవ్య అంతస్థం

రష్యావాళ్ళు > రస్యావాల్లు

దంత్య పార్శ్వికం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం > దంత్య పార్శ్వికం +దంత్యోష్మం

పీల్చు > పీల్సు, గెల్చు > గెల్సు

మూర్ధన్య పార్శ్వికం + తాలవ్య అంతస్థం > దంత్య పార్శ్వికం + తాలవ్య అంతస్థం

కళ్యాణం > కల్యానం

తాడితం + దంత్య మ.ప్రా. శ్వాసస్పర్శం > తాడితం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

అర్థం పర్థం > అర్తం పర్తం

తాడితం + తాలవ్య అ.ప్రా.శ్వాసస్పర్శం > తాడితం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

నిట్టూర్చి > నిట్టూర్తి

తాడితం + తాలవ్య అ.ప్రా.శ్వాస స్పర్శం > తాడితం + దంత్యోష్మం

తీర్చు > తీర్సు, ఆర్చు > ఆర్సు, నేర్చుకొని >నేర్సుకొని, ఓర్చకుండ >ఓర్సకుండ

తాడితం + జిహ్వామూల మ.ప్రా. నాదస్పర్శం > తాడితం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం

మూర్ఖం > మూర్కం

తాడితం + మూర్ధన్యానునాసికం > తాడితం + దంత్యానునాసికం

పూర్ణం > పూర్నం, కర్ణం > కర్నం

తాడితం + మూర్ధన్యోష్మం > తాడితం + దంత్యోష్మం

వర్షం+ వర్సం

తాడితం + తాలవ్య అంతస్థం > తాడితం + దంత్యానునాసికం

ధైర్యం > ధైర్నం

**3.6 సంయుక్తం ద్విత్వంగా మారినవి :**

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం > ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాసస్పర్శం+ ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాసస్పర్శం

గోప్యంగా > గోప్పెంగా

ఉభయోష్ఠ్య మ.ప్రా. నాద స్పర్శం + తాలవ్య అంతస్థం > ఉభయోష్ఠ్య అ.ప్రా. నాదస్పర్శం + ఉభయోష్ఠ్య అ.ప్రా. నాదస్పర్శం

సభ్యత > సబ్బెత

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + ఉభయోష్ఠ్యానునాసికం > దంత్య అ.ప్రా.శ్వాసస్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

ఆత్మ > ఆత్తమ

దంత్య అ.ప్రా.శ్వాస స్పర్శం + దంత్యోష్ఠ్యం > తాలవ్య అ.ప్రా శ్వాస స్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

సంవత్సరం > సమ్మచ్చరం

దంత్య అ.ప్రా.శ్వాస స్పర్శం + తాడితం > దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

మాత్రం > మాత్తం

దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాలవ్య అంతస్థం > దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం

హత్య > హత్తె, గత్యంతరం > గత్తెంతరం

దంత్య అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యోష్ఠ్య అంతస్థం> దంత్య అ.ప్రా.శ్వాసస్పర్శం + దంత్య అ, ప్రా. శ్వాసస్పర్శం

బందుత్వం >బందుత్తం

దంత్య అ.ప్రా.నాదస్పర్శం + తాడితం > దంత్య అ.ప్రా.నాదస్పర్శం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం

సముద్రం >సముద్దరం

దంత్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్యోష్ఠ్య అంతస్థం > దంత్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం

అద్వానీ > అద్దుమాని

దంత్య అ.ప్రా. నాదస్పర్శం + ఉభయోష్ఠ్య మ.ప్రా. నాద స్పర్శం > దంత్య అ.ప్రా. నాద స్పర్శం + దంత్య అ.ప్రా. నాదస్పర్శం

అద్భుతాలు > అద్దుబుతాలు

దంత్య అ.ప్రా.నాదస్పర్శం + తాలవ్య అంతస్థం > దంత్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య అ.పా. నాదస్పర్శం

విద్య > విద్దె, ఉద్యమం >ఉద్దెమం, సేద్యం > సేద్దెం

దంత్య మ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అంతస్థం > దంత్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్య అ.ప్రా.నాదస్పర్శం

అధ్యక్షుడు >అద్దెచ్చుడు, మధ్యాన్నం > మద్దాన్నం

దంత్య మ.ప్రా. నాద స్పర్శం +దంత్యోష్ఠ్య అంతస్థం >దంత్య అ.ప్రా. నాద స్పర్శం+దంత్య అ.ప్రా. నాదస్పర్శం

అధ్వాన్నం > అద్దుమానం

మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + దంత్యోష్ఠ్య అంతస్థం > మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం + మూర్ధన్య అ.ప్రా.నాదస్పర్శం

అడ్వాన్సు >అడ్డుమాన్సు

తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం + తాడితం > తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం

వజ్రం > వొజ్జిరం

తాలవ్య అ.ప్రా.నాదస్పర్శం + తాలవ్య అంతస్థం > తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం

రాజ్యం > రాజ్జెం

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్యోష్మం> తాలవ్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాలవ్య అ.ప్రా. నాదస్పర్శం

అక్షరాలు > అచ్చిరాలు, సాక్షాత్తు > సాచ్చాత్తు

జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + దంత్యపార్శ్వికం > జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం

ప్రొక్లెయినరు > పొక్కిలైనురు

జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + తాడితం > జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం

చక్రవర్తి > సెక్కరవర్తి

జిహ్వామూల మ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అంతస్థం > జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. శ్వాసస్పర్శం

ముఖ్యంగా > ముక్కెంగా

జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శ + దంత్యానునాసికం > జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం

అగ్ని > అగ్గి

జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + తాడితం >జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం

అగ్ర > అగ్గర

జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + తాలవ్య అంతస్థం > జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం + జిహ్వామూల అ.ప్రా. నాదస్పర్శం

ఆరోగ్యంగా >ఆరోగ్గెంగా

ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. నాదస్పర్శం >ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ట్యానునాసికం

సంబంధం > సమ్మందం, అంబటిపొద్దు > అమ్మిడిపొద్దు

ఉభయోష్ఠ్యానునాసికం + పరహనుమూలీయం > ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ఠ్యానునాసికం

సింహం > సిమ్మం, బ్రహ్మ >బెమ్మ

ఉభయోష్ఠ్యానునాసికం + తాలవ్య అంతస్థం >ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ఠ్యానునాసికం

గమ్యం >గమ్మెం

ఉభయోష్ఠ్యానునాసికం + దంత్యోష్ట్యాంతస్థం > ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ఠ్యానునాసికం

సంవత్సరం > సమ్మచరం

మూర్ధన్యానునాసికం + తాలవ్య అంతస్థం >  దంత్య అనునాసికం + దంత్య అనునాసికం

పుణ్యస్థలాలు >  పున్నెతలాలు

దంత్యఅనునాసికం + తాలవ్య అంతస్థం >  దంత్యఅనునాసికం + దంత్యఅనునాసికం

అన్యాయంగా >  అన్నాలంగా

తాలవ్య అనునాసికం +తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం >  తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

అంటించు >  అంటిచ్చు

దంత్యోష్మం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం >  దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

వొస్తిరే >వొత్తిరే,  అరుస్తా >అరుత్తా,  మేస్తా >  మేత్తా,  ఇస్తానే >ఇత్తానే

దంత్యోష్మం+ మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం >  మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

కానిస్టేబుల్  >  కానిట్టేబులు,  టూరిస్టు>  టూరిట్టు

దంతమూలీయోష్మం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం >  తాలవ్య అ.ప్రా. శ్వాసస్పర్శం + తాలవ్య అ.ప్రా.  శ్వాసస్పర్శం

ఆశ్చర్యం >ఆచ్చెరెం

మూర్ధన్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం >  మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

చేష్ట >  సేట్ట

మూర్ధన్యోష్మం + మూర్ధన్య మ.ప్రా. నాద స్పర్శం >మూర్ధన్య అ.ప్రా.  శ్వాసస్పర్శం + మూర్ధన్య అ.ప్రా.  శ్వాసస్పర్శం

శ్రేష్ఠం >  స్రేట్టం

మూర్ధన్యోష్మం + తాలవ్య అంతస్థం >  దంత్యోష్మం + దంత్యోష్మం

జ్యోతిష్యం >  జోతిస్సెం

పరహనుమూలీయోష్మం + ఉభయోష్ఠ్యానునాసికం> ఉభయోష్ఠ్యానునాసికం + ఉభయోష్ఠ్యానునాసికం

బ్రహ్మచారి >  బెమ్మచారి

పరహనుమూలీయోష్మం + దంత్యానునాసికం >దంత్యానునాసికం + దంత్యానునాసికం

మద్యాహ్నం > మద్దాన్నం

మూర్ధన్య పార్శ్వికం + దంత్యపార్శ్వికం > దంత్యపార్శ్వికం + దంత్యపార్శ్వికం

వాళ్లు >వాల్లు, నీళ్లు >నీల్లు

తాడితం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం > మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం + మూర్ధన్యఅ.ప్రా. శ్వాసస్పర్శం

డిపార్టుమెంటు > డిపాట్టుమెంటు, రిపోర్టు > రిపోట్టు

తాడితం + తాలవ్య అంతస్థం > తాడితం + తాడితం

సౌందర్య > సవుందర్రె

**రెండు వర్ణాల సంయుక్తాలు మూడు వర్ణాల సంయుక్తాలుగా మారిన రూపాలు :**

**పదాది :**

జిహ్వామూలీయ అ.ప్రా. నాద స్పర్శం + తాడితం > జిహ్వామూలీయఅ.ప్రా. నాద స్పర్శం + తాడితం + తాలవ్య అంతస్థం

గ్రానయిటు> గ్ర్యానయిట్టు

దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం > దంత్యానునాసికం + దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం

న్యాయం >న్న్యాయం

పదమద్య స్వరలోపం జరగడం వలన రెండువర్ణాల సంయుక్తాలు మూడు వర్ణాలసంయుక్తాలుగా మారాయి

జిహ్వామూలీయ అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్య అ.పా. శ్వాస స్పర్శం > జిహ్వామూలీయ అ.ప్రా. శ్వాస స్పర్శం +మూర్ధన్య అ.పా. శ్వాస స్పర్శం + తాడితం

ప్యాక్టరీ >ప్యాక్ట్రీ

**రెండు వర్ణాల పదమధ్య సంయుక్తాలలో వర్ణాధిక్యత పొంది మూడు వర్ణాల సంయుక్తంగా మారిన రూపాలు :**

మూర్ధన్యఅనునాసికం + తాలవ్య అంతస్థం > దంత్యానునాసికం + దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం

పుణ్యాత్ములు> పున్న్యాత్తులు

దంత్యానునాసికం + దంత్యానునాసికం > దంత్యానునాసికం + దంత్యానునాసికం + తాలవ్య అంతస్థం

అన్నారు >అన్న్యారు

**మూడు వర్ణాల సంయుక్తం > మూడు వర్ణాల సంయుక్తం :**

మూర్ధన్య అనునాసికం + మూర్ధన్య నాద స్పర్శం + దంత్య పార్శ్వికం > జిహ్వామూలానునాసికం + జిహ్వామూల నాద స్పర్శం + దంత్య పార్శ్వికం

ఇండ్ల స్థలాలు > ఇంగ్లతలాలు

**మూడు వర్ణాల సంయుక్తాలు స్వరభక్తి వల్ల రెండు వర్ణాల సంయుక్తాలుగా మారినవి :**

జిహ్వామూలీయస్పర్శం + మూర్ధన్యఊష్మం +ఉభయోష్ఠ్య అనునాసికం > తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

లక్ష్మీదేవి > లచ్చిమీదేవి

ఉభయోష్ఠ్య అనునాసికం + ఉభయోష్ఠ్యఅ.ప్రా. శ్వాస స్పర్శం +తాడితం >ఉభయోష్ఠ్య అనునాసికం + ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం

సాంప్రదాయం >సాంపరదాయం

దంత్యానునాసికం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం > దంత్యానునాసికం + దంత్యఅ.ప్రా. శ్వాస స్పర్శం

మంత్రం >మంతరం

జిహ్వామూలీయఅనునాసికం + జిహ్వామూలీయఅ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం > జిహ్వామూలీయ అనునాసికం + జిహ్వామూలీయఅ.ప్రా. శ్వాస స్పర్శం

సంక్రాంతి > సంకురాత్రి

జిహ్వామూలీయఅనునాసికం + జిహ్వామూలీయ అ.ప్రా. నాద స్పర్శం + దంత్యపార్శ్వికం > జిహ్వామూలీయఅనునాసికం + జిహ్వామూలీయఅ.ప్రా. నాద స్పర్శం

ఇంగ్లీషు > ఇంగిలీసు

దంతోష్ఠ్యం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం >దంతోష్ఠ్యం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

అస్త్రం >అస్తరం

**మూడువర్ణాల సంయుక్తాలు వర్ణలోపం వల్ల రెండువర్ణాల సంయుక్తాలుగా మారినవి :**

దంత్యానునాసికం + దంత్య మ.ప్రా. నాద స్పర్శం + తాలవ్యఅంతస్థం > దంత్యానునాసికం + దంత్యానునాసికం

పంద్యారం >పన్నారం

దంత్యానునాసికం + దంత్య మ.ప్రా. నాద స్పర్శం + తాలవ్యఅంతస్థం > దంత్యానునాసికం +దంత్య అ.ప్రా. నాద స్పర్శం

సంధ్యవేళ >సందేళ

మూర్ధన్యానునాసికం + మూర్ధన్యఅ.ప్రా. నాద స్పర్శం + పార్శ్వికం >దంత్యానునాసికం + దంత్యానునాసికం

కండ్లల్లో >కన్నులో

మూర్ధన్యోష్మం + మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం > మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం

రాష్ట్రాలలో > రాట్రాలలో

దంత్యోష్మం + మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం >మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్యఅ.ప్రా. శ్వాస స్పర్శం

ఆస్ట్రేలియా >ఆట్రేలియా

**3.7 సంయుక్తం అసంయుక్తంగా మారినవి:**

**పదాది:**

**పదాది సంయుక్తాలలో పదాది వర్ణం లోపించి అసంయుక్తా లయిన రూపాలు:**

సంయుక్తంలో జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం లోపించి అసంయుక్తంగా మారింది ఇలా ప్రతి సంయుక్తం లోను పదాది వర్ణలోపం జరిగింది. లోపించిన వర్ణాన్ని కుండళీకరణంలో చూపడం జరిగింది.

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + మూర్ధన్యోష్మం

క్షేమం > సేమం

దంత్యోష్మం + దంత్య మ.ప్రా.శ్వాస స్పర్శం (దంత్యోష్మం)

స్థలం >తలం

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాసస్పర్శం (దంత్యోష్మం)

స్టోరు > టోరు

దంత్యోష్మం + దంత్యనునాసికం (దంత్యోష్మం)

స్నానం > తానం

దంత్యోష్ఠ్యాంతస్థం + తాలవ్య అంతస్థం (దంత్యోష్ఠ్యాంతస్థం)

వ్యాపారం >యాపారం

**సంయుక్తంలోని రెండవ వర్ణం లోపించినవి :**

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం (తాడితం)

ప్రచారం > పెశారం

ఉభయోష్ఠ్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాలవ్య అంతస్థం (తాలవ్య అంతస్థం)

ప్యాక్సనిస్టు > పాక్సనిట్టు

ఉభయోష్ఠ్య అ.ప్రా. నాద స్పర్శం + తాడితం (తాడితం)

బ్రిడ్జి > బిడ్జీ, బ్రహ్మ > బెమ్మ

దంత్యఅ.ప్రా. శ్వాస స్పర్శం + దంతోష్ఠ్య అంతస్థం (దంతోష్ఠ్య అంతస్థం)

త్వరగా > తొరగా

తాలవ్య అ.ప్రా. నాద స్పర్శం + దంతోష్ఠ్యఅంతస్థం (దంతోష్ఠ్య అంతస్థం)

జ్వరం > జొరం

దంత్యోష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం (దంతోష్ఠ్య అంతస్థం)

స్వయంగా > సొయంగా

**పదమధ్య సంయుక్తాలు వర్ణలోపం జరిగి అసంయుక్తాలయిన రూపాలు :**

మూర్ధన్య మ.ప్రా నాద స్పర్శం + తాలవ్య అంతస్థం(తాలవ్య అంతస్థం)

జాడ్యం >జాడెం

దంత్యోష్మం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం (దంత్యోష్మం)

మెగాస్టారు > మెగాటారు

**పదాది సంయుక్తం స్వరభక్తి వల్ల అసంయుక్తంగా మారిన రూపాలు :**

దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం > దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం సంవృత పూర్వాచ్చు తాడితం

త్రిశూలం >తిరిశూలం

జిహ్వామూల అ.ప్రా.శ్వాసస్పర్శం + పార్శ్వికం > జిహ్వామూల అ.ప్రా.శ్వాసస్పర్శం వివృతపరాచ్చుపార్శ్వికం

క్లాసు >కలాసు

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + దంతోష్ఠ్య అంతస్థం >మూర్ధన్య అ.ప్రా. నాదస్పర్శం సంవృత పరాచ్చు దంతోష్ఠ్య అంతస్థం

డ్వాక్రా >డువాకరా

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + తాడితం > జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం సంవృతపూర్వాచ్చు జిహ్వామూల

అ.ప్రా. శ్వాస స్పర్శం

క్రికెట్టు > కిరికెట్టు

జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం + తాడితం >జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం సంవృత పరాచ్చు తాడితం

గ్రహాలు >గరహాలు

**పద మధ్య సంయుక్తాలు స్వరభక్తి పొంది అసంయుక్తాలయిన రూపాలు :**

మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + స్పర్శోష్మ అ.ప్రా. తాలవ్య శ్వాసం > మూర్ధన్య అ.ప్రా. నాద స్పర్శం + సంవృతపూర్వాచ్చు +దంత్యోష్మం

పూడ్చు > పూడిసేకి

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం > జిహ్వామూల అ.ప్రా. నాద స్పర్శం +సంవృతపూర్వాచ్చు + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

శక్తి >సెగితి

జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం +మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం > జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం + సంవృతపరాచ్చు +మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

డాక్టరు >డాకటర్లు

దంత్య అనునాసికం + ఉభయొష్ఠ్య అనునాసికం > దంత్య అనునాసికం +సంవృతపరాచ్చు + ఉభయోష్ఠ్య అనునాసికం

జన్మ > జనమం

దంతమూలీయోష్మం + దంత్యోష్ఠ్య అంతస్థం >దంతమూలీయోష్మం + సంవృత పరాచ్చు + దంత్యోష్ఠ్య అంతస్థం

విశ్వామిత్రుడు > యిశివామిత్రుడు

మూర్ధన్యోష్మం + ఉభయోష్ఠ్య అనునాసికం > దంత్యోష్మం + వివృతపరాచ్చు + ఉభయోష్ఠ్య అనునాసికం

సుష్మా > సుసమ

దంత్యోష్మం + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం >దంత్యోష్మం + వివృత పరాచ్చు + జిహ్వామూల అ.ప్రా. శ్వాస స్పర్శం

భాస్కర > బాసకర

పరహనుమూలీయోష్మం + తాడితం > జిహ్వామూలీయఅ.ప్రా. శ్వాస స్పర్శం + దీర్ఘ సంవృతపరాచ్చు + తాడితం

నెహ్రూ > నెకూరు

.తాడితం + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం >తాడితం + వివృత పూర్వాచ్చు + దంత్య అ.ప్రా. శ్వాస స్పర్శం

పుట్టపర్తి > పుట్టపరితి

.తాడితం + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం > తాడితం + సంవృతపూర్వాచ్చు + మూర్ధన్య అ.ప్రా. శ్వాస స్పర్శం

ఐకోర్టు > అయికోరుటు

తాడితం + ఉభయోష్ఠ్య అనునాసికం >తాడితం + వివృత పరాచ్చు + ఉభయోష్ఠ్య అనునాసికం

మర్మం > మరమం

తాడితం + దంత మూలీయోష్మం > తాడితం + సంవృత పరాచ్చు + దంత్యోష్మం

దర్శించె >దరిసించె

తాడితం + దంత్యోష్మం >దంత్యోష్మం + సంవృతపూర్వాచ్చు + దంత్యోష్మం

నర్సు >నరుసు

తాడితం + పార్శ్వికం > తాడితం + సంవృత పరాచ్చు + పార్శ్వికం

పార్లమెంటు >పారలమెంటు

తాడితం +దంత్యోష్ఠ్యఅంతస్థం >తాడితం + సంవృత పరాచ్చు + దంత్యోష్ఠ్యఅంతస్థం

పూర్వం > పూరువం

తాడితం + తాలవ్య అంతస్థం > తాడితం + సంవృత పరాచ్చు + తాలవ్య అంతస్థం

దుర్యోదనుడు >దురుయాదనుడు

## 3.8 అసంయుక్తం > సంయుక్తం :

**పదాది**

తేవడం >త్యావడము

కేకలు >క్యాకలు

మేతల్లేక >మ్యాతల్యాక

మేళాలు >మ్యాళలు

మేకపోతు >మ్యాకపోతు

నేల >న్యాల

లేకుండా >ల్యాకుండా

రేగడినేల >ర్యాగడినేల

గలాసులు >గ్లాసులు

**పదమధ్య అసంయుక్తాలు >సంయుక్తాలుగా మారినవి**

అదునుచేస్తాండారు >అదున్జేత్తాండారు

అమృతం > అమ్రూతం

ఆడలేక > ఆడల్యాక

ఆయన్నుచూస్తే > ఆయన్జూస్తే

ఆలోచనలతో >ఆలోచనల్తో

ఇడిసి > ఇడ్సి

ఈనేల > ఈన్యాల

ఊరినుండి > ఊర్నుండి

ఏగలేక >ఏగల్యాక

కడుపుమీద >కడుప్మీద

కానరారే > కాన్రారే

కొడతాడు >కొడ్తాడు

గెలిచి > గెల్సి

చాలదా > సాల్దా

చేనులు >చేన్లు

జాణతనం > జాన్తనం

తనకలాడి > తన్లాడి

తినలేదు > తిన్లా

తీరున > తీర్న

తీసుకుపోయి >తీస్కపోయి

తెలియక > తెల్సక

తెలియదు > తెల్దు

తోటలో >తోట్లో

నలుచుక > నల్సుక

నాటినారు > నాట్నారు

నీడన > నీడ్న

పడినారు > పడ్నారు

పడిరి > పడ్రి

పదమూడు > పద్మూడు

పనిచేస్తా > పన్జేస్తా

బావమరిది > బామర్ది

ముసలితనం > ముసల్తనం

యాడనుంచి > యాట్నుంచి

యేడవాలి > యేడ్సల్ల

రాయలసీమ > రాయల్సీమ

రాలుతాయి > రాల్తాయి

వినరు > ఇ్రను

**ద్విత్వం >ద్విత్వం**

పద్దెనిమిది > పజ్జెనిమిది

వాణ్ణి > వాన్ని

రాళ్ళవర్షం > రాల్ల వర్సం

ఇవ్వడం > యియ్యడం

**ద్విత్వం > సంయుక్తం**

పెట్టినారు >పెట్నారు

సుబ్బిరెడ్డి > సుబ్రెడ్డి

కుట్టినట్లు >కుట్నెట్లు

పెట్టినావా > పెట్నావా

కొట్టినారు > కొట్రి

పుట్టిల్లు >పుట్నిల్లు

**సంయుక్తం >ద్విత్వం**

దరిద్రం >దరిద్దరం

కష్టం >కట్టం

అప్లికేషను >అప్పికేషను

కుర్చుంది > కుచ్చుంది

కూర్చుంటే > కుచ్చుంటే

సేద్యం >సేద్దెం

రాత్రి > రాతిరి

**ద్విత్వాలు లోపదీర్ఘత వల్ల అద్విరుక్తాలుగా మారినవి**

ఇవ్వవు >ఈవు

ఇవ్వలేదని >ఈలేదని

ఇవ్వవంట >ఈవంట

అక్కడక్కడ >ఆడాడా

అక్కడింత >ఆడింత

అక్కడికి >ఆటికి

అక్కడెక్కడో >ఆడయాడో

ఎక్కడ >యాడ

ఎక్కడెక్కడ >యాడేడో

**స్వరలోపం జరిగి అద్విరుక్తం > ద్విరుక్తంగా మారినవి**

వీలులేదు > వీల్లేదు

## 3 . 9 ధ్వనిసూత్రాలు :

**లోప దీర్ఘత** (compensatory lenthening):

కొన్నిపదాలల్లో ఊనిక తగ్గిన అక్షరాలు లోపిస్తాయి. అలా ఏర్పడిన లోపం వల్ల ఉచ్చారణ కాలంలో ఏర్పడిన నష్టాన్ని పూరించడం కోసం దానికి పూర్వం వున్న అచ్చు దీర్ఘం అవుతుంది.

**ఉదా:**

అక్కడక్కడ >ఆడాడా

అక్కడింత >ఆడింత

అక్కడికి >ఆటికి

అక్కడెక్కడో >ఆడయాడో

ఇవ్వలేదని >ఈలేదని

ఇవ్వవంట >ఈవంట

ఇవ్వవు >ఈవు

ఎక్కడ > యాడ

కుడుములు > కుడాలు

గ్రహచారం > గాశారం

**పదాది హల్లోపం**

విగ్రహాలు > ఇగ్రగాలు

విత్తనం > ఇత్తనం

వీడు >ఈడు

వీరులు > ఈరులు

వీళ్లిద్దరు >ఈల్లిద్దరు

శ్మశానం> మశానం

హద్దు >అద్దు

హనుమంతుడు > అనుమంతుడు

హాయిగా > ఆయిగా

హెచ్చరిక >ఎచ్చరిక

**పదమధ్యాక్షర లోపం**

భాగ్యశాలి > బశేలి

గ్రహచారం > గాశారం

హార్మోనియం >పెట్టి ఆర్మొనిపెట్టి

తెలియదా >తెలీదా

**స్వర విశ్లేషం**

శక్తి > సెగితి

డ్వాక్రా > డువాకరా

భాస్కర > బాసకర

**వర్ణాంతరత**

అచ్చులలోని వర్ణాంతరత

**పదాది హ్రస్వ దీర్ఘ అంతరత:**

**అవతారపురుషుడు > ఆవుతారపురుషుడు**

**దీర్ఘ హ్రస్వ అంతరత:**

ఆంబోతు > అంబోతు

ఆంజనేయ > అంజినేయ

**పదమధ్య దీర్ఘ హ్రాస్వ అంతరత:**

అందాలి > అందల్ల

కూరాకు > కురాకు

కోష్ఠం > కొట్టం

ఆరాటం > అరటం

**హల్లులలోని వర్ణాంతరత**

చ శ– ఆచారాలు > ఆశారాలు

చ స– అగచాట్లు > అగసాట్లు

ణ న– అణకువ > అనకువ

**అక్షరాధిక్యత**

అద్వానీ > అద్దుమాని

అమృతం > అమురుతం

**పదమధ్య స్వరలోపం**

–అ– > 0 పదమూడు > పద్మూడు

–ఇ– > 0 నాటినారు > నాట్నారు

–ఉ– > 0 తీరున > తీర్న

**వర్ణవ్యత్యయం**

సరిగిపొద్దు > సగిరిపొద్దు

పగలకొట్టు > పలగ్గొట్టు

**వర్ణ వ్యత్యయం చెందని రూపం:**

ఇరుకారు

ఇరువురు

**తాలవ్యీకరణం చెందని రూపం**

కిరునాలుక

**పదాది సంయుక్తాక్షరంలో పూర్వహల్లు లోపించటం**

క్షేమం > సేమం

స్థలం > తలం

**పదాది సంయుక్తాక్షరంలో పరహల్లు లోపించటం**

ప్రచారం > పశారం

బ్రిడ్జి > బిడ్జీ

త్వరగా > తొరగా

**స్వరాకర్షణ**

పుటికె > పుటక

అంగడి > అంగిడి

**వర్ణ సమీకరణం :** వర్ణ సమీకరణం మూడు రకాలు 1. పూర్వ వర్ణ సమీకరణం 2. పరవర్ణ సమీకరణం 3. పరస్పర వర్ణ సమీకరణం

**1. పూర్వ వర్ణ సమీకరణం:**

సంబంధం >సమ్మన్దం

అంబలిపొద్దు >అమ్మిడిపొద్దు

అధ్వానం >అద్దుమానం

**2. పరవర్ణ సమీకరణం :**

చేష్ట >సేట్ట

అదురుష్టం>అదురుట్టం

సంయుక్తంలోని పూర్వ వర్ణం పరవర్ణంతో సమీకృత మవడం.

**3. పరస్పర వర్ణ సమీకరణం :**

అక్షరాలు > అచ్చిరాలు

అతడిని > అతణ్ణి

జ్యోతిష్యం >జ్యోతిస్సెం

సాక్షాత్తు > సాచ్చాత్తు

అనంతపురం కథా సాహిత్యంలోని వర్ణాలను పరిశీలించినపుడు 'ఝ' వర్ణం తప్ప తక్కిన హల్లులు ఉన్నాయి. అతి తక్కువ పదాలలోను, ద్విత్వాలలోనూ, సంయుక్తాలలోనూ మహా ప్రాణవర్ణాలు కన్పిస్తున్నాయి. అనునాసికాలలో ఙ ఞ ఉనికి సంయుక్తాలస్థాయిలో తక్కువగా ఉంది. మూర్ధన్య వర్ణాలైన ణ, ష, ళ లు దంత్య వర్ణాలుగా న స ల లుగా మార్పు చెందినవి కన్పిస్తున్నాయి. మహాప్రాణ వర్ణాల స్థానంలో అధికంగా అల్పప్రాణ వర్ణాల చేరిక కన్పిస్తుంది.

ఊష్మధ్వనులలో మూర్ధన్యోష్మ వర్ణం స్థానంలో తాలవ్యోష్మవర్ణం, దంతమూలీయయోష్మవర్ణం ఎక్కువగ కన్పిస్తుంది. పదంలో పదాది హల్లోపాలుగా వ, శ , హ లు కన్పిస్తున్నాయి. పదమధ్య హల్లుల్లో య, న, మ, హ వర్ణాల లోపం కన్పిస్తుంది. హల్లుతో చేరిన ఋ కారనికి బదులుగా హల్లుల్లోని ర వర్ణంచేరి సమ్యుక్తంగా మారిన రుపలు కన్పిస్తున్నయి. పదాంతంలో హల్వర్ణాలు ఎక్కువగా ఆంగ్ల పదాలలోనే వచ్చాయి.

పదాదిలో ఋ కారం తప్ప అన్ని అచ్చులూ చోటుచేసుకున్నాయి. అచ్చులలోని ఐ ఔ లనే సంధ్యక్షరాలు పదదిలో వచ్చినప్పటికీ అంతస్థాల గుణింతమే అధికంగా లేఖనంలో కన్పిస్తున్నాయి. పదమధ్య అన్ని అచ్చులు కన్పిస్తున్నాయి. పదాంతంలో /ఊ/ /ఒ/ /ఔ/ వర్ణాలు తప్ప తక్కినవన్నీ కన్పిస్తున్నాయి.

పదాది, పదమధ్యలో రెండు వర్ణాల సంయుక్తాలు ఎక్కువగా ఉన్నాయి. పదాదిలో 42 రకాల సంయుక్తాలు చోటుచేసుకున్నాయి. పదమధ్యలో 152 సంయుక్తాలు కన్పించాయి. మూడు వర్ణాల సంయుక్తాలుగా పదాదిలో 4, పదమధ్యంలో 24 పదాంతంలో 3 కన్పించాయి. 19 ద్విత్వాలు కన్పించాయి. మహాప్రాణ వర్ణాలతో దిత్వం కన్పించలేదు. ఊష్మాలల్లో ష, హ ల ద్విత్వం కన్పించలేదు రెండు వర్ణాల సంయుక్తాలు వేరు సంయుక్తాలుగా మారినవి 41. వర్ణలోపంతో సంయుక్తం అసంయుక్తంగా మారినవి 16. స్వరభక్తి చెందినవి 21 కన్పిస్తున్నాయి.

ఈ విధంగా సంయుక్తాలు అసంయుక్తాలుగాను, అసంయుక్తాలు సంయుక్తాలుగానూ పదాది, పదమధ్య స్థానాలలో మార్పులకు లోనయిన తీరును ఈ అధ్యాయంలో క్షుణ్ణంగా పరిశీలించటమైంది.

అనంతపురం కథా సాహిత్యంలోని భాషా రూపాలను ప్రమాణ భాషా రూపాలతో పోల్చి పరిశీలించినపుడు పదాది పద మధ్య పదాంత అచ్చుల్లోనూ, హల్లుల్లోనూ జరిగిన ధ్వని మార్పులను పరిశీలించటం జరిగింది. పరిశీలనలో వచ్చిన వర్ణ మార్పులను ధ్వని సూత్రాలతో అన్వయించి సూత్రబద్ధం చేసే ప్రయత్నం జరిగింది. వర్ణ విజ్ఞానం అధ్యయనం ద్వారా అనంతపురం మాండలిక రూపాన్ని తెలుసుకొనడానికి వీలుకలిగింది.

## 4.0 పదజాలం

### 4.1 నామవాచకాలు - వర్గీకరణ (Nouns classification)

భాషలో నామపదాలు అనునిత్యం అవసరానికనుగుణంగా ఏర్పడుతూ అనవసరానికి తగినట్లు అంతరిస్తూ ఉంటాయి. మానవ మనుగడలోని అనేక స్థాయిల్లో నామపదాల ఆవశ్యకత అధికం. అనంతపురం కథాసాహిత్యంలోని మాండలిక అధ్యయనంలో లభ్యమైన నామ పదాలన్నింటిని సేకరించి మూర్త అమూర్త రూపాలని రెండు వర్గాలుగా విభజించి వాటిల్లోని ఉపవిభాగాలను చర్చించడం జరిగింది. 1.మూర్త నామాలు 2. ఆమూర్త నామాలు

#### 4.1.1 మూర్త నామాలు వర్గీకరణ :

భౌతికమైన రూపం కలిగినవి మూర్తనామాలు. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

I. జీవం ఉన్నవి II. జీవం లేనివి

**I. జీవం ఉన్నవి:**

A. మనుష్య జాతి B. అమనుష్య జాతి

**A. మనుష్యులు:**

గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి, విచక్షణా జ్ఞానం అనే ప్రత్యేక లక్షణాలను కలిగియుండుట ద్వారా ఇవి మిగతా ప్రాణి వాచకాలనుండి వేరుచేయబడుతున్నాయి. మూడు విధాలుగా మనుష్య సంబంధాలను విడదీయవచ్చు.

1. లింగ నిర్ణయం 2. వయో భేదం 3. సమాజ హోదా

**1. లింగ నిర్ణయం:**

మనుష్యులలో ఉన్న లింగ వ్యత్యాసాన్ని రెండు రకాలుగా విభజించవచ్చు. అనంతపురం కథాసాహిత్యంలో లింగవ్యత్యాసాన్ని కింది విధంగా గుర్తించవచ్చు.

| స్త్రీ లింగ బోధకత | పుంలింగ బోధకత | సామాన్య లింగ బోధకత |
|---|---|---|
| ఆడోల్లు | మగోడు/మగోల్లు | పనివాళ్లు/పనోళ్లు |
| ఆడది | జీతగాడు | కూలీలు |
| | పనోడు | |

**2. వయో భేదం :**

మానవ జీవపరిణామక్రమాన్ని కింది దశలుగా చూడవచ్చు. ఆయా దశలకు తగినట్లుగా స్త్రీ, పురుషులిద్దరికి ఉపయోగించే పదజాలం వేరుగా ఉంటుంది. అవి

a. **శైశవం:** మానవజన్మ ప్రారంభమయ్యేదశ. స్త్రీ కడుపులోని శిశువును బిడ్డ అంటారు.తల్లి కడుపునుండి జన్మించిన తర్వాత శిశువు లింగనిర్ణయం తెలుస్తుంది. ఉదాః ఆడపిల్ల, మగపిల్లోడు/కొడుకు, కూతురు సామాన్యార్థంలో బిడ్డ అనే మాట ఉపయోగిస్తారు

b. **బాల్యం:** ఒకటి నుండి పన్నెండు సంవత్సరాల వయస్సుగలవారు. ఉదాః పాప, పిల్లోడు

c. **యవ్వనం/కౌమారం:** పదమూడు నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సుగలవారు. ఉదాః వుడుకు రక్తం వయసు, పాయంపిల్లోడు, వయసులో వుండేవాడు, నడివయసు

d. **వయోజనదశః** ఇరవై సంవత్సరాలనుండి యాభై సంవత్సరాల వయస్సుగలవారు.

ఉదాః ఆడోళ్ళు మగోళ్ళు
ఆడది మగోడు

e. **వృద్ధాప్యం:** యాభై సంవత్సరాల నుండి మరణం సంభవించేవరకు ఉండేదశ ఉదాః ముసిలోడు, ముసిల్ది, ముసిలోళ్ళు

**3. సమాజ హోదాః**

జాతి, కుల, మతం, వృత్తి, అధికార హోదాలు, సంబంధాలు, లక్షణాలనుబట్టి స్త్రీ, పురుషులకు ఉపయోగించే పదజాలం వేరువేరుగా ఉంటుంది.

a. **జాతిః**

మనుష్యులలో దేశాన్ని, ప్రాంతాన్ని, రంగునుబట్టి, భాషనుబట్టి అనేక రకాల జాతులున్నాయి.

ఉదాః ఇదేశీయులు, తెల్లోల్లు, సంచారులు, భారతీయులు, అమెరికావోల్లు.

b. **కులం:**

మనుష్యులు చేసే వృత్తులనుబట్టి కులాలు ఏర్పడ్డాయి. ఉదాః బాపనోళ్లు, మాదిగోళ్లు, మాలోల్లు, యానాదోల్లు, బాయొెళ్లు, తలారి, వొడ్డొళ్ళు, కమ్మోల్లు, రొడ్డోరు, ఎద్దులొళ్లు, ఈడిగొళ్లు, దండోరొల్లు, కోంటోడు, ఎరికిలోడు, సుగాలొల్లు, తాండావాల్లు, కుమ్మరొల్లు, కుండలొల్లు, సాకలి, మంగలి, నేసేవాళ్లు, నమ్మోళ్లు, కాపొల్లు, గంపకమ్మోల్లు, దూదేకులోళ్ళు.

**c.మతం:**

మనుష్యులు వారు ఆరాధించే దైవాన్నిబట్టి వివిధ మతస్థులుగా భావిస్తుంటాంఉదాః ఇందువులు, కిస్టియన్లు, తురకోల్లు. హిందూ మతంలో శైవ, వైష్ణవ భేదం కనిపిస్తుంది. వైష్ణవ సంప్రదాయం పాటించేవారిని నాముదార్లు అని, శైవ సంప్రదాయం పాటించేవారిని మోడికాళ్లు/మోడొళ్లు అంటారు. ఈ ఇద్దరి మధ్య సంస్కృతి, సంప్రదాయాలు వేరుగా ఉంటాయి. ఇస్లాంమత అనుసరించేవాళ్లలో దూదేకులోల్లు, తురకోల్లు అనే వర్గాలు కనిపిస్తున్నాయి.

d. **వృత్తులుః**

కులవృత్తులు కాకుండా ప్రవృత్తిపరంగా చేసే పనులుపేర్లతో వచ్చిన విః ఉదాః ఇంజనీరు, టైపిస్టు, డ్రైవరు, బేల్దారి, సుబేదారు, వొకీలు, ఆటోవాలా, క్లీనరు, ఆయగాళ్లు, నర్సు, అయివారు, అయివారమ్మ, ఎమకల డాక్టరు, పోలీసు, రిక్షావాడు, వ్యవసాయదారుడు, వెల్డింగుపని, జర్నలిస్టు.వ్యాపార సంబంధంగః గాజులోల్లు, పాలోల్లు, మూటలోల్లు, గంపలోల్లు

కూలీకై పనిచేసేవాళ్లుః అమాలీలు, కూలోల్లు

e. **అధికారహోదాలుః**

మనుష్యులు వారు నిర్వహించే బాధ్యతలను బట్టి వారి హోదాలు నిర్ణయించబడతాయి. ఉదాః దొర్సాని, దొర, మేస్త్రీ, ఆసామి, జీతగాడు/గాసగాడు, పాలెగాడు, ఎమ్మెల్యే, సర్పంచు, కర్ణం, ఎలపరు, ప్రిన్సిపాలు, సావుకారు, మంత్రి, బాంకుమేనేజరు, కలెక్టరు/కలెట్టరు, జడ్జి, సంబళగాళ్ళు

**f. సంబంధాలుః**

మానవులు సంఘజీవులు. ఒకరితో వొకరికి సంబంధాలు ఎప్పుడూ ముడిపడి ఉంటాయి. వీటిని రెండురకాలుగా చెప్పవచ్చు. అవి.

**1.కుటుంబసంబంధం**: కుటుంబం లోని వ్యక్తుల సంబంధాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. రక్త సంబంధం, వైవాహిక సంబంధం.

**రక్త సంబంధం:** ఉదాః అమ్మ, నాన్న/అయ్యా, తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, అక్క, సెల్లెలు, తాత, ముత్తాత, అవ్వ, చిన్నమ్మ, చిన్నాయినా, పెదనాయిన/పెద్దయ్య, అత్త, మనవండ్లు, మనవరాల్లు,

**వైవాహిక సంబంధం:**

అల్లుడు, క్యాలీ, మర్దలు, బావ, మరిది, బామర్ది, అత్త, మామ, ఆడబిడ్డ, వొదిన, సడ్డుగులు,

**2. సాంఘిక సంబంధాలుః**

మానవుడు సంఘజీవి కాబట్టి ఒకరితో మరొకరికి సంబంధాలు ఉంటాయి.ఉదాః జతగాల్లు, సావాసగాల్లు, మంత్రసాని, పాలేగాల్లు, జీతగాల్లు.

**B. అమనుష్యులుః**

మనుష్యేతరులను తెలిపే నామవాచకాలు అమనుష్యవాచకాలు. ఈ ప్రాణి వాచకాలు గ్రహణశక్తి, ఆలోచనాశక్తి, వాగ్రూపశక్తి, విచక్షణాజ్ఞానం అనే ప్రత్యేక లక్షణాలు లేకపోవటంవల్ల ఇవి
మానవజాతినుండి వేరుచేయబడుతున్నాయి.

**I. జంతువులుః**

**పెంపుడు జంతువులుః**

ఇవి సాధుజీవులు. మానవులు వీటిని మచ్చిక చేసుకొని తమ అవసరాల నిమిత్తం పెంచుకుంటూ ఉంటారు. అందువలన ఇవి మనుష్యులతో సహజీవనంచేస్తూ మనుష్యులకు వ్యవసాయ, వ్యవసాయేతర పనుల్లో ఉపయోగపడుతుంటాయి. ఉదాః ఎద్దు, ఆవు, ఎనుగొడ్లు, దున్నపోతు, గొర్లు, మేకలు, పొట్టెండ్లు,కుక్క, పిల్లి, పంది, గిత్తలు, గాడిదలు

**సంతానం :**

పైదూడ, కుర్రదూడ, మేకపిల్ల, గొర్రిపిల్ల, కుక్కపిల్ల

**వన్యమృగాలుః**

ఇవి జనజీవనానికి దూరంగా ఉండి ఊరి చివర పొలాల్లోనూ, అడవుల్లోనూ నివసిస్తూంటాయి.
ఉదాః నక్క, కోతి, కుందేలు, పందికొక్కు, తోడేళ్లు, శివంగి, పులి, చెన్నంగినక్క(హైనా), అడవిపంది, ఏలింగొడ్డు, తాబేలు, ఎర్రెలకలు, జింకలు, గుర్రం, ఎల్లెంగొడ్డు

**2. సరీసృపాలు:**

**భూచరాలు:**

తేలు, చీమలు, తాబేలు, పాములు, మండ్రీగప్ప, నలికీరి, బల్లి, కట్లపాము, జెర్రిపోతు, నాగుపాము, రక్తపింజరి, తాచుపాము, పచ్చారిపాము, పూడుపాము, పులివెంజిరి, ఊసరవెల్లి, తొండాబిక్కి, కాలి జెర్రి, రాకలిబండ, సాకలోడు(నత్త), ముంగీస, ఉడుము, ఎర్రలకలు, పందికొక్కులు.

**జలచరాలు:** నీటిలో నివసించే జీవులు. వీటిలో కొన్ని క్షీర సంతతికి చెందినవి. మరికొన్ని గుడ్లు పెట్టడంద్వారా సంతానోత్పత్తి చేస్తాయి. నీటిలో జీవించేవి అయినప్పటికీ వీటి శరీరనిర్మాణ వ్యవస్థ ఒకే విధంగా ఉండదు.ఉదా: నీరుగుట్టుపాము, పూడుపాము, తాబేలు, రొయ్యిలు, జలగ, ఎండ్రకాయలు, బుడ్డపక్కిలు, జల్లలు, కొడదలు.

**ఉభయచరాలు:**

భూమి మీద, నీటిలోపల నివసించే జీవులు. ఇది ప్రత్యుత్పత్తి అవసరాలకోసం వాటి జీవితకాలంలో కొంత భూమిమీద, మరికొంత నీటిలో జీవిస్తాయి. ఉదా: కప్పలక్క, తాబేలు, మొసలి, వానపాము, సాకలోడు.

**3. పక్షులు:**

పక్షులు మూడు ప్రధానమైన లక్షణాలను కలిగి వున్నాయి. ఎగరటానికి రెక్కలు, ఈకలు, పళ్లకు బదులుగా బలమైన ముక్కును కలిగి ఉంటాయి. పక్షులను మానవులతో ఉన్న సంబంధం ఆధారంగా రెండు రకాలుగా చెప్పవచ్చు.

**a. పెంపుడు పక్షులు:**

కోళ్ళు, బాతులు వీటిని మనుష్యులు పెంచుకొంటారు. వీటిని ఆహార అవసరంగానూ వినియోగిస్తారు. చిలుక, పావురంలాంటి పక్షులను సరదాగా పెంచుకుంటూ ఉంటారు. వీటిలో ఎగరటం, ఎగరకపోవటం అనే లక్షణాలను బట్టి వీటిని రెండు రకాలుగా చూడవచ్చు. అవిఎగిరేవి: చిలుక, పావురం, నెమలి, పిచ్చుకలు.

**ఎగరనివి:** కోడిపుంజు, పెట్టకోడి, నామాలకోళ్ళు, పారంకోడి, చీటీకోడి.

**b. అడవి పక్షులు:** ఇవి జనజీవన స్రవంతికి దూరంగా పొలాల్లో నివసిస్తూంటాయి.

**ఎగిరేవి:** నెమలి, డేగ, గద్ద, కాకి, కోయిల, కొంగ, పిచ్చుకలు, గోరింకలు, సాంబారుకాకి, కౌజుపిట్టలు, బెల్లగాడు, గువ్వలు, రాబందులు, సీతవ, హైనా.

**ఎగరనివిః** రెక్కలు ఉన్నప్పటికి ఎగరనివి.

ఉదాః నిప్పుకోడి, జిమ్మిగాడు, ఎర్రెంకలు, గిర్రాజుకోడి, అడవి కోడి.

**4. క్రిమికీటకాలు:**

కీటకాలు మానవాళికి ఉపయోగపడే విధానాన్నిబట్టి రెండు రకాలుగా చెప్పవచ్చు. అదిఉత్పాదక **కీటకాలుః** పట్టుపురుగు, తేనెటీగ, లక్కకీటకం

**హానికర కీటకాలుః** ఈగలు, దోమలు, నల్లులు, పేన్లు, మలికిలు, చెదలుపురుగులు కీటకాలను కూడా ఎగరటం, ఎగరకపోవటం అనే లక్షణాలను బట్టి రెండు రకాలుగా చూడవచ్చు.

**ఎగిరేవిః** తేనెటీగ, ఈగ, దోమ, కుమ్మరిపురుగు, పులీగులు, జోరీగ, మిడతలు, ఉసుల్లు, కందిరీగలు.

**ఎగరనివిః** పట్టుపురుగు, నల్లి, పేను, బొద్దింక, చీమలు, రేషంపురుగులు, రిల్లలు, మిడతలు.

**పురుగులుః** పంటపొలాలను, ధాన్యాన్ని నాశనంచేసే పురుగులు

ఉదాః ఆయిపురుగులు, అగ్గిపురుగు, ఎర్రగొంగళి పురుగు, నూమలికిలు, జీరంగులు, కుక్కజీరంగులు,

చెక్కపురుగులు/తవుటిపురుగులు, వూజి, తెల్లపురుగు, చెదలు, చందమామలు, మిడతలు.

**5. వృక్షజాలం :**

వీటికి జీవం ఉంటుంది. కాని స్థానచలనం ఉండదు. ఇవి స్థిరత్వం కలిగి ఉంటాయి. వృక్ష జాతులలో చాలా వరకు ఆకులు, కొమ్మలులాంటి భాగాలు కూడా ప్రత్యుత్పత్తికి దోహదం చేస్తాయి.

వృక్ష జాతులు ఉండే/పెరిగే ప్రాంతాలనుబట్టి వీటిని మూడు విధాలుగా వర్గీకరించవచ్చు. అవి

A. భూ సంబంధ వృక్షాలు

B. జల సంబంధ వృక్షాలు

C. భూ – జల సంబంధ వృక్షాలు

**A. భూ సంబంధ వృక్షాలుః**

భూమి మీద పెరిగే చెట్లలో ఎదిగే క్రమాన్ని అనుసరించి వాటి ఆకారం, స్వరూపం, స్వభావం, ఉపయోగాలనుబట్టి వేరువేరు జాతులుగా గుర్తించవచ్చు. అవి

a. గడ్డి రకాలు

b.పొదలు/మొక్కలు

c. తీగలు

d.చెట్లు/ మానులు

**a. గడ్డి జాతులుః**

అనంతపురం కథా సాహిత్యంలో లభించిన గడ్డి రకాలు. వొరి, గోధుమ, మొక్కజొన్న, సెరుకు, కొయిటాకు, తుమ్మితాకు, సాము, కొర్ర, చిప్పర, తుంగ, సొప్ప, బచ్చలాకు, కుంటగరగం, గురుగు, పూలాకు/వయ్యారిబామ ఆకు/ధర్మారం ఆకు, ఉత్తరేనాకు, బొంతచిప్పర, తుంగ, గరిక, గొడ్లుపాయిలాకు, బట్లాకు, పలవరాకు, గోగాకు, సద్దకర్రలు, జొన్న, రాగి, గువ్వమ్మ గడ్డి

**b. పొదలు/మొక్కలుః**

వృక్షజాతి గుబురులను గుల్మాలు అనవచ్చు. ఉదాః అల్లం, పసుపు, ముల్లంగి, తులసి, పొగాకు, ఉత్తరేణి, గులాబి, తమ్మకాయలు, మందారంచెట్టు, వంకాయచెట్టు, వంకాయ, మిరపకాయ, కలబంద, పత్తి, జిల్లేడు, కలపనివ్వని కాండాన్ని కలిగిన వాటిని మొక్కలు అనవచ్చు.గోంగూర(గోగాకు), సద్దకర్రలు/సద్ద దంట్లు, పొద్దుతిరుగుడుపూలు(కుసాలు), జొన్నకర్రలు, రాగిగడ్డి, అరటి, రేషంచెట్లు. వక్కచెట్లు, పరంకాయచెట్టు, నిమ్మ, జంబూరకాయలు, వుసిరి, చీనాచెట్టు, బాదంచెట్టు, మల్లె, మొగలి, కలబంద.

**c. తీగలుః**

పెసర, అలసంద, చిక్కుడు, ఇసకచెంచులాకు, మూడాకులతీగ, గంజిగడ్డతీగ, చిక్కుడు, దొండ, బచ్చలి, బీరకాయ,నేతి బీర, పొట్లకాయ, సొరకాయ, అనపకాయ, గుమ్మడికాయ, జాజితీగ, మల్లె, బట్లాకు, ఏరిచిప్పర, తిప్పతీగ, బొద్దాకు, పాలవాకు, తొండాకు వంటివి.

**d. చెట్లు/ మానులుః**

మామిడి, వేప, తాటిచెట్టు, కొబ్బరిచెట్టు/టెంకాయచెట్టు, మేడిమాను, బండ సిగరచెట్టు, కానుగ,తుమ్మ చెట్లు, చింతచెట్టు, ఈతచెట్లు, సుంకేసులచెట్లు, నేరేడు చెట్లు, కంపచెట్లు/సీంజాలిచెట్టు, మర్రిమాను, జీమాను, పనస, నిమ్మ, రేగి చెట్లు.

B. **జల సంబంధ వృక్షాలు:**

ఈ చెట్లు నీళ్లల్లో పుట్టి పెరుగుతాయి. దాదాపుగా ఇవి సరస్సులు, చెరువులు, మడుగుల్లాంటి

జలాశయాలలో పెరుగుతూ ఉంటాయి.

ఏపుగా పెరిగేవిః రెల్లు, తామర, కలువ, నాచు, పాచి, జమ్ము

C. **ఉభయరుహాలుః** (భూ-జల సంబంధ వృక్షాలు):

ఇవి భూమిపైన, నీటిలోనూ రెండింటిలోనూ నివశిస్తాయి. వీటిలో కొన్ని నీరు ఉన్నప్పుడు పెరిగి నీరు లేకపోయినా బతికే ఉంటాయి. ఉదాః జమ్ము, రెల్లు

**6. నిర్మాణాలు:** విశాలమైన భూభాగాన్ని చాలావరకు మానవులు నివాసయోగ్యంగా చేసుకొని జీవిస్తున్నారు. నాగరికత పెరుగుతున్న కొద్దీ మానవులు తమ అవసరాల నిమిత్తం ఈ భూభాగంపై అనేక నిర్మాణాలు చేపట్టి వాటిని సౌకర్యవంతంగా చేసుకొని ఉపయోగించుకుంటున్నారు.

నివాసయోగ్యత, అయోగ్యతలనుబట్టి మానవులు చేసే నిర్మాణ స్థలాలను రెండు రకాలుగా

చెప్పవచ్చు.

a. **నివాసయోగ్య ప్రాంతాలుః**

మానవుడు కేవలం తమ కోసమేకాక, తమతోపాటు సహజీవనం చేస్తున్న పశుపక్ష్యాదులకు

కూడా నివాససౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నాడు.

**మనుష్యుల నివాసాలుః**

మనుష్యులు తాము నివసించడంకోసం ఏర్పాటు చేసుకున్నవి. ఉదాః గుడిసి, కొట్టం, రేకులసెడ్డు, బాద కొట్టం, తడకలషెడ్డు, మిద్ది, పూరిగుడిసి, మట్టిమిద్దె, రాయిమిద్ది, మాడి, పెంకుటిల్లు

ఇంటిలో భాగాలుః

కమ్మాన్లు, తీరుబండ, రీపర్లు, చుంచు, నడవ, లోగిలి, జెగిలి/అరుగు, గూల్లు, అటకబండలు,

కడప్మాను(గడప), నిలువులు, దూలాలు(లావుగా వుంటాయి), దంతులు, వాకిన్లు, తడకలు, తీరుబండ, వారపాక, గరిసి, కొట్టిడి, గూళ్లు, అల్మరాగూడు, స్వామిగూడు, చేదబాయి, పడసాల, వసారా, పొయ్యి, గాటిపాడు, మెటికిలు, దోన్లు, తెట్టుగోడ.

**జంతువుల నివాసాలుః**

జంతువుల నివాసంకోసం మానవులు ఏర్పాటు చేసేవి.ఉదాః కొట్టం, గాటిపాడు, రేకులషెడ్డు, బందలదొడ్డి, అట్టవ/అటక, గూడు

**b. నివాస అయోగ్య ప్రాంతాలు:**

ఏదైనా ప్రదేశం/ప్రాంతం/స్థలాలను ప్రత్యేకంగా సౌకర్యవంతమైనవిగా చేసుకొని ప్రజలు వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఇలా ఏదైనా ప్రత్యేక అవసరాలకోసం ప్రత్యేకంగా కేటాయించబడిన స్థలాలను ప్రజాస్థలవాచకాలుగా చెప్పవచ్చు.

**విద్యాపర సంస్థలుః**

విద్యకోసం ఏర్పరచిన విద్యాలయాలు ఉదాః బోడి స్కూలు/ఎలిమెంట్రి స్కూలు/బడి, అయిస్కూలు, కాలేజి, ఇస్వయిద్యాలయం.

**సేవా సంస్థలు/స్థలాలుః**

ఉదాః సావిడి, సత్రం, రచ్చబండ.

**మతపరమైన సంస్థలుః**

ఉదాః గుడి, మసీదు/సావిడి, చర్చి

**వినోద స్థలాలుః**

ప్రజలు తమ వినోదాల కోసం ఏర్పాటు చేసుకున్నవి. దైనందిన జీవితంనుండి కాసేపు విశ్రమించి, విరామ, వినోద కార్యక్రమాలుఏర్పాటుచేసుకుటారు. ఉదాః డ్రామ స్టేజి, సినిమా హాలు, సావిడి, దేవాలయాలు.

**వ్యాపార స్థలాలుః**

ప్రజలు తమ నిత్యావసరాలకోసం సామాగ్రిని అమ్మడం, కొనడం అనే నిరంతర వ్యాపారం చేస్తూ ఉంటారు. ఈ వ్యాపార లావాదేవీలకోసం ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక స్థలాలు.ఉదాః అంగిడి, కొట్టు, మార్కెట్టు, పెట్టంగడి, బంకు, షాపు, పశువుల సంత, కూరగాయల సంత.

**దారులుః**

ఒక చోటునుండి మరొక చోటుకి వెళ్లడానికి వీలైంది. ఇవి నిర్మించినవి అయి ఉండవచ్చు. సహజంగా ఒక చోటనుండి మరొక చోటికి వెళ్లడానికి నిర్మాణాలు చేపట్టకపోయినా, మనుష్యులుగాని, జంతువులుగాని, వాహనాలుగాని పదే పదే తిరగడం వలన దారులు ఏర్పడతాయి. గమనం సులువు కావడానికి నిర్మాణాలు చేయడం జరుగుతుంది. ఉదాః కాల్జాడ, అడ్డదావ, బండిజాడ, సీల్ దావ,మట్టిరోడ్డు, కంకరరోడ్డు, సిమెంటురోడ్డు, తార్రోడ్డు, బైపాసు, రస్తా.

**స్మశానం:**

అనంతపురం జిల్లాలో శవాలను పూడ్చడమే అలవాటు, ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే కాలుస్తారు. ఉదాః వనకలగడ్డ, గోరీలు, దింపుడుకల్లం, స్మశానం.

**7. జలభాగం:**

భూభాగంలో మూడొంతులు నీటితో జలమయమై ఉంది. మానవులు నీటి పారుదల సౌకర్యాలను తమ జీవనానికి ఉపయోగించుకుంటున్నారు. జలభాగంలో కొన్ని సహజమైనవి ప్రవాహాలుకాగా మరికొన్ని నిర్మితమైనవి.

a. **ప్రవాహకాలుః**

నీటికున్న సహజగుణం ప్రవాహం, సహజంగా నీరుఎత్తునుండి పల్లానికి ప్రవహిస్తుంది.ఉదాః కాలువలు, నదులు, వంకలు, సరస్సు, కెనాలు, యేరు, వూట.

b. **నిర్మితాలుః**

వర్షపునీటిని నిల్వచేయడానికి మానవులు కొన్ని నిర్మాణాలు చేపడతారు.ఉదాః బావి, చెరువు, చెక్ డ్యాం, ఇంకుడుగుంతలు, చేదబావి, కుంట.

**8. ఆహారయోగ్యం:**

ప్రాణం ఉన్న ప్రతిజీవి ఆహారం తీసుకొని జీవిస్తాయి. ఆహారంలేకుండా ఏ జీవి జీవించదు. అయితే మొక్కలులాంటి జీవులు స్వయంపోషకాలు. కాగా తక్కిన ప్రాణులన్నీ పరపోషకాలు

a. **మనుష్య ఆహారం:**

**ధాన్యం:** వొడ్లు, బియ్యము, బీపునూకలు, ఉప్పుడు బియ్యం, కొర్ర బియ్యం, సాములు, అరికలు, జొన్నలు, సజ్జలు/సద్దలు, రాగులు, గోధుమలు, ఉలవలు, పెసులు, ఉద్దులు,

ఊదర్లు, అనుములు, నూగులు, శెనిక్కాయలు, అలసందలు, కుసాలు(సన్ ప్లవర్), కందులు, యిత్తనాలు.

**పప్పులు:**

అలసందలు, పెసలు, శెనగలు, శెనక్కాయలు, కందిబ్యాల్లు, ఉద్దిబ్యాల్లు, అనుములు, శనగబ్యాల్లు.

**సుగంధాలు:**

మసాలు, యాలక్కలు, గోడంబి(జీడిపప్పు), తెల్లవాయిలు, ధనియాలు, మిరియాలు, మెంతులు, ద్రాక్ష, ఆముదాలు, రాతిపువ్వు, మరాతిమొగ్గ, దాల్చినచెక్క.

**ఆకుకూరలు:**

గోగాకు, ఇసకచెంచులాకు, గెంజిరాకు, మెంతాకు, ఎర్ర కొయిటాకు, బచ్చలాకు, పలకలాకు, పుదీన, పొనగంటాకు, సిర్రాకు, గొడ్లుపాయిలాకు, గురుగాకు, ఎర్రబొద్దాకు, పాలవాకు, జుట్టాకు, తోటకూర, కరివేపాకు, సింతాకు, కోతిమీర.

**కూరగాయలు:**

ఉర్లగడ్డలు, టమోటా, ఎర్రగడ్డలు, క్యారెట్టు, బీరకాయ, వంకాయ, నేతిబీరకాయ, కాలిప్లవర్, ముల్లంగిగడ్డ, మొటిక్కాయలు, చిక్కుడుకాయలు, గుమ్మడికాయలు, దొండకాయలు, తమ్మకాయలు, సొరకాయలు, తీగొంకాయ, బెండకాయలు, మునక్కాయలు, క్యాబేజి/కోసుగడ్డ, బీన్స్, గజనిమ్మకాయ, కాసరకాయలు, పచ్చి పరింకాయ(బొప్పాయి), పొట్లకాయ, పల్లకాయలు, మిరప.

**పండ్లు:**

సీనాకాయలు, మేడిపండు, యాపిల్, బాదంకాయలు, సపోటా, అరటికాయలు, రేనికాయలు, కాశీకాయలు, నారింజకాయలు, పసనతొనలు, బుడంకాయలు, కళీకాయలు, బలిజకాయలు, పులీకాయలు, జాంకాయలు, దానిమ్మకాయ, మామిడికాయ, తాటికాయ, ఈతకాయ, నేరేడుకాయలు, పాపిచ్చికాయలు, కదరకాయలు, రేనిగాయలు, గంగరేని గాయలు.

**వంటలు:**

అప్పచ్చిలు, జొన్నరొట్టె, సద్దరొట్టె, రాగిరొట్టె, బియ్యపురొట్టె, కర్జికాయలు, లడ్డు, బూంది, మైసూరుపాకు, రాగిగంజి, రాగిముద్ద, జొన్నసంగటి, చపాతీ, పూరీ, ఊరిమిండి,

ఆమ్లేట్లు, మిరక్కాయవడలు, ఉప్మా, ఇడ్లీ, దోసె, గుంతపొంగనాలు, పొంగలు, బిసేలీబాతు, అలసందవడలు, పరమాణం, పులగం, పెసరబ్యాళ్ల పాసికం, పరోటి, శాపలశారు, సీలుకూర, గుడ్లకూర, పొట్లికూర, పందికూర, నాటుకోడి, ఊరగాయ, ఒడియాలు, చెనక్కాయలపొడి, అట్లు, గుగ్గిళ్లు, చిట్లంపొడి, ఓళిగ, కుడాలు, సుగుండలు, పెరుగన్నం, వంకాయబజ్జి, బఠానీలు, చక్కిలాలు, చిత్రాన్నం, పకోడి, వడలు, కారం బొరుగులు, ఉగ్గాని, కీరు/పాయసం, సబ్బిముపాయసం, సేమాలు పాయసం, జున్ను.

**b. జంతు ఆహారం:**

**ధాన్యం:** తవుడు, కుట్టునూక, తరకలు, గడ్డి

**పూల మొక్కలుః**

నిచ్చిమల్లి, కనకాంబ్రాలు, చెండుమల్లి, చామంతి, తెల్లచామంతి, పచ్చామంతి, కుంకుంమల్లి, రుద్రాక్షపూలు, సన్నజాజి, గుండుమల్లె, కాగడాలు, లిల్లీపూలు, పూర్ణాగమ్మపూలు, ఒంటిరెక్క మందారం,ముద్దమందారం, తెల్ల మందారం, డిసెంబరాలు, నీలాంబ్రాలు, తంగిడిపూలు, పచ్చకనకాంబ్రాలు, తెల్లజిల్లేడు పూలు, మైసూరుమల్లె, తుమ్మితాకుపూలు, తామరపూలు, సుంకేసులపూలు, కాగితాలపూలు.

**9. వస్తువులుః**

వాడకంచేత తరగనివి వస్తువులు. ఇవి భౌతికమైన రూపంకలిగి, మానవులు మానవ అవసరాలకోసం తయారుచేసుకున్నవి. వీటిని మనుష్యులు ఉపయోగించే విధానాన్నిబట్టి కింది విధంగా చూడవచ్చు.

**గ్రంధాలుః**

ఈ విభాగంలో గ్రంధాలకు సంబంధించిన విషయాలు చెప్పబడ్డాయి. ఉదాః రామాయనం, బారతం, బైబిలు, ఖురాను.

**సాంస్కృతికమైనవిః**

సంస్కృతీ సంప్రదాయాలలో భాగంగా సాధారణ వస్తువులనే అవసరాలనుబట్టి ప్రత్యేకంగా ఉపయోగిస్తారు. ఇందులో దైవపూజలకోసం ఉపయోగించేది. పండుగల సమయంలో అలంకరణలకోసం ఉపయోగించే వస్తువులు. ఉదాః కర్పూరం, సాంబ్రాణి, కుంకం, పసుపు, గంధం,తెల్లనాము, విభూది, ఊదికడ్లు, సమురు, ఇప్పనూనె, వొత్తులు, బుడ్డొత్తులు, నూగులనూనె, అగ్గిపెట్టి.

**10. ధారణయోగ్యమైనవిః**

ఆభరణాల్ని మనుష్యులకు, దైవాలకు, జంతువులకు ఉపయోగిస్తారు.

a. **మనుష్యులు ధరించేవిః**

మానవులు ధరించే దుస్తులు, ఆభరణాలు ఈ విభాగంలో చేరతాయి. ఇవి మానవ దేహాన్ని

సంరక్షించడంతోపాటు, అందాన్ని కల్గిస్తాయి. ఇవి సంస్కృతిలో భాగం

1. **వస్త్రాలుః**

స్త్రీలు ధరించేవిః చీర/కోక, జాకెట్టు, లంగా/పావడ, ముతకచీర, నారచీర

పురుషులు ధరించేవిః అంగీ, పంచి, బనీను, డాయరు, ముతకపంచి, అడ్డపంచి, గోసి, నిక్కరు, పాయింటు/సల్లడం, లుంగీ, రుమాలు, ఖద్దరు అంగీ, టవాలు/వొల్లిగుడ్డ, రగ్గు, కంబడి/కమ్మిడి.

2. **ఆభరణాలుః**

మనుష్యులు అందంగా కనిపించడానికి అలంకరణ కోసం ఉపయోగించే వస్తువులు ఆభరణాలు. ఉదాః కమ్మలు, జుంకీలు/లోలాకులు, మట్టిగాజులు, రబ్బరుగాజులు, పినుసూదులు, రబ్బరుబ్యాండు, లచ్చిమిహారం, లాంగ్ చైను, ముత్యాలదండ, పగడాలు, చెంపచారలు, మాటీలు, వొంకి, డావు/వొడ్డానము, ఉంగరం, కాళ్లగజ్జెలు/కాల్లగొలుసులు, బొట్టు, ముక్కునత్తి, నాగరాబిల్ల, సూర్యచంద్రవంకలు, మెట్టెలు, నక్లీసులు, కడియాలు, నల్లపూసల దండ.

**దేవుళ్లకు వేసే ఆభరణాలుః**

కనుగుడ్లు, కోరమీసాలు, కిరీటం, ముక్కునత్తి, గొడుగు, బొట్టు, ఎదురుతడకలదానికి ఆకులు చెక్కడం(ఆకుపూజ).

b. **జంతువుల ధారణయోగ్యాలుః**

పొలాల్లో పనిచేసేటప్పుడు పశువులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం కొన్ని వస్తువులు

తొడుగుతారు. ఆ వస్తువులను ఈ విభాగంలో చెప్పడమైంది. ఉదాః చిక్కం, ముక్కుతాడు/ముగతాడు, మెడతాడు, తలుగు, పగ్గాలు, కొమ్ముకొప్పెర్లు/కొమ్ముకొప్పులు, కుచ్చులు

**c. గృహోపకరణాలుః**

మానవులు ఇంటికి, ఇంటిలో ఉపయోగించే వస్తువుల జాబితాను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదాః కుర్చీ, సోఫా, మంచం, నవారుమంచం, నులకమంచం, వైరుమంచం, గిన్నెలు, గబ్బునూనిబుడ్డి, సమురుదీపం, కుండలు, బాన, బింది

**స్టేషనరీః**

ఆఫీసులో ఉపయోగించే వస్తువుల జాబితాను ఈ విభాగంలో చేర్చడమైనది.ఉదాః పెన్ను, కాగితం, పిన్ను, రబ్బరు, పెన్సిలు.

ఇంటి నిర్మాణానికి ఉపయోగించే వస్తువులుః

ఉదాః పలుగ్గుంజలు, కాంపౌండుబండలు, నిట్రాల్లు, కాలిగుంజలు, కాలుపురాయి, పాలీషుబండలు, కాలుపుబండలు, బెలుంబండలు, నల్లరాళ్లు, సిమెంటు, కంకర, ఇసక

**11. ఉపకరణాలుః**

పనులు సులభంగా చేయడానికి మానవులు వివిధ రకాలైన వస్తువులను ఉపయోగిస్తారు. వీటిని అవసరాలకనుగుణంగా అనేక రకాలుగా తయారుచేస్తారు. వివిధ పనులకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను ఈ విభాగంలో చేర్చడమైనది.

ఉదాః మడక, పలుగు, పార, గొడ్లి, గడారు, కుచ్చికట్టి, పండ్లదంతి, దిండు, గుంటక, బాడ్సి, పాకమాను, పిడసాని, ములికిలు, టైన్ పురి, మోకు, పట్టెన్లు, కాడిమాను, టైర్లు, గుంజలు, నగలు, మేడితోక, కవిలి, జల్లలు, పుటక, ప్యాడగంప, టర్పాలుపట్ట, గడారు, సెరుగు బిళ్లలు.

**వాయిద్యాలుః**

సంగీతానికి ఉపయోగించే వాయిద్య పరికరాలు కలప, జంతువులచర్మం, లోహతంత్రులతో వివిధ ఆకారాలలో నిర్మించబడి వీనులవిందైన ప్రత్యేకమైన శబ్దతరంగాలను కలిగిస్తాయి. ఉదాః వీణ, తంబుర, డోలు, సన్నాయి, తాళాలు, కంచుబిందె, డక్కి, హార్మోని, తప్పిడి, ఉరుము, తప్పెట్లు, మ్యాళాలు, డ్రమ్ములు, తబల, చెక్కలు, కుండ.

**ఆయుధాలుః**

మానవులు తమ ప్రత్యర్థులనుండి రక్షించుకోడానికి, శత్రువులను ఎదుర్కొనడానికి లేక పోరాడడానికి ఉపయోగించే పరికరాలే ఆయుధాలు. ఇవి దాదాపుగా లోహ నిర్మితాలు. ఉదాః

కత్తి, ఈటె, బాణం, బల్లెం, పిస్తోలు, యాటకొడవలి, మచ్చుకత్తి, గొడ్లి/గొడ్డలి, పొగబాంబులు, ఆటంబాంబులు, నాటుతుపాకులు, రివాల్వర్, బాకు, ఈలకత్తి, సూరకత్తి.

**యంత్రాలుః**

వ్యవసాయపనులకు, మరియు నిత్యావసరాలకోసం పనుల్ని వేగవంతంగా పూర్తి చేయడానికి యంత్రాల్ని ఉపయోగించడం జరుగుతుంది. ఉదాః బొక్కలో మోటరు, పైమోటరు, కుట్టు మిషను, టాక్టరు.

**12. ద్రవపదార్థాలుః**

ద్రవ పదార్థాలను రెండు రకాలుగా చెప్పవచ్చు.

a. సహజమైనవి

b. మానవ నిర్మితాలు

**a. సహజమైనవిః**

పాలు, ఉచ్చలు, చెమట, చీము, రక్తము, గంజు, ఆవు పంచీతం/ఆవు గంజు, సొన, నీరు, మురికినీరు, గబ్బునూనె, పెట్రోలు, డీజిలు, వాన, తేనె

**b. మానవ నిర్మితాలుః**

మానవులు తమ అవసరాలకోసం ప్రకృతిలోని ముడిసరుకులను ఉపయోగించి తయారు చేసుకుంటారు. మనుష్యులచే తయారుచేయబడిన ద్రవపదార్థాలను ఈ విభాగంలో చేర్చడమైంది.ఉదాః శెనగనూనె, యాపనూనె, నువ్వులనూనె, సమురు, చెరకురసం, మామిడిరసం, ద్రాక్ష రసం, ఇప్పనూనె.

కూరలుః ఊరిమిండి, చారు, పచ్చిపులుసు, చింతకాయ తొక్కు, పప్పు, తాలింపు, ఊరగాయ

**4. 2.2. ఆమూర్త నామాలు:**

ఇంద్రియ గోచరంకాని గుణ స్వభావాలను తెలిపేవి ఆమూర్తవాచకాలు. వీటినే భావవాచకాలు అంటారు. ఈ భావనలు వ్యక్తినిబట్టి, వ్యక్తి దృష్టినిబట్టి మారుతుంటాయి. మరికొన్ని వ్యక్తి దృష్టినిబట్టి మారక నిర్ధిష్టంగా ఉన్నప్పటికీ, వాటికి భౌతికమైన ఆకారం ఉండదు. కనుక వీటికి స్థిరత్వం ఉండదని చెప్పవచ్చు. ఇటువంటివి అన్నీ ఆమూర్తరూపాలు. అనంతపురం కథాసాహిత్యంలో లభ్యమైన అమూర్త వాచకాలు.

a. **కాంతిగతవాచకాలుః**

b. కాంతి కంటితో చూడదగినది. దీపం కాంతి, సూర్యకాంతి, ఆకాశంలో మెరుపులు మనం

చూడగలుగుతాము. కంటితో చూసినప్పటికీ ఎలా ఉందో చెప్పడం కష్టం. ఉదాః కాంతి, చీకటి, మబ్బు, వెన్నెల, నీడ, కటికచీకటి, కన్ను బొడిచినా కానరాని చీకటి, గుడ్డి దీపం, మినుగురు పురుగులు, లైట్లు, దీపాలు, ట్యూబులైట్లు, మెరుపులు, బుడ్డీ దీపం, జీరో బల్బు, పగలు, ఎండ, ఎర్రటెండ.

b. **వర్ణ విశేషాలు/రంగులుః** వర్ణ విశేషణం వస్తువునాశ్రయించి ఉన్నప్పుడు మాత్రమే చూడగలం. కాని విడిగా చూడలేం.ఎలా ఉందో చెప్పడం కష్టం. కనుక వస్తువునాశ్రయించి ఉన్న వెలుగు(కాంతి) విశేషమే వర్ణం(రంగు) అనవచ్చు. ఉదాః నలుపు, తెలుపు, ఎరుపు, నశింకలరు, బూడిదరంగు, ఇటికపెల్ల కల్లరు, ఆకుపచ్చరంగు, పసుపుపచ్చరంగు, కారునలుపు, లేతఆకుపచ్చరంగు, పచ్చ బిల్డింగు, బూడిదకల్లరు, వంకాయ పూతకలరు, కాపీకలరు.

c. **రుచులు:**

నాలుకద్వారా గ్రహించగలిగే భావనే రుచి. ఈ రుచులను మానవులు తమ నాలుకద్వారా

గ్రహించి తెలుసుకోగలుగుతారు. ఇవి సంఖ్యాపరంగా తక్కువ. ఉదాః పులుపు, తీపి, వగరు, చేదు, కారం, ఉప్పు.

d. **దిశలు/దిక్కులుః**

మానవులు తమ దిశ, గమనాలను సులువుగా నిర్దేశించడంకోసం సూర్యుని గమనాన్నిబట్టి ఏర్పరచుకున్నవి దిశలు. వీటికి భౌతికమైన రూపం ఉండదు. ఇవి కేవలం భావనలు. సముద్రాలలో ప్రయాణం చేసేవారు దిక్సూచి సహాయంతోనే దిక్కులను నిర్దేశించుకొని గమ్యాన్ని చేరుకుంటారు. ఇవి ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. ఉదాః తూర్పు(కాంతివచ్చేదిక్కు), పడమర, ఈశాన్యం, నైరుతి,వాయువ్యం, దేవునిమూల, దచ్చినం, ఉత్తరం, ఆగ్నేయం.

e. **జీవ స్థితిః**

జీవపరిణామ దశలు. జీవులకు సంబంధించిన స్థితులు కూడా భావనలే. వీటిని

గ్రహించడమేకాని వీటికి భౌతిక రూపం ఉండదు. ఉదాః బాల్యం, కన్నెరికం, ఆడతనం, మగతనం.

**f. మానసికస్థితిః**

మనస్సులో అనేక భావనలు ఉంటాయి. వాటిని మానసికంగా భావించగలమే తప్ప పంచేంద్రియాలలో దేనిద్వారానూ గుర్తించలేము. ఇవి వ్యక్తిగత భావనలుఉదాః కోపం, సొలయ్యింది, అనుమానం, ధైర్నం, ఆవేశం.

**g. సాంఘిక/సామాజిక స్థితిః**

సమాజంలో ఉన్న స్థితిగతులు. ఉదాః కోలాహలం, గందరగోళం, అలజడి.

**h. రోగాలుః**

ప్రతి జీవికి దేహంలో నిత్యం జరిగే క్రియలు జరగకపోయినా, వేటివల్లనైనా ఆటంకం కలిగినా, దేహం తన సహజ స్థితిని కోల్పోయి అస్వస్థతకు లోనవుతుంది. దీనివలన సహజంగా జరిగే శారీరక చర్యలకు అవరోధం కలుగుతుంది. వీటిని నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది.

**మనుష్య సంబంధమైనవిః**

ఉదాః జరం, పడిసం, తలకాయినొప్పి, దగ్గు, పంటినొప్పి, గాలిశాట, ప్లేగు, పసికీర్లు, లోజరం,

షుగరు/మధుమేహం, కాల్లు/కీళ్ల నొప్పులు, మెడాలనొప్పులు/మెదుంసుళ్ళు నొప్పులు, ఆటలమ్మ/తట్టు/అమ్మోరు, నడుంనొప్పి.

**అమనుష్య సంబంధమైనవిః**

జంతు సంబంధమైనవిః జంతువుల శరీర నిర్మాణం మానవుల శరీరనిర్మాణం కంటే భిన్నంగా ఉంటుంది. అందువలన వీటికి వచ్చే రోగాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఉదాః పొదుగువాపు, కుందు(జ్వరం), సలికుందు, గాలిసోకింది, జాల్లకుపడింది.

**వృక్ష సంబంధమైనవిః**

ప్రాణులకు వచ్చే రోగాలు/వ్యాధులు వృక్ష జాతులకు వచ్చే రోగాలు వేరుగా ఉంటాయి. మొక్కలకు, పంటలకు వేరువేరు రోగాలు వస్తాయి. ఉదాః ఆకుమచ్చ తెగులు, వేరుపురుగుకొట్టడం, గొంగళిపురుగు పట్టడం, దుంపతెగులు, జీడ, ఆకుముడత .

**కాలగత వాచకాలుః**

కాలానికి సంబంధించిన కాలం, ఋతువులు, యుగాలు మొదలగువాటిని కాలగతవాచకాలుగా చెప్పడం జరిగింది. మనం వీటిని ఒక క్రమపద్ధతిలో విభజించుకోవడం వలన మనం వీటిని గమనించవచ్చు.

i.**సమయం:**

ఉదాః తెల్లవారుజాము/నసుకువేళ, ఉదయం/పద్దన, యాలపొద్దు, అంబిడిపొద్దు, మధ్యాహ్నం, రేత్రి/రేయి, అద్దరేత్రి, పయిటాల, మాపిటాల, అసరసంద్యాల, దీపాలుముట్టించేవేళ, రాత్రి, ఓ పొద్దుకాడ. పొద్దుపుట్టే సమయం(ఉ. 6 గం.లకు), సిన్నమ్మల పొద్దు(ఉదయం 7–8 మధ్య)బూపొద్దు(ఉదయం 8 – 9 మధ్య)సరిపొద్దు(మధ్యాహ్నం 12 గం.)పయిటాల (మధ్యాహ్నం 1–2 మధ్య)మాపిటాల(సాయంత్రం 4–4.30 మధ్య ఈ సంవత్సరం/ఈ సారి/ ఈ తూరి, తొందరగా/బిరీన, టంచనుగా/ఖచ్చితంగా, దిగ్గున/వెంటనే, తాపీగా/నిదానంగా, ఆదరాబాదరా/ఆత్రంగా.

వారాలుః ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారం

నెలః అమావాస్య(అమాస), పౌర్ణమి(పున్నం), రొన్నెల్లు

సంవత్సరాలుః

యేడు(సంవత్సరం), నిరుడు(కింతటి సం.), మునెప్పుడు(ఆ ముందటి సంవత్సరం), పదేండ్లు, పదైదేండ్లు అనంతపురం కథా సాహిత్యంలో సంవత్సరానికి పర్యాయపదంగా యేడు అనే

పదాన్ని అధికంగా ప్రయోగించారు.

j. **ఋతువులుః**

ప్రకృతిలో శీతోష్ణస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఉష్ణోగ్రత కొంతకాలం తక్కువగానూ, మరికొంతకాలం ఎక్కువగానూ, ఇంకొంతకాలం సమంగానూ ఉంటుంది. ఇలా ఉష్ణోగ్రత స్థిరంగా ఉండక మార్పులు సంభవిస్తుండగా, వీటి మార్పులకు అనుగుణంగా వాతావరణంలో కూడా మార్పులు సంభవించి కొంతకాలం వేడిగానూ, కొంతకాలం చల్లగానూ ఉంటుంది.

ఉదాః ఎండా కాలం, గాలి కాలం, వాన కాలం, చలి కాలం

కార్తెలుః ముగసిర, ఆరెద్దల, చిత్త, స్వాతి, చిన్న కుశాల, పెద్ద కుశాల, ఆశ్లేష

k. **గణన వాచకాలు/గణనీయాలుః**

ఏ వస్తువునైనా గణించి వాటి మొత్తాన్ని తెలుసుకోగలుగుతాం. వస్తువుల సంఖ్యను గణించడం, వాటి కొలతలను తెలుసుకోవడం మొదలైన వాటికి సంబంధించిన గణన వాచకాలు. **సంఖ్యావాచకాలుః**

వస్తువులు ఎన్ని అని ప్రశ్నిస్తే వాటి గణనాలను చెప్పాలి. ఇలాంటి వాటి గణన సూచకాలే అంకెలు, సంఖ్యలు. సంఖ్యలను తెలిపేవి సంఖ్యా వాచకాలు.

a. **వస్తువులు/జంతువులుః**

వస్తువులపరంగా సంఖ్యావాచకాన్ని చెప్పినప్పుడు సంఖ్యనే చెప్పడం జరుగుతుంది.ఉదాః ఒకటి, రెండు, పది, ఇరవై, వంద, ఇన్నూరు, మున్నూరు, వెయ్యి.....

b. **మనుష్యులుః**

మనుష్యులపరంగా సంఖ్యావాచకాన్ని చెప్పాల్సి వచ్చినప్పుడు "మంది' అనే ప్రత్యయాన్ని చేర్చడం జరుగుతుంది. ఉదాః ఒగరు, ఇద్దురు, ముగ్గురు, నలుగురు, ఐదుమంది, పదిమంది, పదైదుమంది, నూరుమంది.

c. **డబ్బుః** బొట్లు, దమ్మిడీలు, అణాలు, దుడ్లు, నూర్లు, వేలు

మూడు దుడ్లు – ఒక అణా

4 అణాలు – ఒక పావలా

8 అణాలు – అర్ధ రూపాయి

16 అణాలు – ఒక రూపాయి

ముప్పావులా – డెబ్బై ఐదు పైసలు

పది రూపాయలు, యాభై, వంద/నూరు.

అనంతపురంలో ‘నూరు’ అనే ప్రాచీనరూపమే ఇప్పటికీ వినియోగంలో ఉంది. ఉదాః ఇన్నూరు, మున్నూరు, నన్నూరు/నాలుగు నూర్లు, ఐదు నూర్లు.

l. **కొలతలుః**

కొలతలద్వారా వస్తువుల ఎత్తు, బరువు, పరిమాణాలను తెలుసుకోగలుగుతాం.

a. **ద్రవపదార్థాలుః**

అరచిట్టి/అరపావు, చిట్టెడు/పావు, అర్ధశేరు, శేరు, గలాసుడు/లోటా, సెంబు, ముంతడు, కడవడు/బిందెడు, ఆండా

b. **వస్తువులు/ఘనపదార్థాలుః**

కాలుకేజీ/పావు, అరకేజీ, కేజీ, దడిము(3 కేజీ), మనుము(12 కే.జీ), అరకింటా(50 కె.జీ), కింటా/పల్లా(100 కె.జీ.), టన్ను(1000 కే.జీ),చారెడు, పావు, అర్ధశేరు, ముక్కాలుశేరు, శేరు, శాటడు, పుటకడు, ప్యాడగంపడు, జల్లడు, ప్యాకీటు/అర్ధమూట, ముక్కాలుమూట,మూట/బస్తా/పల్లా, పనకడు.

c. **బంగారం/వెండిః**

గ్రాము, తులం(10 గ్రాములు), అర కేజీ, కేజీ.

d. **నేలలుః**

అడుగు, గెజము, అంకణం, సెంటు, ఎకరా

e. **పశువులుః**

జివాలు, జత, మూడు కాండ్లు, నాలుగు కాండ్లు.

m. **దూరాలుః**

ఉదాః ఇంచు/అంగుళం, జిత్తెడు, బెత్తిడు, మూరడు, చేతిడు, బారెడు, గజము(3 మూరలు/1మీ), అర్ధడుగు, అడుగు, ఫర్లాంగు(100మీ.), ఆమడ, మైళ్లు, పరువు నేల, కంటికి ఆనినంతదూరం, అల్లంతదూరం, అర్దించు, ఇంచు, మీటరు.

n. **సంఘటనలుః**

ప్రకృతిపరంగా, తెలిసి జరగడం, తెలియకుండా జరగడం, పథకం ప్రకారం చేయాలనే సంఘటనలు ఉంటాయి.

**సహజ సంఘటనలుః**

ఇవి ప్రకృతిపరంగా జరిగే సహజ సంఘటనలు. ఇవి మానవుడు సృష్టించలేనివి. ఉదాః వరదలు, వంకలు, కరువు/ఒరుపు

**పథకం ప్రకారం చేసేవిః**

ఉదాః హత్య, ఆత్మహత్య, బాంబుపేలుడు

**చారిత్రక సంఘటనలుః**

కొంతకాలం క్రితంజరిగి, చారిత్రకంగా ప్రాధాన్యతను కలిగి చరిత్రలో లిఖించి ఇప్పటికీ వాటి గురించి తలచుకునేంతటి ప్రాధాన్యతను కలిగిన సంఘటనలు.

ఉదాః యుద్ధాలు, దాతకరువు

౦. **చర్యలుః**(కార్యకలాపాలు/పనులు):

ఏదైనా కార్యాన్ని నిర్వర్తించుటయే చర్య. ఈ చర్యలు భౌతికంగా కనిపిస్తుంటాయి.

**వేడుకలుః**

ప్రజలు సాధారణంగా జరుపుకునే వేడుకలు, ఉత్సవాలు, పండుగలు, సంబరాలు

**సాంస్కృతికపరమైనవిః**

ఇవి ఏ దేశ, ప్రాంత ప్రజలైనా వారి సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించి కొన్ని ప్రత్యేకమైన
ఉత్సవాలు జరుపుకుంటారు. అందులో కొన్ని వ్యక్తిగతమైనవికాగా, మరికొన్ని సామూహిక ప్రాధాన్యతను
సంతరించుకొన్నాయి.

**వ్యక్తిగతమైనవిః**

ఇవి వ్యక్తుల ప్రాధాన్యతనుబట్టి వారు మాత్రమే చేసుకునే ప్రత్యేక వేడుకలు. అయితే వేడుకలు మాత్రం అందరి సమక్షంలో జరుగుతాయి. ఉదాః పుట్టినరోజు, పెళ్ళిరోజు, సమర్థపండగ, సీమంతం, తద్దినం, యేడాది దినం, యగ్నం.

**పండుగలుః**

ఏరువాకపున్నమి, ఇత్తనాల ఏకాదశి, పెత్తర్ల అమాస(భాద్రపదమాసం అమావాస్య), మాలపున్నం(భద్రపదమాసం–పున్నమి), పొంగలు పెట్టుకోవడం(మాఘమాసంలో మూడవ ఆదివారం)
అప్పయ్యపున్నమి, గౌరీపున్నమి(కార్తీక, ఆశ్వీజ), కోన అమాస(కార్తీకమాసం).

**పరసలు/జాతరలుః**

సామూహికంగా నిర్వహించే వేడుకలు పరసలు:

ఉదాః గొంగలి లింగమయ్యపరస,ఎర్రిసామిపరస, కాటమయ్యతేరు, కదిరితేరు, పెన్నోబిలంతేరు, గురవయ్యలపరస.

**క్రీడలు/ఆటల విశేషాలుః**

ఆటలు మానవుల జీవితంలో ఒక భాగం. ఆటలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. ఇవి మూడు రకాలు.

**స్త్రీలుః**

అచ్చన్నగాయలు, కుర్రాట, కుంటాట, దాగుడుమూతలు, తాడాట, ముక్కిడిగిల్లాట,

చెమ్మాచెక్కా, పుల్లాట, గాజెప్పులాట, అయిదురాళ్ల ఆట, ఉడ్డాట, బారాకట్ట, కోతికొమ్మచ్చి, బెచ్చిలాట, కోకో, కబడీ.

**పురుషులుః**

పాచికలు, పేకాట, గోళీలు, చిల్లాకట్టి, ఈత, పులిమేక, బద్దేగుండ్లు,టెంకాయలాట.

p. **కళలుః**

మానవులు తమ ఆనందంకోసం చేసే కార్యాలు కళలు. ఉదాః పగటేసగాళ్లు, బుడబుక్కలోల్లు, గొరవయ్యలు, తోలుబొమ్మలాట, డ్రామ, రికార్డింగుడాన్స్, ఉరుములోల్లు, గంగిరెద్దులోల్లు, సుగాలీలు, పిచ్చుకుంట్లోల్లు, ఎద్దులతో సాగు యీడ్చడం, సంగీతం, సాహిత్యం, నృత్యం.

## 4.2 సర్వనామాలు :

వ్యాకరణ సంప్రదాయాన్ని అనుసరించి సర్వనామం అంటే నామవాచకాలకు బదులుగా ఉపయోగించేది. తెలుగులో చిన్నయసూరి ''అన్ని ప్రభృతులు సర్వనామములు'' అని సూత్రీకరించారు. సంస్కృతంలో ''సర్వాదీని సర్వనామాని'' అని నిర్వచించారు.

**సర్వనామాలలోని రకాలుః**

నామాలకు బదులుగా అదే అర్థంలో వినియోగించే సర్వనామాలను అయిదు రకాలుగా వర్గీకరించవచ్చు.

అవి

4.2.1 పురుషవాచక సర్వనామాలు(Personal Pronouns)

4.2.2 ఆత్మార్థక సర్వనామాలు(Reflective Pronouns)

4.2.3 నిర్దేశక సర్వనామాలు(Demonstrative Pronouns)

4.2.4 ప్రశ్నార్థక సర్వనామాలు(Interogative Pronouns)

4.2.5 అనిర్దిష్ట సర్వనామాలు(Indefinite Pronouns)

ఈ సర్వనామాలు అనంతపురంజిల్లా మాండలికంలో ఉన్న తీరును పరిశీలించినపుడు అవి ఇలా ద్యోతకమవుతున్నాయి.

### 4.2.1 పురుషవాచక సర్వనామాలు(Personal Pronouns):

పురుషవాచక సర్వనామాలు మూడు రకాలు

**a. ఉత్తమ పురుష సర్వనామాలుః** సశ్రోతృక, విశ్రోతృక విధానం కనిపిస్తుంది.

సశ్రోతృక సర్వనామాలలో వక్తతోపాటు శ్రోతనుకూడా కలుపుకుని వక్త – శ్రోతలను ఉమ్మడిగా సూచిస్తాయి.

| | ఏక వచనం | బహువచనం |
|---|---|---|
| ప్ర. వి. | నేను, యేను | మేము/మేమే |
| ద్వి.వి. | నన్ను/నన్నే | మనల్ని |
| తృ.వి. | నా | మా |
| షష్ఠీ | నాకు | మనకు |
| | | మాకు |

**b. మధ్యమ పురుష సర్వనామం:**

| | ఏక వచనం | బహువచనం |
|---|---|---|
| ప్ర. వి. | నువ్వు | మీరు/మీరే |
| ద్వి.వి. | నిన్ను | మిమ్మల్ని |
| ష.వి. | నీకు | మీకు |

**c. ప్రథమ పురుష సర్వనామం:**

| | ఏక వచనం | బహువచనం |
|---|---|---|
| ప్ర.వి. | అతడు,వాడు | వారు,వాళ్లు,వాల్లు |
| ద్వి.వి. | ఆయప్ప | – |

### 4.2.2 ఆత్మార్థక సర్వనామాలు(Reflective Pronouns)

ఒక వాక్యంలో వచ్చే మనుష్యవాచక నామాలను సూచించటానికి అదే వాక్యంలో వాడే

సర్వనామాలు ఆత్మార్థక సర్వనామాలు. ఆత్మార్థక సర్వనామాలలో కేవలం వచన భేదం మాత్రమే ఉంటుంది.

| | ఏక వచనం | బహువచనం |
|---|---|---|
| ప్ర.వి. | తాను | |
| ద్వి.వి. | తను | |
| | తన్ను | |
| తృ.వి. | తన | తమ |

| | | |
|---|---|---|
| ఉభయార్థకం | | మేం |
| | | మనం |

### 4.2.3 నిర్దేశక సర్వనామాలు(Demonstrative Pronouns)

a. **ఏకవచనం:**

| | దూరం | సమీపం |
|---|---|---|
| మహద్వాచకాలుః | | |
| ప్ర.వి. | వాడు | వీడు |
| | అతడు | ఇతడు |
| | ఆయప్ప | ఈయప్ప |
| ద్వి.వి. | అతను | ఇతను |
| | వాన్ని | యీన్ని |
| | అతన్ని | యితన్ని |
| తృతీయాది విభక్తులు | వాని | యీని |
| | వోన్ని | యీడ్ని |
| మహతీ వాచకాలుః | | |
| ప్ర.వి. | అది / ఆయమ్మ | యిది / ఇది / ఈయమ్మ |
| తృతీయాది | | దీని |
| | | |
| అమహద్వాచకాలు | | |
| ప్ర.వి. | అది | యిది |
| ద్వి.వి. | దాన్ని | దీన్ని |
| తృతీయాది | | దీని |

b. **బహువచనం:**

| | దూరం | సమీపం |
|---|---|---|
| మహద్వాచకాలు | | |
| ప్ర.వి. | వోళ్లు | ఈళ్లు |
| ద్వి.వి. | ఆన్ని | యీన్ని |

**మహతీవాచకాలు**

| | | |
|---|---|---|
| ప్ర.వి. | ఆయమ్మ | ఈయమ్మ |

**అమహద్వాచకాలు**

| | | |
|---|---|---|
| ప్ర.వి. | అవి | ఇవి/యివి |

### 4.2.4 ప్రశ్నార్థక సర్వనామాలు(Interogative Pronouns)

a. **ఏకవచనం** :

మహద్వాచకం

| | |
|---|---|
| ప్ర.వి. | యెవడు/యెవరు |
| తృతీయాది | ఎవని |
| | యెందుకు |

అమహద్వాచకం

| | |
|---|---|
| ప్ర.వి. | యాది/ఏది |
| | యాడ/యెక్కడ |

b. **బహువచనం**:

**మహద్వాచకం**

| | |
|---|---|
| ప్ర.వి. | ఎవరు/వోరు/ఎవ్వరు |
| ద్వి.వి. | యెవర్ని |

**అమహద్వాచకం**

| | |
|---|---|
| ప్ర.వి. | యావి/ఏవి |

### 4.2.5 అనిర్దిష్ట సర్వనామాలు(Indefinite Pronouns)

| | |
|---|---|
| మహద్వాచకం | వొగడు/ఒకడు |
| మహతీవాచకం | వొకతె |
| అమహద్వాచకం | వొగటి |

## సార్వనామిక విశేషణాలుః

**అగణ్యాలుః**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం | అనిర్దిష్టం |
| --- | --- | --- | --- |
| అంత/దండిగా | యింత | యెంత | కొంత/రోంత |

**గణ్యాలుః**

**మనుష్య వాచకాలుః**

| దూరం | ప్రశ్నార్థకం |
| --- | --- |
| అందురూ | యెందరూ |

**అమనుష్య వాచకాలుః**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం | అనిర్దిష్టం |
| --- | --- | --- | --- |
| అన్ని/దండిగా | యిన్ని/ఇన్ని | యెన్ని | కొన్ని/కాసిన్ని/రోన్ని |

## సార్వనామిక క్రియా విశేషణాలుః

**కాలార్థకాలు**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం |
| --- | --- | --- |
| అపుడు/అప్పుడు | యిపుడు/యిప్పుడు | యెప్పుడు/ఎపుడు |

**స్థలార్థకం**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం |
| --- | --- | --- |
| ఆడ/అవతల | యాడ/ఇవతల | యాడ |

**దిశార్థకాలు**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం |
| --- | --- | --- |
| ఆడ | ఈడ | యాడ |
| ఆపక్క | ఈపక్క | యాపక్క |

**కారణార్థకాలు**

| దూరం | ప్రశ్నార్థకం |
| --- | --- |
| అందుకు | యెందుకు/యేంటికి |

**విధానార్థకాలు**

| దూరం | సమీపం | ప్రశ్నార్థకం |
| --- | --- | --- |
| అట్లా | ఇట్లా | ఎట్లా |

### 4.3 సంఖ్యా వాచకాలు - లింగ వచన నిరూపణ :

సంఖ్యా వాచకాలలో ఏకత్వబోధక సంఖ్య ఏకవచనం. దీనిపై ఏకత్వ లింగబోధక ప్రత్యయం చేరి ఏకత్వబోధక సంఖ్యావాచకం ఏర్పడుతుంది.

### 4.3.1 ఏకత్వబోధక సంఖ్యావాచకం :

ఇది మూడు రకాలు.

| మహద్వాచకం | మహతీవాచకం | అమహద్వాచకం |
|---|---|---|
| వొగడు/ఒగడు/ఒకడు | వొకతి/ఒకతి | వొగటి (ఒకటి) |
| వొక్కడు/ఒక్కడు (_డు) | వొకతె/ఒగతె/ఒక్కతే(_తె) | వొగ (ఒక) |

వీటిని గౌరవసూచకంగా సూచించేటప్పుడు బహువచన ప్రత్యయం ''_రు'' ప్రయోగింపబడుతుంది.

ఉదా : వొగరు/ఒగరు/ఒగురు.

### 4.3.2 బహుత్వబోధక సంఖ్యావాచకాలు :

సంఖ్యా వాచకాలలో బహుత్వబోధక సంఖ్య బహువచనం. ఇవి రెండు రకాలు.

1. మనుష్యవాచక సంఖ్యావాచకాలు
2. అమనుష్యవాచక సంఖ్యావాచకాలు

### 1. మనుష్యవాచక సంఖ్యావాచకాలు :

ఇందులో మహన్మహతీ భేదం ఉండదు. మహత్తులను, మహతీ వాచకాలను తెలపడానికి ఒకే

రకమైన సంఖ్యావాచకాలను వాడతారు.

ఉదా : ఇద్దురు/ఇద్దరు/యిద్దరు/యిద్దురు/వొగరిద్దరు

ముగ్గురు, నలుగురు

మూడు నుంచి ఐదు వరకు మనుష్య సంఖ్యావాచకాన్ని చూపించాల్సివచ్చినప్పుడు ''_గురు''

ప్రత్యయం కన్పిస్తుంది.

ఉదా : ముగ్గురు

నలుగురు

అయిదుగురు

ఐదు సంఖ్య నుండి మనుష్య వాచక సంఖ్యావాచకాల్ని చూపించాల్సి వచ్చినప్పుడు ‘‘_మంది’’ ప్రత్యయం చేరుతోంది.

ఉదా : అయిదు మంది/ఐదుమంది

ఆరు మంది

యేడు మంది/ఏడుమంది

ఎనిమిది మంది

తొమ్మిది మంది

పది మంది

నూరు మంది

నూటా పన్నెండు మంది

నూటా పదైదుమంది

ఇన్నూటా యాబై మంది

ఎనిమిదిలచ్చల మంది

**2. అమనుష్యవాచక సంఖ్యావాచకాలుః**

ఒక సెంశా(Spoon), రెండు నెల్లు, రొండెకరాలు, రెండుకాండ్లు, రెండు పళ్ళాలు(two plates) మూడెకరాలు, మూడు పనకలు, మూడుసార్లు, నాలుగెనుగొడ్లు, నాలుగు తీర్లు, నాలుగేండ్లు, నాలుగు మునాలు, ఆరు సాళ్లు(వరుసలు), పదిసెంట్లు, పదక్కెల్లు, పది పీకలు, పదితులాలు, ఐదేళ్ళు/ యైదేండ్లు, పదైదేండ్లు, ఇరవై బోదులు, నూరు పశులు

బహుత్వబోధక సంఖ్యావాచకాలు ఏర్పడే విధానాన్ని బట్టి మూడు రకాలుగా విభజించవచ్చు.

A. సామాన్య సంఖ్యావాచకాలు

B. సంశ్లిష్ట సంఖ్యావాచకాలు

C. సంయుక్త సంఖ్యావాచకాలు

**A. సామాన్య సంఖ్యావాచకాలుః**

వీటిని మూలకాంకాలు అంటారు. సంశ్లిష్ట, సంయుక్త సంఖ్యావాచకాలు ఏర్పడడానికి ఇవి మూలం.

మూలకాంకాలు : 1 నుంచి 10, 100, 1000, లచ్చ, కోటి మొదలైనవి.

ఉదా : వొగటి/ఒకటి/ఒక్కటి/వొగ/ఒక

రొండు/రెండు

మూడు, నాలుగు/నాల్గు, అయిదు/ఐదు, ఆరు, ఏడు/యేడు, ఎనిమిది/యెనిమిది, తొమ్మిది, పది,

నూరు, లచ్చ/లక్ష, కోటి.

ఈ ప్రాంతంలో మాత్రం ''నూరు'' రూపం విరివిగా వాడుకలో ఉండి ''వంద'' రూపం లేకపోవడాన్ని

గమనించవచ్చు.

**B. సంశ్లిష్ట సంఖ్యావాచకాలు :**

వీటినే సంకీర్ణ సంఖ్యావాచకాలు అంటారు. ఇవి రెండు రకాలు.

ఎ. సంకలన సంఖ్యావాచకాలు

బి. గుణకార సంఖ్యావాచకాలు

**ఎ. సంకలన సంఖ్యావాచకాలు :**

11 నుండి 19 వరకు గల సంఖ్యలను సంకలన సంఖ్యావాచకాలు అనవచ్చు. అంటే పదికి ఒకటి నుంచి తొమ్మిది వరకు గల సంఖ్యలను కలపడం.

ఉదా : పది + వొగటి = పదకొండు

పది + రెండు – పన్నెండు

పది + మూడు = పద్మూడు (పదమూడు)/ పద్నూడు,

పది + నాలుగు = పద్నాలుగు

పది + ఐదు = పదైదు

పది + ఆరు = పదారు

పది + ఏడు = పదేడు

పది ఎనిమిది – పజ్జెనిమిది

పది తొమ్మిది – పంతొమ్మిది

**బి. గుణాకార సంఖ్యావాచకాలు :** మూలకాంకాలను గుణకారం చేయటం వల్ల గుణకార సంఖ్యావాచకాలు ఏర్పడతాయి.

ఉదా. 20, 30,. . . . 90,100, 1000, 2000

ఇరవై (2 X 10)

ముప్పై (3 X 10)

నలభై (4 X 10)

యాభై (5 X 10)

అరభై (6 X 10)

డెబ్భై (7  X 10)

ఎనభై (8 X 10)

తొంభై (9 X 10)

నూరు (10 X 10)

ఇన్నూరు(2 X 100)

మున్నూరు/మూన్నూర్లు (3 X 100)

నన్నూరు (4 X 100)

ఐదునూర్లు/ఐనూరు/ఐదొందలు (5 X 100)

ఎయ్యి(వెయ్యి) (10 X100)

పదార్నూర్లు (16X 100)

రొండువేలు (2 X 1000)

ముప్పై వేలు(30X 1000)

ఇరవై, ముప్పై, నలభై, అరవై పదాలలో ఉన్న _వై, _ప్పై, _భై అనేవి గుణాకార పదాంశాలు.

**C. సంయుక్త సంఖ్యావాచకాలు :**

సామాన్య సంఖ్యావాచకాలు + సంశ్లిష్ట సంఖ్యావాచకాలు.

ఎ. గుణకారం + మూలకాంకం

ఉదా: డెబ్భైరొండు (7 X 10+2)

నూటడెబ్భై అయిదు (10 X 17+5)

నూటా తొంభై అయిదు (10X 19+ 5)

బి. మూలకాంకం + మూలకాంకం

పదకొండు (10+1)

నూటావొకటి (100+1)

వెయ్యిన్నొక్కటి (1000+1)

సి. మూలకాంకం + సంకలన సంఖ్యావాచకం

ఉదా:నూటాపన్నెండు (100+10+2)

నూటపదార్లు (100+ 10+ 6)

నూటాపందొమ్మిది (100+10+9)

వెయ్యిన్నీపదార్లు (1000+ 10+ 6)

డి. మూలకాంకం + గుణకార సంశ్లిష్టం + మూలకాంకం

ఉదా: నూటపదారు (100 + 2X5 + 6)

నూటాయెనభై అయిదు (100 + 8X10 + 5)

ఇ. గుణకార సంశ్లిష్టం + గుణకార సంశ్లిష్టం + మూలకాంకం

ఉదా: ఇన్నూటా ముప్పై ఎనిమిది (2X100+3X10+8)

మున్నూటా నలభై అయిదు (3X100 + 4X10 + 5)

## 5.1 రూప నిర్మాణం: నామం

### 5.1.1 లింగం:

తెలుగు నామాలలో కన్పించే లింగభేదాన్ని సంప్రదాయ వ్యాకరణాలు మహద్వాచకాలు, మహతీవాచకాలు, మహతీతర అమహద్వాచకాలు అని విభజించాయి. ఆధునిక భాషాశాస్త్రవేత్తలు కూడా ఇదే వ్యవహారాన్ని గ్రహించారు. ఈ భేదాలను తెలపడానికి కొన్ని నామాలు ప్రత్యయాలను గ్రహిస్తుండగా, మరికొన్ని నామాలు ఎట్టి ప్రత్యయాలు లేకుండా తెలుగులో ఈ భేదాలను వ్యక్తం చేస్తాయి. దీన్నిబట్టి తెలుగులో లింగబోధ సర్వత్ర పదగతమేకాని ప్రత్యయంవల్ల వచ్చేదికాద.

**1. లింగబోధక ప్రత్యయాలను గ్రహించని నామాలుః**

**a. మహద్వాచకాలుః**

ఉదాఃమామ, అన్న, మరిది, కొడుకు, బావమరిది, తాత, చిన్నాయన, దొరా, పెద్దోడు,

అమాలీ, ఎనుంపోతు, అల్లుడు.

**b. మహతీ వాచకాలుః**

ఉదాః అత్త, చెల్లి, తల్లి, బిడ్డ, భార్య, కూతురు, పిన్నమ్మ, పెండ్లాం, అక్క, ఆడపిల్ల, ఆడబిడ్డ.

**c. అమహద్వాచకాలుః**

ఉదాః కూడు, చీర, అంగీ, చాట, కూత, దినాము, అన్నము, మాడాలు, ఇడాకులు, ఇసక, తార్పాలు, టువ్వాలు, బండి, మడక, రేషం, అడివి, అన్నము, సెరువు, అరుగు, నిరుడు, గంప, గంట, తెర, దూలం, కుండ.

**2 లింగబోధక ప్రత్యయాలను గ్రహించే నామాలుః**

**a. మహద్వాచకాలుః**

–డు– కసాయోడు, ఆయగాడు, ఓబులగాడు, కొల్లపురిగాడు, ఈరిగాడు

–అయ్య– కరణమయ్య, అంజయ్య, బాపనయ్య, రామకిష్ణయ్య, మునెయ్య, నంజయ్య

–అప్ప– నారాయణప్ప, నాగప్ప, బెనకప్ప, దాసప్ప, దురగప్ప

–అన్న– సుబ్బన్న, చంద్రన్న

–నాయన– పెదనాయన, చిన్నాయన

**b. మహతీ వాచకాలుః**

–ఆలు– మనుమరాలు, స్నేహితురాలు,

–కత్తె– అందగత్తె

–సాని– మంత్రసాని, దొరసాని

–అక్క– బంగారక్క, పెద్దక్క

–అమ్మ– వులిగమ్మ, గౌరమ్మ, ఈశ్వరమ్మ, సీతమ్మ, పూర్ణమ్మ

**c. అమహద్వాచకాలుః**

–బు– చెంబు, వాకబు

–ము– గెడ్డము, అందము, వొడిబియ్యము, దారము

–పు– ఒరుపు

### 5.1.2 వచనం

తెలుగులో వచనం రెండు రకాలు

1. ఏక వచనం 2. బహువచనం

ఏక వచనం ఏకవ్యక్తి సూచకంకాగా, బహువచనం అనేక వ్యక్తి సూచకం. నామ ప్రాతిపదికలకు ఏకవచనం ప్రత్యయాలను గ్రహించదు, బహువచనం ప్రత్యయాశ్రయం.

1. –లు చేరేటప్పుడు నామప్రాతిపదికలో కొన్ని మార్పులు వస్తాయి

a. ప్రాతిపదిక చివర 'ఇ' కారం 'ఉ'కారంగా మారటం

ఉదాః నొప్పి + లు > నొప్పులు

చెవి + లు > చెవులు

తల్లి + లు > తల్లులు

బుద్ధి + లు > బుద్ధులు

రాత్రి + లు > రాత్రులు

వీధి + లు > వీధులు

b. ప్రాతిపదిక చివర 'మ' కారం లోపించి పూర్వాక్షరానికి దీర్ఘం రావడం

ఉదా: జనం + లు > జనాలు

కల్లం + లు > కల్లాలు

కళ్ళం + లు > కళ్ళాలు

కుడుము + లు > కుడాలు

గడ్డం + లు > గడ్డాలు

గాయం >లు > గాయాలు

జీవం + లు > జీవాలు

తరం+ లు > తరాలు

తానం + లు > తానాలు

దూలం + లు > దూలాలు

మంచం + లు > మంచాలు

మంత్రం + లు > మంత్రాలు

విత్తనం + లు > విత్తనాలు

c. లు, డు, రు, లి, డి, రి బహువచన ప్రత్యయం –లు– తో చేరి "ళ్ళు'గా మారడం

ఉదా:

అతగాడు + లు > అతగాళ్ళు

అంగడి + లు > అంగళ్ళు

కాలు + లు > కాళ్ళు

కొత్రసాలు + లు > కొత్రసాల్లు

గుడి+ లు > గుళ్ళు

జతగాడు + లు > జతగాళ్ళు

జీతగాడు + లు > జీతగాళ్ళు

తేలు + లు > తేళ్ళు

నీరు + లు > నీళ్లు

వాకిలి + లు > వాకిళ్ళు/ వాకిండ్లు

శేరు + లు > శేర్లు

2. కొన్ని పదాల చివర ఉన్న 'యి' కారం 'త' కారంగా మారుతుంది.

ఉదాః సేయి + లు > సేతులు

నూయి + లు > నూతులు

3 . ట్టి, ట్టు, డ్డి, డ్డు, ల్లి తో అంతమయ్యే మాట చివరి అచ్చు లోపించి హల్లులు అద్విరుక్తాలుగా మారతాయి.

ఉదాః సెంటు + లు > సెంట్లు

ఎనుగొడ్డు + లు > ఎనుగొడ్లు

చెట్టు + లు > చెట్లు

చెల్లి + లు > చెల్లెలు

దుడ్డు + లు > దుడ్లు

దొడ్డి + లు > దొడ్లు

రోడ్డు + లు > రోడ్లు

సిగరెట్టు + లు> సిగరెట్లు

4. బహువచన ప్రత్యయం పరమైనపుడు ప్రాతిపదిక చివరి ట, డ, ర లమీది ఉత్వం వికల్పంగా లోపిస్తుంది.

ఉదాః నెత్తురు + లు > నెత్తుర్లు

పేరు + లు > పేర్లు

టొట్టరు + లు > టొట్టర్లు

నార + లు > నార్లు

కొన్ని శబ్దాల్లో తుది శబ్దం లోపిస్తుంది.

ఉదాః పూవు + లు > పూలు

5. ల్లు, న్ను అంతంలో వచ్చే ఔపవిభక్తి రూపాలకు బహువచనప్రత్యయం పరమైనపుడు "ండు' ఆదేశమవుతుంది.

ఉదాః కన్ను + లు > కండ్లు

ఇల్లు + లు > ఇండ్లు

పన్ను + లు > పండ్లు

6. –ండి, -ండు అంతంగా ఉండే శబ్దానికి బహువచనం పరంగా ఉన్నప్పుడు ఇత్వం ఉత్వంగా మారతాయి.

ఉదాః బండి + లు > బండ్లు

పండు > లు > పండ్లు

7. తత్సమ శబ్దాల్లో మహద్వాచక 'డు' వర్ణకం లోపిస్తుంది.

ఉదాః పండితుడు + లు > పండితులు

8. పెండ్లి, రాత్రి శబ్దాలకు బహువచనం పరమైనప్పుడు పెండ్లిండ్లు, పెళ్లిళ్ళు, రాత్రిండ్లు, రాత్రుల్లు అనే రూపాలు కన్పిస్తున్నాయి

9. ను, టు, అంతంలో ఉండి బహువచనం పరంగా ఉన్నప్పుడు ఏర్పడిన సంయుక్త రూపాలు.

ఉదాః లోను + లు > లోన్లు

మూట + లు > మూట్లు

రేటు + లు > రేట్లు

సేను + లు > సేన్లు

10. నామప్రాతిపదికలకు బహువచన ప్రత్యయం చేరినా మార్పు చెందని రూపాలుః

ఉదాః మడకలు, దవడలు, లొత్తలు, మంటలు, అంసలు, గాడిదలు, గింజలు, మందులు, గిత్తలు, గలాసులు, దేరాలు, ఎరువులు, సదువులు, కయ్యలు, దెబ్బలు, రంగులు, వుల్లిగడ్డలు, కంతులు, మబ్బులు, బూతులు

### 5.1.3 విభక్తి

వాక్యంలో పదాలమధ్య అన్వయం కూర్చేవి ప్రత్యయాలు. ఇవి రెండు విధాలు

1. నామ ప్రత్యయాలు – నామ పదాలమీద చేరతాయి

2. క్రియా ప్రత్యయాలు – క్రియా పదాలమీద చేరతాయి

నామప్రత్యయాలు నామ, క్రియా పదాల మధ్య అన్వయం కుదిరేలా చేస్తాయి. నామక్రియా పదాలమధ్య అన్వయసంబంధాన్ని కారకసంబంధంగా వ్యాకర్తలు పరిగణించారు.

"క్రియాయాం నిర్వర్తకమితికారకమ్"(మహాభాష్యం 1-4) అనగా క్రియాజనకత్వం కారకమ్

వాక్యంలో క్రియను కలిగించేది కారకం అని ఈ నిర్వచనం ద్వారా తెలుస్తుంది. క్రియానిష్పత్తి విషయంలో ద్రవ్యానికి ఉండే శక్తి కారకత్వం. ద్రవ్యశక్తి అర్థానికి ఇచ్చే సంజ్ఞ కారకం. ద్రవ్యమైన శబ్దానికి ఇచ్చే ప్రత్యయం విభక్తి ప్రత్యయం.

"క్రియాన్వయం కారకమ్" క్రియతో అన్వయించేది కారకం అని ఈ నిర్వచనం ద్వారా తెలుస్తుంది. శబ్దం యొక్క అర్థశక్తినిచ్చేది కారకత్వం. శబ్దం యొక్క బాహిరస్వరూపాన్నిచ్చేది విభక్తి ప్రత్యయం.

మన తెలుగులో నామపదాలమీద చేరే విభక్తి రూపాలను వ్యాకర్తలు ఏడుగా విభజించారు. వీటితో పాటు సంబోధన విభక్తిని కూడా చేర్చి ఎనిమిదిగా చెప్పారు. అవి ప్రథమ, సంబోధన ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ విభక్తులు. కారకత్వబోధే విభక్తి ప్రత్యయాల ప్రయోజనం. అనంతపురంజిల్లా కథాసాహిత్యంలోని నామపదాలపై చేరే విభక్తి స్వరూపాలను పరిశీలించినపుడు సంప్రదాయ వ్యాకర్తలు చెప్పిన ప్రత్యయాలేకాక ప్రాదేశిక వ్యవహారంలోని ప్రత్యయాలు ఇక్కడి కథా సాహిత్యంలో కన్పిస్తున్నాయి. వీటిని వ్యాకరించి విభక్తి స్వరూపంతో కారక నిర్ణయం చేయడం ద్వారా ప్రాదేశిక వ్యాకరణాంశాల స్థాయిని చెప్పే ప్రయత్నం జరిగింది.

**ద్వితీయా విభక్తి :**

ద్వితీయా విభక్తి ప్రత్యయాలుగా -ని, -ను ప్రత్యయాలు కనిపిస్తున్నాయి.

**-ని:**

-ని ప్రత్యయం ఇకారాంత పదాల మీద, అకారాంత పదాలమీద వస్తుంది.

సుబ్బిరెడ్డిని చూస్తానే వొళ్లు పులకరించింది 11.53

ఉల్లినార పోసేకి ముందు భూమిని కాలిస్తే మంచిది 11.10

అకారాంత పదాలమీద -ని, -ను లు రెండూ కన్పిస్తున్నాయి.

సారూ! బిడ్డని సాకినట్టు సాకినా దాన్ని 12.4

**-ను:** ఇది ఇకారేతర అచ్చులతో అంతమయ్యే ప్రాతిపదికల మీద వస్తుంది.

ఉదా: యేటిగట్టును ఆనుకొని అచ్చుకట్టు యేసిన నాలుగెకరాలు 10.2

కురదూల్లను తోలుకోనొచ్చి చింతచెట్టు దెగ్గిర కట్టేసి. 10.3

ఇచ్చే దుడ్లు ఇస్తా ఈల్లను యాల బతిమాలల్ల? 10.23

**తృతీయా విభక్తి:**

అనంతపురం కథల్లోని భాషలో తృతీయా విభక్తి అర్థంలో – 'తో' ప్రత్యయం కనిపిస్తుంది.

**-తో:** –తో ప్రత్యయం అనేక అర్థాల్లో ప్రయోగింపబడింది.

**1. కరణార్థం :** ఒక పని చేయడానికి ఉపయోగించేది కరణం

ఉదా: గిత్తల తలుగులు తప్పించి పగ్గాలతో పట్టుకొని వెళ్ళు. 11.44

విసనకర్రతో గాలి వీస్తున్న సుబ్బను ..... 10.88

చలకోలతో పయ్యి పగిలితేగాని అవి ముందుకుపోవు 13.4

టువ్వాలుతో గాలి విసురుకుంటున్నాడు 11.25

కొర్రగింజల్ని కాళ్ళతో దున్ని 10.1

సెంబుతో నీళ్లిచ్చి బువ్వపెట్టు 3.63

తాత బీడీని భూతద్దంతో అంటించేవాడు 13.2

కుడిచేత్తో పగ్గాలు పట్టుకొని 10.1

**2. సహార్థం :** కలిసి అని అర్థం

ఉదా: కొండారెడ్డి పక్క మిద్దిమీద జతగానితో చదువుకుంటున్నాడు 11.45

శంకరుడు పెళ్లాం బిడ్డలతో కోయంబత్తూరుకి సిద్ధమైనాడు 13.5

నలుగురు పోలీసులు తుపాకులతో కూర్చున్నారు 3.9

**3. వచ్యర్థం :** పలుకు, వచించు, చెప్పు అని అర్థం

ఉదా: మా యెంగటేసు బావతో జరిగిందంతా సెప్పినా 10.55

**4. కర్తృ విశేషణం:**

ఉదా: తన రక్తంతో పుట్నోడు 11.53

**5. మూల పదార్థం :**

ఉదా: చెట్టు నీడలో బెలుంబండలతో కట్టిన రాతి అరుగుంది 1.66

**చతుర్థీ విభక్తి:** -కోసరం/-కోసం, -కి

చతుర్థీ విభక్తి ప్రత్యయం "కోసం' అర్థంలో కొన్ని సందర్భాల్లో షష్ఠీ విభక్తి ప్రత్యమైన "కి' ప్రత్యయం కనిపిస్తోంది.

**-కోసరం/-కోసం:**

ఆయప్ప వుద్యోగంకోసరం తిర్లాడతా వుండాడు 10.13

మొక్క తన తిండికోసరం ఆకాశపు వేటలో పడుతుంది 2.55

బావకోసం మీటింక్కి వెళ్లి బలవుతాడు 7.17

**-కిః**

గొర్రె గడ్డీ గాదమూ తిన్నా సేన్లకి ఎరువిస్తుంది 3.23

దుడ్లకి అవుసరమొచ్చి అమ్ముకొంటిరా 2.28

బిడ్డ పెండ్లికి వొకటిన్నర లక్ష ఖర్చాయ 11.47

ఆయమ్మ మాపన్లకి ఆజీలుగా వత్తాంటాది 2.37

**పంచమీ విభక్తి :** -నుంచి/-నుండి, -పట్టి/-బట్టి

కాలార్థంలో ఈ ప్రత్యయాలు ప్రయోగించబడ్డాయి

ఉదాః తాత్లకాలంనుంచి సేద్దిం జేస్తా వుండారు. 3.17

రెండు దినాల్నుండి వాన దండిగా కురుస్తావుంది 3.22

రెన్నెల్లబట్టీ తిరుగుతుండారు 9.6

**షష్ఠీ విభక్తి ప్రత్యయం :** -కి/-కు

ఈ ప్రత్యయం యొక్క అర్థవిస్తృతి ఎక్కువ. ఒకే ప్రత్యయం అనేక అర్థాలలో ప్రయోగించబడింది.

ఉదాః

1. దానార్థకం

ఉదాః జనానికి అన్నం పెట్టాలి 3.19

2. జ్ఞానార్థకం :

ఉదాః పోలీసోల్లకి తెలిసిందంట 3.21

3. కొనుగోలు, మార్పిడిః

ఉదాః సునందమ్మకు ఇసక కాంట్రాట్ వొచ్చె 3.19

4. బాంధవార్థకం :

ఉదాః ఇంట్లో క్వాల్లికి పానం బాగలేదు

5. సంబంధార్థకం :

ఉదాః ఆవును గుంజకి కట్టేసి...2.28

6. ప్రయోజనార్థకం :

ఉదాః కలెక్ట్రాపీసుకు అర్జీ పెట్టు 3.18

సక్కాబల్లం యేసుకోని తాగేకి కూకుండాము 12.27

7. గమ్యార్థం :

ఉదాః ఈ నాకొడుకుల్నీ యాటి కి పంపినా యింతే 12.34

శేనికాటికి పొయ్యినాం 12.35

రామప్ప మార్కెట్లోకి నడిచాడు 11.15

మాదిగిండ్ల కాడికి పొయ్యేకి గంటసేపా 9.35

తిమ్మప్ప మర్తాడికి బయలుదేరాడు 11.44

పేటకు యాల్బారే 3.4

8. హేత్వర్థం :

ఉదాః సదివిండే ఒళ్లకి పనుల్సేసేకి నడుమొంగెల్లేదు 3.64

శివయ్యకి అప్పుకట్టమని ఖచ్చితంగా చెప్పినప్పుడు.......గాలి వీస్తున్నా వాడికి ఒంటినిండా చెమటలు పద్తున్నాయి 2.13

**సప్తమీ విభక్తిః** - అందు, -న

ఉదాః కడుపులో సంగటమయితా వుంది. 2.28

రామప్ప మొగంలో చిరునవ్వు చిందులాడింది 11.4

నలీనట్రా తట్టపుటకలో వేసుకొని దిబ్బలో పడేశాడు 11.44

కల్లంలో ఆరబోసిన కొర్రగింజలు 10.1

యెవసాయంలో మార్పులొచ్చినాయి. 10.3

కలుపుగడ్డిలో దాక్కున్న పిల్లిబిసర తీగల్ని పైకి లాక్కొని.... 10.82

వ్యాకరణాలు పేర్కొంటున్న ద్వితీయాది ప్రత్యయాలేకాకుండా మరికొన్ని ప్రత్యయాలు అనంతపురంజిల్లా ప్రాంతీయభాషా ప్రత్యేకతను తెలియజేస్తున్నాయి.

**ఉపర్యర్థకాలుః** –మింద/-మీద/-మీ్మదః

నా కంత పానంమింది కేమొచ్చింది 9.37

పిర్రమింద బట్టలేని నాయాళ్ళు 9.39

వెంకటనాయుడిమింద కోపం ఉంటే ఆయప్ప మింద తీర్చుకోవల్ల 1.5

భుజాలమింద మాసిపోయిన తెల్ల టర్కీ టవ్వాళ్ళు వేసుకోనుండారు 1.26

ఎనుంపోతుమింద వాన కురిసినట్ల అడ్డమొస్తాము 3.23

నల్లపలకమింద తెల్ల అచ్చరాలు 3.67

మేడితోకమింద ఎడమ చెయ్యేసి గిత్తల్ని అదిలిస్తాన్నాడు 10.1

సేద్దెంమింద రైతుకుండే శ్రద్ధను తెలుపుతాయి 10.8

నెత్తిమింద వొల్లిగుడ్డ యేసుకొని పోతావుండాడు సంజీవప్ప 10.9

అప్పుమింద రొంద్రుపాయలు వొడ్డీ యేశారు 10.10

పైరుమింద చల్లేకి యూరియా కావల్ల 10.14

గెనుముమింద కూచ్చోని 10.14

ఉల్లిపైరుమింద పల్సాగ యూరియా చల్లి తడిపెట్టినాడు 10.16

కొడుకు వీపుమింద తట్టినారు 10.18

చిరునవ్వులు మొగంమింద పులుముకుంటూ 10.21

ఈరబద్రప్పమింద వాళ్ళందురూ 10.22

కాలిమింద కాలేసుకొని కుచ్చోని సుకంగా 10.52

సన్నోన్ని మెడమింద రొండుదెబ్బలేసి ఎనిక్కి నూకినాడు 10.56

పనిమింద నార్పలకు పోయినాడు 10.56

బుగ్గమింద మసిబొట్టయినా పెట్టుకోవే 11.129

బండి బాడుగ నా నెత్తిమీద వేస్తే ఎట్లా శివయ్యా 9.12

మంటలు ఆమె ముఖంమీద నీడల్లా పారాడుతున్నాయి 9.32

నాగప్ప ఉత్సాహంమీద కుంచెడు చల్లనీళ్ళు కుమ్మరిచ్చినట్లయింది 1.32

ఇంటిముందు నులకమంచమ్మీద జల్లప్పను పడుకోబెట్టారు 1.54

**అపాదానకారకాలు:** –నుండి/–నుంచి/–నించీ/–బట్టీ

ఆయా స్థల, కాలాదులనుండి పనిజరగటం ప్రారంభమైనప్పుడు ఆ స్థలకాలాదులకు నుండి/నుంచి/నించీ/బట్టి ప్రత్యయాలు చేరుతున్నాయి.

**కాలం:**

హెడ్మాస్టర్ కి చాలా రోజులనుండి సకారమైన కోపం ఉంది 9.20

యింత సేపట్నుండీ యాడ గాడుదులు కాస్తా వుండారో 9.35

ముసిలోనికి లేసినప్పట్నుండీ దాని సింతేసామీ 9.44

పద్దన్నుండి పని జరుగుతూనే ఉంది 9.70

పిల్లోడు పొద్దున్నుంచీ ఏమి తిన్లేదు 2.6

అబ్బబ్బల తరంనుంచీ ఉన్నవే 2.20

రేపట్నుంచి క్యారియర్ తెచ్చుకోకపోతే క్లాసులోకే రానియ్యను 7.5

రెన్నెల్లబట్టి కూలిలేదు 7.65

**స్థలం:**

ఆఫీసు లోపల్నుండి వాళ్ళు బయటకొచ్చి 9.44

పెదాలను తడిచేసుకుంటూ తోటనుండి బయటపడి ఇంటిదారి పట్టాడు 9.76

కదిరెప్పకు నెత్తిమీదినుండి పెద్దకొండను దించినట్లయింది 3.53

గోవిందు తోటకాట్నుండి వొచ్చినాడు 7.9

అనంతపురంనించీ మా ఊరికి పోయినాను 2.25

కొట్టంలోంచి బయటకు వచ్చాడు నారప్ప 9.66

చొక్కా జేబులోంచి కాగితం మడతతీసి అందించాడు 9.37

కట్టగట్టి మా చేతుల్లోంచి లాక్కుపొయ్యినారు 9.41

నేను అనంతపురంనించీ అప్పుడే మా ఊరికి పోయినాను 2.25

గాటిపట్లలోంచి తలుగులిప్పుతాంటే మానాయన సేతులు వొనకబట్టె 2.45

నాయన కండ్లల్లోనించి కన్నీల్లు జటజటా కారిపాతాండె 2.45

చెంపల్లోంచి బూడిద పొట్టులా రాలుతోంది 2.57

ఊళ్లోనించి రెండు పెట్రోమాక్స్ లైట్లను మోసుకుని వచ్చారు తలార్లు 4.10

**సమీపార్థం:** సమీపార్థంలో -కాడ, -దగ్గిర/ -దెగ్గిర, -తాన, -తాకి, -తావ అనే ప్రత్యయాలు కనిపిస్తున్నాయి.

**–కాడః**

నాయనా నువ్వు బిరీన రావాల్లంట ఇంటికాడే కూకుండారు 9.7

మర్యాదస్తుల యిండ్లకాడ జప్పుగిప్పు అంటే బాగుంటుందా 9.9

ఆ కర్రోడు కొంపకాడ వుండాడో లేదో 9.35

నాగలకట్టకాడ కూచ్చోని పెద్దమనిసి పంచాయితీలులతో పొద్దుబుచ్చినారు 2.65

చిన్నది ఇంటికాడ వుంది 2.104

ఉల్లినారకాడ వుంటే సంజీవప్ప దెగ్గిరికొచ్చినాడు 10.14

సన్నపాపోడు కల్లంకాడ వొకడే వుండాడని తెలీదా? 10.88

**-దగ్గిర/-దగ్గరః**

ధర్మారందగ్గిర రేగాటిపల్లిక్కాడ పుల్లిగాన్ని పంపిచ్చినా 9.36

అనంతపురందగ్గిర పాపంపల్లె నాయనా? 1.36

బొల్లావు తోకదెగ్గరికి పోయి చూసేది 2.27

కురదూల్లను చింతచెట్టుదెగ్గిర వారపాక కింద కట్టేసినాడు 10.3

దొంతి తిప్పయ్యదెగ్గిర కుదవబెట్టి పదివేలు తెచ్చినాడు 10.14

**-తాన/-తాకి/-తావః**

వాళ్ళతావుకి (దగ్గరికి) జేరుకుంటి 2.25

మజ్జిగ బోసుకబొయ్యేదానికయితే మా యింటితాన అదేందో కూ లో నిలబడే వాల్లంట 2.39

కర్రెద్దుతాన నిలబడి దాన్ని ప్రేమగా నాకుతాంది 2.28

యెన్నడూ మా యింటి నడవతాకి కూడా రానోడు ఆ దినమొచ్చ అంకిరెడ్డి మామ 2.40

యెవుడో తెలిసినోడే నాతాకి వత్తావున్నెట్లుంది 2.42

బెల్లం గానుగతాన ఈగలు సేరినట్ల 3.20

ముత్యాలమ్మ సెట్టుతావు కి యల్బ్రాి 3.23

దుడ్లు పుట్టేతావ పీక్కుతినేవొల్లు శానా అయిపాయ 3.20

నాతావ అయినూరు గుడ్డుంది 3.89

**అవధ్యర్థకాలుః**(అవధి)

దాకా, దంకా అనే ప్రత్యయాలు "వరకు ' అనే ప్రత్యయార్థంలో ఉపయోగించడం జరిగింది. ఇవి స్థల, కాలార్థకాలలో ప్రయోగించారు.

**-దాకా :**

నోటిదాకా వచ్చిన మాటల్ని పెదవుల మధ్యనే ఆపుకొందామె 9.33

నాలుగున్నరదాకా చచ్చినట్టు వుండటం 9.55

ఏదో ఒక వర్గం తన ఆయుధ కర్మాగారందాకా రావాల్సిందే 7.1

ఎనిమిదో తరగతిదాకా చదువుకున్నాడు 1.31

**-దంకాః**

ఆ ముండమోపి పట్టాకు కరణమయ్యకియ్యల్లని ఐదునూర్లిచ్చేదంకా వొగటే తిరగడం 9.39
యెప్పుడు తీరుస్తావని నువ్వు తీర్చేదంకా ఆ భూమి చెక్కును వెంగట్రెడ్డికి యిడిసి పెట్టు 9.45
ఇరవై అడుగులదంకా అదే లెక్కన ఏస్తారంట 9.70
భీమిరెడ్డి గ్రూపుకు వత్తాసు ఇచ్చే నాయకులూ హైదరాబాదుదంకా తయారైనారు 1.25
నిన్నంతా సాయంత్రందంకా రస్తారోకో చేసినాము కదా 1.34
సందకాడ బొల్లావు మేపునించి తిరిగి వచ్చేదంకా దానితోనే గడిపేది నేను 2.27
ఈ బాయిలోనే వొగబ్బుడు బాయిసెవుకట్లదంకా నీల్లుంటాండె 2.38
మా బాయికి సెడుపుసేసారని మన్నటిదంకా అనుకుంటావుంటిమి 2.39
నేను ఒగటో కలాసుదంకా సదువుకోనింటి నాసిన్నబ్బుడు 2.39
మా ఊర్లో అయిదో తరగతిదంకనే ఉండేది 2.64
రా! బావా! అట్ల కోళ్ళ సెద్దుదంకా పొయ్యొస్తాను 3.65

**దిశార్థం:** -వేపు / -కల్ల / -పక్క / -వంక

స్టేట్ బాంకువేపు ఒకటే పరుగో పరుగు 9.56
బెంచీలవేపు చేయి చూపించాడు నాయుడు 1.13
తన ఇంటివేపు నడిచాడు 1.26
ఆకాశంవంక చూసి చేతులెత్తి నమస్కరించాడు 2.17
బెంగుళూరుకల్ల కూలినాలి చేస్కోని బతుకుదామని పోయినారు 2.78
ఊరోల్లు బెంగుళూరుకల్ల పోయి అక్కడే కూలీ నాలి చేసుకుంటున్నారు 2.78
ఉలిక్కిపడ్డట్టు పెండ్లాంవేపు చూసి అప్పుడే జేత్తివా వంట ...... 4.124
యాల పొద్దయిందని దావపక్క చూస్తా తొట్టి దెగ్గిర కాళ్ళు సేతులు కడుక్కుంట్రి 10.4
బూడిద నెరేసిన నేలపక్క చూస్తావుండాడు 10.14
రైతులంతా మోడాలపక్క యెదురు చూడబట్టినారు 10.16
ఉత్తరంపక్క కాపోల్ల తోట్లో రాగికంకులు గుసగుసలాడతావుండాయి 10.16

**అప్యర్థకం:** -గూడా / -గుడక

దొంగచ్చప్పగూడా మాకు ఆజీలుగా పనికొచ్చేమనిసే 2.37
మామూలుగా వర్తనగా తీసుకుండేవాల్లుగుడకా రాల్యా 2.115

స్థల,కాలార్థక ప్రత్యయాలుః -కింద, -అనంక/-అంక'

కాలార్థం:

పద్దైదు దినాలకింద సూసేదానికుండ్లేదు 2.8

-అనక/-అనంకః

సంతకు పొయొచ్చినంక నేనే పంపిస్తాలే 9.14

కేసులో తమ పేర్లులేవని తెలిసినంక తిరిగి వచ్చినారంట 1.22

ఇంత జరిగినంక మనం యనకసూపులు సూడగూడదు 3.19

ఎంత బిడ్డయినా వొకయ్య చేతిలో పెట్టినంక పరాయిదేగదా 10.12

-కల్లా:

నిర్దిష్ట కాలార్థంలో "కల్లా' ప్రత్యయం కనిపిస్తోంది

ఉదాః పొద్దున్నే టిఫిన్లూ, కాపీలూ అయ్యాక ఎనిమిదికల్లా పని మొదలు పెట్టారు 7.6

ఎనిమిదిన్నరకల్లా ఆ ఇంట్లో వాన వెలిసిన నిశ్శబ్దం ఏర్పడుతుంది 1.75

మేము తొమ్మిదిన్నరకల్లా ఇల్లు వదలాలి 1.75

సాయంత్రానికల్లా వీరాపురం చేరుకున్నా 4.10

పదకొండుగంటకల్లా సెంటర్లో వుండాలి 9.76

స్థలార్థం:

జమ్మిచెట్టుకింద కూచుని ఆలోచనలో పడిపోతుంది మల్లమ్మ 2.8

గాటిపట్లుకింద గూట్లో బెట్టింటిమి 2.42

బాయినీల్లకింద వానకారువొరీ ఏసినారు 10.2

## 5.1.4 ఔపవిభక్తి ప్రత్యయాలుః

నామపదాలపై విభక్తి ప్రత్యయాలు చేరడానికి అనుకూలమైన స్థితి లేనప్పుడు ఔపవిభక్తిక ప్రత్యయాలు చేరి వీటిమధ్య పదప్రత్యయ సంయోజనాన్ని కూర్చుతాయి. అనంతపురం కథా సాహిత్యంలో –ఇ, -టి, -తి, -ంటి, -అ, -ని అనే ఔపవిభక్తిక ప్రత్యయాలు కనిపిస్తున్నాయి.

–ఇః రు, డు, ను, రి, లు అంతంలో ఉన్న పదాల మీద వస్తుంది.

ఉదాః కోడలుకి > క్వాల్లికి,    కాలు మీద> కాలిమీద,   చేను దగ్గర > చేని దగ్గిర ,
వూరు > వూరికి,  ఇక్కడ > ఈటికి,    లోపల > లోపలికి/లోనికి,  యాడ > యాడికి,
అతడు > అతడికి,  ఇతగాడు > ఇతగానికి,  ముందర > ముందరికి.

**–తిః**

ఉదాః చేయి  >  చేతికిచ్చినారు,  గోయి > గోతిలో,  రాయి > రాతి తొట్టి

**–టిః**

ఉదాః తాడు > తాటి మీద,  నోరు > నోటివద్దకు,  యిప్పుడు > యిప్పటికి,
సవుడు > సవుటినేల,  గోరు > కాలి గోటికి,  యేరు > యేటిగట్టు,
అన్నిటికి >  అన్నింటికి,  రేపు  >రేపటికి,  మర్నాడు >మర్నాటికి

**–0టిః**

ఉదాః కొత్తిల్లు > కొత్తింటి దెగ్గిర, గుండు > గుంటిమింద, ఇల్లు > ఇంటికి పోయి,
కన్ను > కంటిలో,  ఒళ్ళు > వొంటిమింద,  రెండు > రెండింటికి,  మూడు > మూడింటికి,
నూరు> నూరింటికి

**–అః**

బహువచన ప్రత్యయం –లు చేరి ఏర్పడిన బహువచన రూపాల మీద వస్తుంది
ఉదాః ఇతర్లు > ఇతర్లకు,  కన్నులు > కండ్లకు,  దుడ్లు > దుడ్లకు,  సేన్లు >సేన్లకు,
కురదూల్లు > కురదూల్లను,  వారికి > వాళ్లకి,  వీరిని > ఈల్లను

**–నిః**

జనం > జనానికి,  పొలం > పొలానికి,  రాయదుర్గం > రాయదుర్గానికి
–ని అనే ఔపవిభక్తికం చేరినప్పుడు "మ '  కారం లోపించి,  పూర్వ స్వరానికి దీర్ఘం వచ్చి –ని ఆగమంగా చేరుతోంది.

## 5.2 రూప నిర్మాణం: క్రియలు :

పనిని తెలియజేసేది 'క్రియ' కాల, పురుష, వచన బోధకతను సూచిస్తూ పనిని తెలియజేసేది క్రియ. క్రియకు మూలరూపం ధాతువు. ప్రత్యయాలు నిబద్ధమైన పదాన్ని ప్రాతిపదిక అనవచ్చు. ధాతువులన్నీ ప్రాతిపదికలు కావచ్చు. ప్రాతిపదికలన్నీ ధాతువులు కాకపోవచ్చు. ధాతువుమీద కాల, లింగ, వచన పురుషబోధక ప్రత్యయాలు చేరి క్రియలు ఏర్పడతాయి. ఇవి మూడు రకాలు

1. సామాన్య క్రియలు 2. సంశ్లిష్ట క్రియలు 3. సంయుక్త క్రియలు

### 5.2.1 సామాన్య క్రియలు:

తిను, విను, కను, చూడు, ఆడు, చేయు, తాగు, తిరుగు, పెట్టు, చెప్పు, అను,కొను, రాయు, పాడు, కదులు, నడుచు, పిలుచు, తెచ్చు, వచ్చు, మెచ్చు, తీర్చు, పలుకు, కొట్టు, చంపు, మేయు, పోవు, వెళ్ళు, విప్పు, ఆర్పు, ఉండు, తుడుచు, పిలుచు, పెరుగు, అరుగు, కరుగు, పెట్టు మొదలగునవి తెలుగులో క్రియా ధాతువులు. వీటిపై కాల బోధక ప్రత్యయాలు, పురుషబోధక ప్రత్యయాలు చేరతాయి. **ఉదాః** చూత్తాది, తాగుతాడు, పెడ్తాడు, నడుత్తాది, కరుగుతాది, అరుత్తాది, వత్తాడు,కొంటాది

### 5.2.2 సంశ్లిష్ట క్రియలుః

సామాన్య ధాతువులమీద పు, చు, ఇంచు, స్ మొదలగు ప్రత్యయాలు చేరడంద్వారా ఏర్పడే క్రియలు. వీటిపై కాల, పురుష బోధక ప్రత్యయాలు చేరతాయి.

ఉదాః **-ఇంచు**

అంటించు

ఆరగించు

ఇడిపించు

ఏడిపించు

కట్టించు

కన్పించు

కొట్టించు

చెప్పించు

తగ్గించు

తాపించు

తినిపించు

తెప్పించు

నడిపించు

నేర్పించు

పండించు

పంపించు

ప్రశ్నించు

యిప్పించు

యెత్తించు

**-పు**

అరుపు

ఏడుపు

తెలుపు

వంపు

సంపు

సాగనంపు

**-చు**

ఏడ్చు

కాల్చు

చీల్చు

తేల్చు

పిలుచు

వార్చు

**-స్**

పూడ్సు, నడ్సు, తుడ్సు

### 5.2.3 సంయుక్త క్రియలు :

సామాన్య ధాతువుమీద మరో సామాన్య ధాతువుగానీ, నామవాచక రూపంమీద క్రియా ధాతువుగానీ చేరి ఏర్పడేవి సంయుక్త క్రియలు. ఇచ్చు, వచ్చు, కొను, బడు, కలుగు, లే, వేయు, పెట్టు, ఉండు, చేయు, తీయు, కూడు మొదలయిన ధాతువులు క్రియలకు అనుబంధంగాగానీ, సహాయకంగాగానీ ప్రవర్తిల్లి సంయుక్త క్రియలు ఏర్పడతాయి. వీటిపై కాల బోధక ప్రత్యయాలు, పురుషబోధక ప్రత్యయాలు చేరతాయి.

ఉదాః **-ఇచ్చు**

అంటిచ్చు

ఏడిపిచ్చు

చెప్పిచ్చు

తెప్పిచ్చు

నడిపిచ్చు

నవ్విచ్చు

పిలిపిచ్చు

మాట్లాడిచ్చు

**-వచ్చు**

చంపచ్చు

చెప్పచ్చు

పంపచ్చు

రావచ్చు

వెళ్ళచ్చు

తిట్టచ్చు

**-కొనుః**

అమ్ముకొను

తిట్టుకొను

తెచ్చుకొను

పట్టుకొను

పీక్కొను

పుచ్చుకొను

బెదురుకొను

రాసుకొను

సంపుకొను

సెప్పుకొను

**-బడు**

చెప్పబడు

సేయబడు

కొనబడు

పంపబడు

వినబడు

చెప్పబడు

కనబడు

సంపబడు

బయపడు

నానాయాతనపడు

**-కలుగు**

చెప్పగల్గు

తినగల్గు

రాగల్గు

వినగల్గు

సేయగల్గ

**5.2.5 సకర్మక క్రియలుః**

వాక్యంలో కర్మను అపేక్షించే క్రియలు సకర్మక క్రియలు. వాక్యంలో కర్మ ఉన్నా లేకపోయినా దేనిని? ఎవరిని? అన్న ప్రశ్నలకు జవాబిచ్చే అవకాశం ఉన్న క్రియలు సకర్మక క్రియలు. ఏడ్చు, తిప్పు, పంపు, తిట్టు, కొట్టు, ఈడ్చు, చూడు, తాగు,

ఇచ్చు, చెప్పు, తెచ్చు, అమ్ము, మెచ్చు, దింపు, అడుగు, ఆపు, కట్టు, పాడు, ఆడు, జరుపు, మోయు, నెట్టు, కలుగు, కాల్చు.

-చు, -0చు, -పు, -0పు, -ఇంచు చేర్చడం ద్వారా అకర్మక క్రియల్ని సకర్మక క్రియలుగా

మార్చవచ్చు.

ఉదాః అకర్మక – సకర్మక అకర్మక – సకర్మక

| అకర్మక | సకర్మక | అకర్మక | సకర్మక |
|---|---|---|---|
| బతుకు | బతికించు | సగు | సాపు/సాచు |
| నడుసు | నడిపించు | గెలుచు | గెల్పించు |
| కాగు | కాంచు/కాచు | అతుకు | అతికించు |
| తిప్పు | తిప్పించు | వణుకు | వణికించు |
| పెట్టు | పెట్టించు | తాగు | తాగించు |
| ఎత్తు | ఎత్తించు | పండు | పండించు |
| తిను | తినిపించు | | |

**5.2.6 ప్రేరణార్థక క్రియలుః** 'ఇంచు' ప్రత్యయంచేరి ప్రేరణార్థక క్రియలు ఏర్పడతాయి.

ఉదాః రాయించు ఏడిపించు

| | |
|---|---|
| రాయించు | ఏడిపించు |
| రప్పించు | తాగిపించు |
| కురిపించు | నడిపించు |
| మాట్లాడించు | పలగ్గొట్టించు |
| సదివించు | కొట్టించు |

వాక్యాన్ని పూర్తిచేయగలిగే సామార్థ్యాన్నిబట్టి క్రియల్ని సమాపక, అసమాపక క్రియలుగా విభజించవచ్చు.

### 5.2.7 సమాపకక్రియలుః

వాక్యాన్ని పూర్తి చేయగలిగే క్రియల్ని సమాపకక్రియలు అంటారు. ఈ క్రియలకు కాలబోధక ప్రత్యయాలతోపాటు పురుషబోధక ప్రత్యయాలు చేరతాయి.

**భూతకాలం:**

| ఉ. పు. | ఏ.వ. ఉదా | ధాతువు | ప్రాతిపదిక | కాల.బో. | పు.బో |
|---|---|---|---|---|---|
| | చేసినాను | చేయు | చేస్ | ఇనా | ను |
| | మాట్లాడినాను | మాట్లాడు | మాట్లాడ్ | ఇనా | ను |
| | తన్లాడినాను | తన్లాడు | తన్లాద్ | ఇనా | ను |
| | తిరిగినాను | తిరుగు | తిరిగ్ | ఇనా | ను |
| | ఏసినాను | వేయు | ఏస్ | ఇనా | ను |
| | అనుకొంటిని | అనుకొను | అనుకొంట్ | ఇ | ని |
| | చేస్తిని | చేయు | చేస్త్ | ఇ | ని |
| | చెప్తిని | చెప్పు | చెప్త్ | ఇ | ని |
| | పోస్తి | పోయు | పోస్త్ | ఇ | 0 |
| | రాశాన | రాయు | రాస్ (శ్) | ఆ | 0 |
| | వుణ్ణా | వుండు | వుణ్ణ్ | ఆ | 0 |
| | చూశా | చూచు | చూస్ (శ్) | ఆ | 0 |

**బహువచనం**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | చేసుకున్నాం | చేసుకొను | చేసుకున్ | ఆ | మ్ |
| | చేసినాం | చేయు | చేస్ | ఇనా | మ్ |
| | పోతిమి | పోవు | పోత్ | ఇ | మి |
| | తినేసినారు | తినివేయు | తినివేస్ | ఇనా | రు |
| | కొట్నారు | కొట్టు | కొట్ | ఇనా | రు |
| | అడిగినాం | అడుగు | అడిగ్ | ఇనా | మ్ |
| | ఉన్నామ్ | ఉండు | ఉన్న్ | ఆ | మ్ |

**మ.పు. ఏ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | కొట్టినావు | కొట్టు | కొట్ | ఇనా | వు |
| | కలిపినావు | కలుపు | కలుస్ | ఇనా | వు |
| | కట్నావు | కట్టు | కట్ | (ఇ)నా | వు |
| | సేత్తివి | చేయు | చేత్ | తి | వి |
| | వుండాడు | వుండు | వుండ్ | ఆ | డు |

**బ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | వుండారు | వుండు | వుండ్ | ఆ | రు |
| | కలబడినారు | కలబడు | కలబడ్ | ఇనా | రు |
| | ఇచ్చినార | ఇచ్చు | ఇచ్చ్ | ఇనా | రు |
| | బాధపడినారు | బాధపడు | బాధపడ్ | ఇనా | రు |
| | చేసుకుండారు | చేసుకొను | చేసుకున్ | నా | రు |

**ప్ర.పు : ఏ.వ**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మహత్ | ఇడిసినాడు | ఇడుచు | ఇడిస్ | ఇనా | డు |
| | జేసినాడు | చేయు | చేస్ | ఇనా | డు |
| | తిరిగినాడు | తిరుగు | తిరుగ్ | ఇనా | డు |
| | వచ్చాడు | వచ్చు | వచ్చ్ | ఇనా | డు |
| | పోయినాడు | పోవు | పోయ్ | ఇనా | డు |
| | ఎల్లబార్నాడు | ఎల్లబారు | ఎల్లబార్ | నా | డు |
| | చేరాడు | చేరు | చేర్ | ఆ | డు |

**మహతీ ఏ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | పోయినాది | పోవు | పోయ్ | ఇనా | ది |
| | వచ్చినాది | వచ్చు | వచ్చ్ | ఇనా | ది |
| | పెట్టినాది | పెట్టు | పెట్ | ఇనా | ది |
| | కసిరింది | కసురు | కసిర్ | ఇన్ | ది |
| | చేరింది | చేరు | చేర్ | ఇన్ | ది |

**అమహతీ ఏ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | జరిగిపోయింది | జరిగిపోవు | జరిగిపోయ్ | ఇన్ | ది |
| | పడిపోయింది | పడిపోవు | పడిపోయ్ | ఇన్ | ది |
| | తిరిగింది | తిరుగు | తిరిగ్ | ఇన్ | ది |

**మహన్మహతీ - బ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | బాధపడ్నారు | బాధపడు | బాధపడ్ | నా | రు |
| | పోయినారు | పోవు | పోయ్ | ఇనా | రు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | కలబడినారు | కలబడు | కలబడ్ | ఇనా | రు |
| | ఉండ్రి | ఉండు | ఉణ్డ్ | 0 | రి |

**అమహత్ బ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉండాయి | ఉండు | ఉణ్డ్ | ఆ | యి |
| బాగుండాయి | బాగుండు | బాగుండ్ | ఆ | యి |
| ఉన్నేయి | ఉండు | ఉ(ణ్)న్న్ | ఏ | యి |

**వర్తమానం**

**ఉత్తమపురుష ఏ.వ.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | గమనిస్తుండాను | గమనించు | గమనిస్తు | (ఉ) ణ్డ్ | ఆను |
| | జేప్తున్నా | చెప్పుఉన్నా | చెప్త్ | ఉ(ణ్)న్న్ | ఆ-0 |
| | జేస్తాండాను | చేయుఉండు | చేస్తా | (ఉ) ణ్డ్ | ఆను |
| | యింటాండాను | వినుఉండు | యింట్ | ఆ (ఉ)ణ్డ్ | ఆను |
| **బ.వ.** | చేసుకొంటున్నాం | చేసుకొను | చేసుకొ(న్) | ట్టున్న్ | ఆమ్ |
| | జేత్తాండాం | చేయుఉండు | జేత్తా | (ఉ)ణ్డ్ | ఆమ్ |
| | పోతావుంటిమి | పోతావుండు | పోతా | వుంట్ | ఇమి |
| | వెల్తున్నాం | వెళ్ళు ఉండు | వెల్తు | (ఉ)న్న్ | ఆమ్ |

**మధ్యమ పురుష ఏ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| గోడాడుతాండావు | గోడాడుతాఉండావు | గోడాడుతా | ఉణ్డ్ | ఆవు |
| చేత్తాండావు | చేయుచూ ఉండు | చే(స్)త్తా | ఉణ్డ్ | ఆవు |
| అంటాండావు | అంటూఉండు | అ(న్)ణ్ట్ | ఆ(ఉ)ణ్ట్ఆవు | |
| యింటూండావు | వింటూ ఉండు | యి(న్)ణ్ట్ | ఊణ్డ్ | ఆవు |
| తింటాండావు | తింటూఉండావు | తి(న్ )ణ్ట్ | ఆ(ఉ)ణ్డ్ఆవు | |

**బ.వ.**

| | | |
|---|---|---|
| చేత్తుండారు | చేయు | చే(స్) త్తు ఉణ్డ్ ఆరు |
| యింటాండారు | విను | యి(న్) ణ్టా ఆణ్డ్ ఆరు |
| వస్తాండారు | వచ్చు | వస్త్ ఆణ్డ్ ఆరు |
| కొడతాండారు | కొట్టు | కొ(ట్)డతాం (ఉ)ణ్డ్ ఆరు |
| ఏసుకుంటాండారు | వేసుకొంటాఉండారు | ఏసుకుణ్ట్ ఆ(ఉ)ణ్డ్ ఆరు |

**ప్రథమ పురుష :మహత్ ఏ.వ.**

| | | |
|---|---|---|
| కదుల్తుండాడు | కదులుతుండు | కదుల్తు ఉణ్డ్ ఆడు |
| నడుస్తుండాడు | నడుస్తుండు | నడుస్త్ ఉణ్డ్ ఆడు |
| పిలుస్తుండాడు | పిలుస్తుండు | పిలుస్త్ ఉణ్డ్ ఆడు |
| చెప్తాండాడు | చెప్తుండు | చెప్త్ ఆణ్డ్ ఆడు |
| తెగ్గొడతాండాడు | తెగ్గొడుతుండు | తెగ్గొడ్త్ ఆణ్డ్ ఆడు |
| తింటాండాడు | తింటుండు | తి ణ్ట్ ఆ(ఉ)ణ్డ్ ఆడు |

**మహతీ ఏ.వ.**

| | | |
|---|---|---|
| కొడతాండాది | కొడ్తావుండు | కొ(ట్)డతా (ఉ) ణ్డ్ ఆది |
| చేత్తాండాది | చేస్తావుండు | చేస్తా (ఉ)ణ్డ్ ఆది |
| సదిస్తాంది | చదువు | సది (వి)స్త్ ఆన్ది |
| చెప్తాండాది | చెప్పు | చెప్తా (ఉ)ణ్డ్ ఆది |

**మహన్మహతీ బ.వ.**

| | | |
|---|---|---|
| కొడతాండారు | కొట్టుఉండారు | కొ(ట్)డతా (ఉ) ణ్డ్ ఆరు |
| నవ్వుతాండారు | నవ్వుఉండారు | నవ్వుతా (ఉ)న్ద్ ఆరు |
| వస్తాండారు | వచ్చుఉండారు | వ(చ్)స్తా (ఉ)ణ్డ్ ఆరు |
| చేస్తుండారు | చేయుఉండారు | చేస్తు (ఉ) ణ్డ్ ఆరు |
| చెప్తుండారు | చెప్పుఉండారు | చెప్తు (ఉ)ణ్డ్ ఆరు |

**అమహత్ ఏ.వ.**

| | | | |
|---|---|---|---|
| పొడుస్తూవుంది | పొడుచుతూఉంది | పొడుస్తూ | వుంది |
| తెల్లవారుతోంది | తెల్లవారుతూఉంది | తెల్లవారు | తోంది |
| వస్తాండాది | వచ్చుతూఉండు | వస్తా(ఉ)ణ్డ్ | ఆది |
| తింటాండాది | తింటూఉండు | తింటాం (ఉ)ణ్డ్ | ఆది |

**బ.వ.**

| | | | |
|---|---|---|---|
| కమ్ముకుంటున్నాయి | కమ్ముకు(న్) | ణ్ట్ ఉన్న్ | ఆయి |
| కదుల్తుండాయి | కదుల్ | తూ ఉండ్ | ఆయి |
| వినబడ్తుండాయి | వినబడ్ | తూ ఉండ్ | ఆయి |
| పారుతుండాయి | పారు | తు(న్)(ఉ)ణ్డ్ | ఆయి |
| చేస్తుండాయి | చే(యు) స్ | తు(ఉ)ణ్డ్ | ఆయి |
| వస్తాండాయి | వ(చ్చు) స్ | తా(ఉ) ణ్డ్ | ఆయి |
| తింటాండాయి | తి(న్)ణ్ | టా(ఉ)ణ్డ్ | ఆయి |

**భవిష్యత్ కాలం : ఉత్తమపురుష ఏ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| చూసోస్తా | చూసి వస్తా | చూస్ (వ్) ఓస్తా | | 0 |
| పెడ్తా | పెట్టు | పెడ్ | తా | 0 |
| చేస్తా | చేయు | చేస్ | తా | 0 |
| చేత్తాను | చేయు | చేత్ | తా | ను |
| చెబుతాను | చెప్పు | చెబ్–ఉ– | తా | ను |
| తింటాను | తిను | తి(న్)ణ్ట్ | ఆ | ను |
| పడుకుంటాను | పడుకొను | పడుకు(న్)ణ్ట్ | ఆ | ను |

**బ. వ.**

| | | | | |
|---|---|---|---|---|
| చూస్తాం | చూచు | చూస్ | తా | మ్ |
| కోరుకుంటాం | కోరుకొను | కోరుకుణ్ట్ | ఆ | మ్ |
| చేరుకుంటాం | చేరుకొను | చేరుకుణ్ట్ | ఆ | మ్ |
| యేసుకుంటాం | యేసుకొను | యేసుకుణ్ట్ | ఆ | మ్ |

| | | | | |
|---|---|---|---|---|
| తిందాం | తిను | తిన్ద్ | ఆ | మ్ |
| చేద్దాం | చేయు | చే(స్ద్)ద్ద్ | ఆ | మ్ |

**మధ్యమపురుష ఏ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| తాగుతావు | తాగు | | తా | వు |
| పోతావు | పో | | తా | వు |
| తాగుదువు | తాగు | | దు | వు |
| వింటావు | వి(ను)ణ్ట్ | | ఆ | వు |
| అంటావు | అ(ను)ణ్ట్ | | ఆ | వు |

**బ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| ఏసేస్తారు | ఏయు | ఏస్ ఏస్ | తా | రు |
| వస్తారు | వచ్చు | వస్ | తా | రు |
| చూత్తారు | చూచు | చూత్ | తా | రు |
| చేత్తారు | చేయు | చేస్ | తా | రు |
| వండుతారు | వండు | వండు | తా | రు |

**ప్రథమపురుష**

**మహత్ ఏ.వ.**

| | | | | |
|---|---|---|---|---|
| చేసుకుంటాడు | చేయు | చేసుకుణ్ట్ | ఆ | డు |
| వింటాడు | విను | విణ్ట్ | ఆ | డు |
| పెడ్తాడు | పె(ట్టు)డ్త్ | | ఆ | డు |
| చెప్తాడు | చెప్త్ | | ఆ | డు |
| తిరుగుతాడు | తిరుగు | | తా | డు |
| కడ్తాడు | కడ్త్ | | ఆ | డు |
| తెత్తాడు | తె(స్త్)త్త్ | | ఆ | డు |
| వింటాడు | వి(ను)ణ్ట్ | | ఆ | డు |

**మహతీ ఏ.వ.**

| | | | |
|---|---|---|---|
| గొణుగుతాది | గొణుగుత్ | ఆ | ది |
| చేత్తుంది | చేత్త్ | ఉన్ | ది |
| వత్తాది | వత్త్ | ఆ | ది |
| పాడతాది | పాడుత్ | ఆ | ది |
| యింటాది | వింట్ | ఆ | ది |
| సెప్తుంది | చెప్ | తున్ | ది |

**మహన్మహతీ బ.వ.**

| | | | |
|---|---|---|---|
| సెప్తారు | సెప్ | తా | రు |
| పోతారు | పో | తా | రు |
| వండుతారు | వండు | తా | రు |
| వేస్తారు | వేస్ | తా | రు |

**అమహత్తు ఏ.వ.**

| | | | |
|---|---|---|---|
| కరుస్తాది | కరుస్ | తా | ది |
| దొరుకుతాది | దొరుకు | తా | ది |
| నిండుతాది | నిండు | తా | ది |
| వస్తుంది | వస్ | తున్ | ది |
| ఉంటాది | ఉణ్ట్ | ఆ | ది |
| యేస్తాది | యేస్ | తా | ది |

**అమహత్తు బ.వ.**

| | | | |
|---|---|---|---|
| పోతాయి | పో | తా | యి |
| తాగుతాయి | తాగు | తా | యి |
| కాటేస్తాయి | కాటువేస్ | తా | యి |
| పుడతాయి | పుడ | తా | యి |
| కనిపిత్తాయి | కనిపిత్ | తా | యి |
| ఉంటాయి | ఉణ్ | టా | యి |

### 5.2.8 అసమాపక క్రియారూపాలు :

వాక్యాన్ని పూర్తిచేయలేని క్రియల్ని అసమాపకక్రియలు అంటారు. వీటికి పురుషబోధక ప్రత్యయాలు చేరవు. కాలసంబంధి ప్రత్యయం ఉంటుంది. అసమాపక క్రియల్ని కింది విధంగా వర్గీకరించవచ్చు.

**క్వార్థం(-ఇ):** ధాతువుకు 'ఇ' ప్రత్యయం చేరడంవల్ల క్త్వార్థక క్రియలు ఏర్పడతాయి.

అంటించి

అడ్డంబడి

అప్పుతెచ్చి

అయిపోయి

ఇడిసిపెట్టి

ఉండిపోతి

ఎత్తి

ఎళ్లి

ఏడిపించి

ఏడ్చి

ఏస్కోని

కతికిచ్చి

కస్టపడి

కార్సి

కూకొని

కూచ్చోబెట్టి

కొనిచ్చి

చించి

చిదిమి

చెయ్యి

చేరి

జదివి/చదివి

జరిగి

జూసి/చూసి

తాగి

తాపిచ్చి

తిప్పి

తిరిగి

తెగులొచ్చి

తెగేసి

తెచ్చి

తెరచి

దిగి

దూరి

నటించి

నడిచి

నమిలి

పడుక్కేసి

పన్లిడిసిపెట్టి

బలిసి

సెప్పి

**శత్రర్థకం(-తూ/తా)/(టూ/టా)**

| –తూ | –తా | –టూ | –టా |
| --- | --- | --- | --- |
| నిలబడుతూ | ఆడతా | అంటూ | ఆడుకుంటా |
| | పాడతా | అనుకుంటూ | ఉరికేత్తుకుంటా |
| మాట్లాడిస్తూ | ఆలోచిస్తా | నడుసుకుంటూ | తిట్టుకుంటా |
| వణికిపోతూ | తోల్తా | | అరుసుకుంటా |
| చూస్తూ | పోతా | | పెట్టుకుంటా |
| గొనుగుతూ | కనబడతా | | |

| | |
|---|---|
| అందిస్తూ | తగలబడతా |
| నములుతూ | చేస్తా |
| అభయమిస్తూ | తందనాలాడతా |
| నవ్వుతూ | తిడతా |
| చెబుతూ | గొణుగుతా |

**చేదర్థకం:** ధాతువుకు 'ఇతే' 'తే' 'ంటే' ప్రత్యయాలు చేరడంవల్ల చేదర్థకం ఏర్పడుతుంది.

| -ఇతే | -తే | -ంటే |
|---|---|---|
| అరిస్తే | పోతే | పడతాంటే |
| ఆత్తరపడితే | ఇప్పిచ్చుకొత్తే | అనుకుంటే |
| ఇట్లయితే | ఒత్తే | అమ్ముకుంటే |
| ఇసారిస్తే | తీస్తే | అంటించుకుంటే |
| చెప్పితే | | అట్లంటే |
| కాబడితే | | ఇంటే |
| తెచ్చిత్తే | | |
| దయజూపితే | | |
| అడ్డపడితే | | |

**అప్యర్థం(ఇ)నాః** ధాతువుకు 'ఇనా', 'అప్పటికి' ప్రత్యయం చేర్చడంవల్ల అప్యర్థం ఏర్పడుతుంది.

అడిగినా

అనిపించినా

అమ్మినా

ఆగిపోయినా

ఇచ్చినా

ఇశారిచ్చినా

ఏమయిపోయినా

ఒచ్చినా

కనబడినా

కలిగినా

కొరికినా

చల్లినా

చూసినా

జూసినా

పంపిచ్చినా

పంపినా

పోయినా

వచ్చినా

సెప్పినా

**–అప్పటికి**

చెప్పినప్పటికి

చేసినప్పటికి

**భావార్థం(అటం/అడం) :** ధాతువుకు –అటం, -అడం ప్రత్యయాలు చేరి భావార్థక రూపాలు ఏర్పడుతున్నాయి.

| | |
|---|---|
| –అటం | –అడం |
| ఇవ్వటం | చెప్పడం |
| యివ్వటం | రాయడం |
| తినటం | పంపడం |
| వుండటం | ఇనడం |
| కాయటం | పోవడం |
| మాట్లాడటం | రావడం |
| చేయటం | సేయడం |

**తద్ధర్మార్థకం :** (ఏ)

కనబడితే

చూస్తోంటే

తెచ్చితే

బస్సుస్తో

పోస్తాంటే

అంటించుకుంటే

అయినట్లే

అరుస్తాండే

ఆరిపోయేదే

దొంగలొచ్చిపోతే

ఏడుస్తుంటే

గుర్రుపెడితే

చూస్తూనే

చెప్తాంటే

**నింపితే**

### 5.2.9 అన్నంతక్రియలుః

క్రియా ధాతువులకు అన్ అనే ప్రత్యయం చేరడంవల్ల అన్నంతక్రియలు ఏర్పడతాయి.

**విధ్యర్థకం:** ఆజ్ఞ, ఆకాంక్షలను సూచించేవి

**ఉదాః** తెచ్చియ్యరా, నువ్వు నీ క్వాళ్ళి రాండి, రవన్ని మంచినీళ్ళు త్యారా, తీసకరా, తాగండ్రా, ఇనండి,

**వ్యతిరేకం:** చెయ్యద్దు, అనుకోవద్దు, రావద్దు, తాగొద్దు

**సామర్థ్యార్థం:** శక్తిని సూచించేది.

చేయగలవు, చేయగలడు, సేయగలడు, చెప్పగలడు, తాగగలవు, తాగుతావు, కడతావు, చేయిస్తాడు

**వ్యతిరేకం:** చేయలేవు, సేయలేవు, చెప్పలేవు, రాలేదు

**అనుమత్యర్థం:** అనుమతిని సూచించేవి

ఉదాః మీరు లోపలికి రావచ్చు, రావయ్య, సేసియ్యి, లోపలికెళ్లి, తెచ్చుకోవచ్చు,
రాండి

**నిషేదార్థం:**
సేయరాదు, చేయకూడదు, రాకూడదు, తీర్చకూడదు, చేయరాదు, అనకూడదు.

**ఉభయప్రార్థనార్థకం :** కలిసి పనిచేయడం సూచించేది
–తాం, -దాం

**ఉదాః** సేద్దాం, చేద్దాం, కట్టిద్దాం, ఆడుకుంటాం, కూకుందాము, బాధపడ్తాము,
అడ్డమొస్తాము, వెళ్తాం, చేరుకుందాం, అడుగుదాం.

**వ్యతిరేక ప్రత్యయం :** –వద్దు
సేయద్దు, చెప్పొద్దు, తినొద్దు, వినద్దు.

**నిశ్చయార్థకం:** తప్పనిసరిగా చేయాల్సినపనిని సూచించేవి

**-ఆలిః** చేయాలి, చెప్పాలి, ఇనాలి, తినాలి, వుండాలి, చదవాలి,

**–అల్లః** చెప్పల్ల, సేయల్ల, తినల్ల, ఉండల్ల

## 5.2.10 వ్యతిరేక ప్రత్యయాలు

వ్యతిరేక ప్రత్యయాలుః వ్యతిరేకార్థక ప్రత్యయాలు రెండు రకాలు.1.ప్రత్యయగతం 2. పదగతం

ప్రత్యయగతం

ప్రత్యయగతంగాః –అ, -అక, -అకుండ, -అకపాయ, -కూడదు అనేవి వ్యతిరేకార్థక
ప్రత్యయాలు

**-అకుండా**

కష్టం సేయకుండా వొచ్చే సంపాదన్లు 3.17

నీల్లు బోరింగులకే అందకుండ పాయ 3.18

సేద్యం పనుల్లేకి బలవంతపెట్టకుండా శ్రెద్దగా సదువుకొనేట్లు సూడల్ల 19.41

ఒక చిన్న దెబ్బవేయకుండా ఉండదు 19.48

**-అకపాయ**

వానకారు సెనిక్కాయపంట అబ్బకపాయ 10.2

పదిమూట్లు గింజలు గూడా కాకపాయ 10.2

సుకంగా వుండేతట్ల ల్యాకపాయ 10.6

సదువు అబ్బకపాయ 10.6

సేద్దెంపనీ సరిగా రాకపాయ 10.6

అప్పుడింత బాదరబందీలేకపాయ 10.7

**-కూడదు**

మనం యనక సూపులు సూడగూడదు 3.19

ఇది సేయకూడదు 3.17

**-అ**

అప్పు తీర్చకపోతే మర్యాద దక్కదు 9.6

ఆటికి బోతే తప్ప తెల్దు 11.33

సంసారం యావదప్ప యింగోటి పట్టదు 9.38

వానికత నాకు కాబట్టదు 9.40

**2. పదగతం:** పదగతంగా లేదు, రాదు, కాదు/గాదు, లేవు, లేరు, పోలేరు అనేవి వ్యతిరేకార్థక ప్రత్యయాలు అనంతపురం కథా సాహిత్యంలో లేదు అనే వ్యతిరేకార్థంలో –ల్యా, -లే,

**-ల్యా**

రెండు మూడు బోరులు వేసినా నీళ్ళు పల్యా 2.75

ప్రత్యయాలు ప్రత్యేకంగా కన్పిస్తున్నాయి.

**-లే**

బోరింగులే నీళ్ళు రావడంలే 11.25

మామోళ్లు బోయి రెండేండ్లన్నా నిండలే 11.33

యెనుంపద్ద పాలీడంలే 11.25

కాలువలో కాసిన్ని నీల్లూ కనబడలే 3.24

**- ల్యా**

సంసారం నిక్కల్యా 10.3

పైరు రెపరెపా రావడంల్యా 10.15

నేను కాదన్ల్యా 2.40

కనుకోల్యాకుండా మారిపోయినావు అందుకే గుర్తు పట్ల్యా 2.77

పరిస్థితులు బాగల్యాక ఇంటికి బీగంవేసి బెంగుళూరుకి కూలినాలి పోయినారు 2.78

యెవురూ మూచ్చ్యాడనేల్యా 2.115

మామూలుగా వర్తనగా తీసుకుండేవాల్లు గుడకారాల్యా 2.115

జనమే రాల్యా 2.115

ఆడపిల్లోల్ల పెండ్లిండ్లకు వొగర్ని ఆసించక తప్పల్యా 10.2

యా పంటేగానీ సరిగ్గా చేతికి అందడంల్యా 10.2

ఉల్లిగడ్డ పంట పెట్టల్లంటే దైర్రెం సాలడంల్యా 10.2

సంసారంలో కర్చులు పెరిగినాయిగానీ బూమి పెరగల్యా 10.3

యేమి చేసినా సంసారము నిక్కల్యా 10.3

సేద్దెం ఆయప్పకు సరిపోల్యా 10.3

తాను చెప్పింది తన తండ్రి యానాడు వూకొట్టల్యా 10.4

సన్నసన్న పీకల్నీ కాలవల్నీ చూసి సంజీవప్ప సమాదానపడల్యా 10.4

**-లేదు:**

గ్నానమేలేదు 3.17

నువ్విన్లేదు 3.18

బతికినొల్లకి బతుకులేదు 3.19

అవి నీల్లడిగెల్లేదు,  మేతడిగెల్లేదు 3.22

సేద్యాల్జేయల్ల అనే ఇంగితమేలేదు 3.23

నీళ్లను కాలవకి తిప్పే శక్కితిలేదు 3.25

ఈరబద్రప్ప మనుషులు రాలేదు 10.20

కుక్కలపల్లి జనాలకి ముక్కితిలేదు 3.25

యాడా గెడ్డిపాసేలేదు 11.24

చెన్నమ్మ రోంతసేపు మాట్లాడలేదు 10.8

నాగులు వాళ్ల మాదిరి కష్టపడలేదు 10.8

వానపొంగలేదు 10.17

గింజలకు రేటు గిట్టలేదు 9.10

నేను నమ్మలేదు 19.21

సంగటి సాల్లేదు 2.5

**- రాదు**

నార బలిసిపోతే పంట సరిగ్గారాదు 11.27

**- రాడు**

తాను వ్యవసాయం చేయడానికి పనికిరాడు 19.22

**-కాదు/గాదు**

యీ పంట గూడా సరిగ్గా అయ్యేదికాదు 10.2

గాడిదంటే మామూలు జీవముకాదు 3.22

నన్ను నిలువునా కోసినా పైసాకూడా చాతకాదు 9.75

ఒక నాటుగానీ సచ్చిందేది కాదు 10.15

రైతు బతుకు బతుకేగాదు 11.1

వూర్లేకి బోతే వుండబుద్దిగాదు 11.24

పట్నవాసమంటే మాట్లుగాదు 11.33

**-లేవు**

చెట్టుకు నాలుగైదు బుడ్డలు గూడా లేవు 11.30

అంగిట్లో బొత్తిగా సీపు ముక్కలులేవు 9.2

**-లేరు**

ఉప్పురాయి ఏసేవొల్లు లేరు 3.18

**-పోలేదుః**

నీళ్ళు మెదిలిన పాపానపోలేదు 10.2

## అనంతపురం జిల్లా మాండలిక స్వరూపం:

**మొదటి అధ్యాయంలో** అనంతపురం జిల్లా రచయితల రచనల్లోనుండి కథా సాహిత్యాన్ని తీసుకుని ఆ ప్రాంతపు భాషలోని మాండలికాన్ని పట్టుకొనడానికి ప్రయత్నించినపుడు మొదటగా అనంతపురం జిల్లాను పరిచయం చేస్తూ అనంతపురం జిల్లా నైసర్గిక స్వరూపాన్ని ఆ ప్రాంతపు శీతోష్ణస్థితిని, అక్కడ లభ్యమయ్యే వనరులను, పండే పంటలను, నీటి ఎద్దడిని, అక్కడి ప్రజల ఆర్థిక స్థితిగతులను, పూర్వ వైభవాన్ని, చరిత్రను పరిశీలించినపుడు ఒకప్పుడు వైభవోపేతంగా ఉన్న ప్రదేశం. ప్రస్తుతం ప్రకృతి కన్నెర్ర చేయడం, ఎగువనుండి రావలసిన నదీ జలాలను రానీయక కట్టడి చేయడంవల్ల నీటి ఎద్దడి ఏర్పడి వ్యవసాయం వెనకబడిన తీరు కనిపిస్తుంది. ప్రకృతి సహజంగా ఏర్పడిన కొండలు ఈ ప్రాంతంలో వానలు కురవడానికి రావలసిన ఋతుపవనాలను ఎలా అడ్డుకుంటున్నాయో పరిశీలనలో తెలుస్తుంది. విపరీతమైన ఎండలతో రోజురోజుకీ అడుగంటుతున్న భూగర్భజలాలు వ్యవసాయం పనులు లేక రైతులు కరువుబారిన పడిన తీరు, రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్షల మధ్య రాజకీయ నాయకులు ప్రజలమధ్య చిచ్చులు రేపి ప్యాక్షన్ ప్రదేశంగా మార్చిన తీరు కన్పిస్తుంది. ఈ ప్రాంతపు స్థితిగతులను అర్థంచేసుకున్న సేవ సంస్థలు ధార్మికసంస్థలు ఇక్కడి ప్రజలలో చైతన్యాన్ని తీసుకువచ్చి విద్యా వ్యాప్తికి నడుంబిగించి నేటి తరాన్ని విద్యలో ముందడుగులో ఉండేటట్లుగా కృషి చేస్తున్నాయి. ఈ సంస్థలు తాగునీటి వసతుల్ని, వైద్య సదుపాయాలను, ఆర్థిక సహకారాన్నికూడా అందిస్తూ ఈ ప్రాంతపు ప్రజలను ఆదుకుంటున్న విధానం తెలుస్తుంది. ఇన్ని అవస్థల మధ్య నలుగుతున్నప్పటికీ అనంతపురం జిల్లా సాంస్కృతిక సాహిత్య క్షేత్రాల సుభిక్షత మహోన్నతమైందన్న విషయాన్ని చర్చించడం జరిగింది.

**రెండవ అధ్యాయంలో** మాండలికం అంటే ఏమిటో పరిచయంచేస్తూ మాండలికాన్ని గురించి మాండలిక విజ్ఞాన గ్రంథాలలోనూ, మాండలికంపై పత్రికల్లో వచ్చిన వ్యాసాలలోనూ మాండలికాన్ని నిర్వచించిన విధానాన్ని, దానిలక్షణాలను తెలిపిన తీరును, మాండలికాన్ని గుర్తించే విధానాన్ని, తెలుగుభాషకున్న మాండలిక విస్తృతిని, ఇంతవరకు తెలుగు భాషలో మాండలికాలపై జరిగిన కృషిని మాండలిక అధ్యయన ఆవశ్యకతని, ప్రయోజనాన్నీ తెలియజేయడమైంది. ఇందులోనే రచనా

రంగంలోని వివిధ ప్రక్రియల్లోనూ, జనమాధ్యమ రంగాలలోనూ మాండలిక వినియోగాన్ని చర్చించి మాండలిక ప్రాధాన్యాన్ని తెలియ జెప్పడమైంది. ఇటీవలి కాలంలో తెలుగు కథా సాహిత్యంలో మాండలికం ప్రయోగించి రాస్తున్న తీరును సమీక్షించి ఎవరెవరు ఏ ఏ ప్రాంతాలల్లో మాండలికాన్ని వినియోగించి రాస్తున్నారో తెలియజేయడం జరిగింది. అనంతపురం జిల్లా కథాసాహిత్యాన్ని పరిచయం చేస్తూ మొత్తం కథలను పట్టికీకరించి చెప్పడం ద్వారా మాండలిక ప్రాధాన్యతను గుర్తించిన తీరు తెలుస్తుంది.

**మూడవ అధ్యాయం** వర్ణవిజ్ఞానంలో అనంతపురం కథాసాహిత్యం నుండి సేకరించిన మాండలిక స్వరూపాన్ని ప్రమాణ భాషతో పోల్చి చూసి అచ్చుల్లో హల్లుల్లో పదాది పదమధ్య పదాంతాలలో జరిగిన వర్ణ మార్పులను, సంయుక్తాలలో, ద్విత్వాలలో జరిగిన వర్ణ మార్పులను చర్చించి చివరగా ధ్వని సూత్రాలతో వాటిని వింగడించడం జరిగింది. ఇందులో వర్ణాలను పరిశీలించినపుడు అచ్చుల్లో ౠ, హల్లుల్లో ఝ వర్ణాలు తప్ప తక్కిన అన్ని వర్ణాలు ఉన్నాయి. అతి తక్కువ పదాలలోను, ద్విత్వాలలోనూ, సంయుక్తాలలోనూ మహా ప్రాణవర్ణాలు కన్పిస్తున్నాయి. అనునాసికాలలో ఙ ఞ ఉనికి సంయుక్తాలస్థాయిలో తక్కువగా ఉంది. మూర్ధన్య వర్ణాలైన ణ, ష, ళ లు దంత్య వర్ణాలుగా న స ల లుగా మార్పు చెందినవి అధికంగా కన్పిస్తున్నాయి. మహాప్రాణ వర్ణాల స్థానంలో అధికంగా అల్పప్రాణ వర్ణాల చేరిక కన్పిస్తుంది. ఊష్మధ్వనులలో మూర్ధన్యోష్మ వర్ణం స్థానంలో తాలవ్యోష్మవర్ణం, దంతమూలీయయోష్మవర్ణం ఎక్కువగ కన్పిస్తుంది. పదంలో పదాది హల్లోపాలుగా వ, శ , హ లు కన్పిస్తున్నాయి. పదమధ్య హల్లుల్లో య, న, మ, హ వర్ణాల లోపం కన్పిస్తుంది. హల్లుతో చేరిన ఋ కారనికి బదులుగా హల్లుల్లోని 'ర' వర్ణంచేరి సంయుక్తంగా మారిన రూపాలూ కన్పిస్తున్నాయి. పదాంతంలో హల్వర్ణాలు ఎక్కువగా ఆంగ్ల పదాలలోనే వచ్చాయి.

పదాదిలో ఋ కారం తప్ప అన్ని అచ్చులూ చోటుచేసుకున్నాయి. అచ్చులలోని ఐ ఔ లనే సంధ్యక్షరాలు పదాదిలో వచ్చినప్పటికీ అంతస్థాల గుణింతమే అధికంగా లేఖనంలో కన్పిస్తున్నాయి. పదమధ్య అన్ని అచ్చులు కన్పిస్తున్నాయి. పదాంతంలో /ఊ/ /ఈ//ఓ/ /ఔ/ వర్ణాలు తప్ప తక్కినవన్నీ కన్పిస్తున్నాయి.

పదాది, పదమధ్యలో రెండు వర్ణాల సంయుక్తాలు ఎక్కువగా ఉన్నాయి. పదాదిలో 42 రకాల సంయుక్తాలు చోటుచేసుకున్నాయి. పదమధ్యలో 152 సంయుక్తాలు కన్పించాయి. మూడు వర్ణాల సంయుక్తాలుగా పదాదిలో 4, పదమధ్యంలో 24 పదాంతంలో 3 కన్పించాయి. 19 ద్విత్వాలు కన్పించాయి. మహాప్రాణ వర్ణాలతో దిత్వం కన్పించలేదు. ఊష్మాలల్లో ష, హ ల ద్విత్వం కన్పించలేదు రెండు వర్ణాల సంయుక్తాలు వేరు సంయుక్తాలుగా మారినవి 41. వర్ణలోపంతో సంయుక్తం అసంయుక్తంగా మారినవి 16. స్వరభక్తి చెందినవి 21 కన్పిస్తున్నాయి.

ఈ విధంగా సంయుక్తాలు అసంయుక్తాలుగాను, అసంయుక్తాలు సంయుక్తాలుగానూ పదాది, పదమధ్య స్థానాలలో మార్పులకు లోనయిన తీరును ఈ అధ్యాయంలో క్షుణ్ణంగా పరిశీలించటమైంది. అనంతపురం కథా సాహిత్యంలోని భాషా రూపాలను ప్రమాణ భాషా రూపాలతో పోల్చి పరిశీలించినపుడు పదాది పద మధ్య పదాంత అచ్చుల్లోనూ, హల్లుల్లోనూ జరిగిన ధ్వని మార్పులను పరిశీలించటం జరిగింది.

పరిశీలనలో వచ్చిన వర్ణ మార్పులను ధ్వని సూత్రాలతో అన్వయించి సూత్రబద్ధం చేసే ప్రయత్నం జరిగింది. వర్ణ విజ్ఞానం అధ్యయనం ద్వారా అనంతపురం మాండలిక స్వరూపాన్ని స్పష్టంగా తెలుసుకొనడానికి వీలుకలుగుతుందని తెలుస్తుంది.

**నాల్గవ అధ్యాయంలో** అనంతపురం జిల్లా కథా సాహిత్యంలో చోటుచేసుకున్న నామవాచకాలను మూర్త రూపాలు అమూర్త రూపాలు అని విభజించి మూర్త రూపాలలో జీవం ఉన్నవి జీవంలేనివి అని జీవం ఉన్న వాటిలో మనుష్య సంబంధం అమనుష్య సంబంధం అని వింగడించడం జరిగింది. అలాగే అమనుష్యసంబంధాలలో జంతువులు, పక్షులు, సరీసృపాలు, క్రిమి కీటకాలు, వృక్ష జాతుల్లో మొక్కలు, తీగలు, పొదలు, చెట్లు అని వింగడించడం జరిగింది. పై చెప్పిన అన్నింటి ఉత్పత్తి, వినియోగం, వాటి అవసరాలు తీర్చే ఇతర సామగ్రి మొదలగు వాటినన్నింటిని ఇందులో చర్చించడం జరిగింది. అమూర్త నామాలల్లో ప్రకృతి సంబంధ పదాలు, గణన సంబంధ పదాలు, ఘన,ద్రవ పదార్థాలు, ప్రకృతి పరమైన సహజ సంఘటనలు, చారిత్రక సంఘటనలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలను

చర్చించడం జరిగింది. ఈ అధ్యాయంలోని నామపదాల స్వరూపం అనంతపురం జిల్లా వాడుక భాషా స్వరూపాన్ని అనంతపురం భాషపై ఇతర భాషల ప్రభావాన్ని మాండలికంలో దర్శించడానికి అవకాశం కల్గిస్తున్న తీరు తెలుస్తుంది.

అనంతపురం జిల్లా కథాసాహిత్యంలో రచయితలు ప్రయోగించిన వాక్యాలలోని పదాలను ప్రత్యయాలతో గ్రహించి పదప్రత్యయ సంయోజనాల్ని పరిశీలించి చూసినపుడు ప్రమాణ భాషలోని ప్రత్యయాలకూ అనంతపురం వాడుకభాషలోని ప్రత్యయాలకూ మధ్యగల వైవిధ్యం తెలుస్తుంది. నామవాచకాలపై చేరే లింగం, వచనం, విభక్తి ప్రత్యయాలను చర్చించడం జరిగింది. లింగబోధకాలలో ఏక వచన పుంలింగ బోధకాలుగా –డు, -అయ్య, -అప్ప, -అన్న, -నాయన రూపలున్నాయి. స్త్రీలింగ ఏక వచన రూపాలుగా –ఆలు, -కత్తె, -సాని, -అక్క, -అమ్మ కన్పిస్తున్నాయి. అమహత్తులకు –బు, -ము, -పు కన్పిస్తున్నాయి.

వచనంలో బహుత్వాన్ని సూచించడానికి 'లు' ప్రత్యయం చేరుతుంది. నామప్రాతిపదికలకు బహువచన ప్రత్యయం చేరినపుడు జరిగే మార్పులు ప్రాతిపదిక చివర 'ఇ' కారం 'ఉ'కారంగా మారటం, ప్రాతిపదిక చివర 'మ' కారం లోపించి పూర్వాక్షరానికి దీర్ఘం రావడం, లు, డు, రు, లి, డి, రి బహువచన ప్రత్యయం –లు– తో చేరి 'ళ్ళ'గా మారడం, కొన్ని పదాల చివర ఉన్న "యి' కారం 'త' కారంగా మారడం, ట్టి, ట్టు, డ్డి, డ్డు, ల్లి తో అంతమయ్యే మాట చివరి అచ్చు లోపించి హల్లులు అద్విరుక్తాలుగా మారడం, ల్లు, న్ను అంతంలో వచ్చే ఔపవిభక్తి రూపాలకు బహువచనప్రత్యయం పరమైనపుడు '0డు' ఆదేశకావడం, -0డి, -0డు అంతంగా ఉండే శబ్దానికి బహువచనం పరంగా ఉన్నప్పుడు ఇత్వం ఉత్వంగా మారడం, తత్సమ శబ్దాల్లో మహద్వాచక 'డు' వర్ణకం లోపించడం, ను, టు, అంతంలో ఉండి బహువచనం పరంగా ఉన్నప్పుడు ఏర్పడిన సంయుక్త రూపాలు, నామప్రాతిపదికలకు బహువచన ప్రత్యయం చేరినా మార్పు చెందని రూపాలను చెప్పడం జరిగింది.

**ఐదవ అధ్యయంలో** నామప్రత్యయాల విభక్తి స్వరూపాన్ని పరిశీలించినపుడు సంప్రదాయ వ్యాకరణ విభక్తి ప్రత్యయాల దృష్టితోనేకాక కారక అన్వయం దృష్టితోనూ పరిశీలించి చెప్పడం వల్ల ఈ ప్రాంతపు భాషా వినియోగంలోని ప్రత్యయాల విస్తృతిని

తెలుసుకొనడానికి వీలుకలిగింది ఇందులో –మింద, -మీద, -మీ్మద, -నుండి, -నుండి, –నించీ, -బట్టీ, -కాడ, -దగ్గిర, -దెగ్గిర, -తాన, -తాకి, -తాన, -దాకా, -దంకా, -వేపు, -కల్ల, –పక్క, -వంక, -గూడా, -గుడక, -అనక, -అనంక, -కల్లా, -కింద, ఔపవిభక్తికాలుగా –ఇ, -టి, –తి, -ంటి, -అ, -ని, ప్రత్యయాలు వచ్చాయి. క్రియల్లో సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త, అకర్మక, సకర్మక, ప్రేరణార్థక క్రియల్ని చెప్తూ సమాపక క్రియలపై చేరే కాలపురుష బోధక ప్రత్యయాలను, అసమాపక క్రియలను, అన్నంతక్రియలను చర్చించడం జరిగింది. క్రియా పదాలపై చేరే వ్యతిరేక ప్రత్యయాల వింగడింపులో –అ, -అక, -అకపాయ, -కూడదు అనే ప్రత్యయాలు ప్రత్యయగతంగానూ, –లేదు, -రాదు, -కాదు, -లేవు, -లేరు ప్రత్యయాలు పదగతంగా కన్పిస్తున్నాయి. వీటి స్థానంలోనే –ళ్యా, -ల్యా, -లే అనేవి వీటి పర్యాయరూపాలుగా కనిపిస్తున్నాయి.

భావవ్యక్తీకరణలో సహజ పదజాలంతోపాటు సందర్భాలకు అనుగుణంగా ప్రత్యేకంగా వినియోగించు పదజాలాన్ని అనంతపురంజిల్లా రచయితలు రచించిన కథా సాహిత్యంలో వీటి వినియోగాన్ని పరిశీలించినపుడు సహజార్థాన్ని అందించే నామాలు, క్రియలతో పాటు మాండలిక పదాలనూ, ఆలంకారిక ప్రయోగ బోధకాలైన జంటపదాలు, ప్రతిధ్వనిరూపాలు, ధ్వన్యనుకరణాలూ, ప్రాంతీయతను అందించే గ్రామనామాలు, వ్యక్తినామాలూ, ఆవేశాలకు ప్రయోగించే తిట్లనూ, భాషా జాతులతో ఏర్పడిన సంసర్గం ద్వారా భాషలోకి వచ్చి చేరిన అన్యదేశ్యపదాలూ, తరతరాలుగా పెద్దల అనుభవాల నుండి ఏర్పడి భాషలో ప్రత్యేక పదజాలంగా వినుతికెక్కిన జాతీయాలనూ, సామెతలనూ అనుబంధాలుగా ఇవ్వడం జరిగింది.

అనంతపురంజిల్లా కథా సాహిత్యం – మాండలిక అధ్యయనంపై చేసిన పరిశీలన పూర్తిగా అనంతపురం వ్యవహార మాండలికానికి సమగ్రం అని చెప్పడానికి సాధ్యంకాదు. అనంతపురం జిల్లలో 63 జిల్లాలు ఉండగా కథా రచయితల జన్మ స్థలాలను పరిశీలించినపుడు 13 మండలాలకు చెందిన రచయితలే లభించారు. వీరిలో కూడా చాలామంది తమతమ మండలాలను వదిలి జీవన సాలభ్యం కోసం పట్టణాలలో నివసిస్తున్నారు. వీరు వినియోగించినది లిఖిత రూపంలో ఉన్న మాండలికం. వ్యవహార

రూపంలో ఉన్న యాసను లిఖితంలో చూపడం సాధ్యం కాదు గానీ సమీప ధ్వని వర్ణాలతో చూపడం జరుగుతుంది. లిఖిత సాహిత్యంలోని మాండలిక అధ్యయనం ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రాదేశిక ప్రయోగాలను దర్శించడానికి చక్కగ ఉపయోగ పడుతుంది. నిఘంటువులకు ఎక్కని పదాల స్థాయిని తెలుపుతుంది. అదేరీతిలో నామ క్రియా పదాలపై చేరిన ప్రత్యయాలను పరిశీలించడంద్వారా సంప్రదాయ వ్యాకరణంలోనూ, ప్రమాణభాషా వినియోగంలోనూ ప్రయోగించని ప్రత్యయాల ఉనికి తెలుస్తుంది.

ఇందుకోసం జరిగిన తొలి ప్రయత్నం ఇది. అనంతపురం ప్రాంతం మొత్తాన్నీ తీసుకుని మాండలిక విజ్ఞాన దృష్టితో పరిశీలన జరిగితే మరిన్ని విశేషాలు లభ్యమయ్యే అవకాశం ఉందని భావి పరిశోధకులకు సూచన.

**అనుబంధం :**

మానవుడు తన మనస్సులోని భావాన్ని వ్యక్తీకరించడానికి ఉపయోగించే సాధనం భాష. ఈ భావవ్యక్తీకరణలో భాగంగా సహజ పదజాలంతోపాటు వివిధ సందర్భాలకు అనుగుణంగా అనుభవాల నుండి ఏర్పరచుకున్న ప్రత్యేక పదజాలాన్ని వినియోగిస్తుంటారు. ఏదైనా విషయం మనస్సుకు తొందరగా హత్తుకునే విధంగా చెప్పడానికి సామెతలు, జాతీయాలు, తిట్లు, సూక్తులు, శాపనార్థాలు, అలంకారిక ప్రయోగాలను భాషా వ్యవహారంలో భాగం చేసి వినియోగిస్తుంటాం. ఈ భావజాలాన్నే ప్రత్యేక పదజాలం అంటారు. భాషా వినియోగంలో తరతరాలనుండి ఆయా భాషా జాతిజనుల అనుభవాలనుండి ఇవి ఏర్పడుతుంటాయి. అనుశ్రుతంగా వీటిని సందర్భానికి అనుగుణంగా రచనలోనూ, సంభాషణలోనూ ఉపయోగించడం పరిపాటి. భాషలో ఇవి అన్నీ విడి విడి అంశాలు. వీటి లక్షణాలు, నిర్మాణాలు వేరు. ఇవి భాషకు నిండుదనాన్ని చేకూరుస్తాయి.

అనంతపురం జిల్లా రచయితలు రచించిన కథాసాహిత్యంలో వీటి వినియోగాన్ని పరిశీలించినపుడు కథాగమనంలో సందర్భోచితంగా వీటిని విరివిగానే వినియోగించారు. సమకాలీన ప్రజా జీవనానికి దగ్గరగా ఉన్న కథా సాహిత్యంలో వీటి స్థానం అడుగడుగునా కన్పిస్తుండడం చేత మాండలిక పదాలు, జంటపదాలు, ప్రతిధ్వనిరూపాలు, ధ్వన్యనుకరణాలు, గ్రామనామాలు,
వ్యక్తినామాలు, జాతీయాలు, సామెతలు, తిట్లు, అన్యదేశ్యపదాలు ప్రత్యేకంగా సేకరించి అనుబంధంలో చూపడం జరిగింది

అంగలు = అడుగులు

అంగిడి = కొట్టు

అంగీ = shirt

అక్కర = అవసరం

అక్కస = కోపం

అక్కుపోయి = భయపడి

అక్కెళ్లు = పంటలో వేసే అంతర పంటల వరుసలు

అగచాట్లు = కష్టాలు

అగనాగ్గ = వృధాగా, ఉచితంగా

అగ్గవ = తక్కువ ధర

అజ్జడు = తాతయ్య

అట్టవ = పశువుల కొట్టంలో గడ్డి వుంచే ప్రదేశం/ మచ్చు

అడ్డాడు = తిరుగాడు

అదున్జేత్తాండారు = సరిచేస్తూ వుండారు

అనుకోలా = అనుకోలేదు

అనువులు = అవసరాలు

అప్పయ్య = బాబు

అబ్బల్లు కొరకడం = పెదవులు కొరకడం

అబ్బురపడె = ఆశ్చర్యపడె

అమ్మిడి పొద్దు = ఉదయం 9 నుండి 10 మధ్య కాలం

అయాము = తరము

అయిన్నూరూపాయలు = అయిదు వందల రూపాయలు

అయివారు = పూజారి

అయ్యేల్లేదు = సాధ్యంకాదు

అరట = ఆకలి

అరువు = తెలివి

అలగా సేస్తారు = వృధా చేస్తారు

అలాది పోవడం = వేరు పోవడం

అలావు తొక్కడం = చిందు వెయ్యడం

అలివిగాని పనులు = ఎక్కువ పనులు ఉండటం

అలుముకుంది = గుర్తుకు రావడం

అల్లంతదూరం = కంటికి కన్పించినంత దూరం

అవురావురుమని = వెనువెంటనే

అసలు సందెకాడ = సాయంత్రం సమయం/దీపాలు వెలిగించే సమయం

అసారుగా కూచ్చుండావు = ఏ పనీ లేకుండా ఖాళీగా ఉండటం

అసులు = ఇంటి గోడలకు వేయడానికి నీల్లతో కలిపిన ఎర్రమట్టి

ఆకలి సెబ్బరం = అన్నం దొరకని కాలం, ఆకలితో అలమటించడం

ఆకిరీకి = చివరికి

ఆగం చేస్తాండారు = వృధా చేస్తున్నారు

ఆగాంతం = మొండి

ఆడ = అక్కడ

ఆడాడన్నా = అక్కడ ఎక్కడైనా

ఆడింతాడింత = అక్కడక్కడ

ఆతూరి = అప్పుడు

ఆదుర్దా = వెంటనే, తొందరగా

ఆనెంక = తర్వాత

ఆయకం పెట్టి = తాకట్టు పెట్టి

ఆయగాళ్ళు = గ్రామాలలో నివసించే వివిధ వృత్తులవారు

ఆయప్ప = అతను

ఆయమ్మ = ఆమె

ఆలకూడారు = ఒక చోట కలిశారు

ఇంగ = ఇక

ఇంగాడ = ఇంకెక్కడ

ఇగితి = ఉపాయం

ఇనాము =  పండుగల సమయంలో పనిచేసే వాళ్ళకు యజమానులు ఇచ్చే దానం

ఇనేఖయాల్లో = వినేస్థితిలో

ఇన్నూట యాభై = రెండువందల యాభై

ఇన్నూరు = రెండు వందల రూపాయలు

ఇరుగారుపంట =  సంవత్సరానికి రెండు పంటలు పెట్టడం

ఇలావరిగా  = వివరంగా

ఇలాసంబండ = ప్రకటనలబండ(నొటీసుబోర్డు)

ఈటికే = ఇక్కడికే

ఈన్నే వుండల్ల = ఇక్కడనే వుండాలి

ఈమ్మ ఇండ్లా = ఈమె వినలేదు

ఈసంది లేరు= ఈవైపు లేరు

ఈసారి = ఈ సంవత్సరం

ఈసుగాలి =  చలిగాలి

ఉడక పెడతాంది = వేడిగా ఉండటం

ఉడగర్లు = కానుకలు

ఉదిరిపొయ్యింది = రాలిపొయ్యింది

ఉమ్మరిస్తొంది = ఎక్కువ వేడిగా ఉండటం

ఉర్లగడ్డ = నూలుతో చేసిన దుప్పటి

ఉల్లంరగ్గు = కంబిడి

ఊదుబత్తి/ఊదికడ్డి = అగరబత్తి

ఊరిమిండి = చట్నీ

ఎచ్చులు కూస్తొండాడు = ఎక్కువగా మాట్లాడుతూ ఉన్నాడు

ఎడగారు పంట = ఉగాది మాసంలో వచ్చే బత్తాయి పంట

ఎడగాలవ = కాలువలో నీళ్ళు తగ్గి

ఎనుగొడ్లు = బర్రెలు

ఎన్నోటు దుడ్లు = డబ్బులు

ఎయ్యాల = ఏ సమయం

ఎరడు = రెండు

ఎలిపక్క = వెలుపల

ఎలిపొలం సేద్యాలు = పంట వేయడానికి ముందు పొలం దున్నడం

ఎలుగయ్యేటయానికి = వెలుతురు వచ్చే సమయానికి/తెల్లవారే సరికి

ఎల్లబారితి = బయలుదేరితి

ఎల్లబోసుకుండె = బయటికి చెప్పుకుండె

ఎల్లీదు కొస్తావుండాడు = సంసారాన్ని నడిపించుకురావడం

ఎల్లెలకల = వెల్లికిల

ఒగసెయ్యేస్తాడు = సహాయం చేస్తాడు

ఒగ్గానీ = మొరమొరాలతో చేసే వంటకం

ఒరుపు = పంటపండనికాలం/కరువు

ఒలగపోయడం = పారబోయడం

ఓ వారన = ఓ వైపు కొంత భాగం

కందమ్మలు = పసిపిల్లలు

కందిబేళ్లు = కందిపప్పు

కంబం = ఇంటికి, కొట్టాలకు సపోర్టుగా పాతే గుంజలు

కటికంగల్లు = గొడ్డు/ఎద్దు మాంసం దొరికే అంగళ్లు

కట్టిపుల్లలు = చిన్న చిన్న కట్టెలు

కట్టు ఒప్పందం = అంతటిని కలిపి ఒకేసారి అమ్మడం

కట్టుకూలి = వొప్పందం

కడగండ్లు = కష్టాలు

కడప్మాను = గడప

కడవ సగినము = వర్షం రానప్పుడు బియ్యం పోసి కుండనిండా నీళ్ళు నింపి దానిపై చాట బోర్లించి దానిపై కూర్చోని తిరుగుతారు. అది ఏ వైపుకు పడుతుందొ ఆ స్థానాన్ని బట్టి వర్షం రావడం చెప్తారు.

కడాకు = చివరకు

కడుగునీళ్లు = గంజినీళ్లు

కణితి/గంతె = గడ్డలు

కతికిచ్చి = ఖచ్చితంగా

కనాకట్టం = కష్టం

కన్నగసాట్లు = చాలా కష్టాలు

కన్నిగ = నీటుగా/శుభ్రంగా

కబళం = ముద్ద

కమ్మిడి = గొర్లకాపరులు ధరించే శాలువా

కమ్మీలు = రైలు పట్టాలు

కర్సుకుండె = అతుక్కోవడం

కలికానిక్కూడా లేవు = మచ్చుకైనా లేవు

కల్ల = అబద్ధం

కల్లం = దొడ్డి

కల్లసాల = పొలం చుట్టూ వేసే ముళ్ల కంచె

కసాలు = కష్టాలు, ఇబ్బంది

కసురుకోవడం = కోప్పడటం

కాట్లాట = గొడవ

కాణిగి = ఎనుపోతు

కావిలి = కాపలా

కావు = వేడి

కాసింత = కొంచెం

కాసిపుల్ల = సన్నపుల్ల

కిమ్మత్తు = ధర, విలువ

కుంట = వర్షం వచ్చినప్పుడు నీల్లు నిలిచే ఒక పెద్ద గుంట

కుంటుదినాలు = జీతగాల్లు పనికి రాకుండా ఉన్న రోజులు

కుడిగావుంటాడు = పొడవుగా వుంటాడు

కుతిక్కాయ = మెడ

కుదపడం = కదిలించడం

కుదమట్టసం = ఎత్తుకు తగ్గ బలం ఉండటం

కుర్లు = గిత్తలు

కుల్లాగా = వివరంగా

కువ్వాడమాడటం = తమషా చేయడం

కుశాలు = ఆనందం

కుసోని = కూర్చోని

కూడు = బువ్వ, అన్నం

కూలి ఒప్పందం = కూలి మాట్లాడుకోవడం

కొంగు= పవిటి చెంగు

కొంతలక్క = (ఇంటిలో / పొలంలో) కొంతనేల భాగం

కొక్కెర కుచ్చోని = గొంతు కుచ్చోని

కొటేరేసుకోని = పొలానికి వ్యవసాయ పనిముట్లను కాడిమానుకు కట్టి ఎద్దులతో లాగించుకోని తీసుకెళ్లడం

కొడము = చేపలు పట్టే సాధనం (గాళం )

కొడమ్మాన్లు = నేరస్తులను బంధించేందుకుపయేగపడే కర్రయంత్రము

కొదవలేదు = తక్కువలేదు

కొప్పెర్లు = ఎద్దుల కొమ్మలకు వేసే గజ్జెలు

కొమ్ము కొప్పులు = ఎద్దుల కొమ్ములకు వేసిన గజ్జెలు పోకుండా ఉండడం కోసం కొమ్ముల చివర వేసే తొడుగు

కొల్లకుండాయి = చాలా వుండాయి

కోక = చీర

కోటేరు = దున్నడంలోని వరుస క్రమం

కోపుగుంత = రోడ్డు కిరువైపుల ఉండే గుంత

క్యాల్లి = కోడలు

గ0టు లెక్కలేసి = తప్పుడు లెక్కలు వేయడం

గంటు = సొమ్ము

గండ్ల జల్లిడ = రంధ్రాలు ఉన్న జల్లిడ

గగ్గెర్లు = ఎద్దుల కొమ్ములకు వేసే గజ్జెలు

గడార్లు = గునపాలు ( పలుగు )

గదురుకొని = గద్దించడం

గదురుకోవడం = గదమాయించడం

గనపయ్య పండగ = వినాయక చవితి

గప్పాలు గొట్టడం = గొప్పలు చెప్పుకోవడం

గబ్బు తిట్లు = చెడ్డ/చెడు మాటలు

గబ్బునూని=కిరసనాయిలు

గయిరంగం = ఆగష్టు నెలలో వచ్చే బత్తాయి పంట

గవాచి = గవాక్షం ( కిటికి )

గవుసెన్లు = గూడ(వానకు తడవకుండా కప్పుకునే గూడు) గొడుగులాంటి పరికరం

గసపోసుకోవటం = ఆయాసపడటం

గసుకెయ్యరు = ఎదురుతిరిగి మాట్లాడరు

గాటిపాడు = పశువులకి మేత వేయడానికి ఉండే స్థలం

గారమిద్దెలు = స్లాబ్ వేసి కట్టే ఇల్లు

గిడసబారిన = పెరగకపోవడం

గుంజలు = స్తంభాలు

గుంజుకొని పోతారు = లాక్కొనిపోతారు

గుంజుతాండారు = లాగుతావుండారు

గుంటక = వ్యవసాయ పనిముట్లు (చేన్లో గడ్డిని తీయడానికి ఉపయోగించేది)

గుండు = పెద్దరాయి

గుడ్డలమలిగి = గుడ్డల అంగడి

గుద్దలి = నేలను తవ్వే ఒక పరికరం

గుద్దులాడుకునే వాళ్ళు = గొడవ పడే వాళ్ళు

గునాది = పునాది

గుమ్మడి = నీరు లీకు కావడం

గుమ్మరించడం = కిందపోయడం

గురుగు = తెల్లపూలతో వున్న గడ్డి

గులాములు = లోబడిపనిచేసేవాళ్ళు

గులిగి = మాత్ర

గుల్లి వుపాయాలు = చిన్న వుపాయాలు

గెనాలు = గట్లు

గెలికి = కలిపి

గెలుము = పొలాల్లో విత్తనం వేయడానికి ఉపయోగించే వ్యవసాయ పనిముట్టు

గొంచి = సాగు భూమి

గొత్తు = తెలుసు

గొరికొదము = యవ్వనంలో ఉన్నగొర్రె

గొర్రు దిండ్లు = భూమి చదును చేయడానికి ఉపయోగించే పనిముట్టు

గోనిపట్టలు = గోనిసంచులు

గోసాయి = సన్యాసి

చప్పిడి తిండి = ఉప్పు కారంలేని కూరలు

చాలతాయో చాలవో = సరిపోతాయో లేదో

చిత్తడి = తడి

చిదుగు = చెత్త, గడ్డి

చిలుకు = గడి, గొళ్లెం

చీనా చెట్లు = బత్తాయి చెట్లు

చెండుపూలు = బంతిపూలు

చెంపకాయ = చెంపదెబ్బ

చెంబుపట్టుకొని పోవడం = బయటికి వెళ్లడం

చేవ = శక్తి

జగితి = అరుగు

జతగాల్లు/ ఇష్టిగాల్లు = స్నేహితులు

జనం మూగి ఉన్నారు = జనం గుంపుగా వున్నారు

జలమం = జన్మం

జలారు,   బచ్చులు = స్నానాల గది

జల్ల = పెద్ద గంప

జవిరిన దెబ్బలు = కొట్టిన దెబ్బలు

జవుకులెత్తడం  =  వర్షం ఎక్కువయి పొలాల్లోకి నీళ్లు రావడం

జాంతనమాడాడు = తమాషా చేశాడు

జాగంట = దాసరి కొట్టే గంట

జాత్తి అయినాయి = ఎక్కువ అయినాయి

జాన్తనమాడటం =  వరస అయిన వాళ్ల తోటి సరసోక్తి

జారుకుంటారు = పని చేయకుండా తప్పించుకు పోతారు

జాస్తీ =  ఎక్కువ

జెగితి = అరుగు

టంచనుగా = ఖచ్చితంగా

టపాలు = ఉత్తరాలు

తండ్లాడతారు = ఆత్రుతపడటం

తంతు = పని

తకరారు =  వివాదం

తగ్గులు మిట్టలు = ఎత్తు పల్లాలు

తటాల్న /గబుక్కున/పుసక్కన/తటక్కన =  వెంటనే

తడి పారలేదు = పైరుకు నీళ్లు పెట్టలేకపోవడం

తడిమి = తాకి

తమామూ = పూర్తిగా

తరి = మాగాణి

తర్లే = తుంటరి

తలాకోటి = ఒక్కొక్కరికి ఒకటి

తళిగి  = దేవుని నైవేద్యం

తళ్ళు = పొలానికి నీళ్ళు పెట్టడం

తాపం చేయడం = శవాన్ని పూడ్చడం

తారబిల్లుల మాదిరి = ఏమి తెలితెలియనట్లు వుండటం

తాలిక = ఓపిక

తిత్తి = సంచి

తిప్పులాడిచ్చి = తరిమి

తిరణాలు = జాతర

తిరిపెంకూడు = పనిచేయకున్నా ఇతరులు పెట్టే భోజనం

తీరు = ఒక పొలంలోనుండి ఇంకొక పొలంలోకి నీళ్లు పోవడానికి చేసే చిన్న దారి

తీర్న = మాదిరి

తీర్లు = పొలాల్లో నీళ్లు తిరిగే ప్రదేశం

తీసుకట్టుగున్నాయి = బలిష్టిగా లేవు/ బలంగా లేవు/ తీసెసే విధంగా ఉన్నాయి

తుంపగెడ్డిపాసలేదు = కొంచెం కూడా గడ్డిలేదు

తుప్పలు తెగుతాదా = కొంచెమైనా పనిజరుగుతాదా

తువ్వాలు = టవాలు

తూములు = పొలాలు, చెరువు నీళ్లు బయటికి పోవడానికి చేసే రంధ్రం

తెగనమ్మటం = తక్కువ ధరకు అమ్మడం

తెట్టుగోడ = తోట చుట్టు కంచెలాగ వేసే గోడ

తెడ్డు కట్టె = అన్నం కలపడానికి ఉపయోగించే కట్టె

తెమలవు = తేల్చవు, తొందరగా కానివ్వవు

తేరగ్గా = ఉచితంగా

తేరిపార చూసి = పరిశీలనగా చూసి

తొక్కులాడల్ల = తొందరపడల్ల

తొగడం = తవ్వడం

తొదల్యాకుండా = ఎవరితోనూ గొడవ లేకుండా ఉండడం

తోజు – సంబరం/సంతోషం/ సందడి

తోలకపోయి = తీసుకుపోయి

తోలడం = పంపించడం

తోలినాడు = పంపించినాడు

దంటు = చెరుకుగడ

దండికట్టు = పంట మిషనుతో ఆడించిన తర్వాత వచ్చే చెత్త

దండిగా – చాలా/ఎక్కువగా

దంతులు = ఇంటి పైకప్పుకు వేసే చెక్కలు

దట్టంగా =ఎక్కువగా

దరి = బావిగట్టు

దరిచ్చి = ధైర్యం చేసి

దానలపొద్దు = ఎద్దులకు దాణా బెట్టే సమయం

దాసంగం బంతి = ఒక కులం వారు పదిమంది కలిసి ఒక వరుసలో కూర్చొని అన్నం తినడం

దిగదాల = దిగువ

దిగాలయింది = సాయంత్రం ఐదు గంటల సమయం

దిగ్గున = వెంటనే

దుడ్లు = డబ్బు

దెంకోనొచ్చి = పారిపోయి రావడం

దేవరమూల = ఈశాన్యమూల

దేవురించడం = వెతకడం

దొండ్లు = కర్రలు

దొబ్బడం / నూకడం = తోయడం

దొబ్బినారు = నెట్టినారు

దొబ్బుడు బండ్లు = తోపుడు బండ్లు

దొమ్మి = కొట్లాట

దోకచేసినాడు = శుభ్రం చేసినాడు

దోక్కపోయినారు = పూర్తిగా కోయడం

దౌడు తీయించడం = పరిగెత్తించడం

ధర జాత్తి = ధర ఎక్కువ

నంజిరి = మాంసం

నగుసారంగా = తమాషాగా

నగ్గ = ఎక్కువ

నడవ = ఇంటి వాకిలి లోగిలికి మధ్య ప్రదేశం

నడాలు = నడుములు

నడిపోడు = మధ్యలో వాడు

నన్ను బోడిచ్చుకోమంటావా= అనవసరంగా ఖర్చుపెట్టుకోమంటవా

నమ్మనీకెల్యా = నమ్మడానికి లేదు

నయంగా మెలిగి = వినయంగా ఉండి

నసుకు = చీకటి

నా బదనాయం = బాధ్యత

నాదర = లేత

నాల్గు తలల = నాలుగు వైపులా

నాల్నాలుగు = నాలుగునాలుగు

నిక్కనిత్తాడా = బతకనిస్తాడా

నిమ్మళించుకొని = ఓర్పుతో

నిలువులు= ద్వారబంధం

నీ కాడిస్త్రారా = నీకు ఎక్కడ ఇస్తారు రా

నీ క్యాలా = నీకు ఎందుకు

నుగ్గులు = పిడకలు

నున్నగ = పూర్తిగా

నూకి = నెట్టి

నెట్లు = వరుసలు

నెత్తులు = తలలు

నెరవాది = పుష్పవతి

నెర్లు = ప్రేమ/మమకారం/ ప్రీతి

నేతిబొట్టు =

న్యాత్తులు = స్నేహితులం

పందుం = ధాన్యము కొలత

పగడికాయలు = గవ్వలు

పగ్గం = పెద్ద తాడు

పచ్చరం = రెండు పొరలు కలిపి కుట్టిన దుప్పటి

పడసాల = బయట ఉన్న వసారా

పడసాలికట్ట = పశువులు కట్టే ప్రదేశం

పడుక్కేయడం = గడ్డిని ఎడ్లతో/గుండుతోగాని తొక్కించడం

పడుబాట్లు పడాల్సిందే = కష్టమైనా పనిచేయాల్సిందే

పద్దైదు దినాలు = పదిహేను రోజులు

పద్దన్నుండి = ఉదయంనుండి

పనికి కుదురుకోవడం = జీతం ఉండటం

పన్నార్యపు బండ్లు = పండుగల సమయంలో అలంకరణ చేసి గుడి చుట్టూ తిప్పే బండ్లు

పబ్బతి = ఆచారము

పయికావయి = శరీరంలో వేడికావడం

పయిటాల = మధ్యాహ్నం

పయిమింద = శరీరంమీద

పరంగీ = బొప్పాయి

పరక = చీపురు

పరస = తిరునాళ్లు

పరువు = దూరం కొలత

పల్లా వొడ్లు = బస్తా వొడ్లు

పల్లాపులు = పగలంతా, నిరంతరం

పల్లాసంచి = వందకేజీలు పట్టే బస్తా

పళ్లాలు = భోజనం చేసే తట్టలు

పాకుమానుతోలడం = మడి కయ్యల్లో చదును చేయడానికి ఉపయోగించే పనిముట్టు

పాచికసువులు = ఉదయాన్నే నిద్రలేచి ఇంట్లో తోసే చెత్త

పాతర = ధాన్యము నిలువచేసే నేల మాలిగ

పాపచ్చికాయలు = బ్రహ్మజెముడు నాగజెముడు మొక్కలు

పాయం పిల్లోళ్లు = యుక్త వయసులో ఉన్న వాళ్లు

పారాట = పరిగెత్తించడం

పారొచ్చింది = పరిగెత్తి వచ్చింది

పాలికాడు = బాగా ఆస్తి ఉన్న రైతు

పాలిమాలికి = అనారోగ్యము

పాళెగాడు = జీతగాడు

పాశికం/ పాసికం = పాయసం

పిడసాని = దుంగలకు రంధ్రం చేసే పనిముట్టు

పిడికట్టి = చీపురుకట్ట

పిత్తరం రేగె = కోపం రావడం

పిదపబుద్ధి = తక్కువబుద్ధి

పీజారగొడతారు = ఎక్కువ చేయించుకోవడం

పీనిగ = శవం

పీర్ల పండగ = మొహరం

పుగసట్టి = పొయ్యిలో పొగ బయటికి పోవడానికి ఉండే పైపు

పుటక = గంప

పుట్టచెండు = బంతి

పుడికేది = వెదికేది

పురమాయిస్తున్నాడు = ప్రోత్సహిస్తున్నాడు

పురసత్తు లేకుండా = ఖాళీ లేకుండా

పురి ఎక్కించినాడు = ఇతరుల మీద లేనిపోనివి చెప్పడం

పురికోసు = టైను పురి కోసు

పురెక్కించ్చింటావు = చాడీలు చెప్పింటావు

పూరా = పూర్తిగా

పూర్నం = వుడకబెట్టిన పప్పులు, బెల్లం కలిపి రుబ్బిన పదార్థం

పూలారాలు = పూల దండలు

పెట్టంగిడి = బంకు/అంగడి

పెదింత = ఎక్కువ

పెనిమిటి = భర్త

పేటా జుట్టి = తలకు రుమాలు జుట్టడం

పైకి పోసుకో = స్నానం చేయు

పొంత = జంట పొయ్యిలతో పాటు సెగ వృధాకాకుండా మరో గుంటను పొయ్యిగా వాడటం. దీనిపై వుంచే నీటి కుండ పొంత

పొట్టకొచ్చి = పంట చేతికివచ్చే సమయం

పొదుగు అయింది = జంపయింది

పొద్దస్తమానం = ప్రతిసారి

పొద్దు ఏటవాలడం = సాయంత్రం కావడం

పొద్దుకుంకింది = చీకటి పడింది

పొద్దుగలగ = తొందరగా

పొద్దుగూకులు = పొద్దస్తమానం

పొద్దుగూకే యేల = సాయంత్రం

పొద్దుసాలకొస్తావుంది = సమయం చాలటం లేదు

పొయ్యేతలికి = వెళ్ళే సరికి

పొర్లుదండాలు = అంగప్రదక్షిణం(పొర్లుదండాలు

పోగాలం = పోయేకాలం

పోతాండారు = వేళ్తున్నారు

పోరిసింది = కుట్టింది

పోల్యా = పోలేదు

బంకు = అంగడి

బంగపాయ = బ్రతిమాలడం

బండకూతలు కూస్తూ = చెడు మాటల్తో తెడుతూ

బండవాలము = పూర్తి వివరాలు

బండి గుజ్జు = బండి గుంజ

బండిపనకలు =  బండ్లో వస్తువులు కిందపడకుండా వుండడానికి బండి చుట్టూ ఎత్తుగా పెట్టే చెక్కలు

బండ్వాలం లేనోల్లు = ధనబలం లేనోల్లు

బట్టల మలిగి = బట్టల అంగిడి

బద్దునాయాళ్ళు = తప్పుడు మనుషులు

బయళ్ళు బయళ్ళు ఖాలీ = నాట్ల మధ్యలో ఎక్కువ ఖాళీ స్థలం వదలడం

బయిలి = లోగిలి

బ్రర = కట్టి/కర్ర

బసేలి = భార్య

బాడిస = కట్టెలు చెక్కడానికి ఉపయోగించే పనిముట్టు

బాడుగ = అద్దె

బాదినారు = కొట్టినారు

బాన/కాగు = మట్టితో చేసిన పెద్ద కుండ

బారాకట్ట = పాచికలు

బాళు = బతుకు

బింగిరేగె =  కోపం రావడం

బిడుగడ = విడుదల

బితుకు బితుకుగా వుంది = భయం భయంగా వుంది

బిరబిర= తొందర తొందరగా

బిరిగ్గా/బిరింగా =  తొందరగా

బిరిబిరీ = తొందర తొందరగా/ వెంట వెంటనే

బీగం లప్ప = తాళం

బుటకలాడటం = గాలించడం

బుడ్డలిత్తనాలు = వేరుశెనగ విత్తనాలు

బుడ్డలు = వేరు శెనక్కాయలు

బుడ్డి = దీపము

బురుగు = బండారం,  గుట్టు

బువ్వ = అన్నం

బూడుసు = పూడ్చు

బూడుసుకున్నామా = దాచి పెట్టుకున్నామా

బెరుగ్గా = భయంగా

బెలుం బండలు = నలుపు బండలు

బెల్లగాల్లు = పక్షిపేరు చిన్నపావురం లాంటిది

బేజారుపడటం = అలసిపోవటం

బేడలు = పప్పులు

బేరు = వరుస

బేసనాలు = విత్తనం రెండు భాగాలు కావడం

బొందు పోవడం = పంట గింజపట్టక పోవడం

బొక్క = రంధ్రం

బొక్కలాడాటం = తినటం

బొక్కసం = ఖజనా

బొగుజెప్తారు = చాలా బాగా చెప్తారు

బొగ్గిట్లో = రొండిలో

బొటాబోటీ సరిపోతుంది = సరిసమానంగా సరిపోతుంది

బొట్టు = పాతకాలపు నాణెము, రూపాయిలో 64 భాగము

బొత్తాములు = గుండీలు

బొత్తిగా = కొద్దిగా

బొద్ది = సిల్లాకట్టి ఆడడానికి తవ్వుకునే చిన్నగుంత

బొమ్మప్పలు = మట్టితో చేసే బొమ్మలు

బోకిబిల్ల = పెంకు

బోరింగు = పంపు, కుళాయి

బ్యాల్లు = బేడలు/పప్పులు

భూమి పర్రి చీలడం = బీటలు వారడం

మందమై పోయింది = మార్కెట్టు చాలా అద్దుమాన్నం అయింది

మకిలి మనుషులు = దుర్మార్గపు మనుషులు

మటకా = లాటరీ

మట్టసంగా = కుదురుగా

మట్టిమిద్దెలు = ఇంటి పైకప్పున మట్టి వేయడం

మడక = నాగలి

మడి = వరి పైరు పెట్టే పొలం

మతించుకున్నట్లు = ఒకరికొకరు చెప్పుకోవడం

మనకబ్బడం = మనకు లభించడం

మనసులేనోడు = శ్రద్ధ చూపనివాడు

మరసట్నాడు = మరుసటిరోజు (నాడు అనేదిరోజును తెలియజేస్తుంది).

మరుస్తా వుండారు = మరిచిపోతా వుండారు

మల్లాడి = తిరిగి

మల్లుకొను = తిరిగిపోవు

మసూలు – సరుకు, పంట

మాటమునుగు = సద్దుమణుగు

మాటలరొొద = మాటల సందడి

మాడాలు = మబ్బులు

మాడి = అంతస్తుల భవనం

మాన్లు = చెట్లు

మాపిటికి = రాత్రికి

మితి యాడుంది = తృప్తి ఎక్కడుంది

మీరుకోవడం = వెనుదిరగడం

ముంగారివాన = మే, జూన్ మాసాలలో వచ్చే వాన

ముక్కాలు భాగం = 75 శాతం

ముక్కితి లేదు = బుద్ధిలేదు(కాలం మారింది రాజకీయాలోల్ల మాయల్లో పడిందేదంకా కుక్కలపల్లి జనాలకి ముక్కితిలేదు)

ముగబడటం = అందరూ కలవటం

ముజిగుంబరం ల్యాకుండా = కల్లాకపటం లేకుండా

ముద్ద = సంగటి

మునం = వరుస

మునగబెండ్లు = ఈత నేర్చుకోవడానికి నడుముకు కట్టుకునే మునగకట్టెలు

మునాలు = పొలాల్లో పని చేసేటప్పుడు ఒక వరుసక్రమంలో పనిచేయడం

మున్నూరు = మూడువందలు

మురిగేయడం = నీల్లలో కొంతకాలం నానబెట్టడం

ములికి – మేకు, సీల

మువ్వకుల్లు తెగులు = వేరుసెనగ పంటకు వచ్చే ఒకరకమైన తెగులు

ముసరనీళ్లు = కుడితి

మూట్లు = బస్తాలు

మూడు కాండ్లు = మూడు జతల ఎద్దులు

మూలిగాఉండు = మాట్లడకుండ నిశ్శబ్దంగా ఉండటం

మెచ్చుకోలు = ఇష్టం

మెత్తించడం = అతికించడం

మెయి = శరీరం

మెరవన = ఊరేగింపు

మెరికెలు = బియ్యంలో ఉండే వడ్ల గింజలు

మేయలే = తినలేదు

మొండిగోడ = పాతగోడ

మోకు = పెద్ద తాడు

మోరీ = వంతెన

యట్లా = ఎలా

యదబడు = భయపడు

యదారు = దిగులు, బాధ

యల్లబారి = బయలుదేరి

యాకమై = ఒకటై

యాటలు = పొట్టేల్లు

యాట్నుంచి = ఎక్కడనుంచి

యాడ = ఎక్కడ

యాడసూసినా = ఎక్కడ సూసినా

యాడికైనా = ఎక్కడికైనా

యాడిది = ఎక్కడిది

యాడుండాయి = ఎక్కడ వున్నాయి

యానాడు = ఏరోజు

యాప్పసాదం = వేప ప్రసాదం

యాల = ఎందుకు

యాలబడినాయి = నీళ్లులేక చెట్లు వాడుబట్టడం

యాల్బారేదానికి = బయలుదేరడానికి

యాల్లేప్పా = ఎందుకులే అప్పా

యావగిచ్చుకుండె = అసహ్యంచుకుండె

యావల్లన = ఏవిధంగా

యాస్టపడు = అసహ్యంచుకొను

యిగ్గులాడల్ల = కష్టపడాలి

యిడసకుంటే = వదలకుంటే

యితూరి = ఇప్పుడు

యిప్పబీకి = విడదీసి

యిల్లు అలుక్కోవల్ల= ఇంటిని శుభ్రం చేసుకోవాలి

యివుట్లుకీ = వీటికి

యీ పిత్తలాటకమంతా = అవస్థ

యీ సగాలకు = ఈ దరిదాపులకు, ఈ ప్రదేశానికి

యీపక్కలకి = యిటువైపుకు

యెట్లోగట్ల = ఏదో ఒక విధంగా

యెనిక్కి సల్లుకుండ్రి = వెనుదిరగటం

యెరికేనప్పా = తెలుసునప్పా

యెర్రికాయలు = పిచ్చికాయలు

యెలాగోలా = ఏదో ఒక విధంగా

యెలివి నాయాల్లు = తిక్కనాయల్లు

యెలివోడు = తిక్కోడు

యెల్లగక్కినాడు = బాధను బయటికి చెప్పడం

యెల్లవారితి = బయలుదేరితి

యెల్లవారితిమి = బయలుదేరితిమి

యెల్లవారు = బయలుదేరు

యెల్లవార్నారు = బయలుదేరినారు

యెవ్వారాలు = వ్యవహారాలు

యేగిబెట్టి చూస = నిశితంగా చూచు

యేడు = సంవత్సరం

రండలు = వేశ్యలు

రగ్గు = దుప్పటి

రవంత = కొంచెం

రవికబట్ట = జాకెట్టు

రాగి సరుగు దిండు = రాగి పొట్టుతో చేసిన దిండు

రివ్వున = ఒక్క ఉదుటున

రెండేండ్లాయ = 2 సం. అయింది

రేషం ఆకుతోట = మల్బరీ తోట

రొంటాలకు = రెంటికి

రొవన్ని/రోన్ని = కొన్ని

రొవ్వంత/ రోంత = కొంచెం

రోంత = కొంచెం

రోసుకుండె = విసుక్కుండె

ర్యాక = గాయం

లంపట = కష్టం

లెక్క చెయ్యడు=ఖాతరు చెయ్యడు

లేపేసి = చంపేసి

లొట్టబుడ్డలు = గింజ పట్టని శెనక్కాయలు

లోటా = గ్లాసు

వక్కాకు = తాంబూలం

వనకలగడ్డ = శ్మశానం

వాకిలి నిలబెట్టారు = కొత్త ఇంటికి ద్వార బంధం పెట్టారు

వాడబట్టడం = చెట్లు ఎండిపోయే స్థితికి రావడం

వాన్లు ఎగపెడతాండాయి = వానలు సరైన కాలంలో రావడంలేదు

వారపాక = నీడ కోసం ఇంటిముందు వేసే పాక

వారా బోయింటిమి = వేరు బోయము

విసవిసా = కోపంతో తొందరగా నడవడం

వీధి ముగదాల = వీధి మొదట్లో

వుంగటం = చెప్పులో బొటన వేలు కప్పే భాగం

వుట్టుపాటుగా = ఉన్నట్టుండి/వెంటనే

వుద్దరగా = ఉచితంగా

వుబ్బ = బట్టలుడకబెట్టేపొయ్యి

వులెచ్చనీల్లు = గోరువెచ్చటి నీల్లు

వుసిగలిగినోల్లు = డబ్బువున్న వాళ్లు

వుసుల్లు కొట్టడం = కారం తట్టుకోలేక నోటితో చేసే శబ్దం

వూడబీకడం = తీసెయడం

వూరకనే = ఉచితంగా

వొంటిగాడు = ఒక జత ఎద్దుల్తో వ్యవసాయం చేసేవాడు

వొగిరిస్తాంది = ఆయాసపడు

వొగొగుడు = ఒక్కొక్కడు

వొట్టి మిరపకాయలు = ఎండు మిరపకాయలు

వొడుపుగా = శీఘ్రంగా(స్పీడుగా)

వొడ్డారపు కూతలు = అడిగిన దానికి డొంక తిరుగుడుగా సమాధానం చెప్పడం

వొణుకులు = శ్మశానము

వొత్తాసుపలకడం = వంతపలకడం

వొనకల దిబ్బ = శ్మశానం

వొనకలిగడ్డ = శ్మశానం

వొనగూడినాయి = సమకూరినాయి

వొనారుగా = అనుకూలంగా

వొప్పుదల కాకుండా = ఇష్టం లేకుండ

వొరమానం = బహుమానం

వొరుపు = కరువు

వొల్లి – టువాలు, తువాలు

వొల్లుసురుకయింది = శరీరంలో వేడి ఎక్కువయింది

వొళ్ళు = శరీరం

వోనగూర్చుకోవడం = సమకూర్చుకోవడం

వోని = కంచెలమధ్యనున్న ఇరుకైన బండిబాట

శాడకేయడం = వరినాటు వేయడానికి ముందు నీళ్లుపెట్టి చదునుచేయడం

శాతగానోల్లు = పనిచేయని వాళ్లు

శివాలెత్తి అరచినాడు = నోరు గట్టిగా చేసి అరచినాడు

శేరు = ధాన్యం కొలవడానికి ఉపయోగించే పరికరం

సంగటం = బాధ, దుఃఖం

సంచికారం = ముందస్తునగదు(advance)

సందేల = సాయంత్రం

సంబళగాళ్ళు = జీతగాళ్ళు

సగినం = మంచి సమయం

సగిరిపొద్దు = అర్ధరాత్రి 12 గం.

సటాయం పుట్టె = అసహ్యం వేసింది

సణగడం = గొణగడం

సత్తు గ్లాసు = సిలవరి గ్లాసు

సత్తుగిన్నె= చిన్నగిన్నె

సత్తువ = బలం, ఎరువు

సద్ది = పొలానికి తీసుకొని వెళ్లే అన్నం

సప్పిల్లాకుండా = శబ్దం లేకుండా

సబ్బిరి = మసక

సమురు = ఆముదం (నూనె)

సరంజామా = సరుకులు/సామాన్లు మొదలగునవి

సరగమాడు = పెంటతిను

సలుపు = నొప్పి

సల్పాగ = పలుచగా

సల్లడం = వదులుగా ఉన్న నిక్కరు

సల్లాడాలు = వదులుగా ఉన్న ఫ్యాంట్లు

సవాలాడటం = మాట్లాడటం

సవాళ్లు = కబుర్లు, మాటలు

సవుటిపత్ర = చవుడుభూమి

సాక్కుంటా = పెంచుకుంటా

సాటవ బెట్టి = సాకుపెట్టి మాట్లాడటం

సాయి పొయ్యింది = పంటవేసే అదును తప్పింది

సాలకొస్తాండాయ్ = తక్కువ అయినాయి

సాలయిపాయ = అలసిపోయాను

సాల్దనా = సరిపోదనా

సాళ్లు = వరుసలు

సావాసగాడు = స్నేహితుడు

సావిడి = ఊర్లో అందరూ కూర్చునే ప్రదేశం

సావిడి = పదిమంది కలిసి కూర్చొని మాట్లాడుకోవడానికి ఊరు మధ్యలో ఉండే ఒక సత్రం

సిక్కెం = పశువులను సేద్యానికి తోలుకుపోయినప్పుడు పైరు మేయకుండా మూతికి కట్టేవి

సిగపట్లు = జుట్లు పట్టుకొని కొట్లాడటం

సిన్నాయనా = చిన్నాన్న

సిల్లాకట్టి = గూటి బిల్ల

సీంజాలి మాన్లు = కంప చెట్లు

సీజను = జనవరి నెలలో వచ్చే బత్తాయి పంట

సీపు ముక్కలు = బట్టలు

సీలుదావ = అడ్డదారి

సుంగిడి=ఒక రూపాయికి శేరు ప్రకారం ఎన్ని రూపాయిలు అప్పుగా తీసుకుంటే అన్ని శేర్లు వొడ్లు ఇవ్వడం

సుట్టకారము = చుట్టూరా

సుట్టగాలి = ఒక గాలి పెద్దగా వీచడం/సుడిగాలి

సుట్టపాతు = బంధువు

సుదులు తిరుగుతున్నాయి = ఎక్కువ ఆలోచనలు రావడం

సుతరామూ = పూర్తిగా

సుద్దులు = మాటలు

సుప్తా జేయడం = జమ చేయడం

సులకాగ = సులభంగా

సుళ్ళు = అబద్దము

సూట్ = తరుగు

సూపెట్టుకోవడం = కనిపెట్టుకొని ఉండు

సెలికలు = చిన్న చిన్న కయ్యలు

సెల్లా = తువాలు

సేన్లు = పొలాల్లో పండించే పంట

సేపు = సమయం

సొంటేర్లు = ఏరు ప్రాంతంలో గడ్డి వేర్లు

హస్కు = మాటలు

తెలుగుభాషలో జంటపదాల్ని విరివిరిగా వాడతాము. ఇవి అన్ని భాషల్లోనూ కనిపిస్తూ వుంటాయి. వీటిని సమస్తంగానే ప్రయోగిస్తారు. జంటపదాలలో కొన్ని రెండోపదం మొదటి పదంయొక్క అర్థాన్ని ఇస్తూ మొదటి పదానికి ఊతపదంగా నిలబడతాయి. ఉదాః కరువు కాటకం, సిగ్గు సెరము

ఈ జంట పదాలలో మరికొన్ని పరస్పర విరుద్ధమైనవి కూడా వున్నాయి. మొదటి పదం శుభాన్ని సూచిస్తుండగా రెండవపదం అశుభాన్ని సూచించేదిగా ఉంటుంది. వీటిలో రెండుపదాలకు అర్థం బోధపడుతుంది.

ఉదాః పెండ్లి పెడాకులు, మంచి చెడ్డ.

జంటపదాలలో రెండు పదాలకు అర్థం ఒకటిగానే ఉండి భాషా వైవిధ్యం పదాలలో ఉండటం కనిపిస్తుంది. రెండవపదాన్ని ఊతపదంగా ఉచ్చరించడం జరుగుతోంది.

ఉదాః గాజుగలాసు, పేపరు కాగితం, గేటు వాకిలి

ఒక భావాన్ని ఎదుటివారి మనసును హత్తుకొనేవిధంగా చెప్పడానికి రెండు సమానార్థకాలు గల పదాలను వెంట వెంటనే ప్రయోగిస్తారు. ఇందులో ప్రయోగించే రెండు పదాలకు అర్థంబోధపడుతుంది. మొదటి పదానికి రెండవపదం విషయ నివేదనకు మరింత బలం చేకూర్చేలా ఉంటుంది. భిన్నార్థాలుగల జంటపదాలలో రెండు పదాల మధ్య అర్థభేదం కనపడుతుంది. అనంతపురం కథా సాహిత్యంలో కన్పించే జంటపదాల్ని ఏకార్థబోధకాలు, భిన్నార్థకాలు అని రెండుగా వర్గీకరణ చేసి చూపడం జరిగింది.

**ఏకార్థ బోధకాలు:**

అండదండ

అందం చందం

అచ్చటాముచ్చట

అడపాదడపా

అణిగిమణిగి

అతీగతీ

అతుకు బొతుకు

అదరకా బెదరకా

అనలుకొనలు

అనిగిమనిగి

అన్నెం పున్నెం

అప్పో సప్పో

అరాకొరా

అర్థా బర్థం

అలసి సొలిసి

అల్లకల్లోలం

అవాకులూ చవాకులూ

ఆజూ బాజూ

ఆదరాబాదరా

ఆదా బాద

ఆపసోపాలు

ఆస్తిపాస్తులు

ఇంచూ మించూ

ఇంటావంటా

ఉక్కిరిబిక్కిరి

ఉద్యోగం సద్యోగం

ఉలుకూ పలుకూ

ఎగబెడతా సగబెడతా

ఎడాపెడా

ఎడ్డీ మడ్డీ

ఎదుగు బొదుగూ

ఎర్రగా బుర్రగా

ఏడుపులు పెడబొబ్బలూ

ఏతావాతా

కక్కలేక మింగలేక

కటీ ఫిటీ

కట్టూ బొట్టూ

కథా కమామిషు

కరువుకాటకాలు

కలగాపులగం

కల్లబొల్లివేషాలు

కల్లాకపటం

కాళ్లా వేళ్లా

కాస్తకూస్త

కుప్పలుతెప్పలుగా

కుయ్యో మొర్రో

కుళ్ళు కువ్వాడం

కూరా నారా

కూలీనాలీ

కొడుతూ తిడుతూ

కొద్దోగొప్పో

కోపతాపాదులు

గజి బిజి

గడ్డీగాదమూ

గాలీ గాబరా

గింజాగిట్రా

గిచ్చుకుంటూ గిల్లుకుంటూ

గోల్ మాల్

చచ్చీ చెడీ

చదువు సంధ్యా

చాటునా మాటునా

చిందరవందర

చిటికీ మాటికీ

చిన్నా బన్నా కులాలు

చిన్నాచితకా

చిర్రుబుర్రులాడటం

చిల్లరమల్లర

చీకూ చింతా

చీటికీ మాటికీ

చెడామడా

చెత్తాచెదారం

చేదోడు వాదోడు

జంకుతూ గొంకుతూ

టంగుటస్కు

తర్జనభర్జన

తల్లడిల్లి

తారుమారు

తిండీ తిప్పలూ

తికమక

తీరు తెన్ను

తెలివి తేటలు

తొణుకు బెణుకు

దురాబారాం

నగానట్రా

నయానోభయానో

నలీనట్ర

పనీ పాటా

పాతికోపరకో

పిచ్చాపాటి

పిల్లా జల్లా

పిల్లాపిసుకు

ప్రేమా దోమా

బట్టా బాతా

బదులో సదులో

బాదరబందీ

బీదా బిక్కీ

బూమీ బుట్రా

బొటాబొటీ

మందుమాకు

మింగలేక కక్కలేక

ముసలీముతకా

యెదుగూ బొదుగూ

రాతకోతలు

రాళ్లూ రప్పలు

రుచా?పచా?

రెక్కలు ముక్కలు

రేపో మాపో

లబో దిబో

వంకరటింకర

వంటావార్పు

వారాలు వర్జాలూ

శక్తులూ యుక్తులూ

సన్నాబన్నా

సాదాసీదా

సిగ్గు యెగ్గూ

సిగ్గుశెరమూ

సిగ్గూ యెగ్గూ

సిగ్రాపత్రాలు

**భిన్నార్థ బోధకాలు:**

అంతో యింతో

అక్కడ ఇక్కడ

అచ్చటముచ్చట

అటూ యిటూ

అడ్డూ అదుపు

అడ్డూ ఆపూ

అదరకా బెదరకా

అదిగో ఇదిగో

అదీ యిదీ

అవీ యివీ

ఆ మాటా ఈ మాటా

ఆటలు పాటలు

ఆటికీ ఈటికీ

ఆటుపోట్లు

ఆడతాపాడతా

ఆడింత యీడింత

ఆడుతూ పాడుతూ

ఆలనా పాలనా

ఆస్తికులు నాస్తికులు

ఇంచుమించు

ఇరుగు పొరుగు

ఈడూ జోడూ

ఉరకలు పరుగులు

ఉరుకులు పరుగులు

ఉరుములూ మెరుపులూ

ఉలకరూ పలకరూ

ఉలుకూ పలుకూ

ఎడాపెడా

ఒరిగేదీ తరిగేదీ లేదు

కంపాకట్టీ

కక్కలేక మింగలేక

కట్టుబొట్టూ

కదలకా మెదలకా

కదల్లేక మెదల్లేక

కలిసి మెలిసి

కలోగంజో

కల్లాకంపా

కష్టం సుఖం

కారాలు మిరియాలు

కుండా సటికా

కూటికీ కూరకుకూ

కూడు గుడ్డా

కూరలూ నారలూ

కేకలు కేరింతలు

కొడుతూ తిడుతూ

కోపతాపాదులు

గుట్లూ నట్లూ

చచ్చీ చెడి

చచ్చువీ, పుచ్చువీ

చిలకా గోరింక

చీటికి మాటికీ

చెట్లూ పుట్లూ

తట్టా బుట్టా

తిండీ తీర్థం

దయా దాక్షిణ్యాలు

పనీపాటా

పాపం పుణ్యం

పిచ్చాపాటి

బయమూ బత్తీ

బావో చెరువో

బేరసారాలు

మంచిచెడ్డ

మాటా పలుకు

మార్పు చేర్పు

మింగలేక కక్కలేక

మింటికి మంటికి

యెగాదిగా

యెదురూ బదురూ

రాకపోకలు

రాత కోత

రాళ్లురప్పలూ

రెక్కలు ముక్కలు

రేపు మాపు

వంకలు వాగులు

వినయవిధేయతలు

వూరూ వాడా

సావకా బతక్కా

భాషా వ్యవహారంలో వ్యతిరేకతతోనూ, అయిష్టతతోనూ ఏదైనా పదాన్ని ఉచ్చరించు సందర్భంలో ఆ పదాన్ని రెండుసార్లు ఉచ్చరిస్తారు. దీనిలో ఆమ్రేడితంగా పలుకు రెండవ పదంలో తమ అయిష్టతను వ్యతిరేకతను నొక్కి చెప్పడం జరుగుతుంది. ఇలా ఉచ్చరించే ఆమ్రేడిత పదంలోని తొలి వర్ణం తొలిగిపోయి దానిస్థానంలో గి/ గీ గాని వస్తుంది. ఈ విషయాన్ని పరవస్తు చిన్నయసూరి బాలవ్యాకరణంలోని ప్రకీర్ణక పరిచ్ఛేదంలో 23వ సూత్రం తెలియజేస్తుంది.అది "నిందయం దామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వ దీర్ఘంబులకు గి గీ లగు'. వీటినే భాషా శాస్త్ర పారిభాషిక పదకోశంలో Echo words అని ఇచ్చి దానికి తెలుగు మాటగా ప్రతి ధ్వని రూపాలు అన్నారు.

**ఉదా:**

అరిగాడు గిరిగాడు

కట్నాలూ గిట్నాలూ

కమీసనూ గిమీసనూ

కాఫీ గీఫి

కూలీ గీలీ

గుయ్ గియ్

చెడిపోవడం గిడిపోవడం

జప్తు గిప్తు

జీతం గీతం

జెనతా గినతా

డ్రస్సులూ గిస్సులూ

తోకలు గీకలు

దానం గీనం

నిద్దర గిద్దర

నెర్లూగిర్లూ

పరుగులు గిరుగులూ

పొట్టు గిట్టు

ఫోన్లూ గీన్లూ

బుగ్గిపాలు గిగ్గిపాలు

మొరటు గిరటు

లడ్డు గిడ్డు

లెక్కాగిక్కా

ల్యూకోడర్మాలూ, గీకోడర్మాలు

వాన గీనా

వాక్యంలోని భాషాస్వరూపాన్ని వర్గీకరించినపుడు నామపదం, క్రియాపదం, సర్వనామం, సంఖ్యావాచకాలుగా విభజిస్తాం. ఇవేకాకుండా అర్థవంతంగా విభజించవలసి వచ్చినపుడు పై చెప్పినవే కాకుండా సామెతలు, జాతీయాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణాలు, తిట్లు,సంబోధనాపదాలు ఇలా ఎన్నో అంశాలుగా విభజించవచ్చు. వీటిలో ధ్వన్యనుకరణాలు ప్రకృతిలోని అంశాలను విశేషించి చూపుతాయి.

ధ్వన్యనుకరణం అనగా ధ్వనిని అనుకరించి చెప్పే పదాలు. ఇవి సాధారణంగా జంతువులు, పక్షుల అరుపులకూ, ప్రకృతిలోని చెట్టూ చేమలు, నీరు, నిప్పు మొదలగు వాటి అనుకరణకు సంబంధించినవిగా ఉంటున్నాయి. వీటికి అర్థాన్ని నిర్దేశించి చెప్పడం కష్టం. రచనా భాషలోనూ, వ్యవహారంలోనూ వీటిని ఉపయోగించడం జరుగుతుంది. ఇవి చెప్పదలచుకున్న విషయానికి పుష్టిని కలిగిస్తాయి.

ఆచార్య ఎ. ఉషాదేవిగారు "ధ్వన్యనుకరణ పదకోశం''లో ధ్వన్యనుకరణాల్ని భావాల

ఆధారంగా వర్గీకరించారు. ఇవి మానవునికి ప్రకృతితోనూ, ఇతర జీవరాశులతోనూ ఉన్న సంబంధాన్ని తెలియజేస్తున్నాయి.

అనంతపురం కథా సాహిత్యంలో కనిపించే ధ్వన్యనుకరణపదాల్ని కింది విధంగా వర్గీకరించడం జరిగింది.

**గాలిః** రెపరెపలాడుతున్నాయి, ఆగి ఆగి వీస్తోంది

**నీరుః** ఉబికి ఉబికి వస్తున్నాయి, బిరబిర పరిగెత్తుతున్నాయి, చుక్కలు చుక్కలుగా కారుతున్నాయి

**మెరుపుః** తళ తళ, మిణుకు మిణుకుమని మెరుస్తోంది

**అగ్నిః** ధగ ధగ, బగబగమండుతాంది

**దీపం:** గుప్పు గుప్పుమంటుంది, మిణుకు మిణుకుమంటుంది

**నవ్వుః** ముసి ముసి నవ్వులు, కిల కిల, గలగల

**ఏడుపుః** కుమిలి కుమిలి, వల వల, పడి పడి ఏడ్చుకుంటారు, బొట్లు బొట్లుగా కన్నీరు కారుస్తోంది.

**కోపం :** దబదబా (గుద్దులు గుద్ది), పళ్ళు పటపటమంటున్నాయి,

**తినటం :** కొసరి కొసరి, పూటపూటకు

**తాగటం :** గుటగుట, గటగట, గడగడ

**వాసనః** మురికి మురికిగా

**ఆభరణాలుః** తన తన మెరుస్తున్నాయి, తళ తళమెరుస్తున్నాయి, కలకలలాడుతుంది

**మాట్లాడటం :** గుసగుస, మెల్లమెల్లగా, గునగున

**నడవటం :** గబగబా నడుస్తున్న, చకచకా నడిచాడు, బిరబిరా, సరాసరా, పిరికి పిరికిగా నడుస్తున్నారు

**పరిగెత్తడం :** వడి వడిగా, బిరబిరా పరిగెత్తుకుంటూ

**విరగటం :** పటపట,

**రాయటం :** చకచక

**చిత్రాలుః** రంగులు రంగులుగా, ముక్కలు ముక్కలు, తెరలు తెరలుగా

**రద్దీః** కిటకిటలాడిపోతుంది

**సమూహం :** గుంపులు గుంపులుగా,

**భయం :** బిక్కు బిక్కుమని చూస్తూ, భయం భయంగా, బెదురు బెదురుగా, బితుకు బితుకుగా, గుండె దడదడలాడింది, గజగజవణికి

**శరీరం :** నిమిరి నిమిరి, రుద్ది రుద్ది

**మోసం :** కిరికిరి

**కోపం :** కుతకుతవుడికిపోతున్నారు, పటపటకొరుకుతోంది, కొరకొరచూస్తూ, చురచుర, భగభగమండుతోంది.

**ఓటమిః** చిత్తు చిత్తుగా

**పంటలుః** కళకళలాడుతూ

**కొట్టడం :** దబదబ

**గాయం :** బగబగమండుతావుంది

**నొప్పిః** విలవిల తన్నుకోవడం, గిలగిలాతన్నుకుంటూ

**ఎండః** కరకరలాడుతుంది

**వేగం:** గబగబా, టకటకతిరిగేసి

**కాయలుః** మచ్చలు మచ్చలుగా వుంది, గుట్టలు గుట్టలుగా పోసి,

**ధాన్యం :** రాశులు రాశులు

**చూపు:** మసక మసకగా, తొంగి తొంగి, గుచ్చి గుచ్చి చూస్తున్నారు, మార్చి మార్చి చూపుసారించి

**కోళ్ళు:** కిచకిచమంటున్నాయి(పిల్లలు)

**పక్షులు:** టపటపా రెక్కలు, కిచకిచమంటున్నాయి, గుంపులు గుంపులుగా

**కప్పలు:** బెకబెక

గ్రామ నామాలపై చేసే అధ్యయనాన్ని ఆంగ్లంలో "టోపొనమి' అంటారు. గ్రామనామల పరిశీలనవల్ల ఆయా ప్రాంతాల భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక విశేషాలు తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది. స్థానిక, భౌగోళిక పరిస్థితులకనుగుణంగా గ్రామనామాల పేర్లు ఏర్పడతాయి. అదే విధంగా ఆయా గ్రామాల్లో వెలసిన దేవతలపేర్లమీద, ఆ గ్రామ నిర్మాణానికి కృషిచేసిన వ్యక్తులపేర్లమీద, ఆ గ్రామాన్ని పాలించిన వ్యక్తులపేర్లమీద, అన్యదేశ ప్రభావంతోనూ, ఆ గ్రామంలో ఉండే కొండలు, గుట్టలు, వృక్షాలపేర్లమీద గ్రామనామాలు ఏర్పడటం జరుగుతుంది. ఏదైనా ఒక గ్రామనామాన్ని విన్న వెంటనే ఆ గ్రామానికి సంబంధించిన సంక్షిప్త చరిత్ర అవగాహనకు వస్తుంది.

**1.భూసూచక గ్రామ నామాలుః**

ఉదాః రేగాటిపల్లి, ఎగువపల్లి

**2. పంటలకు సంబంధించిన గ్రామ నామాలుః**

ఉదాః చెరకుపల్లి

**3. జల సూచక గ్రామనామాలుః**

ఉదాః కాలువపల్లి, చెర్లోపల్లి, చింతకుంట, పూలకుంట

**4. వ్యక్తి సూచక గ్రామనామాలుః**

ఉదాః నరసింగరావు పేట, వెంగళంపల్లి, యెంగటంపల్లి, నరసింగరావుపేట

**5. కులసూచక గ్రామనామాలుః**

ఉదాః కమ్మవారిపల్లి, మాలపల్లి, రెడ్డి పల్లి, బాపనపల్లి, బెస్తపల్లి

**6. దుర్గం సూచక గ్రామనామాలుః**

ఉదాః ఉరవకొండ, హర్సిలీహిల్స్, పెనుగొండ, కళ్యాణ దుర్గం, రాయదుర్గం

**7. కన్నడ భాషా ప్రభావం :**

ఉత్తర, దక్షిణ, పడమర దిక్కులలో కర్ణాటక రాష్ట్రం సరిహద్దుగా గలిగిన అనంతపురం జిల్లాలో కన్నడ భాష ప్రభావం వ్యవహారంలో ఉంది. అందువల్ల అనంతపురం జిల్లా గ్రామనామాలు కన్నడభాషా ప్రభావానికి లోనయినాయి.

ఉదాః చెళ్లికెర, హనిమిరెడ్డిపల్లి, హంపాపురం

**8. పురం సూచక గ్రామనామాలుః**

పురం అంటే పట్టణం అని అర్థం. పట్టణాలుగా ఉన్న వాటిలో పురం శబ్దం కనిపిస్తుంది.

ఉదాః హిందూపురం, అనంతపురం, కోనాపురం, కృష్ణాపురం, మాదాపురం

సృష్టిలోని ప్రతి వస్తువుకు పేరున్నట్లే ఈ భూమిపై ప్రతి వ్యక్తికి పేరు ఉండటం సహజం. పుట్టిన బిడ్డకు తిథి, వార, నక్షత్ర, రాశి ఫలాలను చూసి, వంశం ఆధారంగా, కులనామసూచకంగా, మతానుసారంగా నామకరణం చేయడం జరుగుతుంది. సమాజంలో వ్యక్తి నైనా, వస్తువునైనా సూచించడానికి పేరు చాలా అవసరం. వ్యక్తి నామాలపై చేసే పరిశోధనను "ఆంత్రోపొనిమి ' అంటారు.

విశాలమైన భారతదేశం విభిన్న మతాలు, కులాలు, సంస్కృతులకు నిలయం. ఆయా మతాలకు సంబంధించినవారు వారి వారి మతాలకు అనుగుణంగా పేర్లు పెట్టుకోవడం జరుగుతోంది. వారివారి కులదైవం పేర్లను పెట్టుకోవడం జరుగుతుంది. పూర్వీకుల పేర్లను పెట్టుకునే అలవాటు వుంది. ఏవైనా మొక్కుబడులకు సంబంధించి పెట్టుకునే పేర్లు ఉంటాయి. గ్రామ శక్తులపేర్లు పెట్టుకుంటారు. అనంతపురం కథాసాహిత్యంలో వ్యక్తి నామాలను పరిశీలించినపుడు మతసంబంధంగా

ఉదాః

**వైష్ణవం:**

వెంకటేశులు, నారాయణ, నరసింహులు, రాధాక్రిష్ణ, వెంకటపతి, నర్శిముడు, రమనమూర్తి, శ్రీనివాసులు, గోవిందు, సత్యనారాయణ, నారాయణప్ప, నరసింహప్ప.

అనంతపురం కథా సాహిత్యంలో నరసింహులు అనే పేరు ఎక్కువగా కనిపిస్తుంది. కారణం ఆ ప్రాంతంలో నరసింహస్వామి నరసింహస్వామి ఇలవేల్పుగా ఉండటం.

**శైవం:** రామలింగయ్య, శివయ్య, మునెయ్య, నాగరాజ్, శివా, నాగేంద్ర, నాగరాజు

**ఇస్లాం:** వజీర్ భాషా, జాఫర్

వ్యక్తుల పేర్లు మతసూచకంగానేకాక గ్రామదేవతల ఆధారంగా కూడా ఉన్నాయి. అన్ని కులాలకు, వృత్తులకు సంబంధించిన ప్రజలు గ్రామంలో నివసిస్తుంటారు. గ్రామ క్షేమం కోసం గ్రామస్థు

లందరూ కలసి ఉత్సవాలు చేసి గ్రామదేవతల్ని అరాధించడం జరుగుతుంది. గ్రామదేవతలు తమ బిడ్డలను రోగాలనుండి, ఆపదలనుండి కాపాడుతారనే నమ్మకంతో గ్రామదేవతల

పేర్లను పిల్లలకు పెడతారు. అనంతపురం కథా సాహిత్యంలో గ్రామదేవతల ఆధారంగా కనిపించే వ్యక్తుల పేర్లు

ఉదాః ముత్యాలమ్మ, మారెమ్మ, గంగమ్మ, పోలేరమ్మ, కొల్లమ్మ, సుంకమ్మ, పెద్దమ్మ, అక్కమ్మ, గౌరమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, ఓసురమ్మ.

మన సమాజంలో ప్రాచీనకాలంనుండి కులవ్యవస్థ ఉంది. కులసూచక నామాన్ని జతచేసి పేర్లు పెట్టుకోవడం అలవాటు . అవి

**శెట్టిః** వైశ్య కులానికి చెందినవారి పేరు చివర ఈ పదం పెట్టుకుంటారు.

ఉదాః రంగనాయకులు శెట్టి, ఎంగటేసులు శెట్టి

**నాయుడు/ చౌదరిః**

నాయుడు నాయక శబ్దభవం. ఇది మొదట గౌరవసూచకం. తదనంతరం కులసూచకంగా స్థిరపడింది. రాయలసీమ ప్రాంతంలో నాయుడు శబ్దం ఎక్కువగా కమ్మ కులసూచకంగా స్థిరపడింది.

ఉదాః రామాంజినాయుడు, కేశవనాయుడు, వెంకటనాయుడు, రామప్పనాయుడు, శ్రీనివాసులనాయుడు

శివాజీ కాలంలో రాజ్య ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడానికై "చౌత్ సర్దేశ్ ముఖ్' అనే పన్నును వసూలుచేయడానికై చౌత్ దారు అనే అధికారుల్ని నియమించారు. అలాగే కాకతీయులకాలంలో పన్నులు వసూలు చేసే అధికారిని చౌదర్ అనేవారు. వీరే తదనంతరకాలంలో చౌదరీలుగా వ్యవహరించారు. అనంతపురం ప్రాంతంలో కమ్మకులానికి చెందినవారిని చౌదరిగా పిలుస్తున్నారు.

ఉదాః నారాయణ చౌదరి, రామప్ప చౌదరి

**రెడ్డి/కాపుః**

ఇతర కులస్థుల్లో ఎవరైనా ఊరిపెద్దరికం చేస్తే ఆ కుటుంబాన్ని రెడ్డి కుటుంబం అని వ్యవహరిస్తారు. ఊరి పెద్దను రెడ్డి అంటారు. ఈ నేపథ్యంలో అనంతపురంలో రెడ్డి కేవలం కులసూచకంగానే కాక హోదాతో ఊరిపెద్ద అనడానికి రెడ్డి అనే మాట ఉపయోగిస్తారు. అలాంటి కుటుంబాలను తరతరాలకీ రెడ్డి కుటుంబంగా గౌరవిస్తారు. ఆ ఇంటివాళ్లని రెడ్డోరు అని పిలవడం, ఆ ఇంటిల్లిపాదీ పేరు పక్కన రెడ్డి అని పెట్టుకుంటారు.

ఈ ప్రాంతంలో రెడ్డి పేరును కులసూచకంగానూ, ఊరిపెద్ద అనే గౌరవసూచకంగానూ వినియోగిస్తారు.

ఉదాః రామిరెడ్డి, ఓబిరెడ్డి, విశ్వనాథరెడ్డి, పెద్దారెడ్డి, వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి, వీరారెడ్డి, తిప్పారెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి.

అనంతపురం కథా సాహిత్యంలో పురుషులపేర్లకు –అప్ప, -అయ్య, -అన్న అనే అనుబంధరూపాలు గౌరవార్థంలోనూ, సంబోధనవాచకాలుగా ఉపయోగిస్తున్నారు.

**-అప్పః**

నారాయణప్ప, శాంతప్ప, నరసప్ప, నారప్ప, సంజప్ప, మల్లప్ప, సిద్దప్ప, శివరామప్ప,

వెంకటప్ప, రంగప్ప, రాజప్ప, రామక్రిష్ణప్ప, నరసింహప్ప, సంజీవప్ప, వెంకటప్ప, పోతలప్ప, గోపాలప్ప, రాజేంద్రప్ప, శంకరప్ప, కిష్ణప్ప, రామచంద్రప్ప, నల్లప్ప, శీనప్ప, పెన్నప్ప, రంగప్ప, పల్లెప్ప, ఈశ్వరప్ప, హనుమంతప్ప, కృష్ణప్ప, కుళ్ళాయప్ప, నర్సిమ్మప్ప, నారప్ప, సిద్దప్ప

**-అయ్యః**

సుధాకరయ్య, తిరుపాలయ్య, రంగయ్య, రామశేషయ్య, రాజయ్య, రామక్రిష్ణయ్య, కరణమయ్య, వెంకటరామయ్య, నాగశేషమయ్య, రాధాక్రిష్ణయ్య, సీతారామయ్య, రామయ్య, సత్యమయ్య, వెంకయ్య, సూరయ్య, నల్లనయ్య, రామసుబ్బయ్య, రామలింగయ్య, సుబ్బరామయ్య, దానయ్య, మల్లయ్య, వీరయ్య, అనంతయ్య, మునయ్య, శివయ్య, రాఘవయ్య, చెన్నయ్య, రాములయ్య, రామక్రిష్ణయ్య, తిప్పయ్య.

**-అన్నః**

ఉదాః వెంకటన్న, సుబ్బన్న, నాగన్న, తిక్కన్న, సూరన్న, పుల్లన్న, మల్లన్న, రామన్న, లక్ష్మన్న, పుల్లన్న, రాజన్న, ఓబన్న, తిమ్మన్న, తిప్పన్న

స్త్రీల పేర్లపై –అక్క, -అమ్మ, -లక్ష్మి అనే అనుబంధరూపాలు గౌరవసూచకంగా, సంబోధనవాచకాలుగా వినియోగిస్తున్నారు.

**-అక్కః**

ఉదాః మల్లక్క, రాములక్క, నరసక్క, మల్లెక్క

**-అమ్మః**

ఉదాః నాగలక్ష్మమ్మ, ఆదెమ్మ, మారెమ్మ, సులోచనమ్మ, రంగనాయకమ్మ, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, నరసమ్మ, పాపమ్మ, సుశీలమ్మ, గంగమ్మ, సూరమ్మ, కోల్లమ్మ, ఈశ్వరమ్మ, రాములమ్మ, నాగవేణమ్మ, సుంకమ్మ, అక్కమ్మ, గౌరమ్మ, యాదమ్మ, శాంతమ్మ, రాజ్యలక్ష్మి, అలివేలమ్మ, పుల్లమ్మ, నరసమ్మ.

**లక్ష్మిః**

ఉదాః వరలక్ష్మి, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, గృహలక్ష్మి, ధనలక్ష్మి, రామలక్ష్మి

వృత్తి బోధకాలను అనుబంధంగా చేర్చి ప్రస్తావించడం జరుగుతుంది.

ఉదాః పూసల ముత్యాలమ్మ, బట్టల మల్లమ్మ, ఎరికిలోడు

కులంపేరు చేర్చి సంబోధించడం జరుగుంది.

ఉదాః నారాయణచౌదరి, కురవమల్లప్ప, కమ్మ నరసింహులు, బోయ చెన్నమ్మ, కురవ పక్కీరప్ప.

నివసిస్తున్న ప్రదేశాన్ని కుడా పరిగణనలోకి తీసుకోని సంబోధిస్తారు.

జీవనంకోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లినప్పుడు అక్కడ వీరి ఊరిపేరు ఇంటి పేరుగా మారిన సందర్భాలు కన్పిస్తున్నాయి.

ఊరిపేరు ఇంటిపేరుగా మారినవి :

ఉదాః పూలకుంట ఓబిరెడ్డి, కక్కలపల్లి కిష్ణయ్య, తోటకాడ నారాయణప్ప, బద్వేల్ రమేష్

గుణాన్ని, రంగును అనుసరించి కూడా పేర్లు ఉంటాయి. వీరి అసలు పేర్లు మరుగున పడిపోయి మారుపేర్లే అసలు పేర్లుగా చలామణి అవుతాయి.

ఉదాః శాంతప్ప, పిచ్చమ్మ, కర్రోడు, ఎర్రోడు, నల్లోడు, అవిటివాడు.

మన పెద్దవాళ్లను ఈ పేరును ఎందుకు పెట్టారు అని అడిగితే తడుముకోకుండా ఆ పేరు పెట్టడానికి గల కారణాలను వివరించి పూసగుచ్చినట్లు చెప్తారు. పలానా దేవుని/దేవత మొక్కుబడి అనో, ఆ వారంలో పుట్టడంవల్ల ఆ వారంలో పూజించే దేవుళ్ల పేర్లు పెట్టామనీ, కరువు సంభవించింది అని, పంటలు బాగా పండినాయి అని, ఫలనా కార్తిలో, మాసంలో, సంవత్సరంలో పుట్టారని, పెద్దవాళ్లు చనిపోయారని వారి జ్ఞాపకార్థంగా వారి పేర్లను తమ పిల్లలకు పెట్టుకోవడం జరుగుతూ ఉంటుంది. ఆధునిక కాలంలో వ్యక్తుల పేర్లపై సినిమాల ప్రభావం కనిపిస్తోంది. సినీ నాయకులపై ఉన్న అభిమానంతో వారి పేర్లను పెట్టుకోవడం జరుగుతోంది. ఉదాః శారద, సుశీల, చిరంజీవి, నరేష్, సురేష్. ప్రతి పేరు వెనక ఏదో ఒక చరిత్ర దాగి వుంటుంది. పేర్లపై ప్రత్యేక పరిశోధన జరగవలసిన అవసరాన్ని తెలుపుతుంది.

అనంతపురం కథా సాహిత్యంలో లభించిన సంబోధన పదాలను కింది విధంగా వర్గీకరించడం జరిగింది.

**కుటుంబ సభ్యులమధ్య సంబోధనః**

యాటికి మామా

తిందురా బావా

ఆంజనేయులు మామా!

మామా! నారాయణ మామా

అక్కా! చూడక్కా

తాతా! మా డాడీ ఎప్పుడొత్తాడు

రా! బావా

పెద్దయ్యా

చిన్నాయనా ...

ఏమప్పా మరిదీ

వదినా!

అన్నయ్యా...

అమ్మా!

అది కాదవ్వా,

అన్నా

ఒరే బామార్దీ

**భార్య భర్తను పిలవటం:**

ఏమండీ! చెయిన్ లాగేయండి...

నిన్నే – ఈరోజు తేదీ ..... అంది శారద

ఏమయోవ్ వినబడదా

ఏందయా బిడ్డ ఏడుత్తున్నాడు

అయ్యా కూలోల్లను.....

**భర్త భార్యను పిలవడం**

చెప్పుముండా ......

అదిగో సుబ్బులూ!

అహల్యా!

యేమే

ఏందోయ్

నిన్నేనే

ఏమేయ్ ! మీ అయ్యొచ్చించాడు

**పెద్దవాళ్ళు చిన్న వాళ్ళను సంబోధించటం :**

ఒరే రంగయ్యా!

బోయ్ – బోయ్ అని గట్టిగా పిలుస్తూ......

ఏం నారప్పా

మూర్తీ!

ఒరే నారాయణా!

ఒరే ఒరే రామసుబ్బా!

ఒరే! బొల్లావు ఈ రాతిరికి ఈనుతాది రోయ్!

లెయ్యరా నీ పాసుగులగా!

తిక్కనాయాలా!

ఏమప్పా మా పిలగాళ్ళు దుడ్లంపినారా?

ఎక్కడికి రా!

ఏం నారపరెడ్డీ

ఏయ్ చిట్టీ

లే సన్నోడా

**స్నేహితుల మధ్య సంబోధన :**

ఏంరా దస్తగిరి

ఏమే సుమా

ఏరా మూర్తీ అలాగున్నావు

ఒరేయ్ ప్రసాద్!

చూడు సరోజా! ఇలా అయితే

మమతా!

రావోయ్ రా ఏంటీ విశేషం

రావోయ్! రా!

రేయ్! కృష్ణమూర్తీ

వస్తానోయ్ మూర్తీ!

వెళ్లొస్తా జాఫర్ భయ్,

వోయ్ నారాయణా!

**తండ్రికొడుకుల మధ్య**

ఒరే కిష్టా ............

ఒరే రాముడూ!

నాన్నా!

నాయనా!

నాయనోయ్.... నాయన

నాయినా వినయ్

పాపోడా...

**తండ్రి కూతుర్ల మధ్య :**

అమ్మా

సిన్నాయనా! నువ్వా అని అమ్మెట్టుండాది? అందరూ బావుండారా?

**తల్లి కొడుకులమధ్య :**

ఏమిరా! ఏమయ్యిందిరా? బడి నుండి అప్పుడే వచ్చేసినావే

ఓలే... రామాంజీ! రేతిరి చెప్తివి సూడరా!

**రైతులు పనివారిని సంబోధించటం :**

ఇంకేమిటోయ్ నీకు నచ్చేది?

ఇంత సేపేం జేస్తావుండార్రా దొంగనా కొడుకుల్లారా....

ఇయ్యాలకాడ గడ్డిమోపేటికోయ్

ఈ నాయాళ్ళంతా బలిసిపోయినారప్ప! మీరేమన్నా అనండి.

ఏం ఎల్లమ్మా? ఎప్పుడూ మా తోట పుల్లలేనా......

ఏంరా కర్రోడా! మీవాడింక ఎప్పుడొస్తాడో యెవుడు సూసినాడు.

ఏడిది కొల్లమ్మా అట్లంటావు

ఏమ్రా! ఇట్ల వస్తిరి సంగటి తిన్నేరా!

ఒరే నర్సిగా ఎక్కడ సచ్చావు

ఓర కర్రోడా!

నీకేం వాయ్! మొన్న బూసోదీన వారోచ్చవాల్లో.......

రేయ్

లే గుడ్డి నా కొడకా

సరేలేవోయ్! నీ కథ తెలిసిందేగదా

**పనివారు రైతుల్ని సంబోధించడం :**

ఒట్టు నాయన్నా..... నా కంత పానంమింది కేమొచ్చింది ......

ఓ పెద్దమ్మా! సియ్యలకూర వండుతాన్నెట్లుందే వాసనొత్తాంది.

చెప్పుసామీ.... చెప్పు ...... మీ పెద్దోల్లు సెప్పేమాట నేనెప్పుడన్నా కాదనేవాన్నా

దండాలు దేవరా

నువ్వట్టే సెప్పుతావు సామీ!

లేదు సామీ లేదు పద్దన్నే ఒగసారి యీటికొచ్చేపొయ్యినా.

వూను సామీ అన్నాడు కర్రోడు

**రైతులు - వ్యాపారస్తుల మధ్య :**

ఏం కాత కాయటంలే తిరుపాలయ్యా! చెప్పుకుంటే తీరేది కాదు.

ఏం నారప్పా! బట్టలప్పు యియ్యక పోతివి.

ఏం రెడ్డీ శాన్నాల్లకొస్తివి?

నమస్కారమన్నా! రామప్పన్నా....

నువ్వా నారాయణప్పా రా రా, కూచ్చో శానా రోజులయింది గదప్పా..

బొత్తిగా ఎసులుబాటు గాలేదు శేషయ్యా!

**అధికారులమధ్య సంబోధన :**

ఏమప్పా.... సుందరం... జాయినింగ్ రిపోర్టు రాసుకొని వచ్చినావా?

నమస్కారం సార్ రాజప్ప కుడిచేతిని తేలిగ్గా గాలిలో ఆడించాడు.

మేడం! కాస్త పెన్ను ఇస్తారా!

సార్ అంటూ మెల్లగా మునివేళ్ళతో తలుపు కొట్టిన చప్పుడు.

సార్! నెలరోజులుగా నా ఇంక్రిమెంటు ....

**గౌరవసూచకంగా సంబోధన :**

ఈ ప్రాంతంలో గౌరవవాచకాలు తక్కువ. వయస్సుతో నిమిత్తంలేకుండా చిన్న,పెద్ద అనేభేదంలేకుండా అక్క, అన్న అనే బంధువాచక పదాలనే గౌరవార్థంలో సంబోధించడం ప్రత్యేకత

ఉదాః అనా(అన్నా)

ఆర్యా! ఇది రాయలసీమ

ఇది చర్లపల్లె తాతా!

ఏమండీ! ఈ ఆర్టై ఎక్కడండీ.... ఎవరో ఉడతలు పట్టేవాడిలాగ వున్నాడు

ఏమయ్యా సాయిబూ

ఓక్కా

ఓన్నా

కొడుకును బాగా చదివియ్యన్నా!

నమస్కారం సార్

నమస్తేసార్ , రండి రండి

నువ్వు యాడ దిగల్లతల్లీ?

యా ఊరన్నా ఇది

రామకృష్ణారెడ్డిగారూ! మీ అబ్బాయి .....

సాబ్ .......... ఆటో హోనా?

# ఆంగ్ల పదాలు

అంకుల్
అండర్ లైన్
అటెండరు
అటెన్ షెన్
అడ్మిట్
అడ్రస్
అడ్వర్టయిజ్ మెంట్
అపాయింట్ మెంట్
అపెండిసైటిస్
అపోజిషన్ పార్టీ
అప్డేట్
అప్లయ్
అఫీషియల్
అమీబియాసిస్
అయిటమ్స్
అరిజెంటు
అర్జంటు
అర్జీ
అర్జెంటు
అల్మారా
అల్సర్
అసిస్టెంట్ పోలింగు ఆఫీసరు
ఆంటీ
ఆంధ్ర ఆపిల్స్
ఆంధ్ర బార్డర్

ఆక్టరు
ఆటో
ఆపిల్
ఆఫీసు
ఆఫీసు ఇంజనీరు
ఆఫీసు ఇన్ స్పెక్షన్
ఆఫీసులెటరు
ఆఫీసువర్కు
ఆమ్లెట్
ఆయిల్ మిషను
ట్రిప్పులు
ఆరేంజ్ మెంట్సు
ఆర్ట్స్ కాలేజీ
ఆర్డరు
ఆర్థోపెడిక్
ఆల్ కరెక్టు
ఆస్పత్రి
ఇంక్రిమెంట్లు
ఇంగ్లీషు డైలీ పేపర్
ఇంగ్లీషు రైమ్సు
ఇంజక్షన్
ఇంజనీరు
ఇంటరాగేట్
ఇంటర్వెల్
ఇండియాగేట్

ఇండోసుజుకి
ఇంప్లిమెంట్
ఇట్పాల్ రైట్
ఇనిస్టాల్ మెంట్స్
ఇన్ షర్ట్
ఇన్ స్పెక్షన్
ఇన్సర్ట్
ఇపిక్
ఇస్త్రీ
ఈజీచైర్
ఎంక్వయిరీ
ఎంటర్
ఎండోస్కోపు
ఎక్సైజు శాఖ
ఎక్స్ రే
ఎక్స్ పోర్ట్
ఎజుకేషన్ డిపార్టుమెంటు
ఎడ్యుకేషనల్ టూర్
ఎపిసోడ్
ఎమ్మార్వో
ఎమ్మెస్సీ
ఎయిడ్స్
ఎలక్షన్ టెన్షన్
ఎలక్షన్ డ్యూటీ
ఎలక్షన్ మెటీరియల్
ఎలర్జీ
ఎలర్ట్
ఎలిమెంటరీ స్కూల్
ఎవిడెన్సు
ఏజ్ బార్
ఐటెమ్స్
ఐడియా
ఐడెంటిఫికేషన్ పేరెడ్
ఐడోంట్ నో
ఓవర్ హెడ్ ట్యాంకు
కంటిన్యూ
కంట్రోల్
కండక్టర్
కంప్లయింట్
కజిన్
కటింగ్ ప్లేయర్
కటింగ్స్
కన్ ఫ్యూజ్
కన్ సల్ట్
కమీషన్
కరెంటు ఆఫీసు
కరెంటు మీటరు
కరెంటుబిల్లు
కరెంటుమీటరు
కరెక్ట్
కరెట్ టైము
కర్చీఫ్
కలక్షన్స్
కలెకటరు బంగలా

కలెక్టరు
కలెక్షన్ ఫైలు
కవర్
కస్టమర్
కాంటీన్ హాల్
కాంపిటీషన్స్
కాంపౌండు
కానిస్టేబుల్స్
కాన్ఫరెన్సు
కాన్వెంటు
కాన్సర్
కామన్
కామెంట్స్
కారిడార్
కారియర్
కార్డు
కార్పోరేషన్
కాలింగ్ బెల్
కాలేజీ
కాలేజీ లైఫ్
కాసెట్
కిచెన్ రూమ్
కీబోర్డు
కేంటీన్ ప్రొప్రయిటరు
కేంపు
కొలీగ్
కో ఆపరేట్
కోర్టు
కౌంటరు
క్యాండిడేట్
క్యాంపులు
క్యాన్సిల్
క్యాబిన్
క్యారియర్
క్యాషియర్
క్యూ
క్లర్కు
క్లాక్ టవర్ రోడ్డు
క్లాసుమేటు
క్లీనర్
క్వార్టరు
క్వింటాల్
ఖాకీ డ్రెస్
గవర్నమెంటు
గవర్నమెంటు కంట్రాక్టరు
గవర్నమెంట్ ఆస్పత్రి
గాగూల్సు
గారంటీ
గార్డురూమ్
గిల్టీ కాన్షష్ నెస్
గెజిటెడ్ ఆఫీసరు
గ్రాంఫోను
గ్రూప్
చాక్లెట్టు

చార్జీ
చికెన్ రోష్ట్
చిల్డ్రన్ స్పెషలిస్ట్
చెక్ డామ్ లు
చెక్కు పోస్టులు
చైర్మెన్
ఛానల్
ఛాన్సు
ఛార్జ్
ఛాలెంజ్
జడ్జి
జడ్విన్
జనరలైజ్
జనరల్ కంపార్ట్ మెంట్
జనరల్ రీడింగ్
జనరేటర్
జస్ట్ వెయిట్
జాయింట్ కలెక్టరూ
జియాలజీ లెక్చరర్
జిరాఫీ
జూనియర్ అసిస్టెంట్
జైలు డిపార్ట్ మెంటు
జైలు వార్డన్
టంగ్ క్లీనర్
టాక్సులు
టానిక్కులు
టాబ్లెట్లు
టాయిలెట్
టిక్కెట్టు
టిపెన్లు
టిఫిన్
టీచరు
టీపాయ్
టీవీ ఎనౌన్సర్
టీవీ స్టాండూ
టీషర్టు
టూ ఇన్ వన్
టూత్ పేస్టు
టూత్ పౌడర్
టూత్ బ్రష్షు
టెండర్లు
టెక్నిక్
టెన్షన్
టెలిగ్రామ్
టెస్టు
టేప్ రికార్డరు
టేప్ రికార్డర్ కమ్ ట్రాన్సిస్టరు
టేబుల్
టేబుల్ ఫ్యాన్
ట్రైన్షన్
టైపిస్టు
టైపుమిషను
టైమ్
టైమ్ పీస్

టైర్లు
టైలరింగ్
టౌను
ట్యాప్
ట్యూబు
ట్యూబులైటు
ట్యూమర్
ట్యూషన్స్
ట్రంకు పెట్టె
ట్రాక్టర్
ట్రాన్స్ ఫర్
ట్రాన్స్ ఫర్ ఆర్డర్స్
ట్రావెలర్స్
ట్రీట్ మెంట్
ట్రెయిన్
ట్రైయినింగ్
డాకటరు
డాక్టరు
డాక్టరుఫీజు
డాక్టర్ రిపోర్టు
డాక్టర్లు
డిక్టేట్
డిపార్టుమెంటు
డిశ్చార్జి
డిసిప్లీన్
డిస్టర్బ్
డిస్పోజల్స్
డూప్లికేటు కీ
డైనింగ్ టేబులూ
డైనింగ్ హాల్
డైలీ
డైలీ పేపర్
డోంట్ వర్రీ
డోస్ట్ వర్రీ
డోర్
డ్యూటీ
డ్రాప్టింగ్ కెపాసిటీ
డ్రాప్ట్
డ్రాయింగ్ రూము
డ్రిల్లు
డ్రెస్
డ్రైవరు
థర్డ్ క్లాస్ విలన్
థర్మోస్టాట్
థియరీ
థియేటర్
థ్యాంక్స్
థ్యాంక్స్ సార్
నర్సింగ్ హోమ్
నర్సు ట్రైనింగ్
నాన్ వెజ్
నెంబర్లు
నెగ్లెక్ట్
నేటివ్

నైట్ డ్యూటీ వార్డన్
నోటుబుక్కు
న్యూస్ రీడర్
పబ్లిక్ బోర్ వెల్
పర్మిషన్
పర్సనల్ కంప్యూటర్
పర్సనల్ రిజిష్టర్
పర్సనల్ లెటర్
పిక్చర్ ప్యాలెస్
పీడియాట్రిక్
ఫుల్ షర్టు
పెండింగ్ వర్కు
పెట్రోమాక్స్ లైట్లు
పెనాల్టీ
పెన్షన్
పెయింటు
పెరేడ్ గ్రౌండ్
పేజీలు
పేపరు
పేషెంట్
పోర్షన్
పోలీసు కానిస్టేబులు
పోలీస్ ఫండ్
పోస్టింగ్ ఆర్డర్
పోస్ట్ గ్రాడ్యుయేషన్
పౌడర్ టిన్నులు
ప్రపోజల్

ప్రమోషన్
ప్రాక్టీసు
ప్రిపరేషన్
ప్రిస్టేజి
ప్రెసిడెంటు
ప్రైవేటు కాలేజీలు
ప్రైవేటు బస్సు
ప్రైవేట్ క్లినిక్
ప్రోగ్రెస్ రిపోర్టులు
ప్రోలోగ్
ప్లాను
ప్లాస్కు
ప్లాస్టిక్ టీ కప్పులు
ప్లాస్టిక్ బిందె
ప్లీజ్
ప్లేట్లు
ఫస్టు
ఫస్ట్ క్లాసు
ఫాక్టరీ
ఫాక్టరీ సైరన్
ఫార్మాల్టీ
ఫాస్టుసర్వీసు
ఫిజిక్స్ లెక్చరర్
ఫిటింగ్
ఫీలింగ్
ఫైళ్ళు
ఫోజు

ఫ్యాక్టరీ సైరన్
ఫ్రిజ్ మెకానిక్
ఫ్రెండ్
ఫ్లాష్ బ్యాక్
ఫ్లోరింగ్
బర్నింగ్
బస్ ఓనర్
బస్ స్టాండ్
బస్ స్టాప్
బస్టాండు
బస్సు
బస్సుస్టాండు
బాత్ రూమ్
బార్ అండ్ రెస్టారెంట్
బాల్కనీ
బిల్డింగు కాంట్రాక్టు
బిల్లు
బీడీ
బుకింగ్ క్లర్క్
బెటాలియన్
బెడ్ కాఫీ
బెడ్ పేషంటు
బెడ్ రూమ్
బోరింగ్ మిషన్
బోర్డు
బ్యాంకు ఆఫీసరు
బ్యాంకు క్యాషియర్

బ్యాండేజీ
బ్రష్షు
బ్రెడ్డు
బ్రెయిన్
బ్రేక్
బ్రేక్ ఫాస్ట్
బ్రోకరాఫీసు
బ్రౌన్ షూస్
బ్లడ్ కాన్సర్
బ్లడ్ ప్రెషర్
బ్లాకు
బ్లేడు
మటన్ కబాబ్
మటన్ బిర్యానీ
మఫ్లర్
మార్కులు
మార్కెట్టు
మార్జిన్
మిక్సీ
మినరల్సు
మినిస్టరు
మీటరు
మీటింగులు
మునిసిపల్ చైర్మన్
మెకానిక్కు
మెడికల్ ఎగ్జామ్స్
మెడికల్ స్టోరు

మెడిసిన్
మెయింటైన్
మెయిన్ టెయిన్
మెర్క్యూరీ లైట్
మెషిన్లు
మెస్మరైజ్
మేజిస్ట్రేటు
మేల్ వార్డు
మైకు
మైనస్ పాయింట్
మొబైల్ బ్రోతలింగ్
మోటార్ బైక్
మోటార్ మెకానిక్కు
మోటార్లు
మోటార్లు ట్రబులు
మోనో ఏక్షన్
మోస్ట్ ఒబీడియంట్
మ్యాట్నీ
మ్యానర్ లెస్ బ్రూట్స్
మ్యావ్
యస్సార్
యాంకర్
యాక్సిడెంటల్
యాష్ ట్రే
యువార్ రైట్ సార్
యూనిఫాం
యూనిఫామ్

రికమెండేషన్లు
రికమెండ్
రికార్డు
రిక్వేస్టు
రిక్షా
రిజర్వు
రిజర్వుడు కానిస్టేబులు
రిజర్వేషన్
రిజల్ట్స్
రిటైర్మెంటు ఫంక్షన్
రిపేర్
రిపోర్టు
రిఫరెన్సు
రిమోట్ కంట్రోలర్
రిలీఫ్
రివాల్వర్
రిసెప్షనిస్టు
రూఫ్
రూమ్మేటు
రూరల్ ఏరియా
రెగ్యులర్
రెడ్ హాండెడ్
రెఫరెన్సు
రెవిన్యూ
రెవిన్యూ డిపార్టుమెంట్
రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు
రెవెన్యూ ఇన్ స్పెక్టరు

రెవెన్యూశాఖ
రెస్టు
రేజర్
రేడియో
రేషను కార్డులు
రైట్
రైమ్సు
రైలు స్టేషన్
లగేజ్
లాకప్
లాజికల్
లాటరీ
లాడ్జింగు
లారీ
లారీ కాబిన్
లారీ డెకాయిట్ కేసు
లారీటైరు
లారీడ్రైవరు
లావెట్రీ
లాస్ట్ ఛాన్స్
లివర్ ప్రై
లూజ్ మోషన్స్
లెక్చరర్
లెక్చర్
లేడీ డాక్టరు
లోకల్ ట్రైన్
ల్యాండ్ రెవెన్యూ
ల్యాకోడర్మా
వాకింగ్
వాచ్ మేన్
వాషింగ్ మిషను
వీక్లీ
వెంటిలేటర్లు
వెజిటేరియన్ ఫుడ్
వెయిటింగ్ రూమ్
వెరీ డిసిప్లిన్డ్
వెరీగుడ్
వేస్టు
వైరు
వ్యానిటీ బ్యాగ్
శాంక్షన్
శాంపిల్
షట్టర్లు
షర్టు
షాపులు
షామియానాలు
షికార్లు
షోర్సు
సక్సెస్
సజెస్ట్
సపోర్టు
సఫారీడ్రెస్
సబ్ ఇన్ స్పెక్టర్
సబ్జెక్టు

సబ్బు
సబ్సిడీ
సర్కిల్ ఇన్ స్పెక్టర్
సర్టిఫికెట్లు
సర్పంచ్
సర్ఫేస్ బోర్
సర్వరూ
సర్వీసు
సర్వ్
సర్వే ట్రైయినింగ్
సస్పెండ్
సస్పెన్సూ
సింగిల్ టీచర్
సింగిల్ రూమ్స్
సిగరెట్
సిగరెట్ల ప్యాకు
సిగరెట్లు
సినిమాకాలెండర్లు
సినిమాడైరెక్టరు
సినిమాహాల్ పోస్టర్లు
సిన్మా టికెట్టు
సిన్సియర్
సిన్సియారిటీ
సిల్క్ వైర్
సిల్వర్ వైర్
సివిల్ సప్లయిస్
సిస్టు
సీనియర్ అసిస్టెంట్
సీనియారిటీ
సీరియల్స్
సీరియస్
సీరియస్ నెస్
సీరియస్సు
సూట్ కేస్
సూపరిండెంట్
సూపర్ స్పెపాలిటీ
సూపర్నెంటు
సెంచరీలు
సెంట్రీ
సెంట్రీడ్యూటీ
సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్
సెకండ్ క్లాసు
సెకండ్ షో
సెకండ్ హాండ్ మోటార్లు
సెక్రటేరియేట్
సెక్షను సూపర్నెంటు
సెన్సాఫ్ హ్యూమర్
సెప్టిక్ లెట్రిన్
సెమీ కాన్షస్
సెలక్ట్
సెలక్షను
సెలైన్ బాటిల్స్
సెలైన్ వాటర్
సెల్యూట్

సేల్స్ మేన్
సైంటిస్టు
సైకాలజిస్టులు
సైకిలు
సైకిల్ క్యారియర్
సైన్స్ లెక్చరర్
సైరను
సోఫా
స్కానింగ్
స్కూటర్
స్క్రూడ్రైవరు
స్కూల్
స్టయిల్
స్టాండర్డు
స్టాకు పాయింట్లు
స్టాపు
స్టార్టర్
స్టీరింగ్
స్టూడెంట్స్
స్టూలు
స్టెఫినీ టైరు
స్టైయిల్
స్టేటుమెంట్లు
స్టేషన్
స్టోరుడీలరు
స్టౌ
స్ట్రాంగు కాఫీ
స్ట్రిక్ట్ టీచర్
స్పీచ్
స్పెషలిస్టు
స్పెషలైజేషన్
స్పెషల్ కాఫీ
స్మగ్లర్లు
స్మార్ట్
స్మాల్ గ్యాస్ సిలిండరు
స్లిమ్
స్లోగన్స్
స్వీట్ హోమ్
స్వీపరు
హాఫ్ బాటిల్
హాలు
హాస్పిటల్
హిట్లర్
హియర్
హీటరు
హెడ్ ఆఫీసు
హెడ్ కానిస్టేబుల్
హెడ్ క్లర్కులు
హెడ్ క్వార్టర్సు
హెడ్ లైట్లు
హెర్క్యులస్
హెల్ప్
హైస్కూలు
హోటలు

హోటలు ప్రొప్రయిటరు

హోటల్ భోజనంహోటళ్ళు

హోల్ సేల్ డీలర్

హోల్డాన్

హోమ్ వర్క్

హోమ్ సిక్

**హిందూస్థానీ పదాలు**

తాహసీల్దారు

దర్జా

బంగళా

బందు

వకీలు

వాయుదూత్

ఇమానం

కజాన

అయాం

గలాసు

జమీను

ఉషారు

**కన్నడపదాలు**

ఓళిగ

ఉగ్గాని

బీగం

ఎరడు

బ్యాళ్లు

తిట్టును ప్రేరేపించే అంశం కోపం. ప్రతివ్యక్తికి తన నిత్యజీవితంలో ఏదో ఒక సందర్భంలో కోపంరావడం సహజం. ఆ కోపం ఎదుటివారిమీద తిట్టురూపంలో ప్రదర్శింపబడుతుంది. ప్రతి భాషలోనూ తిట్లు ప్రయోగంలో వుంటాయి. తెలుగు భాషలో ఈ తిట్టుకు దూరు, నిందించు, శపించు అనే మాటలు క్రియారూపంలోనూ, నింద, ధూషణ, శాపం అనే మాటలు నామరూపంలోనూ కన్పిస్తున్నాయి. తిట్టుకోవడానికి కారణాలుగా కన్పించే అంశాల్లో తిరస్కారభావం, దుర్భలత, అక్కసు, వంచన, అవహేళన, ఓర్వలేనితనం, అహందెబ్బతినడం, నిరసన... అని చెప్పుకుంటూపోవచ్చు.

తిట్లను ఉపయోగించడానికి స్థాయిభేదం, లింగభేదం, పల్లెపట్టణ ప్రాంతాలు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే భేదంలేదు. నోరున్న ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో ఏదో ఒక సందర్భంలో తిట్టును అస్త్రంగా ప్రయోగిస్తారు. అయితే ఉపయోగించే విధానంలో కొంత తేడా ఉంటుంది. పల్లెవాసులు, నిరక్ష్యరాసులు కొంత ఎక్కువగానూ, పట్టణవాసులు, అక్షరాస్యులు కొంత తక్కువగా ఉపయోగించడం జరుగుతుంది. కోపం వచ్చినప్పుడు తిట్లు తిట్టడానికి ఎవరు అతీతులుకారు. తిట్టవలసిన సందర్భంవస్తే మానమర్యాదల్ని వేటిని లెక్కచేయరు. తిట్లదండకం మొదలెడితే వంశవృక్షాల మూలాలు కదలాల్సిందే. తాతముత్తాతలు దిగిరావాల్సిందే. ఈ మూలాలు ఎదుటిమనిషిని రెచ్చగొట్టి తిట్ల ప్రేరణకు కారణమవుతాయి.

తిట్లను ప్రయోగించడంలో స్త్రీపురుష భేదంలేదు. తిట్లను ప్రయోగించేటప్పుడు వారి వెనకనున్న బంధుత్వ సంబంధాలను నిరసిస్తూ తిట్లను ప్రయోగించడం జరుగుతుంది. అనంతపురం కథా సాహిత్యంలో చోటుచేసుకున్న తిట్లను స్త్రీ సంబంధం, పురుష సంబంధం, ఉభయ సంబంధం అని వింగడించడం జరిగింది. అవి

**I. స్త్రీ సంబంధం:**

ఆడముండలు

కొంపలుముంచేముండా

తప్పుడుముండా

తిరిబేకి దానా

దర్భేసిదానా

దర్భేసిముండ

దీనెమ్మ

దౌర్భాగ్యపు ముండా

నా సవితి

పక్కీరుదానా

బేవార్సిముండా

ముండ

ముండమోపిదానా

ముసలిముండ

యెలివి మొగందానా

లంజముండ

**అసమర్థతని తెలియజేసేవి**

పిరికిలంజ

పిరికిలంజాముండా

**మానవలక్షణ సూచకాలు**

అడుకుతినేముండా

దొంగ నా సవితీ

**లేమి సూచకాలు**

బీదముండా

దరిద్రపుదానా

**II. పురుష సంబంధం:**

ఈనెమ్మ

ఎర్రి నా కొడకల్లారా

కొంపలు ముంచేవాడు

గబ్బు నా కొడుకు

తప్పుడ్నాకొడకా

తిక్కలంజ కొడకా

థూ నీయవ్వ

దరిద్రం నా కొడకల్లారా

నాయాళ్లు

పాపి నా కొడుకు

బడవనాయాళ్ళు

బద్దు నాయళ్ళు

బేవార్సోడా

ముదనష్టపు నా కొడుకులు

ముండమోపి నాకొడుకు

ముండమోపి నాయాలు

ముండమోపి వెధవా

ముండా కొడుకులు

ముష్టి నాయళ్ళు

మూడుగాసులోడు

మోసం నాయళ్ళు

యెదవ నాయాలా

రౌడీ ముండా కొడుకు

లంజా కొడకా

లేకి నా కొడుకు

వానాలి వానెక్క

వానెక్కా

వానెమ్మ

వెధవ నాయాలా

వెధవనాయాండ్లు

సిగ్గూ శరం లేనోళ్ళు

**1. అసమర్థతని తెలియజేసే తిట్లుః**

అవలా నాయండ్లు

ఏగితిలేని నా కొడకల్లారా

తప్పుడు నా కొడుకు

తలమాసిన నా కొడుకులు

తిక్క నా కొడుకు

తిక్కలంజకొడకా

పనికిమాలినోడు

పుట్టగోసి నా కొడుకులు

పెట్టనాయాండ్లు

బడా రాస్కెల్

బద్దు నా కొడుకు

బీదముండా కొడుకులు

ముండమోపినాయాళ్ళు

మొద్దు ముండాకొడుకు

మొద్దు మొహమా

లోపర్ లంజాకొడుకులు

విధవ నాయాలా

**2. లక్షణ సూచకాలు**

దొంగ నా కొడుకు

బజారు రౌడీ నాయాళ్లు

రౌడీ ముండా కొడుకు

**3. జంతుసూచకాలు**

అడ్డగాడిద

కొండముచ్చు మొహమా

కొండముచ్చు వెధవా

గాడిదకొడుకు

దున్నపోతు నా కొడకా

నక్క నాయాలా

ముసంగి వెధవా

**4. మానవ స్వభావ సూచకాలు**

అతికం నాయాళ్ళు

ఎర్రి నా కొడకల్లారా

ఎర్రి నాయలా

జిడ్డు వెధవ

తిక్కనాయలా

దుర్మార్గం నా  బట్టా

దొంగబడవల్లారా

పాపర్నా కొడుకు

పోకిరీ వెధవలు

యెర్రి నా కొడకా

లంచగొండు నాయాండ్

**5. తన్నుతాను తక్కువ చేసుకొని తిట్టుకునేవిః**

ఎదవ జన్మ

నా పిండాక్కూడు

**6. వ్యసన సూచకాలు**

తాగుబోతు నాయాల్లు

తాగుబోతు ముండాకొడుకా

**7. కుల పరంగా**

బోయ నాయాండ్లు

మాదిగ నాయాళ్లు

మాదిగ నా కొడుకులు

**8. అశుద్ధ వస్తువులను ఉపయోగించి తిట్టడం**

గబ్బు నా కొడుకులు

గబ్బు నాయాలు

గలీజు ముండాకొడుకు

**9. పొగరు సూచకాలు**

అతి నాయాండ్లు

అతికం నాయాళ్ళు

దొమ్మపొగరు నాయాండ్లు

దొమ్ముపొగరు నాకొడుకులు

బో నీలుగుడు నాకొడుకులు

**III. ఉభయ సంబంధం**

అడ్డ గాడిద

ఆ నా బట్ట

ఏం రోగమొచ్చింది

కండ్లు మిండ్లు కాన్రాక

కీళ్లు విరిచేస్తా

గాడుదులు కాస్తాండారా

డర్టీ పెలో

దద్దమ్మ

దున్నపోతా

దొంగ బడవలు

నీ మొహం

నోర్మూయ్ భాంచోత్

పిచ్చి మొద్దూ

ఫూల్

బండ మనిసి

బఁద్రెమకలిరిపిత్తాను

బాడ్కావ్

బేవకూఫ్

మంకుపట్టు మనిషి

మదమెక్కి సస్తాండావు

యూజ్ లెస్ ఫెలో

రాస్కెల్

సదువురాని సవటలు

సిగ్గూ శేరం లేనోళ్ళు

**శాపనార్థాలు**

థూ మీ బతుకు జెడా

దుప్పటి కప్పా

దూము తగలా

నీ కడుపు కాలిపోనూ

నీ యాకు సినగా

నీ వంశం పాడుగానూ

పీనిగలేయల్లా

బుడంనాశం అయిపోవల్ల

మీయాకు సినగ

ముండమోయ

మనిషి తనకు వచ్చిన కోపాన్ని అణచుకోవడానికి చక్కని సాధనం తిట్టు. కోపాన్ని తిట్టురూపంలో వ్యక్తపరచడంవల్ల చక్కని ఆరోగ్యం కలుగుతుందని వైద్యశాస్త్రజ్ఞుడు, మనస్తత్వ శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు.

తిట్లు భాషకు పరిపుష్టిని, నిందుదనాన్ని కల్గిస్తాయి. తిట్లను అధ్యయనం చేయడంవల్ల సమాజంలో వాటిస్థానం, సందర్భం, ప్రయోజనాలు, ప్రజల సామాజిక స్థితి, సాంఘిక సంబంధాలు, సాంస్కృతిక విలువలు వెలుగులోకి వస్తాయి.

జాతీయాలు, సామెతలలో చూపిన సంప్రదింపు సంఖ్యలను అకారాది క్రమంలోకూర్చిన ఆకరగ్రంథ సంఖ్యను, పుటసంఖ్యను ఇవ్వడం జరిగింది.

పరిశోధనకు ఆకరాలైన కథా సంపుటాల వివరాలు

1. అనంతం
2. ఇనుప గజ్జెల తల్లి
3. ఇసక
4. ఏకాకి నౌక చప్పుడు
5. గరుడస్తంభం
6. గాజుకళ్ళు
7. చివరి మనుషులు
8. చెవిటి మేఘము
9. జూదం
10. నమ్ముకున్న రాజ్యం
11. పల్లేరు ముళ్లు
12. బందీ
13. మావూరి మహావైద్యగాడు
14. మొగ్గల్జడ
15. వంకరటింకర ఓ!
16. వాలినమబ్బులు
17. వీరగల్లు
18. శేషప్రశ్న
19. సింగమనేని కథలు
20. సినిమా వైరాగ్యం
21. **ఇతరాలు**

**చిలుకూరి దీవెన**

21.1 అదివో.. అల్లదివో అమెరికా!

21.2 అమ్మ ఒడి
21.3 ఆటపట్టు
21.4 చేదుమాత్ర
21.5 మాలతి
21.6 రెండు రూపాయలు
21.7 రేపటి కిరణం
21.8 వాంగ్మూలం
21.9 వామన వృక్షం
21.10 విషమసంధ్య
ఎస్వీ ప్రసాద్(అనంతపురం)
21.11 అతడు ఎయిడ్స్ ను జయిస్తాడు
21.12 ఇంతింతై వటుడింతై
21.13 ఓ హింసాత్మక కార్యక్రమం
21.14 తెల్లమబ్బులు
21.15 పేపరో ఫీలియా
21.16 భోల్లిమంటలు
21.17 లచ్చిమి ఎల్లిపాయె...
21.18 వలయం
21.19 వ్యసనం
21.20 స్వేచ్ఛ

ఇంగ్లీషులో Idiom అనే మాటకు సమానార్థకంగా తెలుగులో జాతీయం అనే మాటను ఉపయోగిస్తున్నాం. తెలుగులో జాతీయాన్ని నుడికారం, చమత్కృతి, గురుతుమాట, జనశ్రుతి, లోకహితోక్తి, ఉక్తి, పలుకుబడి, భాషావైశేషికం, భాషీయం, అని పలుపేర్లతో పిలుస్తున్నారు. జాతీయాల్ని పలువురు పలురీతులుగా నిర్వచించారు.

'ఒక్కొక్క ధాతువు మూలముగానేర్పడు శబ్దానుసారముగానుండి అనేక విధముల భావఛాయలను వ్యక్తీకరించుచుండునవి. ఒక్కొక్క శబ్దమునకు అనేక విధములగు ధాతువులు చేరి అనేక విధములగు భావఛాయలను సూచించునవి జాతీయాలు '[1]

'విడివిడి మాటల కలయికచే, ఆ పదాలకు విడిగాలేని ఒక భావాన్ని స్ఫురింపజేస్తాయి. ఇలా కొన్ని పదాలకలయిక ద్వారా సామూహిక అర్థాన్ని అందించే పదబంధాలను లేక పదసమూహాలను జాతీయం అనవచ్చు. ప్రత్యేకార్థబోధకాలయిన పదాలను కూడా జాతీయం అనవచ్చు '[2]

భాషా వ్యవహారంలో వినియోగించు పదాలకు సహజార్థం, లక్షణార్థం, వ్యంగార్థం ఉంటుంది. వ్యస్తపదాలు కలిసి పదబంధాలుగా మారతాయి. ఇలా మారిన పదబంధాలలో వ్యస్తపదాలకు విడిగా ఉన్న అర్థంపోయి పదబంధంకారణంగా ప్రత్యేకార్థాన్ని సంతరించుకొని విశిష్టరూపాలుగా భాషలో భాగమవుతుంటాయి. వీటినే జాతీయాలు అంటారు.

**జాతీయాలు ఏర్పడే విధానం:**

జాతీయాలు ఆయా ప్రాంత సాంఘిక, సాంస్కృతిక, చారిత్రక, ప్రాకృతిక నేపథ్యం ఆధారంగా ఏర్పడతాయి. ఒక సాంఘిక ఇతివృత్తం ఆధారంగాకానీ, కొంతమంది వ్యక్తుల లేదా వస్తువులకుండే ప్రత్యేక లక్షణాలను వెల్లడించడంద్వారాకానీ ఈ జాతీయాలు ఏర్పడతాయి. ఆయా సమాజాల భాషా సంస్కృతులను ఆచారవ్యవహారాలను ఇవి వెల్లడిస్తాయి. వీటి నేపథ్యం మారినప్పుడు జాతీయాలు తమ స్వరూపాన్ని మార్చుకుంటాయి. ఇవి ప్రధానంగా ఆయా సామాజిక భూమికల ఆధారంగా ఏర్పడినవని చెప్పవచ్చు. ఏదైనా భాషాజాతి సాంస్కృతికంగా అభివృద్ధి చెందినదై ఉంటే ఆ భాషాజాతిలో వీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. అంటే జాతీయాలు సాంఘిక సంబంధాలు కలిగి ఉంటాయని చెప్పవచ్చు. ప్రత్యేక కూర్పుతో కలిపి ప్రయోగించినపుడు భిన్న అర్థాన్ని పొంది ఈ పదాల కూర్పులో ఉన్న వ్యస్త పదాలకున్న అర్థం మాసిపోతుంది.

భౌగోళికం, ప్రాంతీయం, సంస్కృతి, చరిత్ర, సాహిత్యం, జానపద జన జీవనంలోని అనుభవాలనుండి జాతీయాలు పుట్టుకొస్తాయి.

**తెలుగు జాతీయాలు వ్యాప్తి:**

తెలుగు భాషా వ్యవహార ప్రాంతాల వ్యాప్తిని బట్టి జాతీయాల్ని సార్వదేశిక, మాండలిక, ప్రాదేశిక జాతీయాలుగా విభజించవచ్చు. అన్ని రచనల్లోనూ, వ్యవహారంలోనూ ఉపయోగించేవి సార్వదేశిక జాతీయాలు. పత్రికల్లో వీటిని ఎక్కువగా ఉపయోగించడం జరుగుతుంది. మాండలిక జాతీయాలు ఆయా మండలాల్లో వ్యాప్తిలో ఉన్నాయి. మాండలిక కథా, నవలా రచనల్లో వీటిని విలక్షణంగా ఉపయోగించడం జరుగుతుంది. ఇవి ఆయా రచయితల ప్రాంతీయతను తెలియజేస్తాయి. ప్రాదేశిక జాతీయాలు ఒక పరిమిత ప్రాంతానికే పరిమితమై ఉంటాయి. ఒక గ్రామానికి లేదా చుట్టు పక్కల కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితమై ఉంటుంది. ఇవి ఆయా ప్రాంతాలలో లభ్యమయ్యే ప్రకృతి వనరులను, ప్రాదేశికతను తెలియజేస్తాయి.మాండలిక, ప్రాదేశిక జాతీయాలు ఆయా ప్రాంతాల్లోని స్థల, వ్యక్తి, ప్రాంతీయ, గ్రామదేవతలు, నైసర్గిక స్వరూపంను తెలియజేస్తూ ప్రాంతీయతను పట్టి చూపిస్తాయి. ఇవి రచనల్లో, వాడుకలో విరివిగా ఉపయోగించడం వలన అవి సార్వదేశిక జాతీయాలు అవుతాయి. అన్ని ప్రాంతాల వారికి ఇవి అర్థమవుతాయి.

**కథా సాహిత్యంలో జాతీయాలు:**

భాషా వినియోగ కాలంలోని క్రమంలో అనుభవాలనుండి ఏర్పడిన జాతీయాలు ఒకేరూపంతోనూ ఒకే అర్థంతోనూ ఉండవు. భాషా వినియోగ ప్రవాహంలో భాగంగా వినియోగిస్తున్నా జాతీయాల రూపం అర్థం మారినవి కన్పిస్తున్నాయి. అనుభవాలనుండి కొత్త జాతీయాలు పుట్టుకొస్తునే ఉన్నాయి. కొన్ని జాతీయాలు పాతబడి మరుగునపడి పోతుంటాయి. మరికొన్ని కొత్త అర్థాల్ని సంతరించుకుని అలాగే ఉంటాయి. ప్రాంతానికి ప్రాంతానికీ జాతీయాలలో రూపంలోనూ అర్థంలోనూ భిన్నంగా ఉండడం కన్పిస్తుంది. కథా సాహిత్యం ద్వారా ఆయా ప్రాంతాలలో వినియోగంలో ఉన్న జాతీయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇవి ఆయా ప్రాంతీయ సమాజాల నేపథ్యాన్ని తెలియజేస్తున్నాయి. అనంతపురం కథాసాహిత్యంలో లభ్యమైన జాతీయాలను పరిశీలించినపుడు సార్వజనీన జాతీయాలతో పాటుగా ఆ ప్రాంతపు వ్యవహార భాషా వినియోగ శైలిలో ఏర్పడిన జాతీయాలు కన్పిస్తున్నాయి. సార్వజనీన జాతీయాల రూపంలో ప్రాదేశికత కన్పించే జాతీయాలూ, సార్వజనీన అర్థాలలో స్థిరపడిన జాతీయాలకు కొత్త అర్థాలు సంతరించుకున్న రూపాలు ఎక్కువగా కన్పిస్తుండడం విశేషం. అనంతపురం కథా సాహిత్యంలో ప్రయోగించిన జాతీయాలను సేకరించి వాటికి సందర్భోచిత అర్థాన్ని నిర్ణయంచేసి అకారాది క్రమంలో కూర్చడం జరిగింది.

**సూచికలు:**

1. పలుకుబడులు – పదబంధాలు: కోరాడ రామకృష్ణయ్య, పుట. 142

2. తెలుగుజాతీయాలకోశం: మూలె విజయలక్ష్మి, అభిహారికం, పుట-ii

అంగడి ఎండకపొయ్యింది – అంగడి నష్టపోయిందనడం 19.37

అంగలాయకుండా ఉండు –పనులపట్ల ఆశక్తిలేకుండా ఉండు 11.89

అంగలార్చడం –అదేపనిగా విన్పించడం 5.45

అంగలార్చు – అయిష్టతని వ్యక్తపరచు 11.54

అంటించడం - దెబ్బలేయు 15.33

అండపిండ బ్రహ్మాండాల్లో – ఏ ప్రదేశంలోనైనా 1.8

అంతు చూడటం – చివరివరకు విచారించడం 11.36

అందని మానిపండే - సాధ్యపడనిది 4.52

అందర్ని ముంచేయల్ల – అందరిని నాశనం చేయాలి 3.24

అందలం ఎక్కడం – ధరలు పెరగడం 11.114

అందె వేసిన చెయ్యి – సమర్థులు 20.159

అగ్గి కురిపించు - కోపాన్ని ప్రదర్శించు 15.64

అగ్గి కురుస్తాండె – ఎండలు ఎక్కువగా ఉండు 17.107

అగ్గి మీద గుగ్గిలమగు – కోప్పడటం 18.15

అగ్ని గుండంలా మారడం – నిరంతరం గొడవలు జరగడం 18.15

అచేతనమైపోవు – నిశ్చేష్టులగు 5.132

అటకెక్కు – అప్రయోజనమైపోవు 17.39

అటకెక్కు – పని జరగకపోవడం 17.79

అడవిగాసిన వెన్నెల – ఉపయోగ పడనిది 11.136

అడ్డంపడని – మంచాన పడని 5.10

అతలాకుతలమైపోవు - గొడవలు చెలరేగడం 18.29

అతుకు బొతుకులు – సంసారంలో ఎక్కువ తక్కువలు ఉండటం 19.23

అదరగొట్టేయు - భయపెట్టు 4.90

అదవతనం - చేతగానితనం 4.133

అదునుజూసి అందల మెక్కడం – అవకాశాన్ని చేజిక్కించుకోవడం 11.89

అదురు పుట్టించు - భయం కల్గించు 4.19

అధఃపాతాళంలోకి జారిపోవు – అధ్వాన్న స్థితికి జారు 5.11

అన్నం పెట్టే చేతులు – అన్నదాత 18.50

అన్నిటికీ ఆ బగమంతుడే ఉండు - దేవుడే దిక్కు/సాక్షిఅనడం 4.57

అపమృత్యువు పాలగు - చనిపోయాడు 3.98

అప్పుల వూబి – ఎక్కువ అప్పులు 5.51

అరచేతిలో స్వర్గం – ఆశలు రేకెత్తించడం 11.62

అరటిపండొలిచి పెట్టినట్లు – సుగమం చేయడం 20.37

అరణ్య రోదన – వృథా ప్రయాస 16.52

అరికాలి మీద పైకి లేయడం – ఆవేశంతో ఊగిపోవు 11.159

అరికాల్లో మండుతుండు – కోపం రావడం 11.83

అరిసేతిలో సొర్గం – ఆశలు రెకేత్తించడం 11.59

అల్లాడి ఆకులు మేయు – ఇబ్బందులు పడటం 11.60

అశలు అడుగంటినట్లగు – అడియాశలు కావడం 2.34

అస్త్రం ప్రయోగించు – ప్రయోజనం ఆశించడం 19.42

ఆకలి చావులు – రోజువారి జీవనానికి ఇబ్బంది పడటం 11.61

ఆకాశానికెక్కిపాయ – విపరీతంగా ధరలు పెరగడం 3.2

ఆకు అల్లాడలేదు – గాలి వీచడంలేదు 17.107

ఆగమేగాలుమింద – వెంట వెంటనే 17.114

ఆటపట్టించు - తమాషాపడడం 4.52

ఆడుకొను – బాధించడం 11.58

ఆనందం తొణికిసలాడటం - సంతోష స్థితి 4.13

ఆనందతాండవమాడటం - సంతోషపడటం 7.15

ఆయువుపట్టు – బాగా దెబ్బ తగిలే ప్రదేశం 5.23

ఆరాటపడు – ఆశపడటం 11.58

ఇంతెత్తుకు ఎగిరిపడు – కోపంతో అరచు 17.124

ఇక్ష్వాకుల కాలంనాటిది - చాలా ప్రాచీనమైంది 4.90

ఇదిగో బొమ్మ అదిగో బొమ్మ అనడం – ఏమార్చుతుండడం 11.59

ఇరకాటంగా వుండు – కష్టంగా వుంది 2.32

ఇరకాటంలో పడు – సందిగ్ధంలో పడు 11.37

ఇసకేస్తే కిందకి రాలకున్నంత జనాలు – అధిక జనం 3.23

ఈల గరుసుకుని – ఆకలిని అణుచుకుని 17.108

ఈలోకంలోకి వచ్చు – మెలకువ చెందు 2.18

ఉక్కిరిబిక్కిరగు – ఆనందపడు 2.31

ఉక్కు పిడికిలి – బలమైనది 3.33

ఉచ్చులో బిగుసుకుపోవు – అనవసరంగా గొడవల్లో చిక్కుకొను 1.26

ఉడికిపోవు – కోపం తెచ్చుకొను 11.115

ఉడికిపోవు – ప్రతీకార వాంఛ పెంచుకును 1.25

ఉప్పుపాతరవేయు -చంపేయడం 15.37

ఉలకరూ, పలకరు – మాట్లాడకుండా ఉండడం 1.89

ఊడిగం చెయ్యటానికి – సేవ చెయ్యడానికి 1.54

ఊడిపడడం - అప్పుడే రావడం 15.120

ఊబిలో కూరుకుపోవు - ఇబ్బందుల్లో ఇరుక్కున్న 4.24

ఎండగాలి సచ్చు – అలమటించిపోవు 5.48

ఎండమావుల వెంట నీళ్ళ కోసం వెంటపడటం – అనవసర ప్రయాసకు లోనవడం 11.58

ఎండమావులు – ఆశలు అడియాశలు ఎదురవడం 5.6

ఎండమావుల్లో పడవ ప్రయాణం – వృధా ప్రయాస 16.17

ఎగిరి గంతేయు - సంతోషం వ్యక్తం చేయు 4.52

ఎగిరిపోతోంది – ఖర్చు అయిపోవు 19.24

ఎగిసెగిసి పడుతుండు – వెంట వెంట రావడం 5.17

ఎత్తిపొడుచు – నిలబెట్టి ప్రశ్నించు 19.24

ఎనకా ముందు లేనోడు – బంధువులు లేనివాడు 5.5

ఎనుంపోతు మింద వాన కురవడం – స్పందించకపోవడం 3.23

ఎముకల గూళ్ళుగా అయిపోవు - బక్కచిక్కిన 4.70

ఎర చూపడం – ఆశ చూపించడం 17.80

ఏకరువు పెట్టు – సమస్యల్ని వరుసపెట్టి చెప్పడం 19.23

ఏకరువు పెట్టు – పదేపదే చెప్పడం 17.18

ఏట్లో పిసికిన చింతపండు – వృధాకావడం 9.62

ఏసేస్తాండు – హత్య చేయు 5.88

ఒంటికాలి మీద వచ్చు - కోపంతో ఎదురు మాట్లాడు 4.130

ఒక్కఉదటన – గబుక్కున, వెంటనే 2.18

ఒళ్లంతా చెమట్లు పోయు – నిర్లక్ష్యానికి గురగు 3.101

ఒళ్లంతా జెర్రెలు పాకినట్లుండు - కంపరంగా ఉంది 15.35

ఒళ్ళు గగుర్పొడ్చు – భయపడటం 18.29

ఒళ్ళు జలదరించు – భయంవేయు 21.20

కంచె చేనుమేయు - నమ్ముకున్నవాళ్ళే దోచేయడం 3.102

కంటికి రెప్పలా చూసుకొను - జాగ్రత్తగా కాచుకుని ఉండు 4.8

కంటుకట్టు – వ్యతిరేకత పెంచు 17.35

కండ్ల కరువు తీరేతట్ల సూడల్ల – కనులారా చూడాలన్న కోరిక 3.24

కండ్లంత యర్రగ సేస్కోని – ప్రతీకారంతో ఆగ్రహం ప్రదర్శించడం3.22

కండ్లు నెత్తికెక్కుతాండాయి – పొగరెక్కి ప్రవర్తించు 11.17

కందిరీగ తుట్ట – చుట్టివచ్చు ఆపదలు 1.32

కంపరం పుట్టు – అసహ్యం కలిగింది

కంపించిపోవు – చలించిపోవు 3.56

కకావికలు చేయు – బాధ కలిగించింది 2.3

కట్టలు తెంచుకొను– ఉద్రిక్తతకు లోనగు 12.79

కట్టలు తెంచుకొన్న చెరువైపోవు – ఉదృతంగా ఏడ్చు 5.21

కట్టిపడవేయు - ఆకట్టుకొను 4.36

కట్టెలు గాల్లో ఆడడం – కర్రలు విసురుకొని కొట్లాడడం 5.97

కడుపు కట్టుకొని సాకు - తిండి తినీ తినకుండా కష్టాలతో పిల్లల్ని సాకటం 17.62

కడుపు కొట్టినట్టవు – అన్యాయం చేసినట్లగు 1.19

కడుపు చల్లగయింది – సంతోష పడటం 11.53

కడుపు చేతబట్టుకుని - బతుకుతెరువు కోసం వెళ్ళడం 18.49

కడుపు తరుక్కుపోయింది - బాధ కలుగుతుంది 18.49

కడుపు తరుక్కుపోవు – బాధకలుగు 18.20

కడుపు మండిపోవు – చాలా బాధ కలిగింది 5.12

కడుపు సల్లగవు – సంతోషం వేయు 11.42

కడుపుకు అంటదు – అన్యాయం చేయడం మంచిదికాదు 13.10

కడుపుగ్గాని కూతలు ఎందుకు – ఉపయోగంలేని మాటలేల అనడం 20.51

కడుపునంటల్ల – చాలినంతగా ఉండాలి 11.89

కడుపుమంట – కోపం 5.42

కడుపుమిందనే తన్నిపాయ –జీవనం లేకుండా చేయడం 5.23

కడుపులు మండిపోవు – కోపం రావడం 3.23

కడుపులో అగ్గి పడినట్లు – విపరీతమైన కోపంతో అరవడం 17.116

కడుపులో చల్ల కదలకుండ – హాయిగా జీవించడం 3.86

కడుపులో చెయి పెట్టి తిప్పినట్టగు – మనస్సు వికలమగు 11.48

కడుపులో దేవినట్లగు – బాధ కలగటం 3.24

కడుపులో నిప్పులు పోసినట్లుండు – అధికాధికమైన బాధ 3.49

కడుపులో సంగటమగు – బాధ కలుగు 2.117

కడుపులోని సల్ల కదలకుండ – ఏ ఇబ్బందిలేకుండ 3.23

కడుప్మీద గొట్టడం – కష్టార్జితాన్ని పీకేసుకోడం 11.2

కత్తి మీద సామే - భయంతో కూడుకున్న పని 15.65

కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు – ధైర్యంలేదు 5.41

కదంతొక్కించు - వేగంగా కదపడం 4.113

కదనుతొక్కించు - రాయడానికి సమాయత్తమగు 4.113

కనుకొలకుల్లో నీళ్ళు సుళ్ళు తిరుగు - దుఃఖం కలగడం 12.71

కనుగుడ్లు గిర్రున తిరిగాయి – మైకం కమ్మడం 3.74

కన్ను పొడుచుకున్నా కానరాకుండు - చీకటి కమ్ముకుని ఉండు 4.89

కన్నుల్లో కాయలుకాయు - ఎదురు చూడటం 4.18

కబంధ హస్తాలలో ఇరుక్కోవడం – బందీఅయి ఉండు 3.61

కయ్యానికి కాలు దువ్వడం - గొడవకు సిద్ధమవ్వడం 21.20

కరకరలాడుతూండు – తీవ్రంగా ఉంది 5.76

కరిగినీరైపోవు – దయార్థంగా మారు 3.36

కరువులో అదిక మాసమన్నట్లు – నష్టాల్లో ఉన్నప్పుడు వచ్చేఅదనపు ఖర్చులు 11.1

కర్పూరం మాదిరి కరిగిపోవు – వృథా అయిపోవడం 11.102

కలవర పెట్టు –  ఆలోచింప చేయు 19.34

కల్లో జేజమ్మ కనిపించడం – చితకబాదడం 4.65

కళ్లు కాయలు కాచు – ఎదురు చూడు 3.36

కళ్లు చెమ్మగిల్లాయి – ఆనంద బాష్పాలు కార్చడం 11.53

కళ్లు మూయు   -  చనిపోవు 3.98

కళ్ళ ముందు మెదలడం –  గుర్తుకు రావడం 1.32

కళ్ళల్లో నీల్లు తిరుగు – ఏడుపువచ్చు 2.30

కళ్ళల్లో నీళ్లునిండు – దుఃఖం కలుగు 20.37

కళ్ళు ఎర్రబడు – కోపోద్రిక్తుడగు 1.6

కళ్ళు తళుక్కుమను – కళ్ళతో ఆనందం వ్యక్తం చేయడం 6.65

కళ్ళుమూయు – చనిపోయింది 5.79

కసి తీర్చుకొను   - ప్రతీకారం తీర్చుకొను 4.95

కాగల కార్యం గంధర్వులు తీర్చు – జరగాల్సినది జరుగుతుంది 15.20

కాటికి కాళ్ళు సాచుకున్న – అవసానదశలోఉన్న 17.56

కాటువేయు – ఆపదలోకి నెట్టు 1.32

కాపురం వెలగబెట్టడం – సంసారం చేయడం 19.49

కారాలు మిరియాలు నూరడం – కోపంతో తిట్టటం 5.99

కాలం తీరిపోవు – చనిపోయాడు 10.54

కాలదన్నుకొను – వదులుకుంటారు  11.128

కాలబడి పోవు – చేతికి అందకపోవు 11.79

కాలికి బలపంగట్టుకోని తిరగడం   - ఒకఅవసరంకోసంచాలాచోట్లఅదేపనిగాతిరగడం 3.63

కాలుకాలిన పిల్లి –  అక్కడక్కడే తిరగడం  17.65

కాలుతూ కాలుతూ నిలుచుండిపోవు – ఆవేశంతో ఊగిపోవు 19.18

కాలునిలవలేదు – ఒకదగ్గర ఉండలేకపోవు 3.112

కాళ్ల కింద భూమి పగులుతుండు – అస్థిత్వం కోల్పోతుండు 7.30

కాళ్లకు బలపం కట్టుకోవడం   - అధికంగా తిరగడం 3.112

కాళ్లకు బుద్ధి చెప్పు -  పరుగులెత్తారు 3.116

కాళ్లకు మడుగులొత్తు – అనుసరించడం 11.159
కాళ్లు అరిగిపోవు - ఒకే పనికోసం పదేపదే తిరగడం 4.117
కాళ్ళను వాటేసుకోవడం – ప్రేమతో దగ్గరకు రావడం 19.64
కాళ్ళీడుస్తూ – బాధపడుతూ 5.115
కాళ్ళు ఒణుకు – భయంవేసింది 17.13
కాళ్ళు కాలిన పిల్లి – ఆందోళనతో ఏమి తోచక అటు ఇటు తిరగడం 11.105
కాళ్ళు విరిచేసినట్లుండు – ప్రయాణాలు లేకుండా చేయు 17.39
కాళ్ళుకాలిన పులి - ఆందోళనతో తిరగడం 15.121
కాళ్ళూ జేతులూ సల్లగయిపోవు - నిర్జీవమగు 12.30
కిందా పైన అయిపోవు – పాలుపోని స్థితిలో ఉండు 2.36
కిందాపైనా అయిపోవడం – ఆనందపడటం 6.28
కీడును శంకించడం – జరగరానిదేదో జరగనుందని భావించడం 1.13
కుంటిసాకులు – పని చేయక సాకుమాటలు చెప్పడం 5.85
కుండపగలగొట్టినట్లు - ఖచ్చితంగా చెప్పడం 4.125
కుక్కలు చించిన విస్తరి – చిందరవందర 11.33
కుడుములు కట్టినట్టుగా ఉండు – వాచిపోయి ఉండు 1.94
కుతకుత ఉడికిపాయ - ఆవేశం చెందడం 21.17
కుతికల మీదికొచ్చి కూకుండు – అప్పు చెల్లించమని నిర్బంధించు 19.42
కుత్తుక కత్తిరించు - సంబంధాలు తెంచేస్తున్నాడు 3.102
కుప్పకూలిపోవు – నేలబడి చనిపోవు 10.61
కుమ్ముతారు - ఎదురుతిరగడం 4.12
కుళ్ళిపోయాడు – అవమాన భారంతో కుంగిపోవడం 11.34
కూటికి కటకట పడిపోతా వుండు: అలమటిస్తూ ఉండు 4.57
కూరుకుపోవు – కష్టాల్లో ఇరుక్కొను 1.43
కూలబడి వుండు – కూర్చోని వున్నారు 1.89
కూలబడిపోవు – ఉసూరుమంటూ కూర్చోవడం 1.23
కూలబడు - చతికిల బడు 4.15

కూల్చేటట్లుండు – నాశనంచేసే విధంగా ఉండు 17.77
కొండంత పెరిగిపోవు – అధికమగు 1.17
కొండతో ఢీ కొట్టడం – పెద్ద వాళ్ళతో గొడవపడటం 17.47
కొంప మునుగు - ఉన్న స్థితికి అనర్థం జరగడం 4.21
కొంపకు మూడు వాకిండ్లు – కుటుంబం విడిపోవడం 4.133
కొంపనుముంచి పోవు – నాశనం చేయడం 5.11
కొంపముంచేట్టుండు - కష్టం తెచ్చిపెట్టడం 15.79
కొంపలు ముంచు – నష్టపరచడం 11.47
కొట్టవచ్చినట్లు - స్పష్టంగా 4.13
కొట్టి పారేయు – తేల్చి చెప్పడం 19.55
కొట్టిచ్చినట్లు కనిపించు – స్పష్టంగా కనిపించింది 1.20
కొత్త పెండ్లి కొడుకు రొంటాలకు పొయ్యొచ్చినంత సేపు –అతి తక్కువ సమయం 11.42
కొనగోటితో కూడ తాకకపోవు - ముట్టుకోరు 15.33
కొనబోతే కొరివి – ధర ఎక్కువ 16.15
కొమ్ముకాయటం – అనుకూలంగా ఉండు 11.165
కొమ్ములు మొలిసి గింగురుమను - ఎదురుతిరిగి మాట్లాడు 4.12
కొమ్ములు మొలుసుః పొగరెక్కు 4.12
కొరడాతో చెళ్ళుమని కొట్టినట్టు - అవమానించినట్లు 4.28
కొరివితో తల గోక్కోవడం – కోరి కష్టాలు తెచ్చుకోవడం 11.54
కొరుకుడు పడకపోవు - అర్థంకాకపోవడం 12.46
కొల్లగొట్టేయు - తనవైపు ఆకర్షించుకోవడం 12.50
కొల్లబడిపాయ – రాకపోవడం 3.2
కోంద్రలేస్తా వుండు – ఆలోచనా ప్రణాళికలేయు 10.1
కోపం కట్టలు తెంచుకొను – ఆవేశం చెందు 2.14
కోపం నషాళానికి ఎక్కు - కోపం ఎక్కువగు 4.131
క్రుంగిపోవు – అధైర్యత నొందు 1.32
ఖననానికి లేవనెత్తిన శవంలా – నిర్జీవిలా 3.83

ఖాతరు చేయలేదు  -  లెక్కచేయలేదు 4.1

గంగలో కలిసిపోతుంది –పరువు ప్రతిష్టతలకు భంగం కలుగు 11.49

గంతకు తగిన బొంత – తగిన జోడి 11.55

గగనంగా వుండు – సాధ్యమయ్యేదిలేదు 1.29

గగనమయితాది – కష్టమవుతుంది 11.54

గట్టుకులాగడం  -  ఆదుకోవడం 4.24

గట్టున పడేయు – రక్షణ కోరడం 1.40

గడ్డిపోచ విలువ – తక్కువగా భావించడం 18.69

గద్దల్లా తన్నుకుపోవు – ఉన్నపళంగా లాక్కెళ్లడం 3.57

గాడిదతంతే లబలబలాడే వయసు – యుక్తవయసు 13.3

గాడిలో పడు – ఆదరువు దొరకడం 17.78

గాడు బట్టిన పని – అనవసర చర్య 11.68

గాయపడిన గొంతు – అవమానం పాలై పూడుకుపోయిన గొంతు 5.103

గాలి ఎలా వీస్తే అలా – అవకాశాన్ని ఉపయోగించుకోవడం  5.85

గాలికి తిరిగేవాడు – పనీపాట లేకుండ ఉండటం 5.28

గింగర్లు కొట్టడం  - పదే పదే జ్ఞప్తికి రావడం 7.7

గింగురుమను – పదే పదే విన్పిస్తుండు 17.30

గిలగిల కొట్టుకొను – ప్రాణాపాయ స్థితి 20.190

గీత మారిపోవు – దశ తిరగడం 3.10

గుండె ఉబ్బిపోవు  -  సంతోషం వేయు 15.85

గుండె ఎగసిపడు – దుఃఖపడుతుండు 2.31

గుండె కంపించు – బాధకలిగింది 17.13

గుండె కరగటం – జాలి చెందు 19.64

గుండె కలుక్కుమను – బాధ కలుగుతుంది 16.13

గుండె కొండంత బరువగు – దుఃఖంతో నిండుకొను 3.26

గుండె గుబగుబలాడు –  ఆందోళన చెందు 19.60

గుండె చల్లబడు – ఉద్వేగానికి గురవు 19.61

గుండె చెరువైపోవు – బాధతో విలవిలలాడు 18.19
గుండె దడదడలాడు – భయం వేయు 7.10
గుండె పిండినట్లగు – బాధ కలిగింది 21.17
గుండె బరువగు – బాధ కలుగుతుంది 3.26
గుండె బరువెక్కు – బాధకు గురియగు 11.98
గుండెకాయ నీరయిపోవు -బేజారగు 4.57
గుండెకు తడి అగు - ఆర్ద్రతగలగటం 4.19
గుండెకోత – బాధ 18.67
గుండె గుభేలుమను – భయం కలుగు 2.66
గుండెనిబ్బరం– ధైర్యం తెచ్చుకును 11.49
గుండెనీరయిపోవు – బాధ కలగడం 11.102
గుండెను తొలిచేయు - ఒకే విషయం పదేపదే ఆలోచనలోకిరావడం 4.5
గుండెను పిండు – ఆవేదన చెందు 6.90
గుండెను రాయి చేసుకును – ధైర్యం తెచ్చుకోవడం 18.20
గుండెలు అవిసిపోవు – బాధ పడుతుండు 2.124
గుండెలు గుబగుబలాడు - భయం చెందు 4.106
గుండెలు జారిపోవు – జాలిగలుగు 5.21
గుండెలు పగిలిపోవు - భయపడిపోవడం 15.81
గుండెలో గుచ్చుకోసాగాయి – బాధించడం 11.34
గుండెలో రాయి పడ్డట్టగు – బాధ్యత గుర్తురావడంతో భయంవేయడం 16.1
గుండెలో రాయిపడటం – గుబులు పుట్టు 3.77
గుండెల్ని అరిచేతుల్లో పెట్టుకొను - భయంతో జీవించడం 18.29
గుండెల్ని ఎగదన్నడం – నొచ్చుకొను 19.18
గుండెల్ని చీల్చివేయు – మనసును కలచివేయు 10.108
గుండెల్లో కళుక్కుమను – బాధ కలుగు 7.33
గుండెల్లో పిండినట్లగు – బాధ కలుగు 3.33
గుండెల్లో రాయిపడు – భయం వేయు 5.95

గుచ్చుకొంటుండు– బాధిస్తుండు 5.113
గుటుక్కుమనడం – చనిపోవడం 20.190
గుడ్డిలో మెల్ల – కొంతలో కొంత మేలుజరగడం 11.87
గుడ్డెద్దు ఉలవచేన్లో పడు – విచ్చలవిడిగా తిరుగు 12.47
గుడ్లు ఎల్లబెట్టి చెప్పు – నిజమా! అన్నట్లు ఆశ్చర్యపోవడం 17.114
గుడ్లు మిటకరించడం -ఆందోళన చెందడం 4.15
గువ్వల్లా కూచును – ఒదిగొదిగి భయంతో ప్రవర్తించు 5.44
గొంతు జీరబోవు – నోటిమాట రాకుండా పోయింది 2. 13
గొంతు పూడుకుపోవు - మాట పెగలక పోవు 12.71
గొంతు పెగల్లేదు - సమధానం చెప్పడానికి మాటరాకపోవడం 4.8
గొంతు బిగుసుకుపోతూ వుండు – దాహం వేస్తుండు 5.76
గొంతు బొంగురుపోవు – బాధతో నోటమాట రాకపోవు 2.30
గొంతుచించుకొని అరవడం – గట్టిగా మాట్లాడటం 6.97
గొంతుపూడకపోవు – మాట రాకుండ పోయింది 17.54
గొంతుపూడుకుపోయింది - బాధతో మాటలు రాకపోవడం 4.130
గొంతులు పలికాయి – అందరూ ఒకే అభిప్రాయం వ్యక్తం చేయడం 20.54
గొంతులో ఏదో అడ్డుపడ్డట్లు - తెలియని స్థితి 4.15
గొంతులో పచ్చివెలక్కాయ - ఏం చేయాలో తెలియకపోవడం 15.75
గొంతులో రాయి పడటం– మాటరాకపోవడం 17.110
గొడ్డు కష్టం – శక్తికిమించి పనిచేయడం 5.51
గొడ్డులాగా పడి మూలగడం – శరీరం సహకరించని అనారోగ్య స్థితి 5.12
గొల్లుమను – ఏడ్వడం 20.39
గోడంతా వెళ్లబోసుకొను – మనసులోని బాధను బయటపెట్టు 1.95
గోడాడుతాండు – గొడవ చేయు 5.13
గోడేడతాండు – బాధను బయటికి చెప్పడం 17.63
గోరంతల్ని కొండంతలు చేసి చెప్పు – చిన్న విషయాన్ని పెద్దవి చేసి మాట్లాడు 20.202
గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడం – పనిలేకుండా ఉండటం 17.79

గోళ్ళు గిల్లుకోవడం – పని లేకుండా ఉండటం 17.33

చంకలు గుద్దుకొను - ఉత్సాహం ప్రదర్శించడం 3.102

చక్రం తిప్పడం – మొత్తం వ్యవహారం ఒకరే నడపడం 17.47

చప్పగగు – ఆశను కోల్పోవడం 11.63

చమటలు పట్టు – భయం కలుగు 21.15

చల్లగా జారుకొను – మరణించు 5.13

చింతా క్రాంతుడగు – బాధతో ఆలోచించడం 11.69

చిచ్చుపెట్టు – మనసును గాయపరిచారు 5.22

చిటపటలాడటం – కోపాన్ని ప్రదర్శించడం 20.188

చితికిపోవు – నష్టపోవడం 17.33

చిదిమి దీపం పెట్టుకొను – చాలా అందంగా ఉండటం 5.3

చిన్నబుచ్చుకును: అవమానంగా భావించు 15.41

చిర్రుబుర్రులాడు– ఏదో ఒకటి అనడం 17.16

చీదర కలుగు – అసహ్యం కలగడం 17.77

చీమకుట్టినట్టయినా లేదాయె - ఏమాత్రం పట్టించుకోక పోవడం 15.36

చుక్కెదురగు – నష్టం కలుగు 18.50

చూపు సారించు - దృష్టి పెట్టు 4.12

చూరుపట్టుకొని వేలాడు – ఆధారపడి జీవించడం 18.69

చెంపలేసుకోవల్ల – చేసిన తప్పును సరిదిద్దుకోవడం 17.25

చెక్రం చేతుల్లో వుండు – అధికారం కలిగి వుండు 5.112

చెట్టంత ఏదిగినవాడు – పెద్దవాడు అయినాడుకదా అనడం 2.36

చెట్లకు కాస్తున్నయా - తేరకు రావనడం 17.124

చెమటలు పట్టు – ఆందోళన చెందడం 2. 13

చెమట్లు పోయు – విపరీతమయిన భయం కలుగు 11.100

చెమ్డాలు వలిచేయు – కొట్టడం 20.192

చెలిమిలో నీరు – తీరేకొద్దీ కొత్తవి పుట్టుకరావడం 19.40

చెవికోసుకోను – ఆసక్తి కనబరచు 3.56

చెవినవేయు – చెప్పడం 1.68
చెవిలో ఇల్లు కట్టుకుని పోరు – ఒక విషయాన్ని పదే పదే చెప్పడం 17.33
చెవిలోకి యేసుకోకుండా వుండు – విన్పించుకోకుండాఉండడం 16.1
చెవుకోసిన మేక మాదిరి – బాధతో విలవిల్లాడు 7.53
చెవులు కొరుక్కొను – ఒకరితో ఒకరు రహస్యంగా సంప్రదించుకోవడం 3.76
చెవులు కొరుక్కోవడం – రహస్యంగా మట్లాడు 6.93
చెవులు చిల్లులు పడటం – ఎక్కువ శబ్దం రావటం 19.60
చెవులు జాలేసుకోని – చేసేది ఏమిలేక నిరాశతో వెనుతిరగడం 11.72
చేతిలో డబ్బు ఆడటం – డబ్బులు ఉండడం 1.29
చేతులు కట్టేసినట్టు – ఏమీ చేయలేకపోవు 2.36
చేతులు కలుపు -కుమ్మక్కగు 4.62
చేతులు పిసుక్కొను – చేసిన తప్పిదాన్ని సరిచేసుకోలేని స్థితి 3.76
చేతులు వెల్లకిల సాచు – సాధ్యంకాదనడం 11.93
చేయి అందించడం -సహాయ పడడం 4.24
చేయి దాటిపోకముందే – ఇతరులకు తెలియకముందే 10.35
చేయీ చేయీ కలవడం – ఒకరికొకరు సహాయం చేసుకోవడం 5.97
చొంగలు కార్చడం -లభ్యంకానిదానికై ఆశపడడం 4.97
జలదరించు – భయంతో వణికిపోవడం 1.36
జీర్ణించుకోలేకపోవడం – మరచిపోలేకపోవడం 2.31
జీవితాన్ని చాలించుకొను – ఆత్మహత్య చేసుకుని చనిపోవు 10.46
జుట్టు పీక్కొను – రకరకాల ఆలోచనలు చేయడం 3.76
డబ్బుతో ముడిపడిపోవు – డబ్బుతోనే పనులన్నీనడవటం 1.30
డొంక తిరుగుడు వ్యవహారం– అడ్డదిడ్డమైన మాటలు 19.50
తడిసి మోపెడగు – అధికాధికమగు 18.50
తన్నుకు పోతుండు – బలవంతంగా తీసుకెళుతుండు 5.26
తపస్సులా చేయు – నిరంతరం పనులకే కాలం వెచ్చించేవాడు 1.29
తల కొట్టేసినట్టగు - అసహ్యం అన్పించు 15.41

తలకాయలు యాలాడేస్తా వుండు – వాడిపోతున్నాయి 3.1

తలకాయలెగరగొడుతున్నారు – హత్యలుచేయడం 5.87

తలకు మించిన బరువగు – అధికంగా ఖర్చగు 1.94

తలకుమించి బారం – అనుకున్న దానికన్న ఎక్కువ ఖర్చగు 11.46

తలకెక్కటం లేదు – అర్థం చేసుకునే స్థితిలో లేకపోవడం 1.50

తలకొట్టేసినట్లుండు – అవమాన భారంగా ఉండటం 5.23

తలదన్నే వాడు – అంతకు మించినవాడు 18.24

తలదాచుకొను – ఆశ్రయం పొందు 5.44

తలపానం తోక్కొచ్చింది – చాలా కష్టమయింది 11.17

తలమునకలవుతుండు – ఆనందాతిశయం చెందు 19.56

తలలువేలాడేయు – వాడిపోవు 3.55

తలలో.... తళుక్కుమని మెరియు -కొత్త ఆలోచన పుట్టు 4.21

తలవాల్చేయు – నిద్రపోవు 5.115

తలవేలాడేయు -చనిపోవడం 4.9

తలెత్తుకోని తిరగలాకుండైంది – పరువుగా బతకలేని స్థితి 5.6

తల్లో జేజమ్మ కనిపించడం – చితకబాదడం 4.65

తల్లోపురుగులా తొలుచు -అదే భావన అందరిలో కలుగు 15.114

తాండవం చేస్తున్న – అలమటింపచేస్తున్న 2.31

తాండవమాడటం -అధికంగా ఉండటం 3.88

తాడు చాలకొచ్చింది – సరిపోలేదు 1.50

తారకమంటుతుండు – ధర ఎక్కువగా నిర్ణయించడం 11.88

తారాస్థాయికి చేరుకుంది – అధికమవడం 1.12

తాళం వేయు – సమర్థించు 20.156

తిక్కతిక్క మాటలు మాట్లాడు -సమయ సంబంధంలేని మాటలు 15.41

తినమరిగిన పశువులు – లంచానికి అలవాటు పడిన మనిషి 11.64

తిరగదోడటం – గతించిన విషయాలను గుర్తు చేసుకోవడం 1.1

తుంగలో తొక్కడం - అణచివేయు 7.14

తుంచేసుకొను - వదులుకొను 4.26
తెగనరికేయడం – నరికి చంపేయడం 5.88
తేటతెల్లమైపోవు – స్పష్టమగు 1.9
తేలిక చేయబోవు – సర్దిచెప్పబోవు 19.50
తేళ్లు పారాడినట్లగు – అసహ్యం కలుగు 10.32
తొంగి సూసింటేగీనా – పట్టించుకోకపోవడం 5.51
తొల్చివేయు – దిగులుతో బాధపడు 1.53
తోక్కోసిన కుక్కమాదిరి –బాధతో విలవిల్లాడుతూ అరవడం 7.53
తోజే తోజు – సందడే సందడి 11.94
దయ్యమై పట్టుకోండు – వదలక ఉండు 5.78
దాడిజరుపు - ఒక్కసారిగా అందరూ ఒకే భావనతో కలసి ప్రవర్తించు చర్య 4.10
దావానలం మాదిరి వ్యాపించు – అతివేగంగా వ్యాప్తిచెందు 11.104
దిక్కులు చూడు – ఏమీ పాలుపోని స్థితి 19.62
దిక్కులేనోల్లు – అనాథలు 20.56
దిగమింగతా ఉండు – అధికంగా వసూలు చేయడం 3.5
దిగమింగు – తన సొంతానికి ఇతరుల డబ్బు వాడేసుకోవడం 17.98
దిమ్మె తిరిగిపోవు – భ్రమించిపోవు 1.6
దుడ్లు చెట్లకు కాసినాయా? - డబ్బులు ఉచితంగా లభిచడంలేదనడం 11.91
దుమ్మెత్తి పోయు – తిట్టడం 11.99
దుయ్యబట్టు – విమర్శించు 10.30
దెప్పడం – ప్రత్యేకించి తక్కువ చేసి మాట్లాడటం 19.28
దెప్పిపొడవటం – అపహాస్యం చేయడం 19.48
దెబ్బతిను – నష్టపోవడం 17.21
దెబ్బతీయు – ప్రతీకారం తీర్చుకోవడం 19.34
దెయ్యం పూనడం - స్థితి తప్పి ప్రవర్తించడం 4.1
దేశాలు పట్టిపాయా – ఊరు వదిలి వెళ్ళిపోవడం 5.13
దొంగ చూపులు - అనవసర నిఘా 4.35

దొమ్మకాయలులేవు - ధైర్యంలేదు 4.130
దోబూచులాడటం – ప్రతిఫలిస్తుందు 1.30
ధారపోయు – వెచ్చించడం 19.29
నంగి వేషాలు - నిజస్థితికి వ్యతిరేక ప్రవర్తన 4.35
నంజుకుతినడం – బాధపెట్టడం 5.107
నందిని పందిని చేయు – తారుమారుచేయు 19.6
నక్క వినయాలుః అసంబద్ధ ప్రవర్తన 4.35
నక్షత్రకుల్లా దాపురించు – చుట్టుచేరడం 3.57
నడక కుంటుపడు – ఆటంకం కలుగు 19.17
నడుం ఎత్తకుండా చేయు – తీరికలేకుండా శ్రమించు 19.14
నడుంవొంచు –శ్రమ పడసాగు 5.52
నడ్డి విరిగిపోవు – పెను భారమగు 1.62
నన్నాడిపోసుకొను – చెడుగా విమర్శించుకోవడం 19.27
నములుకు తిను – విసిగించడం 7.9
నరాలన్నీ బిగుసుకుపోవు – కోపం రావడం 11.72
నలుగురితోపాటు నారాయణ – అందరితో పాటు 3.38
నల్లపూసను వెదికినట్లు – కన్పించనిదానికై వెదుకులాడడం 3.112
నవ్వులపాలు కావలసి వచ్చు – పరువు పోతుందనడం 3.81
నవ్వులపాలు కాలేదు – అవమాన పడడం లేదు 11.96
నషాళానికి ఎక్కు - ఆగ్రహం వెళ్లగక్కు 4.132
నా సేతుల్తో నా కండ్లే పొడిపించు –తన వల్ల తనకే అన్యాయం జరగేట్లు చేయడం 3.66
నాభి నుండి తన్నుకొచ్చు – ఆవేశంపుట్టు 1.14
నాలిక వెళ్ళబెట్టుకోని చూడు -ఆబగా చూడు 4.97
నాలుక కరచుకొను – తొందరపడి అనరాని మాట అనేశామనుకోవడం 19.55
నాలుక తడారిపోవు – భయంతో నోటిమాట రాకపోవడం 21.20
నాలుక పిడుచుకట్టుకుపోవు – అధైర్య పడిపోవు 3.83
నాలుకలు కరుచుకొను – తప్పిదం గుర్తించడం 3.76

నాలుగురాళ్ళు – డబ్బులు 2.34
నిండైన విగ్రహం – తీరైన ఒళ్లు 5.3
నిక్కుతూ నీల్గుతూ – చాలా సావధానంగా రావడం 11.92
నిగ్గుదేలాడు – అనుభవం గడించాడు 19.38
నిట్టూరుస్తున్నట్టుగా ఉండు – మనుష్య సంచారం లేకుండు 1.20
నిద్రపోతున్న అగ్నిపర్వతం – భయంకరమైన గతం 6.71
నిప్పుల కుంపటిగా మార్చడం –ఒకరితో ఒకరికి పడనీకుండా గొడవలు పెట్టడం 1.10
నిప్పుల మీద నడక -వేగంగా నడవడం 15.64
నిప్పులు కురిపించు – కోపాన్ని ప్రదర్శించు 6.67
నిప్పులు చెరగడం – పోటాపోటీగా విమర్శలు 3.78
నిప్పులు చెరుగు -కోపాన్ని ప్రదర్శించు15.64
నిప్పులు పోయు – తీవ్రమైన కష్టాలకు గురిచేయడం 11.61
నిప్పులు పోసుకును – అనర్థం కలిగించుకొను 11.136
నిప్పులుకక్కు – ఆవేశ పడు 5.103
నిప్పులే మింగుతుండు -ఇతరుల్నిబాధ పెట్టు ప్రవర్తన కలిగి ఉండు 15.64
నిమ్మకు నీరెత్తినట్టు -తనకేమీ పట్టనట్లుండు 4.105
నిలువునా నీరై పోవు – దిగాలుపడు 19.25
నిలువునా ముంచుతుండు -ఎదగనీకుండా చేయు 4.133
నిలువునా ముంచుతుండు - పూర్తిగా నష్టపరచడం 4.133
నీటి మీది బుడగ – తాత్కలికమైనది 11.137
నీరసపడిపోవు – ఉత్సాహం చూపకపోవడం 1.88
నీరుగారిపోవు – అడియాశలుకావడం 11.57
నీరుగారిపోవు – క్రియాశీలత కోల్పోవడం 1.11
నీరుగారిపోవు - నిరుత్సాహ పడు 4.20
నీల్గుతాండు – ఎక్కువగా మాట్లాడుతున్నాడు 5.88
నీళ్లు నమలడం – దిగాలుగా ఆలోచనలో పడటం 11.117
నీళ్లు సుళ్లు తిరగసాగు – దుఃఖం కలగడం 2.114

నీళ్ళకు కటకటవుండు – నీళ్ళ కరువు తీరుననడం 19.60
నీళ్ళు నములు – సమాధానం చెప్పలేని పరిస్థితి 11.92
నూకలు పుట్టవు – తిండి కూడా దొరకదు 1.72
నూరు బొక్కలు – అనేక అగచాట్లు 19.44
నెత్తి మీద తువ్వాలు వేసుకొను – నష్టాన్ని అంగీకరించు చర్య 19.62
నెత్తి మీద బండలు మోయటమా! – కష్టమైన పనికాదు అనడం 1.77
నెత్తి మీద బరువు దిగి – భారం తగ్గి 20.152
నెత్తిన గుడ్డ యేసుకోవడం – నష్టపోవడం 11.89
నెత్తిన నోరు పెట్టుకుని అరవడం – ఒక విషయాన్ని పదే పదే గట్టిగా చెప్పడం 17.14
నెత్తిన పిడుగుపడినట్లు – పెను భారమగు 3.52
నెత్తినోరూ బాదుకొను – పదే పదే చెప్తుంది 1.74
నెత్తిమింద వేయు – బారంమోపు 5.112
నెత్తీ నోరూ మొత్తుగొని జెప్పు: పదే పదే వివరించి చెప్పడం 4.28
నెత్తీనోరూ బాదుకుంటూ – ఏడ్చుకుంటూ 18.46
నెత్తురు చుక్కలేదు – నిరుత్సాహపడు 11.72
నెమరేసుకోను – గుర్తు చేసుకొను 20.159
నెమ్మిలిరిగి పోవు – దుఃఖం ముంచుకొచ్చు 11.69
నెమ్మిలిరిగినాయి – నిరాశతో ఈసురోమనడం 11.31
నేల నెత్తుర్లు కారే కాలమొచ్చేశ – కరువు కాలం రానున్నదనడం 3.2
నేలకొరిగిపోవు – చనిపోవు 5.91
నేలతల్లిని నమ్ముకొన్నవాళ్లు – రైతులు 11.61
నేలపాలైపోతాయి – ఉపయోగం లేకుండా పోవు 1.26
నేలబట్నాయి – ఎండి పోతున్నాయి 11.23
నేలమట్టం చేయు – నామా రూపాలు లేకుండా చేయడం 1.14
నేలరాలు – చనిపోయారు 5.77
నోచుకోకపోవడం – ఎరగకపోవు 3.101
నోటమాట పెగలకపోవు – భయంవల్ల నోట మాట రాకపోవడం 3.83

నోటికాడ కూడు తీసెయటం – నష్టం కలిగించడం 18.104
నోటిసలవ-మంచి మాట 12.30
నోట్లో దుమ్ముపడు -నష్టం వాటిల్లు 3.96
నోట్లో నాలుక లేని – ఏ విషయాన్నీ పట్టించుకోకుండా ఉండు 18.40
నోట్లో నాలుకలేదు – ఎదురుపలకకుండు 6.66
నోట్లో నీళ్లూరు – తినేయాలనే కోరిక కలగడం 2.15
నోట్లో మన్నుపడె-నష్టం రావడం 21.17
నోట్లోకి వుంపించుకున్నట్లగు – అసహ్యించుకున్నట్లగు 5.6
నోరంతా ఎల్లబెట్టు – ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడం 17.21
నోరు ఎండుకపోవు – నోటి మాట రాకపోవడం 11.48
నోరు ఎల్లబెడతాండు – ఆశ్చర్యం వ్యక్తం చేయడం 17.50
నోరు కట్టేసుకో-అనాలోచితంగా మాట్లాడకూడదనడం 4.126
నోరు నొక్కేయు – మాట్లాడకుండా చేయడం 5.15
నోరుమూగపోవు – స్థబ్దుగామారు 11.131
నోరువెళ్ళ బెట్టినట్టు – ఖాళీగా ఉంచడం 19.50
నోరెళ్ల బెట్టాడు – ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడం 2.18
నోళ్ళు కొట్టినట్లగు – మేత లేకుండా చేయు 11.74
పంగనామం – పనికి వెళ్లక పోవడం 11.34
పంజా విసరడం – కరువు సంభవించు 18.50
పంటికింద పోకచెక్క – ఇరు వర్గాల మధ్య నలిగిపోవడం 5.110
పంటికింద రాయిపడు – ఆటంకం కలుగు 7.15
పండ్లు నూరు – కోప్పడటం 17.35
పందెం కాసినట్టుండు – అదృష్టాన్ని పరీక్షించుకోవడం 19.61
పచార్లు చేయు- అటుఇటు తిరగడం 4.12
పచ్చగడ్డి వేస్తే భగ్గుమను – వైరం 18.66
పచ్చగుండు – సుభిక్షంగా ఉండు 5.51
పచ్చడైపోయింది – నుగ్గైపోవు 1.21

పచ్చని సంసారాలు – నిలకడగా ఉన్న కాపురాలు 11.136
పచ్చి వెలక్కాయ యిరుక్కున్నట్టగు – తగనిపనిచేసి యిరుక్కోవడం 1.107
పచ్చిగంగయినా మింగకుండా – ఏమీ తినక తాగక ఉండడం 16.14
పటాపంచలగు – తగ్గిపోయింది 1.105
పట్టపగ్గాల్లేవు – ఆనందాతిశయం 11.51
పట్టువీడని విక్రమార్కుడు – నిరంతర ప్రయత్న శీలి 3.36
పడేదీ లేసేదీ తెలీకుండ పరుగెత్తడం – ఎటుపడితే అటు ఆతురతతో వెళ్లడం 3.24
పప్పులో కాలువేయు - తొందరపాటు తనం అగు 15.73
పరమపదించు - చనిపోవు 3.98
పరవళ్లు తొక్కు – సంతోషం కలగడం 21.18
పల్సన జేయు – అసమర్థుడిగా చిత్రించడం 3.64
పళ్లు నూరు – కోపంతో ఉందు 21.15
పళ్ళు కొరుక్కొను – ఆవేశం చెందు 1.14
పళ్ళు నూరు - ఆగ్రహించు 15.38
పళ్ళు పటపట కొరకటం – కోపాన్ని ప్రదర్శించడం 12.79
పళ్ళు బిగుసుకు పోవు – ఆవేశపడటం 11.118
పాత పురాణం – గతించిన విషయాలు 5.11
పాదాల కింద భూమి కదలడం – తనఉనికికి అపాయం కలుగు 1.6
పానం పోయినట్లయితాది –బాధవేయు 11.56
పావులం కావడం – భాగస్వాములం 7.15
పావులు కదుపు – దురాలోచనలు చేయు 5.103
పిచ్చుకపై బ్రహ్మాస్త్రం – బలహీనునిపై బలాన్ని ప్రయోగించడం 7.20
పిడికళ్ళు బిగుసుకును –ప్రతీకార వాంఛ 1.6
పిడుగులాంటివార్త – అపాయకరమైన వార్త 6.92
పీకల మీద కూచును – డబ్బు ఇవ్వమని బలవంతం చేయడం 19.29
పీకుతూవుండు – ఉబలాటపడుతుందు 2.32
పీక్క తిను – బలవంతం చేస్తారు 17.124

పుండు మీద కారం చల్లడం – బాధకు మరింత బాధ చేర్చడం 11.128
పుండుమింద కారం జల్లడం – బాధల్లో ఉన్న వారిపై పెనుభారం మోపడం 2.40
పుకార్లు పుట్టించడం - అసంబద్ధ ప్రచారం 4.102
పుకార్లు పుట్టించడం - లేనివి ఉన్నట్లుకల్పించి చెప్పడం 4.102
పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చు – నిరంతరం కొత్తకొత్తగా వెలుస్తున్న 10.30
పురుగును చూసినట్టు చూడటం – నీచంగా చూస్తున్నారు 19.35
పులకించి పోవు – ఆనందపడ్డాడు 19.57
పూచిక పుల్లలా తీసిపారేయు – విలువ ఇవ్వకపోవడం 1.75
పూట గడవడం – తిండి దొరకడం 2.25
పూడిసి పెట్టిందా – ఏం దాచి ఉంచామని 3.1
పూడుబాములాంటివారు – అవకాశవాదులు 5.39
పెండ్లి నడకలు – అడుగులో అడుగేసుకుంటూ నిదానంగా నడవడం 11.92
పెండ్లికొడుకు రొంటాలకు పొయ్యొచ్చినంత సేపు – తక్కువ సమయం 11.42
పెడచెవిని పెట్టు - పట్టించుకోకపోవు 4.90
పెదాలు కొరుక్కొను – ఎదుటి వాళ్లమీద కోపాన్ని ప్రదర్శించడం 17.40
పెద్దకడపబాంబే యేసేసిపోవు – బెదిరించిపోవు 2.40
పేగులు అరవడం – ఆకలికి సూచన 17.125
పేగులు కదులు – విపరీతమయిన బాధ కలగటం 19.62
పొంగుకురావటం – అధికమగు 5.13
పొట్టన పెట్టుకొను – చంపేయు 21.18
పొడుగు చేతుల పన్నేరం – దానధర్మాలు చేయడం 11.65
పొయ్యిలో పిల్లి లేవడంకష్టం – లేమి వల్ల వంట చేయజాలని స్థితి 17.33
పోసుకోలు కూతలు – అబద్దాలు 20.109
ప్రశ్నల వర్షం – ప్రశ్నల పరంపర 2.32
ప్రాణం పోయాలి - ఆదరించాలి 21.12
ప్రాణం లేచివచ్చు - మనసు తేలికగు 4.17
ప్రాణం విలవిలలాడిపోవు – దిగులుతో బేజారగు 19.61

ప్రాణానికి హాయిగా ఉండు – ప్రశాంతంగా ఉండు 11.58

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని – భయంగా ఉండటం 5.44

ప్రాణాలు తోడేస్తుండు – తప్పనిసరి ఖర్చు కావడంతో ఇబ్బందగు 11.114

ప్రేతకళ మనిషి- ప్రాణం లేనట్లుండు 4.69

బంగపడితే – అవమానపడటం 11.47

బంగపోయి – బతిమాలడం 11.17

బండగా మారిపోవు – కర్కశంగా తయారవుతున్నారు 19.35

బక్క ఎద్దులా బతుకు ఈడుస్తుండు – దీనావస్థతో జీవనం సాగించు 1.33

బట్టబయలు అగు - అందరికి తెలిసిపోవు 15.88

బతకనీయకుండా చావనీకుండా చంపుకు తింటూవుండు – ఎటూకాకుండా చేయు 11.58

బతికి బయట పడటం – కష్టాలు తీరుతాయనుకోవడం 19.56

బరువంతా నెత్తికి యెత్తుకొను – బాధ్యత తీసుకోవడం 11.53

బరువుగా ఈడుస్తున్నట్టు – అతి కష్టం మీద జీవనం సాగించటం 1.29

బలపం గట్టుకు తిరగడం - ఒక అవసరం తీర్చుకోవడం కోసం చాలాచోట్లకు తిరగటం 3.89

బలమైన సంకెళ్ళు బంధించడం – ఇరకాటంలో ఇరుక్కోవడం 6.70

బలిపెట్టు – నష్టపరచడం 1.61

బాదరబందీ లేదు – బాధ్యతలు లేవనడం 19.43

బాన కడుపోడు – ఎంతతిన్నా చాలదనే రకం 17.113

బాల్చీ తన్నేయు – చనిపోయాడు 3.78

బావిలో పోసిన పన్నీరగు – వృధా కావడం 18.50

బావోచెరువో చూసుకోడం – ఆత్మహత్యకు మార్గం వెతుక్కోవడం 5.99

బింకంగానే నిలబడి వుండు – ధైర్యంగా నిలబడి వుండు 5.40

బిగదీసుకొను – ఖచ్చితంగా చెప్పడం 17.33

బిగుసుకు కూర్చొను - స్తబ్ధుగా ఉండు 3.101

బిత్తర చూపులు – భయంతో చూడటం 19.62

బీడైపోతున్న ఊర్లు – వలస మార్గంపట్టి పోవడం 5.90

బీరకాయ పీచు బంధుత్వం -స్పష్టంగా తెలియని బంధుత్వం 15.33

బుగ్గిజేయు – నాశనం చేయు 5.128
బుగ్గిపాలయి పోవు -నష్టపడిపోవు 4.21
బురద గుంతలోకి లాగు –నష్టాల్లో ముంచు 11.62
బురద చల్లడం – దుర్విమర్శ 11.164
బురదగుంతలో చిక్కుకోవడం – ఇరుక్కోవడం 11.37
బూడిదగు – మండిపోవు 3.77
బూడిదలో పోసిన పన్నీరగు – వృథా అయిపోవడం 11.68
బెడిసికొట్టు – తిరగబడడం 11.47
బెల్టుదెబ్బ - జరిమానా 15.96
బెల్లం చుట్టూ ముగిన ఈగలు – ఉన్న దానికి దగ్గరగా చేరడం 15.89
బొక్కలు పెట్టుకుని – తీర్చుకోలేని అప్పులు 11.46
బొక్కలోకి తోయించడం – చెఱశాలలో పెట్టించడం 1.13
బోసిపోయిన ఇల్లు -మనుష్య సంచారం లేని ఇల్లు 4.9
బ్రతుకు తెరువు కోసం - జీవనంకోసం 4.101
బ్రమ్మ ప్రళయమవుతావుందు – బహు కష్టం అగు 19.60
బ్రహ్మరథం పట్టు – గొప్పగా కీర్తించడం 11.101
భరతం పట్టు – సంగతి చూసుకోవడం 1.16
మంచమున్నెంత కాల్లు సాపుకోవాలి – ఉన్నదాంతో తృప్తిపడాలి 10.7
మంచానికి అతుక్కుపోవడం – జబ్బున పడడం 5.10
మంట గలిసి పోవు – క్షీణించడం 11.136
మంటరగలడం – కోపంరావడం 19.18
మండుతుండు -కోపం రావడం 4.69
మండుతోంది -కోపం వచ్చు 4.69
మట్టిపాలు చేయించు – వృథా చేయడం 1.13
మనసు ఎదురుతిరిగింది – అంగీకరించకపోవు 19.22
మనసు కుదుటపడటం – ప్రశాంతమగు 1.21
మనసు పిండినట్లగు – బాధ కలుగు 21.15

మనసు మూగపోవు – బాధవల్ల ఆలోచించలేకపోవు 10.59
మనసు మూలుగుతుండు – బాధపడటం 19.62
మనసు విరిగిపోవు – అభిప్రాయం మారిపోవు 10.35
మనసుకెక్కేట్టు – అర్థం అయ్యేట్లు 20.195
మనసును కమ్మేయు – భయం గొలుపు 5.88
మనసులో మనసు లేకుండా పోవు – నిజస్థితి తప్పుతుండు 2.31
మనస్సు చివుక్కుమను – బాధ కలుగు 3.33
మనస్సు మొద్దుబారిపోవు -అనాలోచితమగు 3.101
మనస్సు వేయి ముక్కలగు – వికలమగు 3.30
మాగినపండు ఎంతకాలముండు – చనిపోతాడని అర్థం 18.56
మాటకక్కడం – బయటికి మాట్లాడక పోవడం 1.54
మాటలు ముదిరినాయి – ఒకరినొకరు విమర్శించుకోవడం 1.15
మాటల్లో మునిగిపోవు – కబుర్లతో కాలం వెళ్లబుచ్చు 1.62
మాటా పలుకూ లేకుండా – అనారోగ్యంగా ఉండటం 5.10
మాటా మాటా పెరగడం – వాగ్వివాదం 5.97
మానం గాపాడింది - పరువు నిలబెట్టింది 4.126
మానని పచ్చిపుండు – మరిచిపోలేని బాధ 5.107
మాయగప్పడం -స్థితి తప్పి ప్రవర్తించడం 4.1
మింగలేక కక్కలేక – ఏమీ అనలేని పరిస్థితి 19.43
మింగుడు పడడంలేదు – అర్థం కావడంలేదు 7.52
మింగేసేట్లుండు – కోపంగా ఉండటం 5.41
మింగేస్తుండు – నాశనం చేయు 1.47
మిడుకుతుండు – అవస్థ పడుతుండు 19.50
మిన్నుకుండిపోవు – ఏమి మాట్లాడకుండా ఉండటం 18.20
మిన్నుముట్టడం -ఆనందాతిశయం అధికమగు 4.13
మీసాల పులి – పౌరుషంగల మనిషి 20.192
ముంచి పారేసిరి – మోసం చేశారనడం 19.6

ముండ మోపించు – చచ్చేంత బాధ పెట్టించడం 17.113
ముండమోసినాయి – బాగా ధరలు తగ్గిపోవడం 11.1
ముందూ వెనకా ఆలోచించకుండా – అనాలోచిత ప్రవర్తన 11.136
ముక్కలు చెక్కలవ్వడం – మనస్పర్థలుతో విడిపోవడం 1.27
ముక్కు పిండి వసూలు చేయడం – ఖచ్చితంగా తీసేసుకోవడం 1.49
ముక్కుచెవులు కోసుకొను – ఆసక్తి కనబరచడం 3.35
ముక్కుతూ మూలుగుతూ – అయిష్టంగా 20.53
ముక్కుపుటాలు అదురుతుండు – కోపాన్ని ప్రదర్శించడం 12.79
ముక్కులో వూపిరి విడవకుండా – జవాబు చెప్పకుండా 19.62
ముఖం మటమట మాడ్చుకోవడం– కోప్పడటం 17.16
ముఖం వికసించు – సంతోషం కలిగింది 2.12
ముఖాలు మాడ్చుకొను – అయిష్టాన్ని వ్యక్తపరచు 1.74
ముదిరిపోయింది – ఎక్కువ అయింది 1.61
ముద్దతినే పొద్దు – మధ్యాహ్నం వేళ 17.107
మునిగి తేలుతుండు – పనిలో నిమగ్నమగు 1.29
మునిగిపోవు – నిమగ్నమవ్వడం 21.15
మురిసిపోవటం – ఆనందపడటం 19.47
మురిసిపోవు – మనసులోనే సంతోషించడం 21.1
ముల్లయి గుచ్చుకొను – చివుక్కుమనిపించడం 17.32
ముల్లుగుచ్చుకున్నట్లగు – అవమానించినట్లయింది 19.6
ముళ్లమీద ఉండిపోవు –అతి కష్టం మీద మనటం 3.101
ముళ్ళమీద పొరాడినట్లగు – మనస్సు వికలమగు 11.90
ముసుగు వేసుకును – అంతరించు 11.129
ముసురుకొను – చుట్టుముట్టు 20.53
ముసురుకోవడం – ఒక్కసారిగా అన్ని ఆలోచనలు రావడం 11.40
మూతి పొడుచు – అక్కసు వెళ్లగక్కడం 17.16
మూలి మిందేసుకుంటావా – ఎదురాడక ఉండటం

మూలుగుతుండు – నిండుగా ఉండు 18.50
మృత్యుముఖంలోకి పంపు – కసాయివాళ్ళకి అమ్మడం 5.79
మెల్లగా పురెక్కిచ్చె – హెచ్చుచేసి జెప్పడం 3.5
మేకపోతు గాంభీర్యం - గొప్పగా కనిపించాలనుకోవడం 4.47
మొండి ప్రాణం - ఇపుడల్లా చనిపోదు అనే అర్థం 4.7
మొగం చాటేయు – తప్పించుకు తిరగడం 5.115
మొగం వెలిగిపోవు – సంతోషం వేయు 19.5
మొగం సెల్లకపోవు – వెళ్లేందుకు బుద్ధి పుట్టలేదు 17.52
మొత్తుకొను – ఎక్కువ శబ్దం చేస్తూ వుంది 19.60
మొద్దుబారాయి - పనిచేయకపోవు 4.89
మొద్దుబారిపోవు – దేన్ని పట్టించుకోకపోవడం 1.45
మొరపెట్టుకోవడం - నివేదించడం 4.9
మొహంలో రంగులు మారు – అభిప్రాయం మారడం 20.59
మోటుకేసి కూకుండు - మొండికేయు 4.132
మౌనంగా రోదించు – బాధపడు 20.37
యిల్లు గట్టుకొని పోరుతుండు – పదే పదే చెప్పడం 5.10
యెండమావిలోని నీళ్ళ మాదిరి – అడియాశలు కావడం 11.93
యెగపెట్టడం – రావలసిన వాన రాకుండా ఆగడం 11.58
యేట్లో పిసికిన సింతపండు – వృధా చేయడం 11.90
రంగులు మారడం – కోపం రావడం 1.49
రక్తం మరగడం – కోపం రావడం 2.13
రక్తం మరిగిపాయ - కోపం రావడం 21.17
రక్తం సలసల కాగు – కోపంతో ప్రవర్తించు 12.79
రగిలాయి - అధికమవడం 12.46
రాజకీయ పండితులు – వ్యవహార విశ్లేషకులు 1.12
రాజసం ఉట్టిపడు - ఉన్నతభావాలతో కన్పించు 4.11
రాళ్ళ వర్షం కురియడం – రాళ్లతో కొట్టుకోవడం 5.97

రాసి రంపాన పెట్టు – ఆరళ్ళు పెట్టడం 11.46
రుణం తీరిపోవు – మమకారం తీరిపోయింది 5.79
రూపాంతరం చేయు – అభివృద్ధి పరచు 5.121
రెంటికీ చెడ్డ రేవడి – ఎటు ప్రయత్నమూ ఫలించక ఓడిపోవడం 5.110
రెండాకులు ఎక్కువ చదివినట్టు - బాగా తెలుసుననే భ్రమలో ఉండటం 4.67
రెండింటికీ చెడిన రేవడి – దేనికీ పనికి రాకుండా పోవడం 11.87
రెండు కాళ్లొక చోట పెట్టకుండా తిరగడం – స్థిమితంగ లేకుండు 11.51
రెక్కల కష్టం – శారీరక కష్టం 1.40
రెక్కలు కట్టుకుని వాలు - ఉన్నపళంగా బయలుదేరి రావడం 4.4
రెక్కలు కట్టుకొని వచ్చి వాలు – ఉన్నపళంగా రావడం 11.95
రెక్కలు కత్తిరించినట్లు – పనులకు ఆటంకం ఏర్పడు 17.39
రెక్కలు విరుగు – ఆధిపత్యానికి భంగం వాటిల్లు 1.9
రెక్కాడితే గానీ డొక్కాడదు – పనిచేస్తేగాని తిండి దొరకదు 17.80
రెప్ప కొట్టకుండా చూడడం – తదేకంగా చూడడం 19.56
రేగిపాయ – కోపగించుకును 3.15
రేటు అగ్గి కురుయు – ధరలు ఎక్కువగా ఉండటం 17.22
రోషం పొంగుకొచ్చు – ఉక్రోశంరావడం 17.35
లింకు తెగిపోయినట్టనిపించు – పొరపాటు జరిగిందనిపించు 1.52
లేపేయు – చంపేయు 5.85
లోకం విడిచిపోవు - చనిపోవు 4.3
లోకానికి చాటిన ప్రవక్తలా - తనే తొలిసారి తెలియజేస్తున్నట్లు ప్రవర్తించు 4.96
లోకాభిరామాయణం – ఉబుసుపోక కబుర్లు 20.159
లోకులు కాకులు – అసంబద్ధంగా మాట్లాడు 20.199
లోలోన పళ్లు నూరుకొను – మనసులో తిట్టుకొను 18.62
వంటింటి కుందేలు – బందీ 3.52
వడ్డించిన విస్తరి – అన్ని అనుకూలంగా ఉండటం 12.80
వడ్డించిన విస్తరి కాదు – అననుకూల జీవనం 3.62

వణుకు పుట్టు – భయం వేయు 5.99

వన్నెమీరిపాయ – మితిమీరిపోయి ఉండు 3.21

వరదలా ముంచివేయు – ఊరంతా తెలిసిపోవు 1.1

వల విసిరి వెళ్లు – కష్టాల్లో ఇరికించడం 11.69

వలలో వేసుకొను - తన చుట్టూ తిప్పుకొనేలా చేయు 4.102

వల్లకాడయింది – సర్వనాశనం అయింది 1.25

వళ్ళుమండింది – కోపం రావడం 19.35

విచారపడింది– బాధ పడటం 11.49

విధికి ఎదురీదలేకపోవు – ఆపదలో కష్టాలు ఎదుర్కోలేకపోవు 5.5

విలవిలలాడు - బాధ కలుగు 4.45

విషం చిమ్మడం – తప్పిద భావాలను రేకెత్తించడం 5.23

విషమెక్కించడం – చాడీలు చెప్పడం 5.28

విహంగదృష్టి- పై పైన చూస్తూ 4.114

వీపులెక్కుతుండు – మించిపోవు 11.39

వుచ్చు బిగించు – ఇబ్బందులపాల్చేయు 5.7

వుచ్చు బిగుసుకొను – తప్పించుకోలేని స్థితి సంభవించు 5.97

వుడికిపోవు – కోప్పడు 11.118

వుడికుడికి పోతూంటుంది – అవేశానికి లోనవుతుండు 5.21

వుదర గొట్టించుకోవల్లా – తరిమించుకోవడం 5.79

వురిపెట్టుకున్నట్లు – ఆవస్థల పాలగు 11.46

వూగిసలాడుతుండు – వెనకా ముందు ఆలోచిస్తున్నారు 5.40

వూడ్చినట్లయిపాయ – ఖాళీ అవడం 11.48

వూపిరాడుతా లేదు – ఏమీ పాలుపోవడం లేదు 5.35

వూబిలో చిక్కుకున్నెట్లగు –ఇరుక్కున్నట్లగు 11.79

వెంట్రుకలు నిక్కపొడుచుకును – ఆశ్చర్యం వ్యక్తంచేయడం 20.59

వెనుకంజ వేయు – ఇష్టపడటంలేదు 11.99

వెన్నతో పెట్టిన విద్య- అలవాటైన పని 4.102

వెన్నులో చలిపుట్టు – భయంవేయు 5.91
వెయ్యిండ్ల పూజారి – తిరుగుబోతు 20.51
వెలగబెట్టే రాచకార్యాలేం లేవు – ముఖ్యమైన పనులు ఏవి లేకపోవడం 19.26
వెలవెలపోవడం -అంతరించడం 4.1
వెలవెలపోవు – ఖాళీగా ఉండు 2.33
వెల్లకిలపడినాయి – ఖాళీ అయినాయి 2.25
వేడిగా నిట్టూర్చు. – గతితప్పిన బాధ 19.43
వేణ్ణీళ్ళకి సన్నీళ్ళు తోడైనట్లు – ఉన్న దానికి మరింత సహకారం అందించడం 4.85
వేపకాయ నమిలిమింగు – అయిష్టత కలుగు 11.89
వేలెత్తి చూపినాడు – ప్రత్యేకంగా చూపించడం 11.95
వొణికిపోయినట్లగు– భయంతో చెమటలు పట్టు 11.48
వొణికిస్తూ వుంది – భయపెడుతూ వుంది 5.44
వొళ్లు మండు – కోపం రావడం
వొళ్ళంతా కళ్లు చేసుకొని – నిశిత పరిశీలన చేయు 5.18
వొళ్ళు జలదరించు – భయం వేయు 5.124
వ్యవహారం బెడిసింది – సఖ్యత వీడింది 1.12
శనిలాగా పట్టుకొను – వదిలించుకోను వీలుకాని స్థితి 5.11
శిథిలాలను కెలికినట్లైంది – మూలాలను కదిలించడం 5.50
శూలాలై గుచ్చుకొను – బాధించే అపవాదాలు 5.132
శోకదేవత – బాధతప్తు రాలగు 5.7
సంకలు తట్టుకొను – ఆనందపడుతుండు 11.94
సంకలెగరేసుకొను – తమకు మించినవాళ్లు లేరని సంబరపడడం 11.94
సంగటమగు – బాధ కలుగు 2.116
సందు చిక్కడం – అవకాశం దొరకడం 19.39
సంసారం ఈదడం – కాపురం నడిపించటం 19.24
సన్నసూపు సూచు – కష్టాలను తీర్చకపోవు 11.46
సమ్మెటపోటు – విఘాతం కలుగు 1.6

సలుపుతూ ఉండు – బాధిస్తూఉండు 5.53

సల్లగుండటం – సుభిక్షంగా ఉండు 19.44

సింహాలై స్వారీ చేయు – తిరగబడి గొడవకు పోవడం 18.40

సింహాసనానికి బీటలు వారడం – తనదనుకున్న సుస్థిర స్థానానికి భంగంకలుగు1.6

సీమలపుట్టలు పగిలినట్లు – అధిక జనాభా 11.66

సుడిగాలిలా పర్యటించు – నిలకదలేకుండా తిరుగడం 1.9

సుడులు తిరిగిపోవు – ఆలోచనలు రావడం 1.8

సుడులు తిరుగు – కలచివేయు 5.112

సొరకాయకోతలు - ఉత్తుత్తిమాటలు 4.101

హడల గొట్టు - భయపెట్టు 4.5

హింస బెట్టు – కష్టాలు పెట్టు 5.87

హృదయం తేలికపడు – సంతోషపడు 10.37

హృదయం హిందూ మహాసాగరమగు – ఆనందం వెల్లివిరియు 3.26

మానవుడు సమాజంలో తన అనుభవాలను పురస్కరించుకొని సూత్రప్రాయమైన వాక్యాలను ప్రజల బాగుకోసం సమాజానికి అందించాడు. వాటి విలువననుసరించి అవి అనుశ్రుతంగా ప్రజల నాల్కలపై నాట్యమాడసాగాయి. ఇలా పునరుక్తమైనవి జనసామాన్యంలోని సామెతలు. జీవితం బహుముఖం కాబట్టి సామెతలు బహుముఖాలుగా ఉంటాయి. జీవితంలోని అన్ని పార్శ్వాలమీద సామెతలు కనిపిస్తాయి.

సామెత చెప్పకుండానే ఏదో సామెత చెప్పినట్లు అని అంటే తప్ప కొందరిమాటల వ్యవహారం కొనసాగదు. సామెతలు జాతి జీవనంలో అడుగడుగునా పెనవేసుకొని ఉంటాయి. దీన్నిబట్టి సామెతయొక్క ప్రాధాన్యం అవగతమవుతుంది.

'మౌలికమైన ప్రతిభ, కల్పనాశక్తి, అన్వేషణాశక్తి ఉండిన అతిప్రాచీన మానవుడే సామెతలను సృష్టించాడనడంలో సందేహంలేదని' అర్వీయస్ సుందరం అన్నారు. దీన్నిబట్టి సామెతలపుట్టుక అతిప్రాచీనమైనదని చెప్పవచ్చు[1]

'పలువురు పలుసమయాలలో, పలుప్రదేశాలలో గడించినఅనుభవం అందించిన సందేశంసామెత'[2]

'సామాజికమైన తరతరాల అనుభవాన్ని ఇముడ్చుకొని సామ్యత, ప్రభావోత్పాదకత, ధ్వని ప్రాధాన్యత, ప్రజాప్రాచుర్యం, శ్రావ్యత కలిగి సంభాషణాయోగ్యమైన సంక్షిప్తవాక్యం తెలుగుసామెత'[3]

పై నిర్వచనాలనుబట్టి చూస్తే సామెతలన్నీ సమాజంలోని మానవ జీవితానుభవాన్ని ఆధారం చేసుకొని పుట్టినవే. అందువల్ల ఇవి ప్రజాజీవనానికి దగ్గరగా ఉంటూ తొందరగా చేరువ అవుతున్నాయి.

ఒక వ్యక్తికి మరో వ్యక్తితోగాని, కుటుంబంతోగాని, సమాజంతోగాని ఉన్న సంబంధాన్ని ఆధారంచేసుకొని సామెతలు పుడతాయి. సామెతరూపం కాలానుగుణంగా మారవచ్చు. అయితే దాని భావం మాత్రం చెక్కుచెదరదు.

**సామెతలు – కాలనిర్ణయం:**

సామెతలు కాలాన్ని నిర్ణయించడం కష్టం. ఒక కాలంలో పుట్టిన సామెత తర్వాతకాలంలో పరిణామం చెందుతూ ఉండటంవల్ల పాతపదాల స్థానంలో కొత్త పదాలు వచ్చి చేరతాయి. సామెతలు మౌఖికమైనవి కాబట్టి కాలానుగుణంగా, ప్రాంతానుగుణంగా మార్పు చెందుతూ ఉంటాయి.

ఉదా: కడుపు చించుకుంటే కరువు కాళ్లమీద పడుతుంది 1.36

డబ్బాడితేగాని పొట్ట గడవదాయే 9.37

**సామెతల ప్రయోజనం:**

1. ఒక దేశంలోని, ఒక భాషలోని, సామెతలను పరిశీలిస్తే ఆయా దేశాలలోని భాష, ప్రాంతీయ జీవనవిధానం, సంప్రదాయలు, ఆచారావ్యవహారాలు, నైతిక విలువలు, మనస్తత్వాలను తెలియజేసేలా ఉంటాయి.

2. ప్రాచీనుల అనుభవ జ్ఞానాన్ని సామెతలు ఇముడ్చుకొని ఉన్నందువల్ల వాటిని చదవినా విన్నా వాటి పట్ల మనకు గౌరవభావం ఏర్పడుతుందే తప్ప వాటిని ఈసడించుకో బుద్ధివేయదు.

3. సామెతలు అన్యాపదేశంగా కర్తవ్యాన్ని బోధిస్తాయి.

4. ఎవరిని ఉద్దేశించి సామెత వ్యవహరించబడుతుందో వాళ్ల గుండెలకు అది సూటిగా తగులుతుంది. సామెతల నిర్మాణం రెండు మూడు దళాలతో నిండి వినసొంపుగా ఉన్నా నిగూఢమైన విశాలార్థాన్ని స్ఫురింపజేస్తుంది.

అనంతపురం కథా సాహిత్యంలో అక్కడక్కడా చోటుచేసుకున్న సామెతలను సేకరించినపుడు కొన్ని పేరడీల్లాంటి సామెతలు, ఆధునిక స్వరూపానికి దగ్గరగా వున్న సామెతలు, ప్రాదేశిక భాషా స్వరూపంతో ఉన్న సామెతలు కనిపిస్తున్నాయి. ఇవి సార్వజనీన సామెతల మధ్య అనంతపురం ప్రాదేశికతను అందిస్తున్నాయి.

ఉదాః **పేరడీ సామెతలు**

ఆకులోడూ ఏడ్చేదే, ఉప్పోడూ ఏడ్చేదే 17.49

ఊరందరిదీ ఒక దారయితే ఉలిపిరి పిట్టది ఒక దారంట 15.36

ఎందెందు వెదకిజూసిన అందందే కలదు అవినీతి 15.108

ఎవ్రీ ఫాక్స్ హాజ్ ఇట్స్ ఓన్ డే. 13.30

కడుపు చించుకుంటే కరువు కాళ్లమీద పడుతుంది 1.36

చంకలో పిల్లవాడ్ని పెట్టుకుని ఊరంతా వెదికిందట 6.68

డబ్బాడితేగాని పొట్ట గడవదాయే 9.37

దమ్మిడి ఆదాయంలేదు, బొట్టు పురుసత్తులేదు 11.89

పాడిందే పాడరా పంగనామాల దాసరీ 3.32

బుడ్డిలోకి గబ్బునూనె లేదు రాత్రికి మిసిని కొంటాడట! 13.90

మూతులు కాలాక సిగరెట్టార్పి ప్రయోజనంలేదు 3.38

అత్త మీద కోపం దుత్తమీద చూపడం 20.52

అదురుట్టానికి యీనం లేదు గుడ్డి కంటికి సూపు లేదు 64.14

ఆకలయితే రోకలి మింగు 14.19

ఆకలితో చావడం కంటే అంధురాలిగా బతకడంలో తృప్తి వుంది. 13.67

ఆకులోడూ ఏడ్చేదే, ఉప్పోడూ ఏడ్చేదే అన్నట్లుంది నీ యవ్వారం 17.49

ఆడదానిగా పుట్టడం కంటే అడవిలో మానై పుట్టడంమేలు 18.53

ఆడలేక మద్దెలమీద పడినట్లు 11.148

ఆలు మగల కొట్లాట ఊరపిచ్చుకల పోట్లాట ఎంతసేపు 20.195
ఆవు చేన్లో మేస్తుంటే దూడలు గట్టున మేస్తాయా 1.77
ఇంటికన్న గుడిపదిలం 17.100
ఇంత బతుకూ బతికి ఇంటెనకాల ఎందుకు చావడం 12.41
ఉడకని అన్నం కనబడని సున్నం 13.78
ఉత్తర జూసి యెత్తర గంప 11.60
ఉద్యోగం వచ్చే కాలానికి తలతో నడుసుకుంటూ వస్తాది 4.25
ఉప్పు దిన్నంతా దప్పిశానా 3.2
ఉరుము లేకుండా పిడుగు పడ్డట్టు 7.9
ఊడలమర్రి కింద ఏ మొక్కయినా బతుకుతుందా 4.15
ఊపిరుంటే ఉప్పు అమ్ముకోవచ్చు 4.50
ఊరందరిదీ ఒక దారయితే ఉలిపిరి పిట్టది ఒక దారంట 15.36
ఊరికే ఉన్న ప్రాణానికి ఉరిపెట్టుకోవడం 15.17
ఊర్లో పెండ్లి జరుగుతూ వుంటే ఊసినదాన్ని పట్టగూడదు 11.94
ఎంత చెట్టుకు అంతగాలి 2.124
ఎందెందు వెదకిజూసిన అందందే కలదు అవినీతి 15.108
ఎక్కడ  వేసిన గొంగళి అక్కడే ఉంది1.26
ఎత్తిపోయే సంసారానికి ముందు కుడికాలైతేనేం?  ఎడమ కాలైతేనేం?  13.12
ఎద్దులో లాభం గుద్దలో పోయింది 2.65
ఎనకటికి నీలాంటోడొకడు పిల్ల వూరికే వస్తుందంటే నేనూ నా మనమడు రెడీ అన్నాడంట 13.15
ఎలకతోలు తెచ్చి ఏడాది వుతికినా నలుపు నలుపేగాని తెలుపుగాదు 10.32
ఎవ్రీ ఫాక్స్ హాజ్ ఇట్స్ ఓన్ డే. 13.30
ఏ రాయి అయితేనేం పళ్ళు ఊడగొట్టుకోడానికి 14.70
ఒడ్డిచ్చిన ఇస్త్రాకును కుక్కలు సింపి సిత్రాపత్రాలు సేసినట్లు 3.23
ఓలి తక్కువని గుడ్డిదాన్ని పెండ్లి జేసుకుంటే దొంతికుండల్ని దొర్లాడిచ్చిందంట 15.106
కంతకు కాళ్ళు ముంతకు సెవులు వచ్చె కాలమప్ప ఇది 3.64
కంప కొట్టి కట్టెలమ్మడమే మన బతుకైనప్పుడు ముళ్లు గుచ్చుకోకుండా వుంటాయా?  13.1

కట్టె విరగ్గూడదూ పాము చావకూడదు 5.38
కడుపు చించుకుంటే కరువు కాళ్లమీద పడుతుంది 1.36
కప్పల పెండ్లికి, విరాటపర్వానికి చినుకులు రాలతాయా! 13.3
కలిసొచ్చే కాలమొస్తే నడిసొచ్చే కొడుకు పుడతాడు 4.26
కల్లుదాగిన కొత్లాకట్ల అరసబ్రటి 3.24
కాకుల్ని కొట్టీ గద్దలకేయడం 14.71
కాలికేస్తే ఏలికి, ఏలికేస్తే కాలికేస్తాండారు 5.30
కాలుగాలిన గజ్జికుక్క లెక్కన తిరగడం 5.20
కులం సెడినా సుకం దక్కల్ల 11.68
కుల్లుకునే కొడుకులముందు కులుక్కుంటూ బతకాలి 5.35
కూడు బెట్టే కొడుకునుకాదని, కాలితో తన్నే కొడుకు దగ్గరకే పోతాండె 17.68
కూసేగాడిదొచ్చి మేసే గాడిదను సెడిపె 3.63
కోలుపోయిన సెరువులో కొక్కెర్లు వాలినట్లు 3.20
గడియతీరికలేదు, దమ్మిడి ఆదాయంలేదు 9.38
గాడిదకేలప్పా గంధపు సెక్కల వాసన? 3.2
గాలిపొయ్యే తప్పుడు తూరుపు పోసుకోవల్ల 11.89
గుడిలో రాముడికి గుడ్డల్లేకుంటే హనుమంతరాయుడికి తెప్ప తిరణాల కావాలి 13.90
గుడ్డికంటే మెల్ల మేలు 11.52
గుడ్డెద్దు ఉలవ చేన్లో పడినట్టు పోకూడదు 12.47
గొర్రె నడిగి దేవర చేయద్దం 7.77
గోటితో పోతుందనుకున్న విషయం గొడ్డలిదాకా రావడం 4.39
చంకలో పిల్లవాడ్ని పెట్టుకుని ఊరంతా వెదికిందట 6.68
చదువుకున్నోడికంటే చాకలోడి గాడిద మేలు 20.110
చావు కబురు చల్లగా చెప్పడం 2.59
చావుతప్పి కన్ను లొట్టపోవడం 17.82
చింతలులేని ఇల్లు చిన్న ఇల్లు 9.51
చిన్న పామునయినా పెద్ద కర్రతో కొట్టాలి 12.47

చిరునాల్కకు మందేస్తే, ఉన్న నాలుక కాస్త ఊడిపోయింది 3.61
చూసి రమ్మంటే కాల్చి వచ్చే రకం 12.47
చేసుకున్నవాళ్ళకు చేసుకున్నంత 1.1
జీతం కంటే గీతమే ఎక్కువ 11.36
జోగి జోగి రాసుకుంటే బూడిద రాలడం 13.73
డబ్బాడితేగాని పొట్ట గడవదాయే 9.37
డబ్బుంటే మరింత చదువు. చదువుంటే మరింత డబ్బు 13.108
తలలు బోడులయినంత మాత్రాన తలుపులు బోడులవునా 10.31
తాంబూలాల దగ్గర తన్నుకు చావడం 13.78
తాను పట్టిన కుందేలుకి కాళ్ళే లేవనేరకం 13.57
తానొకటి తలచిన దైవమొకటి తలచు 14.120
దమ్మిడి ఆదాయంలేదు, బొట్టు పురుసత్తులేదు 11.89
దరిద్రుడికి ఆకలి ఎక్కువ 18.60
దాహం తీర్చుకోవడానికి చెలమలో చేయి చాస్తే ఎండమావులు ఎదురైనట్లు 3.28
దినాము సెప్పినా సీతకు రాముడేమిగావల్ల 64.14
దిబ్బమీద పడుకొని మిద్దెమీద కలగనడం 2.14
దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి 18.39 సూ
దురతను చూసి దూరంగా ఉండాలి 20.187
దెయ్యం పట్టినప్పుడే చెప్పుతో కొట్టాలా 13.12
దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడు 14.90
దైవచింతనకంటే దేహచింతన ఎక్కువ 4.72
నక్కకూ నాగలోకానికున్నంత దూరం 2.14
నక్కెక్కడ నాగలోకమెక్కడ 11.84
నక్కెవరో నాయకుడెవరో గుర్తు పట్టడం ఎవరి వల్లా కాలేదు. 13.19
నలుగురితోపాటు పంచుకుంటే నరకమైన స్వర్గమే 4.6
నల్లనివన్నీ నీళ్లనీ, తెల్లనివన్నీ పాలనీ, పచ్చనిదంతా పసరనీ, ఎర్రనిదంతామందనే భ్రాంతిలో బతకడం 15.104

నారు పోసి నోడు నీరు పోయడా 16.34
నిండా మునిగినోల్లకు చలేంది,  గాలేంది 5.47
నువ్వు కాలు పెట్టంగా లేనిది,  నేను వేలు పెడితే తప్పా?  13.77
నువ్వులు ఇచ్చి నూనె తీసిపెట్టమనడం 14.97
నూకలు దొరకని నేలని ఎన్నాళ్ళని నమ్ముకుంటాయి పక్షులు 17.68
పండే కడుపును పాడు జేస్తే పాపం చుట్టుకుంటుంది 3.14
పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది 18.65
పాడిందే పాడరా పంగనామాల దాసరీ 3.32
పాపమని పాలుపోస్తే ఎన్నపూసలో వేలు పెట్టినట్టు  13.12
పాలుపిండిన ఆవు వొట్టిపోయిందని గాటిపాడుకు దూరం చెయ్యడం మంచిది కాదప్పా?  11.171
పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగవు 3.103
పిల్లికి చెలగాటం ఎలకకు ప్రాణసంకటం 10.48
పుండులాంటి తాత జీవితానికి వైద్యం ఒక పసరులాంటిది 13.6
పుట్టిచ్చినోడు పత్తులు పెడతాడా 64.14
పుట్టుకతో వచ్చినది పుడకలతోనూ పోదు 3.39
పుడతా అన్నదమ్ములు పెరుగుతా దాయాదులు 11.127
పుత్రుడు పుట్టినప్పుడు కాదు సంతోషపడాల్సింది,  జనులు ఆ పుత్రుణ్ణి పొగిడినప్పుడు 14.45
పులిని చూసి నక్క వాతా పెట్టుకున్నట్లు 11.87
పూలకి గట్టిన దారానికీ,  ఇంగువకు జుట్టిన గుడ్డకీ వాసన అబ్బుతుంది 4.81
పూలమ్మిన చోటనే కట్టెలమ్మడం 11.140
పూసపడినా ఎతుక్కునే ఎన్నెలుంది 13.3
పెనంలోంచి పొయ్యిలోకి పడటం 13.73
పెళ్ళి చేసిచూడు ఇల్లు కట్టిచూడు 1.63
పేదవాని కోపం పెదవికి చేటు  3.109
పేదోని బతుకు పెద్దోని కళ్ళముందు నగుబాటయిపోయింది 11.68
పొయ్యిలో పెడితే పొంతలో ఎల్లొస్తాడు,  పొంతలో పెడితే పొయ్యిలో ఎల్లొస్తాడు 7.28
పోగాలము దాపురించిన వారు పెద్దల మాట వినరు 3.39

బడాయికి పోతే బట్ట పోగొట్టుకోవల్సిందే 11.84
బతికినొల్లకి బతుకులేదు, సెడినోల్లకు సేటులేదు 3.15
బిడ్డొచ్చిన వేళ, ఎద్దు వచ్చినవేళ బాగుండల్లంటారు 3.76
బీదోల్లు పండ్లుకొరికితే పెదుములు పగుల్తాయంటారు 2.67
బుడ్డిలోకి గబ్బునూనె లేదు రాత్రికి మిసిని కొంటాడట! 13.90
బుద్ధుంటే బూతింటారు లేకుంటే గెడ్డి తింటారు 47.14
బురదలో కాలుపెట్టిన తర్వాత కడుక్కోక తప్పదు 11.37
బెల్లం గానుగతాకి ఈగలు సేరినట్లు 3.20
మంచి తరుణం మించిన దొరకదు 4.52 సూ
మంత్రాలకు చింతకాయలు రాలవు 20.110
మగవాడికి బావి గండము ఆడ దానికి ప్రసవగండము 20.199
మనిషికో మాటా, గొడ్డుకోవేటు 7.86
మనూళ్ళో మనం వీరులమైనా పొరుగూళ్ళో బంటులమే! 13.134
మాంసం తింటామని మెల్లో బొమికలు యేసుకొని తిరగం గదా.. 5.43
ముండమోపి కొడుకూ, ముక్కుతాడులేని ఎద్దు రెండు ఒక్కటే 16.50
ముందు గొయ్యి, వెనుక నుయ్యి 13.80
ముత్తాత గుర్రం మీద స్వారి జేస్తే ముని మనుమడు గాడిద మింద సవారి జేసినాడంట 7.71
మూతులు కాలాక సిగరెట్టార్పి ప్రయోజనంలేదు 3.38
మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టుంది 4.28
మెడకేస్తే కాలికి, కాలికేస్తే మెడకు ఏసే రకం 9.39
మెత్తగా ఉన్నవాన్ని చూస్తే మొత్తబుద్ధి అవుతుంది 17.47
మొగలి పువ్వుని తీసుకెళ్ళి ముదిగ్గొడ్డు చేతుల్లో పెట్టారు 13.135
మొగుడు కొట్టిందానికికాదు తోడికోడలు నవ్విందానికి ఏడుస్తున్నా 3.103
యేలు పెట్టేకి సందిస్తే కాలు పెట్టల్లని చూస్తారు 11.159
రెక్కాడితేగాని డొక్కాడదు. 1.30
రైతులు బాగుపడేది నేతి బీరకాయ్ లేకి నెయ్యొచ్చేది అంతా ఒగిటే అనిపిస్తుంది 3.63
రోటిలో తలదూర్చి, రోకటిపోట్లకు జంకడమెందుకన్నట్లు 3.52

వాన రాకడ పానం పోకడ యెవురు చెప్పుతారు 10.26

వింటే భారతమే వినాలి! తింటే గారెలే తినాలి! కంటే కొడుకునే కనాలి! –51.14

వూరందరిదీ వొక దారయితే వులిపి కట్టిది వొకదారి 11.57

వెదకపోయిన తీగే కాళ్ళ దగ్గరకొచ్చినట్లు 15.20

వేటగాడిముందు ఉడుము కన్నీళ్లే 3.51

శరీరాన్ని అంతలా పెంచితే, టవాళ్లు కూడా కర్చీఫ్ లు లాగే వుంటాయి. 13.77

శుభం పలకరా నాగన్నా అంటే అవాకులు, చవాకులు వాగుతావు 1.52

శెనిగలు తిని చెయి కడుక్కున్నెట్లు 11.52

సావుతప్పి కన్ను లొట్టపోయినట్లు 3.77

సింతకాయలమ్మే దానికి సిరిమానమొస్తే వంకరటింకరకాయలు ఇవేమి కాయలన్నెంట 11.89

సూది బరువునుమోయడానికి వెరచి వెనకటికెవడో తాటిచెట్టుకు గుచ్చుకొని వెళ్ళాడట 4.114

**సూచికలు :**

1. ఆంధ్రుల జానపద విజ్ఞానము : డా. ఆర్వీయస్ సుందరం, పుట. 175
2. సామెతలలో సాంఘిక జీవనం : డా. జి.యస్. మోహన్, పుట.6
3. తెలుగు సామెతలు - జనజీవనం : పాపిరెడ్డి నరసింహారెడ్డి, పుట.6

## ఉపయుక్త గ్రంథసూచిః

### I. అనంతపురం కథాసాహిత్యం: ప్రాథమిక సమాచారం


1. ఆంజనేయులు బాలగొండః మొగ్గల్జడ, 2006, శ్రీషిరిడిసాయి పబ్లికేషన్స్, అనంతపురం

2. చిదంబరరెడ్డి సడ్లపల్లెః ఇసక, 1998, కవితా క్రియేషన్స్, హిందూపురం, అనంతపురం జిల్లా

3. దేవపుత్ర చిలుకూరిః ఏకాకి నౌక చప్పుడు, 1995, లిటరరీమీట్ ప్రచురణలు, అనంతపురం

4. '' '' : బందీ, 2006, పెన్నేటి పబ్లికేషన్స్, కడప

5. '' '' : వంకరటింకర ఓ!, 2006, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

6. '' '' : చివరి మనుషులు, 2010, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

7. నారాయణ స్వామి బండిః వీరగల్లు, 2004, భగవాన్ ప్రచురణలు

8. నారాయణ సింగమనేనిః అనంతం, 2007, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

9. '' '' : సింగమనేని నారాయణ కథలు, 1999, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

10. '' '' : జూదం, 1988, లిటరరీమీట్ ప్రచురణలు, అనంతపురం

11. నారాయణ సింగమనేని & శాంతి నారాయణః ఇనుప గజ్జెల తల్లి(సంపుటి), 2004, జిల్లా రచయితల సంఘం, అనంతపురం

12. నిర్మలారాణి : గాజుకళ్ళు, 2003, కర్షక ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు

13. పెద్దిరెడ్డి చిన్నకోట్లః చెవిటి మేఘము, 2005, కవితా ప్రచురణలు, వెల్దుర్తి, అనంతపురం

14. మహర్షి జి.ఆర్. :  మావూరి మహావైద్యగాడు,  2006,  అబ్బూ పబ్లికేషన్స్,
హైదరాబాదు
15. వాలినమబ్బులు(సంపుటి),  1988,  లిటరరీమీట్ ప్రచురణలు,  అనంతపురం
16. వెంకటకృష్ణ జి. : గరుడస్తంభం,  2005,  స్ఫూర్తి ప్రచురణలు,  కర్నూలు
17. వెంకటరెడ్డి వై.సి.పి. :  సినిమా వైరాగ్యం,  2000,  వై.సి.పి. నారాయణమ్మ
పబ్లికేషన్స్,  యర్రవంకపల్లి,  అనంతపురం
18. శాంతి నారాయణః పల్లేరుముళ్లు,  1998,  జిల్లా రచయితల సంఘం,  అనంతపురం
19. ' '  ' '  : నమ్ముకున్న రాజ్యం,  2004,  విమలాశాంతి
ప్రచురణలు,  అనంతపురం
20. షెహనాజ్ .జిః శేషప్రశ్న(కథల సంపుటి),  2005,  జయంతి పబ్లికేషన్స్,
హైదరాబాదు
21. ఎస్వీ ప్రసాద్(అనంతపురం)
1. అతడు ఎయిడ్స్ ను జయిస్తాడుః నవ్య,  6 డిసెంబర్,  2006
2. ఇంతింతై వటుడింతైః ఆంధ్రజ్యోతి,  2 డిసెంబర్,  2007
3. ఓ హింసాత్మక కార్యక్రమం : సాక్షి,  24 ఆగష్టు,  2008
4. తెల్లమబ్బులు
5. పేపరో ఫీలియా : ఆంధ్రజ్యోతి,  25 జూన్ 2006
6. భోగిమంటలు : ఈనాడు,  11 జులై,  2004
7. లచ్చిమి ఎల్లిపాయె...
8. వలయం  : నవ్య,  24 ఆగష్టు,  2005
9. వ్యసనం : ఆంధ్రజ్యోతి,  23 నవంబరు,  2003
10. స్వేచ్ఛః ఆంధ్రప్రదేశ్,  జూన్ 2002
22. దీవెన చిలుకూరిః
అదివో.. అల్లదివో అమెరికా! :  నవ్య దీపావళి ప్రత్యేక సంచిక – 2006
అమ్మ ఒడిః  నవ్య,  వీక్లి,  25 ఆగష్టు 2004

ఆటపట్టు: వార్త,   25 ఆగష్టు 2002

చేదుమాత్ర: నడుస్తున్న చరిత్ర,   ఏప్రిల్ 2008

రేపటి కిరణం : ఈనాడు ,   6 జూన్,   2004

వాంగ్మూలం : భూమిక (స్త్రీవాద పత్రిక),   డిసెంబర్ 2005

వామన వృక్షం :  నవ్య దీపావళి ప్రత్యేక సంచిక – 2005

విషమసంధ్య:  ఇనుపగజ్జెలతల్లి కథల సంపుటి,   2004

మాలతి  :  రెండు రూపాయలు

II.

1. అనంతచరితః 2002, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ, అనంతపురం
2. అనంతరామశాస్త్రిః ఆధునిక తెలుగుభాషాశాస్త్ర విజ్ఞానం, 2001, ఓరియంటల్ లాజ్మన్ లిమిటెడ్, హిమాయత్ నగర్ , హైదరాబాదు
3. అప్పారావు గురజాడ, 2003, హండే అనంతపురం చరిత్ర
4. ఆచార్య సిహెచ్.: రాయలసీమ స్వాతంత్ర్య సమర చరిత్ర, 2005, స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పరిశోధనా సంస్థ, హైదరాబాదు
5. ఈశ్వరరావు శెట్టి(సం) : గురజాడ రచనలు(అసమ్మతి పత్రం), 1987, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.
6. కృష్ణమూర్తి భద్రిరాజుః తెలుగుభాషా చరిత్ర, 1989, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
7. ' ' ' ' : భాష – సమాజం– సంస్కృతి, 2000, నీల్ కమల్ పబ్లికేషన్స్, హైదరాబాదు
8. కృష్ణావిశ్వవిద్యాలయం : తెలుగు సాహిత్యంలో మాండలిక ప్రయోగం, 2011, కృష్ణావిశ్వవిద్యాలయం ప్రచురణ, మచిలీపట్నం
9. గంగప్ప యస్. : భాషా వ్యాసాలు, 1995, శశిప్రచురణలు, గుంటూరు
10. గంగరాజు హెచ్ : హిందూపురం తెలుగు మాండలికంపై కన్నడ భాషా ప్రభావం, తెలుగు
విశ్వవిద్యాలయం
11. గోపాలకృష్ణయ్య వడ్లమూడిః వ్యావహారిక భాషా వ్యాకరణం, 1958, అద్దేపల్లి అండ్ కొ సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరం
12. గోపాలకృష్ణ రెంటాలః జాతీయాలు పుట్టు పూర్వోత్తరాలు –సంస్కృత న్యాయాలు, 1984, క్వాలిటీ ప్రింటర్స్, విజయవాడ
13. గోపీనాథ్ అమళ్ళదిన్నెః అనంతపురం జిల్లా విజ్ఞాన – విహార దర్శిని, 2006, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

14. చంద్రశేఖర్ బోగాః రాయలసీమ(చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక విశ్లేషణ), 2004, లక్ష్మీ పబ్లికేషన్స్, హైదరాబాదు

15. చంద్రశేఖర రెడ్డి రాచపాళెం(సంపా) : అనంతదర్శిని, 2009, ఎబిసి పబ్లికేషన్స్, అనంతపురం

16. చిన్నయసూరి పరవస్తుః బాల వ్యాకరణము(ఘంటాపథ వ్యాఖ్యాన సహితము), 1987, రాజమండ్రి

17. దక్షిణామూర్తి పోరంకిః భాష – ఆధునిక దృక్పథం, 1992, పి. వరలక్ష్మి, హౌస్ నెం–1–100, చైతన్యపురి, హైదరాబాదు

18. '' '' : కథానిక స్వరూప స్వభావాలు, 1988, పి. వరలక్ష్మి, హౌస్ నెం–1–100, చైతన్యపురి, హైదరాబాదు

19. దొణప్ప తూమాటిః తెలుగులో కొత్త వెలుగులు , 1987, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

20 '' '' : భాషా చారిత్రక వ్యాసావళి, 1987, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

21. నరసింహారావు కె.వి.యల్. : భాషా శాస్త్రం – భాషా బోధన, 1980, వసంత మాధవీ పబ్లికేషన్స్, మైసూరు

22. నరసింహారెడ్డి పాపిరెడ్డిః తెలుగు సామెతలు – జనజీవనం, 1983, శ్రీనివాస మురళీపబ్లికేషన్స్, తిరుపతి

23. నారాయణరావు చిలుకూరిః ఆంధ్రభాషా చరిత్ర, (1935–37), ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము

24. నిత్యానందరావు వెలుదండః విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన, 1998, పద్మశ్రీ గ్రాఫిక్స్ హైదరాబాదు

25. '' ''(సంపా) : ఆధునిక భాషా శాస్త్రం – ప్రకార్యభాష, ఆచార్య జి. రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు

26. నీరజ పొన్నంరెడ్డి: దళిత కథాసాహిత్యం– మాండలిక భాషాపరిశీలన, 2006, పిహెచ్.డి (అముద్రిత సిద్ధాంతవ్యాసం) శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి
27. పవన్ కుమార్ పమ్మి : కట్టావరదరాజు ద్విపద రామాయణం – భాషా పరిశీలన, 2004, పిహెచ్.డి (అముద్రిత సిద్ధాంతవ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
28. పురుషోత్తం బొడ్డుపల్లి: భాషా శాస్త్ర పరిచయం, నరసరావు పేట, 1982
29. ప్రభాకర్ ఎ. కె. : తెలుగులో మాండలిక కథా సాహిత్యం, 2002, సాహితీ సర్కిల్, హైదరాబాదు
30. ప్రశాంతి. వై. : తెలుగు దిన పత్రికల్లో శీర్షికలు – మాండలిక భాషా పరిశీలన, 2004,
పిహెచ్.డి.(అముద్రిత సిద్ధాంతవ్యాసం) శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి
31. ప్రసాదరావు పి.వి.కె. : ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర, నవంబరు 2007.
32. ప్రభావతి దక్కా: ప్రళయ కావేరి కథలు – నెల్లూరుజిల్లా మాండలికం, 2008, ఎమ్.ఫిల్.(అముద్రిత సిద్ధాంతవ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
33. భరత్ ఆర్. : తెలుగు నామవాచకాల సత్తాక వర్గీకరణ(ఇంగ్లీషు తెలుగు యంత్రానువాద సందర్భంగా), 2007, పిహెచ్.డి (అముద్రిత సిద్ధాంతవ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
34. బాలకృష్ణ కానుకొల్లు: హంసవింశతి – భాషా పరిశీలన, 2003, పిహెచ్.డి (అముద్రిత సిద్ధాంతవ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
35. భానుమూర్తి తెలిదేవర: పలుకుబడి, 1994, జనపదం ప్రచురణలు, హైదరాబాదు
36. భాస్కరరావు. టి(స్ఫూర్తి శ్రీ) : తెలుగు భాషా చరిత్ర, 1979(4), మహతీ గ్రంథమాల, గుంటూరు
37. మహదేవశాస్త్రి కోరాడ : వ్యాకరణ దీపిక
38. మోహన్ కె.ఆర్.కె: శతాబ్దాలుగా తెలుగు భాషా స్వరూపం, 1980, శ్రీముఖ పబ్లికేషన్స్, హైదరాబాదు

39. మోహన్. జి.యస్. : సామెతలలో సాంఘిక జీవనం, 1982, శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు
40. రమాపతిరావు అక్కిరాజుః తెలుగు సామెతలు సాంఘిక జనజీవనం, 1992, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు
41. రాజేశ్వరశర్మ అమరేశం : తెలుగులో బంధుత్వ వాచకాలు, 1987 అభినందన సమితి, ఆచార్య తూమాటి దొణప్ప మూడు అరవైల పండుగ, హైదరాబాదు
42. రాధాకృష్ణ బూదరాజు : ఈనాడు భాషా స్వరూపం, 1981, ఉషోదయ ప్రచురణ, హైదరాబాదు
43. తెలుగు మాండలికాలు(శ్రీకాకుళం జిల్లా)–1985, తెలుగు అకాడమీ హైదరాబాదు
44. తెలుగు మాండలికాలు–విశాఖ జిల్లా–1972, తెలుగు అకాడమీ హైదరాబాదు
45. తెలుగు మాండలికాలు–గుంటూరు జిల్లా–1972, తెలుగు అకాడమీ హైదరాబాదు
46. తెలుగు మాండలికాలు–కరీంనగర్ జిల్లా–1971, తెలుగు అకాడమీ హైదరాబాదు
47. తెలుగు మాండలికాలు–వరంగల్లు జిల్లా–1977, తెలుగు అకాడమీ హైదరాబాదు
48. తెలుగు మాండలికాలు–అదిలాబాదు జిల్లా–1985, తెలుగు అకాడమీ హైదరాబాదు
49. తెలుగు మాండలికాలు–కడప జిల్లా–1972, తెలుగు అకాడమీ హైదరాబాదు
50. తెలుగు మాండలికాలు–చిత్తూరు జిల్లా–1983, తెలుగు అకాడమీ హైదరాబాదు
51. తెలుగు మాండలికాలు–కర్నూలు జిల్లా–1985, తెలుగు అకాడమీ హైదరాబాదు
52. తెలుగు మాండలికాలు–అనంతపురం జిల్లా–1985, తెలుగు అకాడమీ హైదరాబాదు
53. రామదాస్ .కెః తెలుగు దినపత్రికల్లో సాహిత్యం(1970 - 90), 2001, బిగ్ ఫైవ్ పబ్లిషర్స్, హైదరాబాదు
54. రామారావు చేకూరి : తెలుగు వాక్యం, 2005, నవోదయ బుక్ హౌస్, హైదరాబాదు
55. '' '' : భాషాంతరంగం, 2000, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
56. '' '' : భాషా పరివేషం, నవోదయ బుక్ హౌస్, హైదరాబాదు

57. విజయలక్ష్మి దేవారెడ్డిః తెలుగు తమిళ లాలిపాటలు – భాషా సామాజిక పరిశీలన, 2009, హేమంత్ ప్రచురణలు, నెడుంబరం, మద్రాసు

58. వెంకటప్పయ్య వెలగాః రాయలసీమ పలుకుబడులు, 1979, తెలుగు సాహితీ, కడప

59. వెంకటసుబ్బయ్య వల్లంపాటిః రాయలసీమలో ఆధునిక సాహిత్యం సామాజిక సాంస్కృతిక విశ్లేషణ, 2006, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు

60. వేంకటేశ్వరులు వారణాసిః ప్రౌఢవ్యాకరణము, 1977, టెక్నికల్ పబ్లిషర్స్, గుంటూరు

61. శ్రీనివాస్ అంకే. : అనంతపురం కరువు – సాహిత్యం (సామాజిక సాంస్కృతిక పరిశోధన), 2010, (అముద్రిత సిద్ధాంత వ్యాసం) శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం

62. శ్రీహరి ఆర్ : నల్గొండ జిల్లా ప్రజల భాష, 1986, అనంతలక్ష్మి, హైదరాబాదు

63. సత్యనారాయణ కంభంపాటిః ఆంధ్రుల సంస్కృతీ చరిత్ర, 1998, మొదటి భాగం

64. సుందరం ఆర్వీయస్ : ఆంధ్రుల జానపద విజ్ఞానం, 1983, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు

65. సుబ్రమణ్యం పి.యస్. : ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు, 1997, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

66. సోమయాజి గంటిజోగిః ఆంధ్ర భాషా వికాసం, 1978, త్రివేణి పబ్లిషర్స్, మచిలీపట్నం

67. స్వరూప రాణి. వై. : శాంతినారాయణ శీర్షికలు – అనంతపురం భాషా పరిశీలనః 2007, ఎమ్.ఫిల్. (అముద్రిత సిద్ధాంతవ్యాసం) హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

68. హనుమంతప్ప ఆదవానిః తెలుగుమీద కన్నడభాషా ప్రభావం, 1989, కార్తికేయ పబ్లికేషన్స్, అనంతపురం

**వ్యాసాలు :**

1. అనంతదర్శినిః వార్త ప్రత్యేక అనుబంధ సంచిక– అనంతపురం, 5 సెప్టెంబర్ 2003.

2. అనంతరామశాస్త్రి నేతిః మాండలిక భేదాలు – ఒక పరిశీలన, భారతి, జూన్ 1972.

3. ఓబిలేశు : అనంతపురం జిల్లా, తెలుగు, తెలుగు అకాడమి, మార్చి 1990.

4. కామేశ్వరరావు టేకుమళ్లః తెలుగు సామెతలు, భారతి, ఫిబ్రవరి 1955.

5. కృష్ణ జి. : తెలుగు భాష – మాండలికాలు(గ్రీయర్ సన్ అనుసరించి), తెలుగువాణి, మార్చి 1984.

6. కృష్ణకుమారి నాయనిః "తెలుగు జానపద భాషలో మార్పులు – చేర్పులు", అక్షరార్చన(పాటిబండ మాధవశర్మగారి షష్టిపూర్తి సన్మాన సంచిక), 1972.

7. కృష్ణమూర్తి భద్రిరాజుః మాండలిక శబ్దానుశీలనం(గ్రంథపరిచయం), మాండలిక వృత్తి పదకోశం – వ్యవసాయం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1974.

8. గోపాలకృష్ణయ్య వావిలాలః ఆంధ్రప్రదేశ్ : తెలుగు భాష, తెలుగు, తెలుగు అకాడమి, జనవరి 1976.

9. గోవిందస్వామి నాయుడు యం : అనంతగ్రామనామాలు విశిష్ట లక్షణాలు, అనంతదర్శిని, 2009.

10. తోమాసయ్య కర్నాటిః కొండరెడ్డి తెలుగు మాండలికం – కొన్ని ప్రత్యేకతలు, తెలుగు, తెలుగు అకాడమి, మార్చి 1989.

11. దొణప్ప తూమాటిః తెలుగు మాండలికాలు - విచిత్రాలు, తెలుగు విద్యార్థి, ఫిబ్రవరి 1982.

12. దొణప్ప తూమాటిః తెలుగులోని పాశ్చాత్య భాషా ప్రభావం, తెలుగు విద్యార్థి, జులై 1988.

13. నరసింహమూర్తి యు.ఎ. – తెలుగే మన గొడుగు(వర్తమానం మాండలికానిదే), ఈనాడు దినపత్రిక, నవంబర్ 1, 2010.

14. నాగమల్లీశ్వరరావు పి. : గ్రామ నామాలు – గృహనామాలు, తెలుగు, తెలుగు అకాడమి, సెప్టెంబర్ 1995.

15. నాగరాజు బండి : జంటపదాలు – ఒక పరిశీలన, భారతి, మే 1979.
16. ముకుందాచార్యులు కె.వి. : తెలుగులో జంటపదాలు, స్రవంతి
17. యశోదారెడ్డి పి. : భాషలో మార్పు దాని పరిణామం, భూమిక, మే–ఆగష్టు 1998.
18. రాధాకృష్ణ గాలి : తెలుగులో సంయుక్త సమాపక క్రియారూప నిర్మాణం, తెలుగు, తెలుగు అకాడమి, మే 1998
19. రాధాకృష్ణ జి. : తెలుగులో బహువచన రూప నిర్మాణం, సాహిత్య సురభి
20. రాధాకృష్ణశర్మ చల్లా : మధుర తెలుగు మాండలికం, భారతి, ఫిబ్రవరి 1986.
21. లక్ష్మీ రంజనం ఖండవల్లిః తెలుగు బహువచన ప్రత్యయములు, తెలుగు, తెలుగు అకాడమి, జులై–సెప్టెంబర్, 1975.
22. విజయలక్ష్మి డి. : జానపద తిట్లు సామాజిక ప్రయోజనం, జాతీయసదస్సులోని పత్రిక.
23. విజయలక్ష్మి డిః తమిళనాడులోని కృష్ణగిరిజిల్లా – తెలుగుమాండలికం, తెలుగు, తెలుగు అకాడమి, ఏప్రిల్–జూన్ 2010.
24. విజయలక్ష్మి డి. : మాండలిక పదకోశం నిర్మాణం – పద్ధతులు, ప్రస్థానం, ఫిబ్రవరి 2009.
25. విజయలక్ష్మి డి. : మాండలిక విజ్ఞానం – తెలుగు మాండలికాలు, ఆచార్య జి. రాంరెడ్డి
దూరవిద్యాకేంద్రం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు
26. విజయలక్ష్మి మూలెః ఇంటిపేర్లు గోత్రాలు – సామాజిక సంబంధాలు, తెలుగు, తెలుగు అకాడమి, అక్టోబర్ 1992.
27. వెంకటరావు నిడుదవోలుః మాండలికపదకోశము, భారతి, 1970.
28. వేదవతి సి : సామెతలలోని సరసత, స్రవంతి సాహిత్య మాసపత్రిక, ఆగష్టు 1985.

29. సూర్యనారాయణమూర్తి కోటిః గ్రామనామములు, తెలుగు, తెలుగు అకాడమి, జులై 1989.
30. సూర్యనారాయణమూర్తి కోటిః వ్యక్తి వాచకాలు, స్రవంతి, మే 1985.
31. సూర్యనారాయణరాజు మంతెన : తెలుగు మాండలికాలుః ఒక పరిశీలన, తెలుగు విద్యార్థి, మార్చి 1984.
32. శివరామకృష్ణమూర్తి పిరాట్లః గిరిజన భాషా మాండలికం -2, భారతి మాసపత్రిక, ఏప్రిల్ 1979.
33. శివానందశర్మ పులిగడ్డ : ఆదిలాబాదు - అనంతపూర్ జిల్లాల భాషలు(ఒక తులనాత్మక పరిశీలన).
34. శ్రీనివాస్ అంకె : చెరువులలో చరిత్ర, సూర్యదినపత్రిక, 19-07-2009.
35. 11వ వార్షికోత్సవ వార్త ప్రత్యేక సంచిక - అనంతపురం - 1996-2007.

**నిఘంటువులు :**

1. ఉషాదేవి. ఎ. : ధ్వన్యనుకరణ పదకోశం, 2001, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
2. కోదండరామి రెడ్డి మరువూరు - 1970, మాండలిక పదకోశం- ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు
3. కృష్ణమూర్తి భద్రిరాజుః మాండలిక వృత్తి పదకోశం - చేనేత పరిశ్రమ, 1971, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు
4. కృష్ణమూర్తి భద్రిరాజుః మాండలిక వృత్తి పదకోశం - వ్యవసాయం, 1974, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు
5. తెలుగు సామెతలు - వేంకటరావు నిడుదవోలు, జనవరి 1966, భారతి
6. దక్షిణామూర్తి పోరంకి : మాండలిక వృత్తి పదకోశం - మేదర పరిశ్రమ, 1992, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
7. దొణప్ప తూమాటిః మాండలిక వృత్తి పదకోశం - మత్స్య పరిశ్రమ, 1991, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

8. నరసింహారెడ్డి పి. : ఆముక్త మాల్యద పద ప్రయోగ కోశం, 1984, ఆంధ్రసాహిత్య అకాడమీ, హైదరాబాదు

9. నాగయ్య. జి. : మాండలిక వృత్తి పదకోశం – లోహకారవృత్తి, 1991, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

10. బ్రౌన్ సి.పి. : బ్రౌణ్య తెలుగు – ఇంగ్లీషు నిఘంటువు, 1999, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

11. రమాపతి అక్కిరాజుః మాండలిక పదకోశం, 1985,తెలుగు అకాడమీ, హైదరాబాదు

12. రాధాకృష్ణ బూదరాజుః మాండలిక వృత్తి పదకోశం – కళలు, 1997, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

13. రెడ్డి జి.ఎన్ : మాండలిక వృత్తి పదకోశం – కుమ్మరం, 1976, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు

14. రెడ్డి జి.ఎన్ : మాండలిక వృత్తి పదకోశం – వంద్రంగం, 1997, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

15. విజయలక్ష్మి మూలెః తెలుగు జాతీయాల కోశం, 1999, యమ్బి యమ్మార్ పబ్లికేషన్స్, తిరుపతి

16. ప్రాంతీయ మాండలిక పదకోశం : తెలుగు అకాడమీ, 2004, హైదరాబాదు

17. సీతారామాచార్యులు. బః శబ్దరత్నాకరము, 2007, ఏషియన్ ఎడ్యుకేషనల్ సర్వీస్,చెన్నై, 2007

18. శంకరనారాయణ ఇంగ్లీషు–ఇంగ్లీషు–తెలుగు నిఘంటువుః విక్టరీ పబ్లిషర్స్, 2007

19. శ్రీసూర్యరాయంధ్ర నిఘంటువుః 1988, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

20. శ్రీహరి ఆర్. : నల్గొండజిల్లా మాండలికాలు, 1990, పతంజలి పబ్లికేషన్స్, హైదరాబాదు

21. పారిభాషిక పదకోశం–భాషాశాస్త్రం : తెలుగు అకాడమి, హైదరాబాదు, 1994.

## English Books:

1. Agesthialingom. S & Karunakaran. K : Socio Linguistics and Dialectology, 1980, Annamalai University, Annamalainagar

2. Chambers J.K. & Trudgill Peter: Dialectology, 2008, Cambridge University press

3. Francis W.N. : Dialectology An Introduction, 1983, Longman, London and New York

4. Krishna Murthi Bhadriraju: Telugu Verbal Bases, A Comparative and descriptive study, 1961, University of California Press.

5. " " : A grammar of Modern Telugu, 1985, Oxford University Press, Delhi

6. Labov William: The Social stratification of English in New york city, 2006, Cambridge University Press

7. Petyt K.M. : The Study of Dialect, 1980, Andre Deutsch Limited, London

8. Reddy G.N.: A Study of Telugu Semantics, 1966, Sri Venkateswara University, Tirupathi

9. Trudgill Peter: Dialects, 1994, Routledge London and New York

10. www.pandora.cii.wwu.edu

## English Dictionaries

1. A dictionary of Linguistics and Phonetics: 1985, New York Rev. Ed.

Encyclopaedia

2. Britanica

3. New Websters Dictionary of the English Language: 1981

4. Oxford English Dictionaries

5. Websters dictionary of the English Language: 1987, Lexicon Publications Inc, New york,